గత వారంలో పుస్తకాలు

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

10-7-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 160, పేజీలు : 10+6 వెల : 6.50


అగ్నిపథ్ పథకంలో కీలక మార్పులు

స్మార్ట్ ఫోన్ కొంటే టమాటాలు ఫ్రీ

5లో



హిమాచల్ ప్రదేశ్‌లో భారీవరదల దృశ్యం

## వరద ముంపులో తొమ్మిది రాష్ట్రాలు

### ఉత్తర భారతాన్ని ముంచేస్తున్న కుండపోత

### ఢిల్లీ, హిమాచల్, హర్యానా, జమ్ము-కాశ్మీర్‌లో తీవ్ర నష్టం

### ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌కు అమిత్‌షా ఫోన్

**న్యూఢిల్లీ,జులై 9:** ఉత్తరభారతంలో కురుస్తున్న కుండపోత వర్షాలకు గడచిన రెండురోజుల్లో కనీసం 12 మంది చనిపోయారు. రానున్న రెండురోజులుకూడా భారీ వర్షాలు ఉంటాయని వాతావరణశాఖ హెచ్చరించడంతో ఇపుడు అన్నింటా అప్రమత్తం అయ్యారు. ఢిల్లీ, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్; రాజస్థాన్, పంజాబ్, జమ్ము కాశ్మీర్ రాష్ట్రాల్లో భారీవర్షాలు కురుస్తున్నాయి. వాతావరణ శాఖ అంచనాలప్రకారం పశ్చిమవైపునుంచి వస్తున్న ప్రతికూల పరిస్థితులు ఉత్తర భారతం ≫2

# అంతర్జాతీయ మ్యాప్‌లోకి గండికోట



ఆదివారం గండికోటలో ఒబెరాయ్ హోటల్స్‌కు భూమిపూజ చేస్తున్న సిఎం జగన్

### ఒబెరాయ్ గ్రూప్ పెట్టుబడులు శుభపరిణామం

### కొప్పర్తి డిక్సన్ ద్వారా మరో వెయ్యిమందికి ఉపాధి

### పలు కంపెనీలతో ఎంఒయులు: సిఎం జగన్

**జమ్మలమడుగు, జులై 9, ప్రభాతవార్త:** ఏపీలో మూడు చోట్ల సెవెన్ స్టార్ హోటళ్ల నిర్మాణానికి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆదివారం గండికోటలో భూమి పూజ చేశారు. వైఎస్ఆర్ కడప జిల్లా జమ్మలమడుగు మండలం గండికోటలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పర్యటించారు. ఒబెరాయ్ హోటల్ నిర్మాణానికి సిఎం శంకుస్థాపన చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను ఆయన తిలకించారు.

మూడు చోట్ల సెవెన్ స్టార్ హోటళ్ల నిర్మాణాలకు గండికోటలో సిఎం భూమి పూజ చేశారు. గండికోట, తిరుపతి, విశాఖలో వీటిని నిర్మించనున్నారు. ఒబెరాయ్ సంస్థ ప్రతినిధులతో సిఎం జగన్ సమావేశం అయ్యారు. ఈ కార్యక్రమంలో ఒబెరాయ్ హోటల్స్ ఎండీ విక్రంసింగ్ ఒబెరాయ్, డిప్యూటీ సిఎం అంజాద్ బాషా, మంత్రులు ఆర్కే రోజా, ఆదిమూలపు సురేష్, ఎంపి అవినాష్‌రెడ్డి పాల్గొన్నారు.

**గండికోటను ప్రపంచానికి పరిచయం చేస్తున్నాం : సిఎం**

గండికోటను ప్రపంచానికి పరిచయం చేయబోతున్నామని ఒబెరాయ్ వంటి పెద్ద కంపెనీలు గండికోటలో స్టార్ హోటల్ ఏర్పాటు హర్షనీయమని సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన వైఎస్ఆర్ జిల్లా గండికోటలో ఒబెరాయ్ హోటల్ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా విశాఖ, తిరుపతి ఒబెరాయ్ హోటల్స్‌కు వర్చువల్‌గా శంకుస్థాపన చేసి ఆయన సభలో మాట్లాడుతూ ఒబెరాయ్ గ్రూప్ హోటల్స్ పెట్టుబడులు పెట్టడం శుభ పరిణామమన్నారు. స్టార్ గ్రూప్‌ల రాకతో గండికోటను టూరిజం మ్యాప్‌లోకి తీసుకెళ్తామన్నారు. గండికోట అంతర్జాతీయమ్యాప్‌లోకి వెళ్తుంది. ఒబెరాయ్ సెవెన్ స్టార్ హోటల్స్ ద్వారా ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. కొప్పర్తి డిక్సన్ కంపెనీ ద్వారా మరో వెయ్యి మందికి ఉద్యోగాలు, కొప్పర్తిలో పలు కంపెనీలతో ≫2

## దక్షిణాదికి ప్రత్యేక అజెండా

### 11 రాష్ట్రాల బిజెపి అధ్యక్షులు, ప్రధాన కార్యాదర్శుల సమావేశంలో నిర్ణయం

### వెంటనే ఎన్నికలొస్తే సిద్ధంగా ఉన్నారా? అని ప్రశ్నించిన జాతీయ అధ్యక్షుడు నడ్డా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై9:** దక్షిణాది రాష్ట్రాల్లో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులు, ఎన్నికలు, పార్టీ బలోపేతం, విజయం సాధించేందుకు చేపట్టాల్సిన కార్యాచరణపై...11 రాష్ట్రాల బిజెపి అధ్యక్షులు, సంస్థాగత ప్రధాన కార్యదర్శుల సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఉత్తరాదిన బలంగా ఉన్న పార్టీ దక్షిణాదిన బలోపేతం కాకపోవడానికి గల కారణాల పైన లోతుగా విశ్లేషించారు. హైదరాబాద్‌లోని బిజెపి రాష్ట్రకార్యాలయంలో ≫2

## వైఎస్సార్సీకి ఇక బైబై

### ఏలూరు సభ నుండి సిఎం జగన్‌ను ఏకవచనంతోనే పిలుస్తా

### రూ.1.18 లక్షల కోట్లు బడ్జెట్‌లో చూపలేదు

### మద్యంపై వచ్చిన ఆదాయంలో రూ.30 వేల కోట్లకు లెక్కల్లేవ్

### ఏలూరు బహిరంగ సభలో పవన్



ఆదివారం ఏలూరు బహిరంగ సభలో ప్రసంగిస్తున్న జనసేన అధినేత పవన్ కల్యాణ్

**ప్రభాతవార్త-ఏలూరు:** హలో ఏపి..బైబై వైఎస్సార్సీ అనడానికి నాకుబాధగా వుంది.. ఇది ప్రజల నుండివచ్చిన నినాదం..నాకు నిజంగా రాజకీయం అవసరం లేదు.. అలాగే నా కుటుంబాన్ని, నా భార్య, తల్లిని వైఎస్సార్సీ నేతలతో తిట్టించుకోవడం సరదాకాదు..అంబేద్కర్ వంటి మహానుభావుల స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చా.. సిఎం స్థానంలో వున్న ఏ వ్యక్తిని అయినా నేను గౌరవిస్తా..అంతేగాని జగన్‌కి ఇచ్చే గౌరవం మాత్రం కాదు..ఏలూరు సభ నుండే జగన్‌ను ఏకవచనంతో పిలుస్తా..రాష్ట్ర యువత మొత్తం నీవైపు చూస్తుంటే నువ్వు దిగజారి మాట్లాడుతున్నావు..జగన్ అనే వ్యక్తి సిఎంగా అనర్హుడు..ప్రజలు సిఎం జగన్‌కు బానిసలు కాదు..ఏపి బడ్జెట్‌లో రూ.1.18 లక్షల కోట్లకు బడ్జెట్‌లో చూపలేదు..మద్యంపై వచ్చిన ఆదాయంలో రూ.30వేల కోట్లకు బడ్జెట్‌లో లెక్కల్లేవ్..అనేక సంక్షేమ కార్యక్రమాలకు కేటాయించిన వేల కోట్లు పూర్తిస్థాయిలో ఖర్చు చేయలేదు..వీటన్నింటిపై వైఎస్సార్సీ ప్రభుత్వం గద్దె దిగినతర్వాత ఊరు, వాడా జగన్‌ను వెంటాడుతా..2024 ఎన్నికల్లో నేను గెలుస్తానో..లేదో తెలియదుగాని నా ప్రజలకు అవసరమైన ≫2

## శ్రీకాళహస్తివద్ద ఘోర ప్రమాదం

## లారీని ఢీకొన్న కారు

### ఆరుగురు దుర్మరణం, మృతులంతా విజయవాడవాసులు



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

**శ్రీకాళహస్తి, జులై 9 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పొలిమేరల్లో ఆదివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో విజయవాడకు చెందిన ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందారు. ఒకరి పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో స్థానిక ఆసుపత్రిలో మెరుగైన చికిత్సలు అందిస్తున్నారు. ఈ సంఘటన పరిసరాల్లో విషాదం చోటు చేసుకుంది. సంఘటన జరిగిన వెంటనే తిరుపతి అడిషనల్ ఎస్‌పి కులశేఖర్, రేణిగుంట డివైయస్‌పి భవ్యకిషోర్, సిఐలు అంజూ యాదవ్, విక్రమ్, మల్లికార్జున్ వారి సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని డ్రైవింగ్ సీట్లో ఇరుకున్న వ్యక్తిని బయటకు తీయటానికి ప్రయత్నించారు. కానీ సాధ్యం కాకపోవటంతో క్రేన్‌లను రప్పించారు. ఇక కారులో బెలూన్లు ఓపెన్ అయినప్పటికి కాలిపోయినట్లు ప్రాథమిక విచారణలో పోలీసులకు సమాచారం అందింది. శ్రీకాళహస్తి మున్సిపల్ పరిధిలోని మిట్టకండ్రిగ గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం భారీ శబ్దం రావటంతో సమీపంలోని దుకాణ దారులు, పెట్రోల్ బంకులో పని చేసే సిబ్బంది ముందూ వెనుక వస్తున్న వాహనదారుల గుండె ఝల్లుమంది. రెప్పపాటులో ఆరు ≫2






ప్రీమియం SUV ఫీచర్స్ ₹7.99 లక్షలకే* లభ్యం



DRLsతో LED హెడ్‌ల్యాంప్స్



40.64 cm డైమండ్ కట్ అలోయ్స్



4 ఎయిర్‌బాగ్స్ (ముందు మరియు పక్క రెండు వైపులా డ్రైవర్ మరియు ప్యాసెంజర్)



ఎలక్ట్రోనిక్ స్టబిలిటీ ప్రోగ్రామ్ (ESP)

for a test drive, call on 1800 315 4444. select variants available in CSD. special offers for defence personnel, government, PSU and corporate employees. for bulk enquiries, contact corpsales@renault.com
for further details, connect on renault.co.in

terms and conditions apply. *price mentioned is for RXT(O) variant ex-showroom Delhi and is exclusive of all local taxes. corporate/PSU/defense personnel/government employee/professionals benefits applicable on Kiger model is basis eligibility of the customer and based on submission of required proof by the customer. finance at the sole discretion of Renault Finance. Price valid on the date of purchase. for detailed offers, visit www.renault.co.in/offers. Renault India Pvt. Ltd. reserves the right at its absolute discretion to terminate this scheme or vary, delete or add to any of these terms and conditions from time to time without notice including without limitation. offers may vary across variants and cities. model/accessories shown may not be a part of the standard fitment. the color in the image may vary slightly from the actual color of the product. the above mentioned offers & benefits are valid till 31st July 2023 and are through Renault dealership. Renault India Pvt. Ltd. shall not be liable for any loss or damage arising from your failure to comply or understand the offer details. in the event of any dispute, all matters shall be governed by all applicable laws of India and court at Gurugram shall have the exclusive jurisdiction. for detailed terms and conditions, please visit www.renault.co.in

SHOWROOM: ANDHRA PRADESH: VISAKHAPATNAM: RENAULT Visakhapatnam Mob: +91 8527240397.



ఆదివారం సికింద్రాబాద్‌లోని ఉజ్జయిని మహంకాళి ఆలయంవద్ద అమ్మవారికి బోనం తీసుకెళుతున్న బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత

# తొమ్మిది రాష్ట్రాలు

≫ వైపు మళ్లినట్లు చెపుతున్నారు. ముందురోజు కూడా భారీ వర్షాలు నమోదయ్యాయి. ఢిల్లీలో ఈ సీజన్‌లోనే అత్యధిక వర్షపాతం నమోదయింది. అనేక ప్రాంతాల్లో రోడ్లపైకి నీళ్లు వచ్చి చేరడంతో ట్రాఫిక్‌జామ్‌లు ఎక్కువవనిపించాయి. 153 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. 1982 తర్వాత ఒక్కరోజులో అత్యధిక వర్షపాతం మొదటిసారి నమోదయింది. 58 ఏళ్ల మహిళ ఢిల్లీలోచనిపోయింది. ఆమె నివసిస్తున్న ఇంటిపైకప్పు కూలిపోయింది. మరో నలుగురు వర్షాల కారణంగానే రాజస్థాన్‌లో చనిపోయినట్లు తేలింది. ఒక మహిళ ఆమె ఆరేళ్లకుమార్తెకూడా ఉత్తరప్రదేశ్‌లోని ముజఫర్‌నగర్‌లో ఆదివారం ఉదయం భారీ వర్షానికి చనిపోయింది. ఆమె నివసిస్తున్న ఇల్లు పూర్తిగా కూలిపోవడంతో శిథిలాలకింద నలిగి చనిపోయారు. హిమాచల్‌ప్రదేశ్‌లోని సిమ్లాలో కూడా ఇదేపరిస్థితి ఎదురు కావడంతో ఒక మహిళ కుటుంబం పూర్తిగా చిక్కిన్నట్లు అయిపోయింది. జమ్ముకాశ్మీర్‌లో ఇద్దరు సైనికులు పూంచ్‌జిల్లాలో వచ్చిన ఆకస్మిక వరదలకు కొట్టుకుపోయారు. రాజస్థాన్‌లోని తొమ్మిది జిల్లాలకు భారీ వర్షాల హెచ్చరికలు అందాయి. రాజ్‌సమంద్, జాలోర్, పాలి, అజ్మీర్, అల్వార్, బన్స్‌వారా, భరత్‌పూర్, భిల్వారా, బుంది, చిత్తోర్‌ఘర్, దౌసా, ధౌల్‌పూర్, జైపూర్, కోట జిల్లాలకు భారీ వర్షాలున్నాయని వాతావరణశాఖ హెచ్చరించింది. ఇక సాలినా నిర్వహించే అమర్‌నాథ్ యాత్రను కూడా మూడోరోజు సస్పెండ్‌చేసారు. కుండపోత వర్షాల కారణంగా మార్గం మొత్తం కొండచరియలు విరిగిపడుతుండటంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. సుమారు మూడువేలకుపైగా వాహనాలు శ్రీనగర్ జమ్ము హైవేపై నిలిచిపోయాయి. రోడ్డుపై కొంతభాగం భారీ గుంతపడిపోవడంతో నిలిచిపోయారు. ఇక దక్షిణాదివరంగాచూస్తే కేరళ, కర్ణాటకల్లోకూడా భారీ వర్షాలు నమోదయ్యాయి. కేరళ, కోజికోడ్, వాయనాడ్, కన్నూరు, కాసరగోడ్ జిల్లాల్లో యెల్లో హెచ్చరికలు జారీచేసింది. హిమాచల్‌ప్రదేశ్‌లోని ఏడు జిల్లాలకు వాతావరణశాఖ రెడ్ అలర్ట్‌జారీచేసింది. అనేక జిల్లాల్లో కొండచరియలు విరిగిపడటంతోపాటు ఆకస్మిక వరదలతో అనేక రోడ్లు రాకపోకలకు అంతరాయంగా నిలిచాయి. సిమ్లా, సిర్మోర్, లాహౌల్, స్పితి, చంబా, సోలన్ జిల్లాల్లో పరిస్థితి మరింతభయంకరంగా మారుతోంది. కుల్లుజిల్లాలో జాతీయ రహదారిపై కొంతభాగం కొట్టుకుపోయింది. బియాస్‌నదికి కట్టలు తెగి ప్రమాద హెచ్చరికలు చేరుకుంది. హర్యానా, పంజాబ్‌రాష్ట్రాల్లోకూడా అనేక ప్రాంతాలు వర్షపునీటితో నిండిపోయాయి. వాతావరణశాఖ అంచనాలప్రకారం రెండురాష్ట్రాలకు కామన్ రాజధానిగా ఉన్న చండీఘర్ రోజంతా వర్షం కురుస్తూనే ఉంది. ఇదిలా ఉంటే జులై మొదటి వారానికి 10శాతం లోటు ఉన్న వర్షపాతం భారీ వర్షాలతో సాధారణ సగటుకంటే రెండుశాతం పెరిగింది. రుతుపవనాసీజన్‌లో 243.2 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. సాధారణ సగటుకంటే రెండుశాతం ఎక్కువ అంటే 239.1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదవుతున్నట్లు భారత వాతావరణశాఖ వివరించింది.ఇదిలా ఉంటే భారీ వర్షాలు హిమాచల్‌ప్రదేశ్‌లోని ఒక హైవే కొట్టుకుపోయింది. జమ్ముకాశ్మీర్‌లో కూడా ఆకాల వర్షాల వరదలకు ఇద్దరుసైనికులు కొట్టుకుపోయినట్లు తేలింది. రాష్ట్రంలోని సూరన్‌కోట్‌ప్రాంతంలోన్న డోగ్రా నల్లా క్రాసింగ్‌లో వీరిద్దరూ కొట్టుకుపోయినట్లు అధికారులు గుర్తించారు. ఇదిలా ఉంటే ఢిల్లీలో 41 ఏళ్లనాటి గరిష్టస్థాయి వర్షపాతం నమోదుకావడంతో రోడ్లన్నీ రాకపోకలు స్తంభించిపోయాయి. మరో 48 గంటలపాటు ఇదేపరిస్థితి ఉంటుందని తెలియడంతో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌తో వర్షాలపరిస్థితి సహాయ కార్యక్రమాలపై ఆరా తీశారు 24 గంటల్లో 153 మిల్లీమీటర్ల వర్షపాతం కురిసింది. 1982 జులైలో మాత్రం ఈస్థాయి వర్షపాతం నమోదయినట్లు వాతావరణశాఖ సైతం హెచ్చరించింది. ఢిల్లీపరిసరాల్లో ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షాలు ఉంటాయని వాతావరణశాఖకూడా హెచ్చరించింది. నరేలా, అలిపూర్, రోహిణి, బవానా, పశ్చిమ్ విహార్, మంగోల్‌పూరి, షాల్మీగర్, కీరాయపూర్, రాజౌరి గార్డెన్, రెడ్‌ఫోర్ట్, రాజీవ్‌చౌక్,ఐటిఒ, జాఫర్‌పూర్ ప్రాంతాలకు వర్షాల తాకిడి ఎక్కువ ఉంది.



ఆదివారం హిమాచల్‌ప్రదేశ్‌లోని పలు ప్రాంతాలు భారీ వరదలకు గురైన దృశ్యం

# వైఎస్సార్సీకి ఇక బైబై

≫ విద్య, వైద్యం, ఉపాధి కోసం నేను ఎప్పుడూ పోరాడుతూనే వుంటా..అంటూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఉద్రేగపూరిత ప్రసంగం చేశారు. వారాహి యాత్ర రెండవ దశ యాత్రలో భాగంగా ఆదివారం రాత్రి ఏలూరులోని పాతబస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పవన్ కల్యాణ్ వైఎస్సార్సీ ప్రభుత్వ పాలనపై తీవ్రస్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ తాను రాజకీయ విలువల కోసం మాట్లాడుతుంటే వైఎస్సార్సీ నేతలు తన కుటుంబం గురించి చాలా నీచంగా మాట్లాడుతున్నారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖజానా రూ.10 లక్షల కోట్లుకాగా అందులో రూ.1.18 లక్షల కోట్లను (ఆఫ్ బడ్జెట్ బారోయింగ్) బడ్జెట్‌లోనే చూపలేదని కాగ్ నివేదికలు వెల్లడిస్తున్నాయని విమర్శించారు. 2021-2022 కాగ్ నివేదికలు ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై 25 లోపాలను ఎత్తిచూపిందని ఆరోపించారు.ఆంధ్రప్రదేశ్ స్టేట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ క్రింద తీసుకున్న అప్పు 22,504 వేల కోట్లను బడ్జెట్‌లో చూపలేదన్నారు. అలాగే రూ.11,237 వేల కోట్లు రాష్ట్ర ఖజానా అనుమతి లేకుండా 2 లక్షల అక్కౌంట్లకు సర్దుబాటు బదిలీ చేశారని విమర్శించారు.అంతేకాకుండా దేశంలో ప్రధాన కేంద్రాల్లో వున్న ప్రభుత్వాసుపత్రుల్లో సౌకర్యాలు కల్పించడానికి ఏపికి ఇచ్చిన రూ.250 కోట్లు సరైన రీతిలో ఖర్చు చేసి వుంటే రాష్ట్రంలో ప్రభుత్వాసుపత్రుల్లో అత్యాధునిక పరికరాలు, సౌకర్యాలు పేద ప్రజలకు అందుబాటులో వుండేవన్నారు. రాష్ట్రంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ, దివ్యాంగులకు బడ్జెట్‌లో కేటాయించిన రూ.537.69 కోట్లలో కేవలం ఇప్పటి వరకు రూ.21.79 కోట్లు అంటే 4 శాతం మాత్రమే ఖర్చు చేశారని విమర్శించారు. వైఎస్సార్సీ అధికారంలోకి వస్తే మద్యపాన నిషేధం అమలు చేస్తానని గద్దెనెక్కిన సిఎం జగన్ నేడు రాష్ట్రంలో మద్యం విక్రయాలపై రూ.1.25 లక్షల కోట్లు అత్యధిక ఆదాయాన్ని ఆర్జించి వాటిలో కేవలం రూ.97 వేల కోట్లను మాత్రమే బడ్జెట్‌లో చూపి మిగిలిన రూ.30 వేల కోట్లకు లెక్కలు చూపలేదన్నారు. బడ్జెట్‌లో చూపని ధనాన్ని రాబోయే 2024 ఎన్నికల్లో ఓట్ల కొనుగోలుకు జగన్ ఖర్చు చేస్తారని విమర్శించారు. ఏలూరు నగరంలో గతంలో 300 మందికి ఆకస్మిక మూర్ఛ వచ్చి అనారోగ్యం పాలైతే ఇప్పటి వరకు వాటిపై ఎటువంటి నివేదికలు సంబంధిత రోగులకు అందజేయలేదని విమర్శించారు. గతంలో జాయింట్ కలెక్టర్‌గా పనిచేసిన అరుణ్ బాబు ఏలూరు కార్పొరేషన్ అవినీతిపై 1800 పేజీల నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తే ఆయనను బదిలీపై ఏలూరు జిల్లా నుండి పంపించివేశారన్నారు. ఏలూరు నగరానికి గతంలో 37 కోట్లు అమృత్ పథకం క్రింద అండర్ గ్రౌండ్ డ్రైయినేజీకి కేంద్రం సొమ్ములిస్తే ఇప్పటి వరకు డ్రైయినేజీ ఏర్పాటు చేయలేదని విమర్శించారు. ఒక వ్యక్తి లక్ష రూపాయలతో ఇల్లు కట్టిస్తానని చెప్పి పేదల నుండి రూ.35 వేలు వసూలు చేసి పత్తాలేకుండా పోయారని స్థానిక వైఎస్సార్సీ నేతలను ఘాటుగా విమర్శించారు. మనిషి బ్రతకడానికి విద్య, వైద్యం, ఉపాధి కల్పిస్తే సమాజంలో ప్రతి ఒక్క కులం లబ్ధి పొందుతుందని, వాటిని ప్రజలకు అందించేందుకు తాను ఎప్పుడూ పోరాడుతూనే వుంటానని చెప్పారు.

# గండికోట

≫ సోమవారం ఎంఓయూలు చేసుకుంటామన్నారు. గండికోటలో గల్ఫ్ కోర్సును ఏర్పాటు చేయాలని ఒబెరాయ్‌ని కోరామన్నారు. త్వరలో కడప స్టీల్ ఫ్యాక్టరీకి ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్ రాబోతోందని సిఎం జగన్ పేర్కొన్నారు.

**అభివృద్ధిని సిఎం జగన్ పరుగులు పెట్టిస్తున్నారు : మంత్రి రోజా**

రాష్ట్రంలో అభివృద్ధిని సిఎం జగన్ పరుగులు పెట్టిస్తున్నారని పర్యాటకమంత్రి రోజా అన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పాలన చేస్తున్నారని ఏపీలో పర్యాటక రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. రికార్డు సృష్టించా లన్నా బద్దలు కొట్టాలన్నా సిఎం జగన్‌కే సాధ్యమన్నారు.

**గండికోట చారిత్రాత్మక ప్రదేశం : సిఎస్ జవహర్‌రెడ్డి**

గండికోట చారిత్రాత్మక ప్రదేశమని సిఎస్ జవహర్‌రెడ్డి అన్నారు. పర్యాటక రంగంలో కొత్త అధ్యాయానికి సీఎం శ్రీకారం చుట్టారని, పోలవరం ప్రాంతాల్లో కూడా పర్యాటక అభివృద్ధి జరుగుతోందన్నారు. గండికోట దేశంలోనే గొప్ప పర్యాటక కేంద్రంగా నిలుస్తుందని చెప్పారు.

# వచ్చేది టిడిపి ప్రభుత్వమే..

## -మాజీ మంత్రి దేవినేని ఉమ

**విజయవాడ,జులై 9,ప్రభాతవార్త ప్రతినిధి:** అసత్యాలు, అరాచకత్వంతో ప్రజలను ఇబ్బందుల పాలు చేసిన సిఎం జగన్ ప్రభుత్వం ఇక అధికారంలో ఎంతో కాలం కొనసాగదని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు (ఉమ) వ్యాఖ్యానించారు.వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైకాంగ్రెస్‌పార్టీ అడ్రసు గల్లంతు కావడం ఖాయమన్నారు. జగన్ అరాచక పాలనను అంతమొందించేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధమవుతున్నారన్నారు. విజయవాడ తూర్పు నియోజకవర్గం పరిధిలో తెలుగుదేశం పార్టీ 'భవిష్యత్తుకు గ్యారెంటీ' చైతన్యయాత్ర జరిగింది. ఈ కార్యక్రమంలో దేవినేని ఉమా ఉద్వేగంతో మాట్లాడుతూ టిడిపి ఎన్నికల ప్రణాళికకు రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు ప్రాధాన్యత ఇచ్చారని గుర్తు చేసారన్నారు. అధికార పార్టీ ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులపై కుట్రలు చేస్తుం దన్నారు. ప్రతిపక్ష నాయకుల ఆస్తులు ఎలా కూల్చాలనే ఆలోచిస్తోందన్నారు. ప్రజలకు ఏమి చేయాలో ఆలోచించడం లేదన్నారు.ప్రజలు జగన్ పాలనతో విసుగు చెందారన్నారు. ఆయన కట్టుకథలు, రివాజు ప్రసంగాలు వినలేకపోతున్నారన్నారు. రాజమండ్రి మహానాడులో టిడిపి ఎన్నికల ప్రకటించిన రోజునే వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పతనం ప్రారంభమైందన్నారు. ప్రజలు ఈ సారి టిడిపి పక్షానే నిలుస్తారన్నారు. అక్రమంగా గెలిచేం దుకు సిఎం జగన్ లక్షల్లో దొంగ ఓట్లు నమోదు చేయించిన బండారం బయటపడిందన్నారు. సీఎం జగన్ ఆదేశాలతో టిడిపి నేతలపై దాడులకు పాల్పడుతున్నారన్నారు.తనపై జి,కొండూరు ప్రాంతంలో హత్యాయత్నానికి పాల్పడ్డారన్నారు.జగన్ మళ్ళీ సీఎం అవుతాననే భ్రమలో ఉన్నారన్నారు. ప్రజలు ఎటువంటి తీర్పును ఇస్తారో తెలుసుకోలేని స్థితి ఉన్నారన్నారు.

ఎంఎల్ఏ గద్దె రామ్మోహనరావు, టిడిపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ నాయకులు వర్ల రామయ్య, ఎంఎల్‌సీ పర్చూరి అశోక్‌బాబులు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో సిఎంగా చంద్రబాబు ప్రభుత్వాన్ని చేపడతారన్నారు. టిడిపి సభలుకు, లోకేష్ పాద యాత్రకు, చంద్రబాబు కార్యక్రమాలకు విశేషంగా స్వచ్ఛందంగా ప్రజలు వస్తున్నారన్నారు. రాష్ట్రానికి అమరావతే ఏకైక రాజధానిగా తమ ప్రభుత్వంలో నిలుస్తోందన్నారు.

# ఎస్ఐ భార్య ఆత్మహత్య

**సత్తెనపల్లి (పల్నాడుజిల్లా), జూలై 9, ప్రభాతవార్త:** పల్నాడుజిల్లా రాజుపాలెం ఎస్ఐగా పనిచేస్తున్న నారాయణ భార్య లక్ష్మీత (28) ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది.. సేకరించిన వివరాల ప్రకారం.. శనివారం రాత్రి భార్యభర్తమధ్య చిన్న గొడవ జరగటంతో ఆమె ఊరేసుకుందని తెలిసింది.. వీరికి మూడేళ్ల నేత్ర, ఏడాది వయసున్న చైత్ర సంతానం ఉన్నారు. చైత్ర పుట్టినరోజు సోమవారం స్వగ్రామంలో చేసుకోవాలని అనుకున్నారు.. కాగా దుస్తుల కొనుగోలుకు వెళ్లే సయయంలో వీరిద్దరి మధ్య ఘర్షణ తలెత్తిందని తెలిసింది. దీంతో లక్ష్మి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిందని స్థానికులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా నెల్లూరు జిల్లాకు చెందిన నారాయణ పల్నాడుజిల్లా రాజుపలెంలో ఎస్ఐగా పనిచేస్తున్నారు. పోలీసులు ఈమేరకు దర్యాప్తు చేస్తున్నారు.

**SINGAM KUIL BLUE SUNDAY**
DrawDate on:09/07/23

DAY - SINGAM SERIES Dr No:194
1st Prize Rs.100000/- 775328
2nd Prize Rs.7000/- 00250
3rd Prize Rs.3500/-
24058 27242 30597 36455 38891
61133 71958 81846 89954 90848
4th Prize Rs.200/-
0344 0717 0840 1382 3505 3521 4970
5154 6543 9957
5th Prize Rs.100/-
1606 3795 4467 5513 8247 8522 8537
8930 9114 9894
6th Prize Rs.50/-
0123 1807 3349 5187 6429 7625 9049
0190 1941 3398 5194 6732 7642 9053
0342 1992 3483 5326 6752 7654 9188
0391 2055 3485 5368 6819 7713 9337
0493 2129 3873 5477 6911 7769 9347
0621 2312 4185 5515 6931 7926 9490
0824 2335 4270 5603 7003 8051 9576
0913 2460 4390 5803 7086 8166 9727
0935 2463 4442 5824 7170 8271 9834
0973 2556 4508 5889 7187 8357 9903
0979 2606 4512 6018 7241 8374
1150 2792 4565 6081 7367 8433
1316 2854 4739 6120 7521 8446
1693 2905 4801 6310 7567 8885
1732 2974 4807 6335 7590 8941

DAY - KUIL SERIES Dr No:194
1st Prize Rs.100000/- 127492
2nd Prize Rs.7000/- 86494
3rd Prize Rs.3500/-
26458 37143 41756 65894 76101
78506 80726 82448 88242 93990
4th Prize Rs.200/-
0635 2718 4677 5001 5694 6837 7083
7285 8097 8339
5th Prize Rs.100/-
1944 1979 2651 4309 4563 6393 7213
7366 7580 9410
6th Prize Rs.50/-
0047 1669 3085 4615 6536 7789 9127
0352 1732 3092 4623 6582 8036 9154
0419 1770 3221 4767 6602 8043 9193
0636 1829 3287 4785 6606 8092 9427
0724 1923 3402 4808 6703 8248 9513
0876 2036 3451 4999 6728 8307 9572
0907 2049 3604 5143 6865 8395 9734
1101 2050 3648 5146 6868 8426 9748
1120 2096 3661 5237 6926 8516 9778
1181 2121 3700 5480 7012 8609 9823
1243 2240 3793 5899 7418 8687
1334 2458 3934 5961 7474 8782
1399 2795 4025 6263 7529 8791
1513 2861 4391 6305 7735 8815
1585 2988 4483 6361 7767 8914

**ROSA DEAR SILVER SUNDAY**
DrawDate on:09/07/23

DAY - ROSA SERIES Dr No:194
1st Prize Rs.100000/- 924285
2nd Prize Rs.7000/- 75172
3rd Prize Rs.3500/-
09950 12108 16801 37071 42764
67285 68918 79223 81912 84589
4th Prize Rs.200/-
1312 3192 3755 3833 7204 7902 8303
8900 9350 9951
5th Prize Rs.100/-
0036 0164 0624 2857 3380 4819 5277
5419 5912 7999
6th Prize Rs.50/-
0357 1526 2642 3909 5149 6199 8723
0543 1576 2821 3940 5160 6225 8792
0566 1686 2905 4057 5308 6250 8889
0569 1801 2929 4149 5353 6334 9091
0650 1899 2990 4179 5385 6524 9241
0735 1929 3256 4196 5617 6703 9417
0865 1934 3268 4214 5631 6818 9811
0933 1958 3330 4565 5676 6933 9859
0998 2018 3366 4604 5773 6999 9871
1014 2087 3374 4643 5806 7011 9999
1050 2148 3419 4766 5907 7340
1147 2161 3535 4797 5959 7818
1205 2445 3665 4805 5976 7826
1478 2596 3745 4832 6108 8044
1488 2629 3836 4957 6123 8213

DAY - DEAR SERIES Dr No:194
1st Prize Rs.100000/- 523974
2nd Prize Rs.7000/- 98779
3rd Prize Rs.3500/-
16885 18515 34907 35759 72699
78618 80015 80570 87400 90447
4th Prize Rs.200/-
0540 1099 1288 3997 4222 6434 7121
7556 9912 9945
5th Prize Rs.100/-
0340 0572 1655 1664 2819 3629 4064
4762 5171 7122
6th Prize Rs.50/-
0022 2192 3369 4391 5701 7317 8851
0155 2263 3525 4497 5846 7736 8920
0409 2676 3699 4543 6027 7858 9150
0454 2811 3715 4544 6034 7867 9237
0611 2872 3773 4701 6046 7881 9313
1075 2905 3795 4744 6197 7964 9379
1084 3015 3811 4811 6418 8004 9564
1155 3076 3941 4978 6458 8077 9683
1182 3095 4008 4992 6473 8348 9779
1199 3239 4083 5082 6487 8438 9875
1268 3242 4090 5090 6708 8490
1534 3272 4147 5372 6804 8500
2064 3297 4239 5455 6951 8529
2111 3326 4252 5483 6996 8530
2165 3352 4282 5687 7176 8610

**THANGAM VAIRAM EFFORT SUNDAY**
DrawDate on:09/07/23

DAY - THANGAM SERIES Dr No:194
1st Prize Rs.100000/- 637217
2nd Prize Rs.7000/- 62134
3rd Prize Rs.3500/-
00828 19065 21368 40051 43590
59845 71983 79036 89667 98745
4th Prize Rs.200/-
0254 1927 4487 5220 5937 6754 6773
6846 7203 8133
5th Prize Rs.100/-
0967 1597 2664 3117 3296 3977 6071
6850 7931 8486
6th Prize Rs.50/-
0090 1853 2960 4451 5753 8058 9144
0281 1948 3322 4479 6289 8354 9281
0333 2033 3383 4502 6290 8399 9509
0361 2093 3436 4511 6507 8417 9519
0391 2116 3454 4541 6813 8431 9520
0532 2213 3843 4632 6859 8452 9547
0650 2312 3880 4711 6868 8484 9828
0979 2476 3988 4768 6903 8599 9873
0994 2480 3993 4890 7122 8609 9965
1009 2579 4057 4899 7233 8670 9999
1200 2602 4154 4925 7303 8821
1256 2703 4195 5115 7777 8847
1342 2734 4275 5399 7951 8863
1345 2782 4442 5491 8030 8958
1824 2881 4444 5501 8046 8993

DAY - VAIRAM SERIES Dr No:53
1st Prize Rs.50000/- 318649
2nd Prize Rs.7000/- 40182
3rd Prize Rs.3500/-
00196 12818 23689 40729 43113
46638 61510 74070 74349 86982
4th Prize Rs.200/-
0859 1393 2354 3269 3435 4504 5378
6434 6967 8378
5th Prize Rs.100/-
0721 3822 5700 5855 6131 6365 6487
7589 8000 9958
6th Prize Rs.50/-
0110 2006 2981 4993 6171 7790 9065
0250 2010 3008 4994 6198 7833 9239
0444 2124 3107 5002 6440 7875 9370
0603 2217 3276 5068 6506 7925 9417
0671 2230 3607 5260 6606 8057 9580
0695 2262 3737 5266 6642 8133 9670
0939 2276 3740 5526 6832 8162 9675
1243 2312 3883 5549 6907 8202 9721
1439 2318 3950 5613 6915 8581 9735
1440 2346 4094 5669 7369 8709 9959
1450 2402 4109 5862 7377 8713
1460 2647 4116 6017 7479 8777
1643 2703 4401 6042 7480 8787
1924 2729 4417 6047 7586 8808
1956 2942 4702 6077 7608 8905

**NALLANERAM MANI EFFORT SUNDAY**
DrawDate on:09/07/23

DAY - NALLANERAM SERIES Dr No:194
1st Prize Rs.50000/- 136391
2nd Prize Rs.7000/- 99216
3rd Prize Rs.3500/-
03100 54708 61594 82568 84238
89191 92118 93281 95946 96440
4th Prize Rs.200/-
1521 1599 3171 4469 4865 5951 7149
8237 9320 9442
5th Prize Rs.100/-
1177 1855 1892 2144 2901 3463 4409
5511 5819 8846
6th Prize Rs.50/-
0010 2049 3550 5189 6173 7566 9118
0280 2102 3681 5243 6306 7666 9160
0313 2215 3684 5355 6450 7681 9167
0431 2268 3977 5377 6462 7727 9369
0486 2270 4102 5522 6479 7734 9380
0535 2302 4176 5580 6565 7926 9527
0627 2455 4259 5592 6806 8131 9555
0855 2498 4263 5601 6916 8184 9892
1089 2665 4389 5762 6926 8489 9953
1141 2707 4429 6039 7013 8841 9993
1172 2964 4690 6076 7031 8920
1277 2995 4746 6091 7129 8964
1304 3094 4852 6148 7190 9015
1509 3497 4934 6164 7339 9064
1751 3527 5139 6167 7376 9097

DAY - MANI SERIES Dr No:53
1st Prize Rs.50000/- 844809
2nd Prize Rs.7000/- 13262
3rd Prize Rs.3500/-
06815 27841 30643 35515 39625
54042 65727 68388 76165 99270
4th Prize Rs.200/-
0838 1728 2170 2489 3329 4969 5085
5413 7249 7411
5th Prize Rs.100/-
0176 0289 0334 0620 0675 0899 0946
3666 4095 9567
6th Prize Rs.50/-
0005 0862 2737 4507 5945 7519 8797
0115 0969 2777 4508 5977 7664 8862
0184 1044 2966 4574 5981 7962 8868
0245 1240 3011 4646 6188 7999 8902
0308 1399 3219 4717 6241 8009 9033
0337 1411 3246 4895 6389 8029 9323
0465 1540 3308 4931 6474 8065 9364
0523 1718 3563 5196 6698 8106 9458
0550 1912 3595 5210 6717 8162 9509
0563 2183 3668 5372 6773 8239 9602
0647 2186 3812 5386 7221 8310
0667 2265 3850 5457 7321 8482
0728 2268 3878 5488 7364 8630
0763 2304 4142 5573 7368 8646
0774 2641 4373 5813 7444 8769

**KUMARAN VISHNU THUNDER SUNDAY**
DrawDate on:09/07/23

DAY - KUMARAN SERIES Dr No:194
1st Prize Rs.50000/- 956785
2nd Prize Rs.7000/- 75110
3rd Prize Rs.3500/-
00261 17614 25250 32723 33702
63565 70344 92427 93179 99745
4th Prize Rs.200/-
0240 1081 1819 1944 4784 5172 6331
6901 7531 9152
5th Prize Rs.100/-
0750 1223 2249 3463 3821 6809 7670
8691 9502 9781
6th Prize Rs.50/-
0167 1754 2964 4191 5362 7152 9136
0205 1791 3022 4398 5387 7351 9321
0312 1932 3228 4403 5514 7504 9404
0339 2113 3295 4547 5602 7623 9444
0353 2137 3311 4638 5961 7653 9523
0466 2495 3410 4698 6025 7674 9622
0483 2658 3458 4855 6225 8317 9657
0487 2711 3512 4870 6375 8598 9884
0605 2734 3636 4927 6389 8633 9963
0717 2814 3735 5062 6400 8650 9992
0726 2837 3738 5181 6436 8756
0964 2843 4017 5220 6706 8822
1200 2851 4033 5234 6766 8956
1266 2900 4061 5332 6847 8985
1741 2909 4091 5354 6881 9045

DAY - VISHNU SERIES Dr No:194
1st Prize Rs.50000/- 835757
2nd Prize Rs.7000/- 45406
3rd Prize Rs.3500/-
08101 12320 17006 21732 63524
75756 78397 79821 81041 97854
4th Prize Rs.200/-
0301 0379 4378 4802 5755 6392 6638
6856 7569 8350
5th Prize Rs.100/-
0701 1968 2848 3061 4421 4430 4474
8190 8990 9252
6th Prize Rs.50/-
0205 1317 2918 4979 6127 7903 9070
0230 1368 3153 5038 6272 7931 9166
0287 1463 3254 5091 6328 8058 9264
0493 1512 3274 5112 6533 8075 9320
0713 1643 3794 5319 6543 8168 9444
0902 1900 3913 5347 6554 8199 9540
0946 1943 3948 5372 6662 8238 9575
0982 2179 4069 5424 6674 8340 9670
1036 2369 4337 5425 6864 8345 9785
1052 2464 4500 5436 6983 8405 9849
1129 2606 4581 5498 6993 8595
1165 2628 4582 5552 7514 8608
1201 2799 4615 5615 7601 8915
1270 2886 4741 5792 7623 8953
1310 2901 4940 6067 7654 9023

**SWARNALAXMI LION RUBY SUNDAY**
DrawDate on:09/07/23

SWARNALAXMI SERIES Dr No:194
1st Prize Rs.50000/- 657436
2nd Prize Rs.7000/- 68939
3rd Prize Rs.3500/-
13712 24943 35615 46472 57125
68333 79526 81699 92219 92830
4th Prize Rs.200/-
0611 0927 1211 2366 4011 4311 5640
7105 7419 9756
5th Prize Rs.100/-
1811 2182 3075 3928 4358 5222 5992
7292 8286 9422
6th Prize Rs.50/-
0044 1692 2689 4059 5282 7805 9153
0056 1800 2711 4074 5351 7901 9177
0196 1959 2822 4129 5354 7965 9271
0329 1965 2945 4262 5488 8137 9483
0391 1979 3057 4458 5561 8144 9607
0397 2221 3073 4541 5793 8247 9609
0500 2291 3411 4763 5989 8260 9712
0976 2315 3467 4772 6073 8281 9780
1012 2359 3543 4799 6167 8591 9839
1279 2372 3583 4801 6383 8628 9975
1302 2418 3598 4902 6422 8635
1316 2436 3764 4906 7304 8715
1365 2487 3805 4915 7348 8785
1458 2638 3924 5012 7483 9035
1687 2681 4005 5153 7749 9116

DAY - LION SERIES Dr No:53
1st Prize Rs.50000/- 523640
2nd Prize Rs.7000/- 56246
3rd Prize Rs.3500/-
12879 23979 34731 45592 56713
67483 78359 89176 89726 91618
4th Prize Rs.200/-
0574 1726 2468 4144 5528 6787 7292
8121 9723 9976
5th Prize Rs.100/-
1816 2148 2513 2635 3223 6216 6879
7132 7233 7934
6th Prize Rs.50/-
0126 1833 3214 4186 6180 7424 8565
0265 1904 3243 4466 6446 7494 8771
0365 1935 3263 4506 6510 7553 8899
0657 2034 3372 4606 6564 7557 9258
0745 2049 3491 4705 6652 7616 9265
0776 2231 3590 4713 6714 7651 9279
0821 2259 3635 5013 6851 7834 9550
0914 2428 3696 5015 6865 7847 9629
1064 2767 3792 5070 7020 7894 9690
1127 2881 3876 5116 7036 7923 9750
1180 2899 4002 5353 7243 7982
1312 2925 4027 5442 7245 8209
1313 2955 4107 5951 7330 8285
1469 3102 4177 5955 7338 8382
1560 3206 4180 6025 7402 8460




ఆదివారం హైదరాబాద్‌లో బిజెపి అధ్యక్షుల సమావేశంలో జెపి నడ్డా, కిషన్‌రెడ్డి తదితరులు

# దక్షిణాదికి ప్రత్యేక అజెండా

≫ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా అధ్యక్షతన ఆదివారం జరిగిన సమావేశంలో దక్షిణాది ఏజెండాను రూపొందించాలని నిర్ణయించారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే ఎదుర్కొనేందుకు సిద్దంగా ఉన్నారా? అంటూ నేతలను నడ్డా ప్రశ్నించారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ 9 ఏళ్ల పాటు చేపట్టిన సంక్షేమ పథకాలు,అభివృద్ధిని క్షేత్ర స్థాయిలోకి తీసుకెళ్లాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని దిశా నిర్దేశం చేశారు. జాతీయ నాయకత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని స్పష్టం చేశారు. పలు రాష్ట్రాల అధ్యక్షుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన నడ్డా... తమిళనాడు అధ్యక్షుడు అన్నామలై పని తీరు అద్భుతంగా ఉందని ప్రశంసించినట్లు సమాచారం. కేరళ,కర్ణాటక రాష్ట్రాల బిజెపి అధ్యక్షుల పనితీరు బాగా లేనందున వారిని మార్చాలని అధిష్ఠానం యోచన చేస్తుందని సమాచారం. ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. పలు రాష్ట్రాల బిజెపి అధ్యక్షులకు జేపీ నడ్డా క్లాస్ ఇచ్చారని సమాచారం. వివరాల ప్రకారం... ఈ సమావేశంలో దక్షిణాది ఎజెండాను రూపొందించాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రధాని మోడీ తొమ్మిదేళ్లలో చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని క్షేత్ర స్థాయిలోకి తీసుకెళ్లాలని పార్టీ నేతలకు బిజెపి చీఫ్ జేపీ నడ్డా ఆదేశించారు. ఉత్తరాదిన బలంగా ఉన్న పార్టీ దక్షిణాదిన బలోపేతం కాకపోవడానికి కారణాలపై ముఖ్యంగా చర్చించారు. ఈ సందర్భంగా పలు రాష్ట్రాల అధ్యక్షుల పనితీరుపై నడ్డా అగ్రహం వ్యక్తం చేశారు. పార్టీని పటిష్ట పరిచి బూత్ కమిటీలను పూర్తి చేయాలని నేతలకు నడ్డా ఆదేశించారు.దక్షిణ రాష్ట్రాల్లో పార్టీ బలోపేతం, పార్లమెంట్ సీట్ల సంఖ్య పెంపుపై కూడా చర్చలు జరిగినట్లు తెలుస్తోంది.

**తెలంగాణ ముఖ్య నేతలతో నడ్డా కీలక సమావేశం**

బిజెపి రాష్ట్ర కార్యాలయంలో 11 రాష్ట్రాల అధ్యక్షులు,సంస్థాగత ప్రధాన కార్యదర్శులతో ఉదయం నుంచి దాదాపు ఆరు గంటలకు పైగా జేపీ నడ్డా సమావేశం అయ్యారు. అనంతరం శంషాబాద్‌లోని నోవాటెల్ హోటల్‌లో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అధ్యక్షతన తెలంగాణ ముఖ్యనేతలతో నడ్డా కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తరుణ్‌చుగ్, ఈటల రాజేందర్, విజయశాంతి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడుని మార్పు తర్వాత తెలంగాణ బిజెపి నేతలతో నడ్డా తొలిసారి సమావేశమయ్యారు. రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం,నేతల మధ్య సమన్వయం అంశాలపై వారితో చర్చించారు. సమావేశం ముగిసిన తర్వాత రాత్రికి నోవాటెల్ హోటల్‌లోనే నడ్డా బస చేశారు. సోమవారం ఉదయం తిరిగి డిల్లీకి వెళ్లనున్నట్లు బిజెపి వర్గాలు తెలిపాయి.

# లారీని ఢీకొన్న కారు

≫ ప్రాణాలు గాలిలో కలసి పోయాయి. విజయవాడలో ఉద్యోగం చేస్తున్న తుంగ రమేష్‌బాబు ఆతని స్నేహితుడు నరసింహమూర్తిలతో కలసి తిరుమలేశుని దర్శనానికి కారులో బయలు దేరారు. శనివారం రాత్రి తిరుమలేశుని దర్శించుకున్న వారు ఆదివారం తిరుగుపయనమయ్యారు. దారిలో శివయ్యను దర్శించుకోటానికి వస్తున్నారు.శ్రీకాళహస్తి పొలిమేరల్లో మిట్ట కండ్రిగ వద్దకు రాగా ప్రమాదం జరిగింది.కారు శ్రీకాళహస్తి వైపు వస్తుండగా ఎదురుగా ఓ లారీ లోడ్‌తో తిరుపతి వైపు వెళుతుంది. కారుకు ఎదురుగా ఓ మోటార్ సైకిల్ రావటంతో దానిని తప్పించటానికి ప్రయత్నించగా ఎదురుగా వస్తున్న లారీని అదుపుతప్పి ఢీకొన్నట్లు సమాచారం.ఈ ప్రమాదంలో అక్కడికక్కడే ఆరుగురు మృతి చెందినట్లు పోలీసులు గుర్తించారు. చనిపోయిన వారిలో తుంగల రమేష్‌బాబు (47), తుంగల రాజ్యలక్ష్మి (40),జంధ్యాల శ్రీలత (42),పడమట రమణ (39),పడమట మూర్తి (47), పడమట అక్షయ (17)లు అక్కడికక్కడే మృతి చెందారు. కారులో ఉన్న తుంగల రమేష్‌బాబు కుమారుడు భరత్ (15) తీవ్ర గాయాలతో బయట పడినట్లు సమాచారం. అతన్ని శ్రీకాళహస్తిలోని ఓ కార్పొరేట్ వైద్యశాలలో చికిత్స అందిస్తున్నారు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుల కుటుంబాలకు సమాచారం అందించారు. రమేష్ తమ్ముడు బెంగుళూరులో ఉద్యోగం నిర్వహిస్తున్నారు.

## వారం - వర్జ్యం

**10-7-2023 సోమవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఆషాఢ మాసం, కృష్ణ పక్షం, కార్తి పునర్వసు
అష్టమి రా.11-13; రేవతి రా.11-54
వర్జ్యం మ.12-26 ల 01-57
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** కీర్తి ప్రతిష్టలు లభిస్తాయి. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**వృషభం:** అనుకోని సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు.

**మిథునం:** విలువైన వస్తువులు కొనుగోలు. ఆర్థికంగా బాగుంటుంది.

**కర్కాటకం:** ఉద్యోగం లభిస్తుంది. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**సింహం:** అనుకోని వార్తలు వింటారు. సామాన్య ధన లాభం పొందుతారు.

**కన్య:** తీర్థ యాత్రలు చేస్తారు. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**తుల:** ఆరోగ్య సమస్యలుంటాయి. వాహన యోగం. మనస్పర్థలకు అవకాశం.

**వృశ్చికం:** గృహ సౌఖ్యం. వాహన యోగం. క్రయ-విక్రయాలు సామాన్యం.

**ధనుస్సు:** ఉత్సాహంగా గడుస్తుంది. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**మకరం:** వ్యాపారులకు సమస్యలు. వివాదాలకు దూరంగా వుంటే మంచిది.

**కుంభం:** వృథా ఖర్చులుంటాయి. ఆకస్మిక సంఘటనలు జరుగుతాయి.

**మీనం:** విశేష వస్తువులు సమకూర్చుకుంటారు. ఆరోగ్య సమస్యలుంటాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



## శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో దేశప్రజలకు ఆయురారోగ్యాలు

### సుగుణేంద్రతీర్థస్వామి

**తిరుమల,జులై 9 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి కరుణాకటాక్షాలతో దేశప్రజలందరికీ ఆయురారోగ్యాలు కలగాలని, సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు ఉడిపి పుత్తిగిమఠం పీఠాధిపతి సుగుణేంద్రతీర్థస్వామి తెలిపారు. ఆదివారం ఉదయం శిష్యులతో కలసి ఆలయం వద్దకు వచ్చిన సుగుణేంద్రతీర్థస్వామి శిష్యులకు ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, వసతికల్పన విభాగం డిప్యూటీ ఇఒ పి.హరీంధ్రనాథ్, ఆలయ పేష్కార్ శ్రీహరి, ఆలయ అర్చకులు సాంప్రదాయంగా స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకుని తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం బంగారువాకిలి ముందు కొలువైన గోవిందుని మూలవిరాట్టును దర్శించుకుని కానుకలుసమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదా శీర్వచనం చేశారు. డిప్యూటీ ఇఒలు లోకనాథం, హరీంధ్రనాథ్ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## వారాంతంలో కొండపై భక్తుల లైన్లు కిలోమీటర్లు

### శిలాతోరణం వరకు బారులు

**తిరుమల, జులై 9ప్రభాతవార్తప్రతినిధి:** వేసవి సెలవులు ముగిసినా వారాంతం రెండవ శని, ఆదివారాలు కలసిరావడంతో ఏడుకొండల్లో భక్తులు భారీగా చేరారు. శనివారం ఉదయం నుండి ఆదివారం సాయంత్రం వరకు కూడా కొండపై భక్తుల రద్దీ తగ్గలేదు. ఆదివారం ఉదయానికి సామాన్యభక్తుల లైన్లు నాలుగుకిలోమీటర్లు వెలుపల శిలాతోరణం వరకు చేరాయి. వెలుపల క్యూలైన్లలో ఉన్న భక్తుల కష్టాలు వర్ణనాతీతంగా మారాయి. వేకువజామున 4గంటలకే వెలుపల శిలాతోరణం చేరడంతో అంతకంతకూ భక్తుల రద్దీ పెరిగింది. వైకుంఠం క్యూకాంప్లెక్స్ 1,2,కంపార్టుమెంట్లు నిండిపోయి, నారాయణగిరిషెడ్లు భక్తులతో కిటకిటలాడాయి. స్వామివారి సర్వదర్శనానికి ఉదయానికి 24గంటల సమయం నిరీక్షించారు. దేవదేవుని దర్శనం కోసం ఓ వైపు భక్తులు గంటలు తరబడి నిరీక్షిస్తుండగా మరోవైపు దర్శనానంతరం లడ్డూ ప్రసాదాల కోసం లడ్డూవితరణ శాలలో పూర్తిగా భక్తజనసంద్రంగా మారింది. అన్ని కౌంటర్లలో లడ్డూలు జారీచేసినా భక్తులు భారీగా రావడంతో కిటకిటలాడాయి. ఓ దశలో భక్తులు అడిగనన్ని లడ్డూల కోసం కౌంటర్‌లలోని సిబ్బందితో గొడవకు దిగారు. భక్తుల రద్దీ విపరీతంగా పెరగడంతో ప్రతి భక్తునికి 4లడ్డూలు మాత్రమే జారీచేశారు. ఇక 10,500 రూపాయలు శ్రీవాణి బ్రేక్ దర్శనాల టిక్కెట్ల కోసం అదనపు ఇఒ క్యాంపు కార్యాలయం వద్ద భక్తులు బారులుతీరారు.

రోజుకు ఆఫ్‌లైన్‌లో 400 టిక్కెట్లు తిరుమలలోనే జారీచేస్తుండటంతో ఈ టిక్కెట్లకు భక్తుల నుంచి అనూహ్యంగా స్పందన వస్తోంది. ఈ టిక్కెట్లు కూడా దొరకక భక్తులు వెనుదిరుగుతున్నారు. ఆఫ్‌లైన్‌లో శ్రీవాణి బ్రేక్ దర్శనం టిక్కెట్లు సంఖ్య మరికొంత పెంచాలని పలువురు భక్తులు అభిప్రాయం వెలిబుచ్చారు.

కాగా ఆదివారం సాయంత్రం వరకు 51వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. శనివారం రాత్రివరకు 87వేలమంది భక్తులకు మహాలఘులో దర్శనం చేయించారు. భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు, మంచినీరు, మజ్జిగ పంపిణీ చేస్తున్నారు.

## నేటి నుంచి సీమలో వారం పాటు రైళ్ల రద్దు

**గుంతకల్లు రైల్వే, జులై 9 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే, గుంతకల్లు డివిజన్ పరిధిలో జరుగుతున్న మౌలిక సదుపాయాల కల్పన పనుల కారణంగా తిరుపతి-కాట్పాడి-తిరుపతిల మధ్య తిరిగే నెంబర్ 07581/07660 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 10 సోమవారం నుంచి 16 వరకు వారం రోజులపాటు రద్దు చేశారు. అలాగే విల్లుపురం-తిరుపతి-విల్లుపురంల మధ్య తిరిగే నెంబర్ 06854/43 మరో ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 10 నుంచి 16 వరకు కాట్పాడి-తిరుపతి-కాట్పాడిల మధ్య పాక్షికంగా రద్దు చేశారు.

## ఆర్బిటర్ లేకుండా ల్యాండర్, రోవర్లతోనే

# చంద్రయాన్-3 ప్రయాణం

### మూడోసారి జాబిల్లి యాత్రకు కొన్ని మార్పులు



ఈ నెల 14న ప్రయోగించనున్న చంద్రయాన్-3 ఉపగ్రహం

**శ్రీహరికోట (తడ), జూలై 9 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ చంద్రయాన్-3లో కొన్ని మార్పులు చేసింది. ఈ నెల 14న ఎల్‌విఎం3-ఎం4 రాకెట్ ద్వారా చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని ప్రయోగిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికి రెండు జాబిల్లి యాత్రలు ముగిశాయి. అవి సాంకేతికంగా ఫెయిల్యూర్ అయినప్పటికీ పరిశోధనలో విజయం సాధించాయి. ఈ సారి చంద్రయాన్-3 సాంకేతికంగా కూడా సక్సెస్ సాధించాలన్న లక్ష్యంతో ఇస్రో శాస్త్రవేత్తలు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఈ చంద్రయాన్‌ను రూపొందించారు. గతంలో జరిగిన జాబిల్లి యాత్రలను ఒకసారి పరిశీలిస్తే... 2008 అక్టోబర్ 22న పిఎస్ఎల్‌వి సి-11 రాకెట్ ద్వారా చంద్రయాన్-1 ప్రయోగించారు. 1380 కిలోల బరువు ఉన్న ఈ ఉపగ్రహం అదే ఏడాది నవంబర్ 14న చంద్రునిపై దిగి పరిశోధనలు చేయాల్సి ఉంది. అప్పట్లో ఈ ఉపగ్రహంలో ఆర్బిటర్‌తో పాటు మూన్ ఇంపాక్ట్ ప్రోబ్‌ను అమర్చి పంపించారు. 312 రోజుల తర్వాత చంద్రయాన్-1తో భూకేంద్రాలకు సంబంధాలు తెగిపోయాయి. అయితే అప్పటి ప్రయోగం 95 శాతం సక్సెస్ అయినట్లు శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఇక చంద్రయాన్-2 ఉపగ్రహాన్ని 2019 జూలై 22న జిఎస్ఎల్‌వి-మార్క్3 రాకెట్‌ద్వారా ప్రయోగించారు. వాస్తవానికి ఈ ప్రయోగం జూలై 14నే జరపాల్సి ఉన్నప్పటికీ ఆఖరి క్షణంలో సాంకేతిక కారణాలతో నిలిచిపోయింది. ఎట్టకేలకు జరిగిన ప్రయోగం పాక్షిక విజయాన్ని సాధించింది. చంద్రయాన్-2లో 2379 కిలోల ఆర్బిటర్, 1471 కిలోల ల్యాండర్, 27 కిలోల రోవర్‌లను ఉపయోగించారు. అయితే విక్రమ్ పేరుతో నిర్మించిన ల్యాండర్ చంద్రునిపై సాఫ్ట్ ల్యాండింగ్ జరగక పోవడంతో అందులోని ప్రజ్ఞాన్ రోవర్‌తో పాటు నిరుపయోగమైంది. ఆర్బిటర్ మాత్రం చాలాకాలం చంద్రుని చుట్టూ తిరిగి తన పరిశోధనలు అందించింది. అప్పట్లో ఇస్రో శాస్త్రవేత్తలు 98శాతం ఈ ప్రయోగం విజయవంతమైనట్లు స్పష్టం చేశారు. ప్రస్తుతం చంద్రయాన్-3లో ఆర్బిటర్‌ను ప్రవేశపెట్టలేదు. కేవలం ల్యాండర్, రోవర్‌లను ఈ ప్రయోగంలో చేర్చారు. 3900 కిలోల బరువు ఉన్న ల్యాండర్, రోవర్, ఇతర ఉపకరణాలను ఎల్‌విఎం3-ఎం4 భారీ రాకెట్ మోసుకెళ్లనుంది.

2023 జూలై 14న ముహూర్తం కుదిరింది. ఈ ప్రయోగాన్ని పూర్తిగా విజయవంతం చేసి అమెరికా, రష్యా, చైనాలకు ఏమాత్రం తాము తీసిపోమని ప్రపంచానికి ప్రకటించాలని ఇస్రో శాస్త్రవేత్తలు కృషి చేస్తున్నారు. భారత ప్రభుత్వం 615 కోట్ల రూపాయలను ఇందుకోసం వెచ్చించింది. చంద్రుని దక్షిణ ధ్రువంపై ల్యాండర్, రోవర్‌లు క్షేమంగా, అత్యంత భద్రంగా సాఫ్ట్ ల్యాండింగ్ అయితే ఒక మూన్ డేలో జాబిల్లిపై పరిశోధనలు చేసి ప్రపంచ అంతరిక్ష శాస్త్రవేత్తలకు అందించాల్సి ఉంది.

## పర్యావరణ పరిరక్షణకు తిరుమలలో

# స్టెయిన్‌లెస్ స్టీల్ చెత్తబుట్టలు

### రూ.3.10 కోట్లతో ఏర్పాటుకు ప్రతిపాదనలు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** శేషాచలంకొండల్లో తిరుమల క్షేత్రంపై సంపూర్ణప్లాస్టిక్ నిషేధం అమలులో ఇప్పటికే పూర్తిగా విజయవంతమైన తిరుమల తిరుపతి దేవస్థానం ప్రస్తుతం చెత్తసేకరణకు వినియోగిస్తున్న ప్లాస్టిక్ చెత్తబుట్టల స్థానంలో స్టెయిన్‌లెస్‌స్టీల్ చెత్తబుట్టలు వినియోగించే దిశగా అడుగులు వేస్తోంది. తొలివిడతలో తిరుమలలో ఈ స్టీల్ చెత్తబుట్టలు ఏర్పాటుకు ధర్మకర్తలమండలి ఆమోదించింది. ఇందుకు అవసరమైన 3.10కోట్ల రూపాయలు బడ్జెట్‌ను ఆమోదించిన విషయం విదితమే. అన్ని ప్రాంతాల్లో రానున్న నెలరోజుల్లో ఈ స్టీల్ చెత్తబుట్టలు దర్శనమివ్వనున్నాయి. కలియుగ వైకుంఠం తిరుమలకు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం రోజువారీగా లక్షమంది వరకు భక్తులు వస్తుండగా వారాంతం, ప్రత్యేక పర్వదినాల్లో ఈ సంఖ్య మరింత పెరుగుతుంది. భక్తుల తాకిడి ఎక్కువైతే చెత్తచెదారం కూడా మరింత అధికంగానే ప్రోగవుతుంది. తిరుమలకొండపై టిటిడి కార్యాలయాలు, భక్తుల తాకిడి ఉండే సిఆర్‌ఓ, ఎంబిసి, పద్మావతి విచారణ కార్యాలయం, సేవాసదన్ 1,2, ప్రాంతాలు, సామాన్యభక్తుల నుంచి ధనవంతుల వరకు బసచేసే కాటేజీలు, విశ్రాంతి భవనాలు, అతిధిగృహాల గదుల్లో రోజువారీగా 25టన్నుల వరకు చెత్త ప్రోగవుతుంది. వారాంతం, రద్దీపెరిగిన రోజుల్లో అదనంగా మరో 10టన్నుల వరకు చెత్తసకరణ జరుగుతుంది.

ఈ చెత్తనంతా తిరుమలకు సమీపంలోని పాపవినాశనం మార్గంలోని కాకులకొండ వద్దకు చేర్చి అక్కడ ఎరువు తయారీకి వినియోగి స్తున్నారు. ఇలా చెత్తసేకరణలో టిటిడి ప్రత్యేక దృష్టి సారించింది. ఇందుకోసం ప్రత్యేకంగా టిటిడిలో ఆరోగ్య విభాగం, పారిశుధ్యం విభాగాలు ఉండి సుమారుగా 3వేలమంది వరకు కార్మికులు సేవలందిస్తున్నారు. ప్రతిరోజూ నిరంతరాయంగా తిరుమలకొండపై పూర్తిగా చెత్తసేకరణచేసి లారీల్లో తరలిస్తారు. ఇందుకోసం ఎన్నోఏళ్లుగా ప్లాస్టిక్ చెత్తబుట్టలు వినియోగిస్తున్నారు. అయితే తిరుమలలో పర్యావరణ పరిరక్షణతో బాటు కాలుష్యనియంత్రణకు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు నాలుగు సంవత్సరాల క్రిందట తగిననిర్ణయం తీసుకున్నారు. పూర్తిస్థాయిలో తిరుమలలో ప్లాస్టిక్ వస్తువులు, ప్లాస్టిక్ సంచులు వినియోగం నిషేధించాలని, అదే సమయంలో ప్లాస్టిక్ మంచి నీటి సీసాలు నిషేధించారు. ఈ నిషేధాన్ని కఠినంగా అమలుచేశారు. వాటి స్థానంలో స్టీల్,రాగితో తయారు చేసిన మంచి నీటి సీసాలను వినియోగించేలా అందుబాటులోకి తీసుకువచ్చారు. అంతేగాక అతిధి గృహాలు, కాటేజీల వద్ద ఆర్‌ఓ నీటిప్లాంట్‌లు ఏర్పాటుచేసి, కాగితపు గ్లాజులను భక్తులకు అందుబాటులో ఉంచారు. కొండపై ప్లాస్టిక్ వస్తువులు, సంచులు కనబడవు. ఇంకా తిరుపతి నుంచి వచ్చే భక్తులు,యాత్రికులు, ఉద్యోగులుకూడా ప్లాస్టిక్ మంచినీటి సీసాలు తీసుకురాకుండా చర్యలు చేపట్టారు. ఇదంతా పక్కాగా అమలవుతుండటంతో పర్యావరణ పరిరక్షణ జరుగుతుంది. ఇదే సమయంలో టిటిడి చెత్తసేకరణకు అనేక చోట్ల వినియోగిస్తున్న ప్లాస్టిక్ చెత్తబుట్టల స్థానంలో స్టెయిన్‌లెస్ స్టీల్ చెత్తబుట్టలు వినియోగించాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఆలోచన చేసి తగిన విధంగా అడుగులు వేశారు. ఇందుకు టిటిడి ఉద్యోగులు, అధికారుల కార్యాలయాల వద్దనేగాక అతిధి గృహాలు, కాటేజీలు, విశ్రాంతి భవనాలు ప్రాంతాల్లో కూడా స్టెయిన్‌లెస్ స్టీల్ చెత్తబుట్టలు ఏర్పాటు దిశగా ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఇందుకు 3.10కోట్ల రూపాయలు నిధులు కూడా మంజూరుచేస్తూ పాలకమండలి ఆమోదించింది. ఇవన్నీ మరోనెల రోజుల్లో కార్యరూపం దాల్చనుంది. భారీ మొత్తంలో చెత్తసేకరణకు పెద్దపెద్ద స్టీల్ చెత్తబుట్టలు రానున్నాయి.

## మహిళపై యాసిడ్ పోసి హత్యాయత్నం

### ఘటనలో మరో ఇద్దరికి తీవ్రగాయాలు

**విజయవాడ,జులై9,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లాలో ఓ ఘాతుకం చోటు చేసుకుంది.తనతో సహజీవనం చేస్తున్న సహచరిణిని, ఆమె బిడ్డలను యాసిడ్ పోసి హత్యచేసేందుకు ప్రయత్నించాడో వ్యక్తి.జిల్లాలోని నందిగామ మండలం అయితవరం ఈ ఘటన చోటు చేసుకుంది.ఈ ఘటనలో గాయపడిన ముగ్గురిని నందిగామ ప్రభుత్వాస్పత్రిలో ప్రాథమిక చికిత్స అనంతరం అక్కడి వైద్యుల సూచన మేరకు విజయవాడ గొల్లపూడిలోని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రికి తరలించారు.వివాహమై భర్తతో విడిపోయిన తిరుపతమ్మ అనే యువతి తన కుమారుడితో కలిసి నివశిస్తుంది. ఆమె ఇటీవల సోషల్‌మీడియాలో పరిచయమైన మణిసింగ్‌తో ప్రేమలోపడింది.అది సహజీవనానికి దారి తీసింది.ఈ క్రమంలో అనారోగ్యానికి గురైన మణిసింగ్‌కు వైద్య చికిత్స తిరుపతమ్మమే చేయిస్తుంది. అయితే అతన్ని దూరంగా ఉంచుతుంది.తన సహచరిణి పట్ల అనుమానం పెరిగింది.ఆమె తనను విడిచిపెట్టాలని చూస్తుందని అపోహపడ్డాడు. ఆమెకు మరొకరితో కుటుంబ సభ్యులు వివాహంచేస్తారనే కొందరు చెప్పిన మాటలు విన్నాడు.దాంతో తిరుపతమ్మపై కక్షపెట్టుకున్నాడు.

ఆమెను చంపాలనే ఆలోచనకు వచ్చాడు.ఈ క్రమంలో తిరుపతమ్మ తన కుమారుడు,బంధువుల అమ్మాయితో కలిసి ఇంట్లో నిద్రిస్తుండగా శనివారం అర్ధరాత్రి సమయంలో యాసిడ్ తెచ్చి ఆమెను చంపెందుకు యాసిడ్ పోసాడు.ఈ ఘటనలో నిద్రిస్తున్న ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు.వారు కేకలు వేయడంతో పక్కింటి వాళ్ళు వచ్చి,వారిని 108 అత్యావసర వైద్యసేవల వాహనంలో ఆస్పత్రికి తరలిచచారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.మరో వైపు అతని దుశ్చర్య కారణంగా గాయపడ్డ తిరుపతమ్మ,ఆమె కుమారుడు, బంధువల అమ్మాయి పరిస్థితి ఆందోళనకరంగా ఉందంటున్నారు.

## విఆర్వో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడుగా భూపతిరాజు



ప్రమాణ స్వీకారం చేస్తున్న ఎన్నికైన అసోసియేషన్ సభ్యులు

**విజయవాడ, జులై 9, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ విలేజ్ రెవెన్యూ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడుగా భూపతిరాజు రవీంద్రరాజు, కార్యదర్శిగా ఎమ్ అప్పలనాయుడు ఎన్నికయ్యారు. ఆదివారం గాంధీనగర్ ఫిలిం చాంబర్ హాల్లో జరిగిన ఎన్నికల్లో ఘన విజయం సాధించిన భూపతిరాజు రవీంద్రరాజు మాట్లాడుతూ అసోసియేషన్ కృషితో అనేక విజయాలు సాధించడం జరిగిందని అన్నారు. జీవో నెం.64 ద్వారా విఆర్వోల పదోన్నతులు చట్టబద్ధత, బయోమెట్రిక్ హాజర్ మినహాయింపు, సర్వీస్ రూల్స్ సవరణ, జాబ్ చార్టెడ్‌లో అనేక విధులను సచివాలయ ఉద్యోగులకు బదలాయించుకోవడం ద్వారా పని భారాన్ని తగ్గించుకోగలమని ఆయన అన్నారు.

జీవో 658 ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్‌రెడ్డి, రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాద్ ద్వారా సాధించుకోవడం జరిగిందని అన్నారు. కారుణ్య నియామకాలు సాధించడం గతంలో విఆర్వో మరణిస్తే గ్రేడ్-2 విఆర్వో ఇచ్చి 15వేల వేతనం వచ్చే, నేటి విఆర్వోలు మరణిస్తే జూనియర్ అసిస్టెంట్‌గా నియమించేలా సంఘం చేసిన కృషి ఫలితంగా పశ్చిమ గోదావరి జిల్లాలో విఆర్వో కుటుంబానికి న్యాయం జరిగిందన్నారు. లీవ్స్ సర్వీస్ మేటర్స్ అన్ని తాసిల్దార్ పరిధిలో ఉండే విధంగా పార్ట్‌టైమ్ విఆర్వోలకి పదివేల పారితోషికం ఇవ్వడం ద్వారా వారి ఆత్మాభిమానాన్ని ఇనుమడింపచేసి వారి కుటుంబాలను ఆదుకోవడం జరగిందన్నారు. విఆర్వోల పరిష్కారానికి సంఘంద్వారా కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో చిరంజీవిరావు, సుగుణ, నాగసాయి ఎన్నికలకు పర్యవేక్షణదారులుగా వ్యవహరించారు. ఏపి ప్రభుత్వ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఛైర్మన్ కాకర్ల వెంకటరామిరెడ్డి, ఏపి జిఇఎ రాష్ట్ర కార్యదర్శి ఆస్కారరావు, ఏపి రెవెన్యూ జెఎసి ఛైర్మన్ వాసా దివాకర్ తదితరులు పాల్గొన్నారు.



## భక్తిభావాన్ని పంచిన తొలివిడత అయోధ్యకాండ అఖండపారాయణం

**తిరుమల,జులై 9ప్రభాతవార్తప్రతినిధి:** లోకక్షేమం కాంక్షిస్తూ తిరుమల పుణ్యక్షేత్రంలో నాదనీరాజనం వేదికపై తిరుమల తిరుపతి దేవస్థానం వేదపండితులు, అర్చకులు, పండితులు చేపట్టిన అయోధ్య కాండ పారాయణంలో ఆదివారం ఉదయం అఖండ పారాయణం జరిగింది. అయోధ్యకాండ పారాయణం ప్రారంభమైన తరువాత ఆదివారం ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు తొలిసారిగా 1నుండి 3సర్గల వరకు 156 శ్లోకాలను పారాయణం చేశారు. వేదపండితులు అఖండ పారాయణం చేయగా భక్తులు వారిని అనుసరించి శ్లోకపారాయణం ముక్తకంఠంతో చేశారు. నాదనీరాజనం వేదికపై సీతారామలక్ష్మణ ఉత్సవమూర్తులను కొలువుదీర్చి వారి సమక్షంలో అయోధ్యకాండ అఖండపారాయణం చేశారు. ధర్మగిరి వేదపాఠశాల పండితులు ఆచార్య రామానుజాచార్యులు, అనంత గోపాలకృష్ణ, పివిఎన్ఎస్ మారుతి శ్లోక పారాయణం భక్తితో చేపట్టారు. పారాయణం ప్రారంభానికి ముందు టిటిడి అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు ఉదయభాస్కర్ బృందం భజనకీర్తనలను ఆలపించారు. చివరగా ఉత్సవమూర్తులకు కర్పూర హారతులిచ్చి భక్తులకు ఆశీస్సులందజేశారు. ఈ అఖండపారాయణంలో ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, ధర్మగిరి వేదవిజ్ఞానపీఠం ప్రిన్సిపాల్ ఆచార్య కుప్పా శివసుబ్రమణ్య అవధాని, పండితులు, భక్తులు పాల్గొన్నారు.

## ఎస్వీగోశాలలో మరో రికార్డు!

### అద్దెగర్భంతో సాహివాల్ ట్విన్స్ ఆవుదూడల జననం

**తిరుమల, జులై 9ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతిదేవస్థానం పూర్తిగా దేశీయగోవుల పోషణపై దృష్టిసారించి, ఆదిశగా 200వరకు దేశీయగోవులను తీసుకువచ్చి ఇక్కడ పూర్తిగా స్వచ్ఛమైన పాలు, పెరుగు, నవనీతం, నెయ్యిసేకరించి గోవిందుని సేవలో వినియోగిస్తున్నారు. తిరుమల, తిరుపతి లోని ఎస్వీగోశాలలో దేశీయ గోవులను పోషించడానికి, ఉత్పత్తిచేయడానికి ఇప్పటికే చేపట్టిన అద్దెగర్భంతో దూడలజననంలో రెండవసారి రికార్డు సృష్టించారు. తొలివిడతగా అద్దెగర్భంతో సాహివాల్ ఆవుదూడకు జన్మనిచ్చిన దేశీవాళీ గోవు గిర్‌ఆవు అద్దెగర్భంలో పిండమార్పిడి పద్దతిలో రెండవసారి శనివారం రాత్రి ట్విన్స్ సాహివాల్ అవుదూడలు జన్మించాయి. ఇప్పటికే దేశీయ సాహివాల్ దూడల పుట్టుకపై టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. గోశాలలో దేశీయ గోవులను అభివృద్ధి చేయాలని నిర్ణయించారు.

సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధిచేసిన రెండు పిండ మార్పిడులను గిర్ ఆవు అద్దెగర్భంలో ప్రవేశ పెట్టి రెండు దూడలకు జన్మనిచ్చేలా చూశారు. సాధారణంగా అద్దెగర్భంలో రెండు పిండాలు ప్రవేశ పెట్టినా రెండు దూడలు పుట్టడం అరుదుగా భావిస్తున్నారు. ఎస్వీ పశువైద్య విశ్వవిద్యాలయం, ఎస్వీ గోశాలల వైద్యులు సంయుక్తంగా దేశవాళీ గోవులను అభివృద్ధిచేసే దిశగా చర్యలు తీసుకున్నారు.

## రేపు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

### అష్టదళ పాదపద్మారాధన సేవ రద్దు

**తిరుమల, జులై 9ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 17వతేదీ సోమవారం జరిగే ఆణివార ఆస్థానం పర్వదినం పురస్కరించుకుని రేపు మంగళవారం ఆలయంలో "కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం" నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఉదయం 6గంటలకు ఒక మహాయజ్ఞంలా జరిగే ఈ కార్యక్రమం సుమారు ఐదుగంటల పాటు కొనసాగుతుంది. తిరుమంజనం కార్యక్రమం సందర్భంగా మంగళవారం విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుచేశారు. ముందు రోజు నేడు సోమవారం విఐపి బ్రేక్ దర్శనాలకు సిఫార్సులేఖలు స్వీకరించరు. ప్రోటోకాల్ విఐపిలు స్వయంగా వస్తే అనుమతినిస్తారు. ఉదయం ఆలయంలోపల మూలవిరాట్టును తెల్లనివస్త్రంతో కప్పి ఆలయంలోపల ఉప ఆలయాలు, బంగారువాకిలి, ఆనందనిలయం పరిసరాలు, మహద్వారం వరకు సుగంధద్రవ్యాలు కలగలిపిన నీటితో శుద్ధిచేస్తారు. అనంతరం ఆలయ అర్చకులు ఆగమోక్తంగా పూజాది కార్యక్రమాలు నిర్వహించి మధ్యాహ్నం12గంటలకు భక్తులకు స్వామివారి దర్శనం కల్పిస్తారు. రేపుఆలయంలో జరిగే అష్టదళపాదపద్మారాధన సేవ రద్దుచేశారు.

## పవన్ రాజకీయాలంటే ఓ వెబ్ సీరిస్ అనే రీతిలో వ్యవహారిస్తున్నారు: మంత్రి గుడివాడ



**విజయవాడ, జులై9, ప్రభాతవార్త ప్రతినిధి:** రాజకీయాలంటే ఓ వెబ్ సీరిస్ అనే రీతిలో జెఎస్పీ నేత పవన్ కల్యాణ్ వ్యవహారిస్తున్నారని ఏపీ పరిశ్రమలశాఖ గుడివాడ అమర్నాథ్ ఆరోపించారు. ఆయన ఆదివారం మీడియాకు విడుదల చేసిన సమాచారాన్ని అనుసరించి మంత్రి అమర్నాథ్ పవన్ కల్యాణ్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుని పడ్డారు.రాజకీయం అంటే సినిమాటిక్‌గా పవన్ భావిస్తున్నారన్నారు.ఆయన వారాహి అనే పేరుతో నారాహి యాత్రను చేపట్టా రన్నారు. బాగానే ఉంది దీని సంబంధించి పవన్ మొన్నటి వరకు యాత్ర పార్ట్-1 నిర్వహించానని, ఇప్పుడు పార్ట్-2 నిర్వహిస్తున్నానని చెబుతున్నారన్నారు. ఇది విచిత్రంగా ఉందన్నారు.రాజకీయం అంటే ఏమన్నా ఇటిటి వెబ్‌సిరిస్ కాదన్నారు.పవన్ సినిమాల్లో హీరో, రాజకీయాలో సైడ్ క్యారెక్టర్ అని విమర్శించారు. వారాహి యాత్ర పవన్ వారం చేయగానే మంచాన పడ్డారు. మళ్లీ నాలుగురోజుల రెస్ట్ తీసుకుని, ఇప్పుడు పార్ట్-2 అంటూ వచ్చారన్నారు. మిమ్మల్ని హీరోని చేయాలని మీ పార్టీ నాయకులు అనుకుంటుంటే, పక్క సినిమా హీరో పక్కన నిలుచుంటారు, అక్కడే సినిమాలో విలన్ చంద్రబాబు అన్నారు.

175 సీట్లలో పోటీ చేసి, అధికారంలోకి రావాలని ప్రయత్నం చేస్తే ఎప్పుడో ఒకప్పుడు ప్రజలు అవకాశం ఇవ్వొచ్చునన్నారు. చంద్రబాబు తోక పట్టుకుంటే, కుక్కతోక పట్టుకుని గోదావరి ఈదుతామంటే ఎలా అన్నారు. చంద్ర బాబును భుజాన వేసుకుని తిరగడానికి రాజకీయ పార్టీ దేనికి అని మంత్రి అమర్నాథ్ ప్రశ్నించారు. 175 సీట్లు ఎలా కొట్టాలా ! అని మేం చూస్తుంటే, అసలు 175 సీట్లలో అభ్యర్థులను ఎలా పెట్టాలా అని చంద్రబాబు, పవన్ ఆలోచిస్తున్నారు.ఎంత తేడా ఉందన్నారు.175 సీట్లలో పోటీ చేసేందుకు కుడా వాళ్లకు అభ్యర్ధులు లేరు, అలాంటి మీకు, మాకుపోటీనా?మీరు ఎన్ని యాత్రలుచేసినా 2019 ఎన్నికల ఫలితాలే రిపీట్‌హ అవుతాయన్నారు.

## ఎసి ప్రయాణికులను ఆకర్షించేందుకు 25 శాతం చార్జీలు తగ్గించిన రైల్వే

**గుంతకల్లు రైల్వే, జులై 9 ప్రభాతవార్త:** రైల్వే శాఖ దేశ వ్యాప్తంగా ప్రారంభిస్తున్న వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లతోసహా, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన అనుభూతి, విస్టాడామ్ ఎసి బోగీల్లో సిట్టింగ్ సదుపాయం గల అన్ని రైళ్లలో వేసవికాలం ముగిసి, వర్షాకాలం ప్రారంభం కావడంతో ఎసి బోగీల్లో ప్రయాణించేవారి సంఖ్య తగ్గడంతో ఎసి బోగీల ప్రయాణికులను ఆకర్షించేందుకు రైల్వేశాఖ 25 శాతం మేర చార్జీలను తగ్గించాలని నిర్ణయించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. అన్ని రైళ్లకు సంబంధించిన ఎసి చైర్‌కార్, ఎగ్జిక్యూటివ్ తరగతుల్లో ప్రయాణించే ప్రయాణికులను ఆకర్షించేందుకు రైల్వేశాఖ తాజాగా ఈ నూతన విధానానికి శ్రీకారం చుట్టింది. నిర్ధేశిత సెక్షన్లలో గత 30 రోజుల్లో 50 శాతం కంటే ఆక్యుపెన్సీ రైళ్లలో ఈ మేరకు చార్జీలు తగ్గించాలని రైల్వే మంత్రిత్వశాఖ, రైల్వే జోన్‌లన్నింటికీ ఆదేశించింది. తగ్గించిన ఈ ధరలు వెంటనే అమలులోకి వచ్చాయని, తాజాగా ప్రవేశ పెట్టిన ఈ నూతన పథకం ఏడాది పాటు అమలులో ఉంటుంది. అయితే మొదటి చార్జ్ రూపొందించే వరకు, కరెంట్ బుకింగ్ సమయంలో బుక్ చేసుకున్న టికెట్లకు 25 శాతం చార్జీల తగ్గింపు ఉటుంది. ప్రయాణ సమయంలో టిటిఈ ద్వారా కూడా డిస్కౌంట్ లభిస్తుంది. రిజర్వేషన్, సూపర్‌ఫాస్ట్, సేఫ్టీ వంటి ప్రత్యేక చార్జీలతోపాటు, జిఎస్‌టి వంటి అదనపు చార్జీలు మాత్రం యదావిధిగా కొనసాగిస్తున్నట్లు రైల్వే ప్రకటించింది.

10-7Pg4 :Layout 1 7/10/23 12:07 AM Page 1



వార్త

నాలుకను అదుపులో ఉంచితే ప్రపంచమే నీ వశం అవుతుంది.

-సత్యసాయి బాబా

# క్రికెట్‌లోను తగ్గని పాకిస్థాన్ లొల్లి!

ఎప్పుడు ఏ పరిస్థితి ఎదురయినా సరే భారత్‌ను ఆడిపోసుకోవడం దాయాది దేశానికి పరిపాటిగా మారుతూ వస్తోంది. రాజకీయాలనుంచి భౌగోళిక ఉద్రిక్తతలపైన, ఆర్థిక వాణిజ్యరంగాల్లోను ఏరంగంలోకూడా భారత్‌ను వదిలి పెట్టిన పాపానపోలేదు. చివరకు ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ పొందిన క్రికెట్‌లోకూడా పాకిస్థాన్ లొల్లి చేస్తూనే ఉంది. ఈ యేడాది పాకిస్థాన్ నిర్వహించాల్సి ఉన్న ఆసియాకప్‌కు రాకుంటే తాము వన్డే వరల్డ్‌కప్‌కు రాబోమంటూ ఖరాఖండిగా తేల్చిన పాకిస్థాన్ ఒకవేళ భారత్ జట్టు పాకిస్థాన్‌లో పర్యటిస్తే వారి భద్రతకు పూచీగా నిలుస్తుందా అన్నది మాత్రం స్పష్టత ఇవ్వలేదు. ఈ పరిస్థితుల్లో 2020 నుంచి కూడా పాకిస్థాన్‌లో పర్యటించేందుకు భారత్ జట్టు భద్రతా కారణాలరీత్యా వెళ్లడం మానుకుంది. ఈసారి కూడా ఆసియాకప్ పోటీలు పాకిస్థాన్‌లోనే జరిగితే అందుకు వెళ్లబోమని భారత్ తెగేసి చెప్పింది. దీనితో పాకిస్థాన్ కూడా అందుకు ప్రతిగా తాము వన్డే వరల్డ్‌కప్‌కు ఆతిథ్యం ఇస్తున్న భారత్‌కు వెళ్లబోమంటూ భీష్మించుకుని కూర్చుంది. ఆసియా క్రికెట్ కౌన్సిల్ ఛైర్మన్‌గా బిసిసిఐ కార్యదర్శి జైషా వ్యవహరిస్తుండటంతో ఇపుడు ఐసిసి జోక్యం అనివార్యం కావడం అందుకు అనుగుణంగానే ఐసిసి పాకిస్థాన్ క్రికెట్‌బోర్డుకు క్లాస్ తీసుకోవడంవల్లనే ఇపుడు ఆసియా కప్ ఆతిథ్యానికి ఎట్టకేలకు హైబ్రిడ్ మోడల్‌కు అనుమతినిచ్చింది. గతనెల మధ్యస్తం వరకూ కొనసాగిన ఈ రగడచివరకు ఐసిసి జోక్యంతోనే సద్దుమణిగింది. నాలుగు మ్యాచ్‌లు పాకిస్థాన్‌లోను మిగిలిన తొమ్మిది మ్యాచ్‌లు శ్రీలంకలోను నిర్వహించేందుకు అంగీకారం కుదిరింది. అంతా బాగానే ఉంది. ఇపుడు వన్డే వరల్డ్‌కప్‌పరంగా చూస్తే పాకిస్థాన్ అనుసరించిన మొండివైఖరికి ఐసిసి ఝలక్ ఇచ్చిందనే చెప్పాలి. భారత్‌లో ఆడే పరిస్థితిలేదని, అందుకు భారత్ మాజట్టుకు జవాబుదారి అవుతుందా అంటూ లెక్కలేనన్ని ప్రశ్నలు గుప్పించింది. మాజీ ఛైర్మన్ రమీజ్‌రజా నుంచి ప్రస్తుత ఛైర్మన్ నజమ్‌సేథివరకూ నరేంద్రమోడీ స్టేడియంలో అయితే ఆడబోమని వేదికలు మార్చాలంటూ గొణిగింది. ఏదో ఒకరూపంలో భారత్‌కు క్రికెట్‌రంగంలో ఉన్న పట్టుపై దెబ్బకొట్టాలన్న కుట్రలే పాకిస్థాన్‌కు ఆదినుంచి ఆలవాటుగా మారాయి. వాస్తవానికి అఫ్ఘానిస్థాన్, బంగ్లాదేశ్, భారత్, నేపాల్, పాకిస్థాన్, శ్రీలంక దేశాలు ఆసియా క్రికెట్ మండలిలో సభ్యదేశాలుగా ఉంటున్నాయి. ఆసియా కప్ రగడ వీడిందనుకుంటే ఇపుడు భారత్ నిర్వహిస్తున్న వన్డే వరల్డ్‌కప్‌కు సవాలక్ష షరతులు విధించి పాకిస్థాన్ తన వక్రబుద్ధిని మరీ బయట పెట్టుకుంది. గతంలో క్రికెట్‌నుంచి రాజకీయాల్లోకి వచ్చి ప్రధాని అయిన ఇమ్రాన్ ఖాన్ హయాంనుంచి ప్రస్తుత షెహబాజ్ హుస్సేన్‌ప్రభుత్వంలో కూడా ఇదే లొల్లి కొనసాగుతోంది. భారత్‌కు తమ జట్టును పంపించేముందు పాకిస్థాన్ ఆడే మ్యాచ్‌లున్న వేదికలవద్ద భద్రతా ఏర్పాట్లు పరిశీలనకు ఒక ఉన్నతస్థాయి బృందాన్ని పంపించాలని నిర్ణయించింది. అక్టోబరులోప్రారంభిస్తున్న ఈటీమ్‌కు పాక్ విదేశాంగమంత్రి క్షుణ్ణంగా పరిశీలిస్తారు. అన్నికోణాలనుంచి భారత్‌వైపు నుంచి తమకు ఎదురయ్యే ముప్పు ఏదైనా ఉందా అంటూ శోధించి నివేదిక ఇచ్చినతర్వాత పాకిస్థాన్ తన దేశ క్రికెట్‌బోర్డుకు వన్డే వరల్డ్‌కప్ జట్టును పంపించేందుకు అనుమతినిస్తుంది. ఇప్పటికే ఐసిసి, బిసిసిఐలు వన్డేవరల్డ్‌కప్ షెడ్యూలును విడుదలచేసాయి. ఈతరుణంలో పాకిస్థాన్ జట్టు ఆడే మ్యాచ్‌లున్న క్రికెట్ నగరాలను సందర్శించి స్వయంగా గ్రౌండ్‌లోకి వెళ్లి అక్కడి భద్రతా ఏర్పాట్లను పరిశీలించి నివేదిక ఇస్తుంది. ఇందుకోసం పాక్ తాత్కాలిక ఛైర్మన్ జకాఅష్రాఫ్‌ను ఐసిసి సమావేశానికి హాజరుకావాలని ఆదేశించడంతో అటుగా ఇపుడు వన్డే వరల్డ్‌కప్‌పైనే చర్చించేందుకు వెళ్లారు. ఏది ఎలా ఉన్నా క్రీడలకు రాజకీయాలకు ముడిపెట్టి చూడటం మంచిపద్ధతి కానేకాదు. ప్రతిభ ఎక్కడ ఉన్నా ప్రోత్సహించి పైకి తీసుకురావడం పాలకుల ముందున్న తక్షణకర్తవ్యం. అంతేకాని భౌగోళిక ఉద్రిక్తతలు, రాజకీయాలు, కుట్రలు కుతంత్రాలు, మిలిటెంట్ల జొరబాట్లను ప్రోత్సహిస్తూ చివరకు ప్రపంచ వ్యాప్త ఆదరణ పొందిన క్రికెట్‌లోకూడా తనవంతు వక్రబుద్ధిని ప్రదర్శిస్తే పాకిస్థాన్‌ను ఆ దేశ క్రికెట్‌బోర్డును క్రికెట్ అభిమానులు క్షమించరు. ఎక్కడైనా మ్యాచ్‌లు ఆడతాం, ఏస్టేడియంలో ఎక్కడ నిర్వహించినా మా సత్తా చూపిస్తామని జబ్బలు చరుచుకుంటున్న పాక్‌జట్టును చూసిఅయినా ఆదేశం ఎందుకు ముందుకురావడంలేదన్నది అంతుబట్టని రహస్యం. కేవలం రాజకీయం కోసమేనా పాకిస్థాన్ ఈ నాటకాలు ఆడుతున్నదనడానికి అటు ఆసియాకప్, ఇటు వన్డేవరల్డ్‌కప్‌లో చూపుతున్న ఆంక్షలు, షరతులు ప్రత్యక్ష నిదర్శనంగా మారతాయనడంలో ఎలాంటి సందేహంలేదు. నిరంతరం సరిహద్దుల వెంబడి డ్రగ్స్ స్మగ్లింగ్‌ప్రోత్సహించడం, ఆపైన అంతర్జాతీయ సరిహద్దురేఖ వెంబడి మిలిటెంట్ చొరబాట్లను ప్రేరేపించడం భారత్‌లో అశాంతిని రెచ్చగొట్టాలన్న కుట్రలే తప్ప స్నేహపూరితవాతావరణంలో ఇరుదేశాలు కనీసం క్రికెట్‌లో అయినా చేయిచేయి కలిపి ముందుకు నడిస్తే ప్రపంచ దేశాలు సైతం ఎంతో సంతోషిస్తాయని పాకిస్థాన్‌కు ఇప్పటికీ తెలియడంలేదు. ఇమ్రాన్‌ఖాన్ హయాంలో పెచ్చుమీరిన ఉద్రిక్తతలను కనీసం షరీఫ్‌ప్రభుత్వంలో అయినా తగ్గుతాయని, ఇరుదేశాల మధ్య స్నేహం చిగురిస్తుందని అందరూ ఆశించారు. కనీసం క్రికెట్‌నుంచి అయినా ఆ మైత్రికి బీజం పడుతుందని క్రికెట్ అభిమానులు ఆశించారు. కానీ ఆ దిశగా ముందుకు అడుగులు పడలేదు సరికదా మరింతగా ఆంక్షలు పెడుతూ గొంతెమ్మ కోరికలు కోరి పాకిస్థాన్ మరోసారి క్రికెట్ ప్రపంచంలో చులకన అయిందని తెలుసుకోకపోతే క్రీడలరంగంలో కూడా అభాసుపాలు కాకతప్పదు.

మానవునికి తెలిసిన అతి ప్రాచీనమైన దివ్య ఔషధం ఊరట కలిగించే మాటలు నేర్పుగా చెప్పడమే.



లూయిస్ నైజర్

మాటల ద్వారా నీ శత్రువుని మిత్రునిగా మార్చుకోలేకపోవచ్చు. కానీ మిత్రుని శత్రువుగా మార్చుకోవచ్చు.



బెంజమిన్ ఫ్రాంక్లిన్

## ప్రజావాక్కు



### గిట్టుబాటు ధర కల్పించాలి

ప్రస్తుతం ఏర్పడిన వర్షాభావ పరిస్థితులను చూస్తుంటే ఎల్నినో ప్రభావం స్పష్టంగా కన్పిస్తోంది. దీనివల్ల కరవు నుంచి అతి తీవ్ర కరవు ఏర్పడే అవకాశం ఉంది. భూతాపం కూడా రెండు డిగ్రీల సెల్సియస్ మేర పెరిగే అవకాశంఉంది. ఇప్పటికే వర్షాభావ పరిస్థితుల వల్ల పంట విత్తు వేయడం నెల రోజులు ఆలస్యం అయింది. పంటల విస్తీర్ణంతోపాటు, దిగుబడి కూడా తగ్గే అవకాశం ఉంది. పెరిగిన జనాభా అవసరాలకు అనుగుణంగా ఆహార ధాన్యాల దిగుబడి తగ్గి, ఆహారధాన్యాల కొరత ఏర్పడి, ధరలు విపరీతంగా పెరిగే అవకాశం ఉంది. ఆహార ధాన్యాలధరలను కట్టడి చేయాలంటే ప్రభుత్వమే రైతుల వద్ద నుంచి పంటలను కొనుగోలు చేసి ప్రజలకు సరసమైన ధరలకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి..

-పాలెప్పగారి రంగనాథ్ యాదవ్, సింగెపల్లి

### పెండింగ్ దరఖాస్తులు

రాష్ట్రంలో ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో కొన్ని నెలలుగా పరిష్కారానికి నోచుకోని పెండింగ్ దరఖాస్తులను పరిశీలించి తగిన చర్యలుతీసుకోవాలి. రసీదులు ఇచ్చి నెలలకొద్ది ప్రజలను తిప్పుతున్నారు. ఒకవారం రోజులపాటుపెండింగ్ దరఖాస్తులను పరిశీలించడానికి ప్రభుత్వం ఒక ప్రణాళిక రూపొందించాలి. ప్రజలు ఆఫీసుల చుట్టూ ప్రతిరోజూ తిరుగుతున్నారు. గ్రామస్థాయి ఆఫీసునుండి రాష్ట్రస్థాయి ఆఫీసు వరకు ప్రతి ఆఫీసులో పెండింగ్ దరఖాస్తులను పరిశీలించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ

### స్థలాల కబ్జాను అరికట్టాలి

వికలాంగుల ఇంటి స్థలాలుకబ్జా చేసిన వారిపై రెవెన్యూశాఖకు పోలీసు శాఖ ఫిర్యాదులు చేసి మూడు నెలలు గడిచినా పరిష్కరించని అధికారులపై ప్రభుత్వ శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి. వికలాంగుల ఇంటి స్థలాలను ఆక్రమించడమే కాక వారిపై దాడులు దౌర్జన్యాలు రౌడీయిజం చేస్తున్న ఇండ్ల స్థలాల అక్రమదారులపై వికలాంగుల చట్టం 2016 సెక్షన్ 92 ప్రకారం శిక్షించాలని ప్రభుత్వానికి మనవి. వికలాంగులపై అధికారులు వివక్షత చూపుతున్నారు. ఇంటి స్థలం సమస్య పరిష్కారం కోసం అధికారుల చుట్టూ తిరిగి తిరిగి వేసారి పోతున్నారు. ఇంటిస్థలాలకు సంబంధించిన సమస్యను పరిష్క రించి న్యాయం చేయాలి. స్థలాలను కబ్జాచేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. స్థలాలను కబ్జా చేసినా ఫలితం లేకుండా చట్టాలు చేయాలి.

-రాపాక రవీందర్, జనగాం

### పెరుగుతున్న పచ్చదనం

కేంద్ర ప్రభుత్వం నిర్వహించే సర్వేల్లో ఎంపిక కాబడే ఉత్తమ గ్రామపంచాయతీలు, ఉత్తమ పట్టణాలు, ఉత్తమ జిల్లాలన్నీ తెలంగాణలోనే ఉండడం రాష్ట్రవాసులందరికీ ఎంతో గర్వకారణం. స్వచ్ఛసర్వేక్షణ్ పేరుతో కేంద్రంచేపడుతున్న సర్వేలో రాష్ట్రంలోని నగరాలుఅగ్రగామిగా నిలుస్తున్నాయి. పట్టణీకరణలో దేశంలోనే తెలంగాణ ఐదవస్థానంలో ఉన్నదంటే నగర కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ఎంత చక్కగా ఉందో ఇట్టే అర్థమవుతుంది. పట్టణాభివృద్ధి శాఖ చేపడుతున్న కార్యక్రమాలు అద్భుతంగా ఉన్నాయంటూ పట్టణాభివృద్ధి, గృహనిర్మాణశాఖ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీసైతం ప్రశంసించడం విశేషం. రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం అటవీ విస్తీర్ణం పెరగడానికి దోహదపడింది. గతం కంటే తొమ్మిది శాతం అదనంగా పచ్చదనం పెరిగినట్టు దేశంలోనే ఈ పెరుగుదల అత్యధికం అని ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా ప్రకటించింది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళంజిల్లా

### విద్యుత్ ఛార్జీలు పెంచవద్దు

తెలుగుదేశంప్రభుత్వంహయాంలో ఐదుసంవత్సరాలలో 24/7 సరఫరాతోపాటు ఒక్కసారి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచలేదు. ప్రభుత్వం అధికారం చేపట్టినతర్వాత ఈ నాలుగేళ్లలో ఎనిమిది సార్లు కరెంట్ ఛార్జీలు పెంచి కార్మికులు, సామాన్య ప్రజల నడ్డి విరగ్గొడుతున్నారు. చిన్నపరిశ్రమల్లో పనిచేసేకార్మికులకు కరెంటు సరఫరా లేని మూలంగా పనులు లేక రోడ్డున పడుతున్నారు. బోర్లు పనిచేయక చేతికి వచ్చిన పంటలు ఎండిపోయి కర్షకుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. ఎన్నికల ముందు పాదయాత్రలోజగన్మోహన్‌రెడ్డి ఛార్జీలుపెంచబోమని, ఇరవై నాలుగు గంటలు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తామని, అల్పాదాయ వర్గాలకు రెండువందల యూనిట్ల వరకు ఉచితంగా ఇస్తామని కల్లబొల్లి కబుర్లు చెప్పి ఏరుదాటక బోడిమల్లయ్యగా మారడంతో పాటు వేల కోట్ల భారం ప్రజలపై వేయడం దారుణం.

-ఎం.ధర్మరాజు, ధవళేశ్వరం

### సొమ్ము ఒకరిది సోకు ఒకరిది

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చి కెసిఆర్‌ను సిఎంను ఆయన కుటుంబ సభ్యులను మంత్రులను చేసింది కాంగ్రెస్‌పార్టీ. కల్వకుంట్ల కుటుంబం కాంగ్రెస్ పుణ్యంతో కోటీశ్వరులై రాజభోగాలు అనుభవిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన తెలంగాణ రాష్ట్రంలో అధికార పదవులను అనుభవిస్తున్నారు. రాష్ట్రసాధనలో తీవ్రంగా నష్టపోయిన కాంగ్రెస్ పార్టీకి మాత్రం రిక్తహస్తమే మిగిలింది.

-రాశి, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# చుక్కలు చూపిస్తున్న ధరలు

**స్వాతంత్ర్యనంతరం నిత్యవసర సరుకుల ధరల వ్యాపారంపై ప్రభుత్వ ఆజమాయిషీ ఉంది. ధరలు పెరిగిన సందర్భాల్లో ప్రభుత్వం ధరలు నిర్ణయించడమేకాక సహకార సంఘాల ద్వారా ప్రభుత్వం ప్రత్యేక అమ్మకపు దుకాణాల ద్వారా ప్రజలకు తక్కువ ధరలకు సరుకులు అందించాలి. వ్యాపారస్తుల సరుకుల నిల్వపై అధికారుల నియంత్రణ ఉండాలి. నియంత్రణకు మించి సరుకులు ఉంటే వ్యాపారస్తులు వాటిని అనివార్యంగా మార్కెట్‌కి విడుదల చేయాలి. సరుకులు మార్కెట్లోకి రాగానే గత ధరలకు, ఈధరలకు పెద్దతేడా లేకుండా అమ్మకాలు జరగాలి. ప్రతి మార్కెట్లో కిరాణం షాపుముందు ధరల బోర్డు పెట్టాలి. దాన్ని తప్పకుండా అమలుపరచాలి.**

లకావత్ చిరంజీవి నాయక్

దేశంలో రోజురోజుకు నిత్యవసర సరుకుల ధరలతోపాటు కూరగాయల ధరలు అమాంతంగా పెరగడంతో సామాన్య ప్రజలకు చుక్కలు చూపిస్తున్నాయి. రోజువారి ఆదాయం మూరెడైతే ఖర్చు మాత్రం బారెడవుతుండటంతో బతుకు ఎలా సాగించాలన్న సందిగ్ధంలో పేద, మధ్యతరగతి కుటుంబాల ప్రజలు తల్లడిల్లుతున్నారు. ప్రతిరోజూ ధరలు పెరుగుతుండడంతో సామాన్యుల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతుంది. నిత్యవసర కూరగాయల ధరలు రోజురోజుకు పెరగడంతో పట్టపగలే వినియోగదారుడికి చుక్కలు కనిపిస్తున్నాయి. చిల్లర దుకాణాల నుంచి సూపర్ మార్కెట్ల దాకా వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టిస్తున్నాయి. దీంతో కేంద్రప్రభుత్వం ధరలను ఇష్టారాజ్యంగా పెంచేస్తున్నది. దీంతో సామాన్య ప్రజలు ఇంటి నుండి మార్కెట్‌కు వెళ్లాలంటే జంకుతున్నారు. నిత్యవసర వస్తువుల ధరలను పెంచే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వాలు ప్రకటించినా ఆ దిశలో అధికారుల చర్యలు లేకపోవడంతో వినియోగదారులు నిలువు దోపిడీకి గురవుతున్నారు. ఇటీవల కాలంలో దేశవ్యాప్తంగా పెరిగిన ధరలతో సామాన్య ప్రజల బతుకులు అస్తవ్యస్తంగా మారింది. దీనికి ఉదాహరణ కూరగాయలు మార్కెట్లో టమాట, పచ్చిమిర్చి ధరలే నిదర్శనం. దేశంలో ఉండే పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన సామాన్య ప్రజలు ఏకూరకు అయినా వాడే టమాట రోజురోజుకు విపరీతంగా కొనలేని ధరలతో పెరుగుతుంది. ప్రతిరోజు సుమారు కిలోకు 200 రూపాయల నుండి 300 రూపాయల వరకు ధరలు పలుకుతుంది. ఇక మిర్చి అయితే కొనలేక వెనుక తిరుగుతున్నారు. ఇక నిత్యవసర వస్తువుల ధరలు మంచి నూనె, పాలు, పప్పులు రాకెట్ వేగంతో దూసుకుపోయే పరిస్థితి ఈ దేశంలో ఉన్నది. దేశంలో సుమారు 27శాతం మంది సామాన్యపేద ప్రజలు పప్పువాడకం మానేశారు. నిత్యవసర వస్తువులు వాడడం తగ్గించారు. ఇటువంటి పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం ధరల నియంత్రణకు సవరణ చర్యలు తీసుకోవాలి. ప్రస్తుతం కేంద్రప్రభుత్వం రాబోయే ఎన్నికల్లో ఎలా ఓటు రాబట్టుకోవాలో అనే ఆలోచనలో పథకాలు రచిస్తున్నారు తప్ప దేశ ప్రజానీకం ఎన్ని ఇబ్బందులు పడుతున్నారో కనీసం ఆలోచన కూడా చేయకపోవడం శోచనీయం. మొక్కుబడి పర్యటనలు చేయడం ద్వారా అసలు సమస్యలకు పరిష్కారం లభించదు అని ఇకనైనా గ్రహించాలి. దేశంలో చాలా మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకపోవడం పాలకులు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే విధంగా ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. దీనికి తోడు దేశవ్యాప్తంగా జులైనెల ప్రారంభమైనా సరైన వర్షపాతం నమోదు కాలేదు. తూతూ మంత్రంగా వర్షాలు పడతాయని వాతావరణశాఖ తెలుపుతుంది. ఇటువంటి పరిస్థితుల్లో రైతులకు



లాభసాటిగా వ్యవసాయరంగం మార్చేందుకు పాలకులు నూతన విధానాన్ని ప్రవేశపెట్టాలి. నూతన వంగడాలు పంటల సాంకేతిక పరిజ్ఞానంపై రైతులకు అవగాహన కల్పించాలి. రాబోయేకాలంలో ఆహార ఉత్పత్తులకు ఆటంకం లేకుండా చూడాలి. తద్వారా దేశ జనాభా అనుగుణంగా ఆహారధాన్యాలు భద్రత కల్పించవచ్చు. అధిక ధరలకు కళ్లెం వేయవచ్చు. అదే సమయంలో పారిశ్రామిక రంగాన్ని బలోపేతం చేయాలి. అప్పుడు మాత్రమే తలసరి ఆదాయం పెరుగుతుంది. పేద, మధ్య తరగతి ప్రజల జీవితాలు మెరుగుపడే అవకాశం ఉంటుంది అని గ్రహించాలి. జిఎస్టీ నెలకు లక్షా యాభై కోట్ల రూపాయలు సమకూరినా సెన్సెక్స్, నిఫ్టీ వంటివి లాభాల బాటలో పయనించినా నిత్యవసర వస్తువుల ధరలు మాత్రం నియంత్రణ చేయకుండా ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించకుండా దేశం వాస్తవ అభివృద్ధి సాధించలేదు అని గ్రహించాలి. మార్కెట్లో కూరగాయల ధరలు కిరాణా సరుకులతో పోటీ పడుతున్నాయి. మేమేమీ తక్కువ కాదు అనుకుంటున్నాయోఏమో ఆ మాటకొస్తే డీజిల్, పెట్రోల్, విద్యుత్, వంట గ్యాస్, నిత్యవసర ధరలతో సైసై అంటున్నాయి. నిత్యవసర ధరలతోపాటు కూరగాయల ధరలు రోజురోజుకు ఆకాశం అంటుతూ వినియోగదారులకు చుక్కలు చూపిస్తున్నాయి. వడగాల్పు దెబ్బ తగిలినా కోలుకోవచ్చు. కానీ కూరగాయాల దెబ్బ తగిలితే మాత్రం కోలుకోలేమని ప్రజలు గ్రహిస్తున్నారు. ప్రస్తుతం ప్రతి ఒక్కరి ఇంట్లో వాడుకునే నిత్యవసర ధరలతోపాటు కూరగాయల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. రోజువారీ కూలీ చేసే ప్రజలు మూడుపూటలు తిండి తినలేని పరిస్థితి ఎదురవుతుంది. ప్రజలకు అవసరమయ్యే ఏదో ఒక వస్తువుకు ధర రోజురోజుకు విపరీతంగాపెరగడంతో నిత్యంప్రజలు నానా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ధరలు పెరుగుతున్న వేల పేదలను ఆదుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం చోద్యం చూస్తున్నది. పేద, మధ్యతరగతి ప్రజల కష్టాలు ఎవరికీ పట్టడం లేదు. ప్రజలు ఇంట్లో నుంచి మార్కెట్‌కి వెళ్లాలనుకుంటే కనీసం నెలకు సరిపడా నిత్యావసర వస్తువుల కొనాలంటే సుమారు మూడువేల రూపాయల నుండి నాలుగువేల రూపాయల వరకు తీసుకెళ్తేనే ఒక్కపైసా కూడా మళ్లీ మిగలడం లేదు. వారానికి సరిపడా కూరగాయలను కొనాలని మార్కెట్‌కి వెళ్లాలనుకుంటే ఐదువందల రూపాయల నుండి వెయ్యి రూపాయల వరకు ఖర్చు అవుతుందని సామాన్య ప్రజలు ఆందోళన చెందుతున్నారు. స్వాతంత్ర్యనంతరం నిత్యవసర సరుకుల ధరల వ్యాపారంపై ప్రభుత్వ ఆజమాయిషీఉంది. ధరలు పెరిగిన సందర్భాల్లో ప్రభుత్వం ధరలు నిర్ణయించడమేకాక సహకార సంఘాల ద్వారా ప్రభుత్వం ప్రత్యేక అమ్మకపు దుకాణాల ద్వారా ప్రజలకు తక్కువ ధరలకు సరుకులు అందించాలి. వ్యాపారస్తుల సరుకుల నిల్వపై అధికారుల నియంత్రణ ఉండాలి. నియంత్రణకు మించి సరుకులు ఉంటే వ్యాపారస్తులు దాని అనివార్యంగా మార్కెట్‌కి విడుదల చేయాలి. సరుకులు మార్కెట్లోకి రాగానే గత ధరలకు, ఈధరలకు పెద్దతేడా లేకుండా అమ్మకాలుజరగాలి. ప్రతి మార్కెట్లో కిరాణం షాపుముందు ధరల బోర్డు పెట్టాలి. దాన్ని తప్పకుండా అమలుపరచాలి. సామాన్యప్రజలు కూలీచేసిన వారి మొత్తం సంపాదన ఇంటిఖర్చులకే సరిపోతోంది. రోజురోజుకు పెరుగుతున్న ధరలతో దిక్కుతోచనిస్థితిలో సామాన్యమధ్యతరగతి ప్రజలున్నారు. ●

# మానవ అక్రమ రవాణా ఇకనైనా ఆగేనా?

డాక్టర్ కోలాహలం రామ్‌కిశోర్

ప్రపంచవ్యాప్తంగా అనాథలైన బాల, బాలికలను అపహరించే దొంగల ముఠాలు తయారయ్యాయి. వీరికాసుల కోసం కక్కుర్తిపడి, పిల్లలను సుదీర్ఘ ప్రాంతాలకు వివిధ పద్ధతుల్లో తరలిస్తున్నారు. ఇలా వీరిని అక్రమ రవాణా చేసి వివిధ అసాంఘిక చర్యలకుపాల్పడే అక్రమ వ్యాపారులకు వారిని అమ్మేస్తున్నారు. నేడు డ్రగ్స్, ఆయుధాలు అక్రమ రవాణా సరసన, మానవ అపహరణ, రవాణా కూడా నేర ప్రపంచంలో లాభదాయక వ్యాపార వస్తువుగా చెలామణి అవుతుంది. ఇలా అపహరణకుగురైన బాలబాలికలను బానిసలుగా మార్చి గనులలో, ఫ్యాక్టరీలలో వెట్టిచాకిరీ చేయిస్తారు. కొందరిని లైంగిక అవసరాలకు వాడుకుంటారు. ఇలా మనుషులను అక్రమ రవాణా చేసే ముఠాలకు ఇండియా కూడా ఒక లాభసాటి వ్యాపారఅడ్డాగా మారిపోయింది. ఇదే విషయాన్ని 2018లోనే అమెరికా విదేశాంగ శాఖ నివేదికలో వెల్లడించింది. ముఖ్యంగా అందంగా ఉన్న పేద, అనాథ యువతులను ఉద్యోగాలు, సినిమాల్లో అవకాశాలు ఇప్పిస్తామని ప్రలోభపెట్టి వారిని లోబరుచుకుంటారు. ఇటీవల బంగ్లాదేశ్ నుంచి అందమైన అమ్మాయిలను కోల్‌కత్తా తీసుకువచ్చి వ్యభిచార కూపంలో దించిన ఉదంతాలెన్నో పత్రికలలోచూశాం. వారిలో వయసు ఉడిగిపోయిన వారి నుండి మూత్రపిండాలు, కాలేయాలు, అంగట్లో సరుకులైనాయి. ఇలాంటి దారుణ దందా కథనాలు కూడా చదివాం. ఇలాగే నేపాల్, బంగ్లాదేశ్, మయన్మార్ నుండి ఇటువంటి తరలింపులు నేటికీ కొనసాగుతున్నట్లు తాజా కథనాలు తెలుపుతున్నాయి. ఇలా ఇరుగుపొరుగు దేశాల నుండి తరలించిన అమ్మాయిల్ని ముంబై, ఢిల్లీ, హైదరాబాద్ నగరాలకు చేర్చి ఆపైన పశ్చిమ ఆసియా, ఆగ్నేయాసియా దేశాలకు అక్రమ రవాణా చేస్తున్నట్లు సంబంధిత అధికారులే వెల్లడిస్తున్నారు. ఇలా అక్రమ రవాణాలో చిక్కుకొని తెలివిగా తప్పించుకున్న వారి కోసం వసతిగృహాలు ఏర్పరిచి, వారికి జీవనోపాధి కల్పించాలన్న సూచనలు గతంలోవినిపించాయి. ఆ స్ఫూర్తిని బలపరుస్తూ, సరిహద్దుప్రాంతాల్లో ప్రత్యేకవసతి గృహాలు ఏర్పాటునిమిత్తం రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతప్రభుత్వాలు ముందుకువస్తే సహకరించడానికి కేంద్ర ప్రభుత్వం సుముఖత వ్యక్తపరిచింది. ఈ పునరావాస కేంద్రాలలో బాధితులకు ఆశ్రయం, ఆహారందుస్తులు, ప్రాథ



మిక ఆరోగ్య సదుపాయాలు వంటివి సమకూర్చాలని నిర్ణయించారు. లోగడ బీహార్, మణిపూర్, మేఘాలయ తదితర రాష్ట్రాల్లోని బాలల సంరక్షణ కేంద్రాలు వెలిశాయి. అయితే అవి అసలు లక్ష్యాలనువిస్మరించి 'కంచేచేను మేసినట్లు'గా వక్రమార్గంపట్టాయి. ఉదాహరణకు ముజాఫర్‌పుర్ సంరక్షణ కేంద్రంలో ఆశ్రయం పొందిన 34 మంది బాధిత బాలికలపై లైంగిక దాడులు చేసిన దురాఘాతం బయటపడింది. సుప్రీంకోర్టు ఈ కేసును అత్యంత తీవ్రమైన విషయంగా పరిగణించింది. ఈమధ్య కొత్తగా సరిహద్దు ప్రాంతాల్లో నెలకొల్పుతామంటున్న వసతి గృహాల్లో ఇటువంటి నేరపూరిత చర్యలేమీ పునరావృతంకాకుండా ప్రభుత్వాలు తగిన కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి. నేటికీ దేశంలో రోజుకు సగటున వందమందికిపైగా పిల్లలు అదృశ్యమైపోతు న్నారంటూ బచపన్ బచావో ఆందోళన్ అనే స్వచ్ఛందసంస్థ 2013లో సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అలాంటి వారిని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడంద్వారా వారి ఆచూకీ కనిపెట్టాలని కోరింది. పటిష్టసంకల్పంతో సరైన కార్యాచరణతో రాష్ట్రాలుపూనుకోవాలని ఆ సంస్థ అభ్యర్థించింది. అయినాకేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వాలు తమఉదాసీనతను వీడటం లేదు. వారి నిర్లక్ష్యం, అసమర్థత కారణం గా ఈ అక్రమ రవాణా ఇంకా కొనసాగుతుంది. ఇప్పటికే భారత దేశం నుండి లక్షల సంఖ్యలో ఆడపిల్లలు వ్యభిచారకూపంలో చిక్కుకొనిఉంటారని అంతర్జాతీయ కార్మికసంస్థ అంచనా వేసింది. భారత్‌లోకి ఈశాన్య ప్రాంతాలైన నేపాల్, బంగ్లాదేశ్, యువతుల అక్రమ తరలింపు జరుగుతుందని అంచనా. చిన్నపిల్లలతో అశ్లీల చిత్రాలు రూపొందించి చెలామణి చేస్తున్న వాళ్లపైఆపరేషన్ మేఘచక్ర పేరిట దేశవ్యాప్తంగా సిబిఐ విస్తృత దాడులుచేసింది. అయినా ఈ అక్రమ రవాణా ఆగడాలు తగ్గడం లేదు. దేశంలో ఇప్పటికీ ప్రతి ఎనిమిది నిమిషాలకు ఒకరుచొప్పున చిన్నారులు తప్పిపోతున్నారు. వారి ఆచూకీ దొరకటంలేదు. వారిలో సగం మందివరకు శాశ్వతంగా అదృశ్యమైపోతున్నారు. బాలబాలికలపై లైంగికదాడులకు తెగబడ్డ వాళ్ల భరతం పట్టేందుకు 2012లో 'ఫోక్సో చట్టాన్ని' కేంద్ర ప్రభుత్వం రూపొందించింది. అయినా 2023 జనవరి నాటికి 2.43 లక్షల ఫోక్సో కేసులు కోర్టుల్లో అపరిష్కృతంగా పోగుపడి ఉన్నాయి. ఇలాంటి చట్టాన్ని రూపొందించడం ఒకఎత్తైతే దాన్ని అమలు పరచడంలో మరో సవాలు మన ప్రభుత్వాల అలసత్వవైఖరి చట్టస్ఫూర్తినే తూట్లుపొడుస్తున్నాయి. ఈ దుష్కరమూకల పీచమణచాలంటే కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల మధ్యవివిధ దేశాల మధ్య సమన్వయం ఉండాలి. పటిష్టమైన ప్రణాళిక, ఉమ్మడి కార్యాచరణ ఉండాలి. ●

# విదేశాంగ విధానంలో భారత్ కొత్త పుంతలు

బి. లలితానంద ప్రసాద్

ఒకప్పుడు 2005లో వీసా తిరస్కరించబడిన వ్యక్తికి అదే దేశం ఇప్పుడు సమస్త రాజ మర్యాదలతో ఆహ్వానం పలికింది. ప్రస్తుత అమెరికా అధ్యక్షుడు కాలంలో ఇంతటి గౌరవం పొందిన బహుకొద్ది మందిలో అరుదైన వారు కావడం మనప్రధాని ప్రత్యేకత. గత నెలలో అక్కడి కాంగ్రెస్ని మన ప్రధాని రెండోసారి అడ్రస్ చేశారు. అలాగే అక్కడ అధికార, అనధికార, వ్యాపార, మేధో విభాగాల వారు అనేకులుని కలిశారు. అంతమాత్రాన మనదేశం అమెరికాకి పొత్తు కుదుర్చుకున్న పూర్తి మిత్రదేశం అనడానికి లేదు. వారు ఆశిస్తున్న రీతిలో ఏ విధంగానూ భాగస్వామికాదు. ఇందుకు దాఖలాలు అనేకం. ఇక్కడ అక్కడ రానున్న పార్లమెంటు ఎన్నికలలో ఎవరు నెగ్గినా ఇదే పరిస్థితి ఉండవచ్చును. మనదేశంలో వలస పాలన తాలూకు దాష్టీకాలు ఇక్కడ ఎవరూ ఎప్పటికీ మరువరు. ఆ కారణంగాను ఇంకా అనేక ఇతర కారణాల వలన ఇండియా ఎప్పుడు స్వతంత్ర పంథానే అనుసరిస్తుంది. తన సార్వభౌమత్వాన్ని సందేహాతీతంగా నిరూపించుకుంటూ ఉంటుంది. అనేక ఇతర దేశాలకు ఆదర్శంగా నిలుస్తుంది. ప్రచ్ఛన్న యుద్ధకాలంలో అలీన దేశాలలో కీలక భాగస్వామిగా ఉండి ఇరుపక్షాలలో ఎటువైపు మొగ్గలేదు. అది ఇప్పటి బహుళపక్ష దౌత్య విధానాలకు అన్ని విధాల దారితీసింది. వాటిని మరింత పటిష్టపరుస్తుంది. మన విదేశాంగ మంత్రి మాటల ప్రకారం 'ఇండియా' అన్ని దేశాల నుండి సత్సంబంధాలు ఆశిస్తుంది అన్నారు. ఎవరైనా తాము ఒక్కరితోనే భారత్ సంబంధాలు కలిగి ఉండాలి అనుకుంటే నిరాశ చెందాల్సిందే. తన సార్వభౌమత్వాన్ని కాపాడుకునే ప్రయత్నంలో ఏ దేశంతో అయినా సంబంధాలు కలిగిఉండి వాటిని మెరుగుపరుచుకునే హక్కులను మనదేశ ప్రయోజనాలరీత్యా ఎవరికీ తాకట్టు పెట్టదలుచుకోలేదు. రష్యా, ఇరాన్, అవసరమైతే చైనాతోనూ పరస్పర సంబంధాల పటిష్టతకు ఏమాత్రం వెనుకాడటం లేదని ఇటీవల ప్రయత్నాలు పరిణామాలు నిరూపిస్తున్నాయి. ఇందుకు గతంలోనూ దాఖలాలుఅనేకం. 9/11అమెరికాలో ట్విన్‌టవర్స్పై దాడులు అనంతరం మన సైనిక దళాలను అఫ్ఘాన్‌కి పంపాలని అమెరికా కోరింది. మన మిలిటరీ దాన్ని తిరస్కరించింది. అలాగే అమెరికా 2003లో ఇరాక్‌ని ఆక్రమించినప్పుడు అప్పటి మన ప్రధాని వాజ్‌పేయి మన సైనిక మద్దతును నిలుపుదల చేశారు. అదే రీతిలో ఇప్పుడు కూడా రష్యా ఉక్రెయిన్ ఘర్షణల్లో అమెరికాని ఏమాత్రం పట్టించుకోకుండా స్వతంత్ర పంథా పాటించడం మనకు మన ఆత్మస్థైర్యానికి ప్రతీక్ష. ఇది స్వతంత్ర వ్యక్తిత్వాన్ని ద్విగుణీకృతం చేసింది. రష్యాపై ఆంక్షలను ఏమాత్రం పరిగణించక రష్యా నుండి రికార్డుస్థాయిలో ముడిచమురు మనదేశం దిగుమతి చేసుకుంటుంది. ఎప్పటి నుండో దిగుమతులు అయిన రక్షణ పరికరాలు, ముడి పదార్థాలు, మన భారీపరిశ్రమ స్థాపనలో వారి సహాయసహకారాలు, విపత్కర సమయాల్లో వారి స్నేహహస్తం లాంటివి ఎవరూ కాదనలేనివి. పలుసందర్భాలలో అమెరికా నిర్ణయాలు విధానాలకు సంబంధించి మనదేశం తన అసమ్మతిని ఎన్నడూ దాచుకోలేదు. వీటిలో బహిరంగ మార్కెట్లో ఇరాన్, వెనిజులా ఆయిల్ కొనుగోలు నిషేధం లాంటివి ఉన్నాయి. అలాగే ఇరాన్‌ని ఎస్‌సిఓ(షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్) బహుళపక్షం వేదికలో చేర్చడానికి మన ప్రభుత్వం కృషి చేసింది. ఈ సంస్థ2001లో రష్యా, చైనాల చొరవతో ఏర్పడింది. మే నెలలో దీని విదేశాంగ మంత్రుల సమావేశానికి ఆతిథ్యదేశం అయింది. తాజాగా మన ప్రధాని తన వర్చువల్ ప్రసంగంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఉగ్రవాదాన్ని ప్రస్ఫుటంగా ప్రస్తావించారు. ఒకపక్క చైనా, పాకిస్థాన్‌తో మనకు సరిహద్దు ఉద్రిక్తత, వివాదం ఎలాంటి అనుమానాలకు తావులేకుండా ఉన్నప్పటికీ అంతలోనే ఓ పదిహేను రోజుల్లో క్వాడ్ (అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్, ఇండియా సభ్యులు గలసంస్థ)సమావేశం జరిగింది. ఏమీ లేనట్లు, అసలేమి జరగనట్టు మన ప్రధాని అమెరికా అధ్యక్షుడు పరస్పరం కరచాలనాలు, ఆలింగనాలతో మీడియాసాక్షిగా చిరునవ్వులు చిందించారు. క్వాడ్‌సభ్యుల పరస్పర సహకారం చైనాకి కంపరం పుట్టిస్తుంది అనడంలో సందేహంలేదు అవునుమరి. చైనాఇండియా సరిహద్దు వివాదాలు ఇప్పటివి కావు. సరిగ్గా మూడు సంవత్సరాల క్రితం మనదేశం తన 20మంది సైనికులను కోల్పోయింది. హిమాలయాల్లో కొంత ప్రాంతంతోపాటు, అంతమాత్రాన చైనా విషయంలో అమెరికా వారి నుండి ప్రేరణ పొందాల్సిందేమీ లేదని మన వారికి తెలియనిది కాదు. ఎలాంటి అనుమానాలకు తావులేకుండా ఇండో పసిఫిక్ ప్రాంతంలో చైనా ప్రాబల్యాన్ని, విస్తరణను అన్ని విధాల నిరోధించడానికి భారత్‌ను ఎంతగా వాడుకోవాలో అంతగా వాడుకోవడానికి అమెరికా సర్వసన్నద్ధంగా ఎల్లప్పుడూ ఉంటుంది. అయినప్పటికీ ఇండియాకు ఇతర దేశాలతో తన సంబంధాలను తాను ఎలా నెలకొల్పి పటిష్టపరుచుకోవాలో బాగాతెలుసు. ఇప్పటికీ పొరుగు చైనా సరిహద్దు వివాదం పరిష్కారానికైవారితో 18 సార్లు సంప్రదించింది. 19వ రౌండ్ సంప్రదింపులు త్వరలో జరగనున్నాయి. వీటి ద్వారా పరిష్కారాల కోసం ఇరుదేశాలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి. ఇదే సందర్భంలో చైనాకు అధికవాటా కలిగినటువంటి 'ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్'లో ఇండియా కూడా కీలక భాగస్వామి. ఒక వ్యవస్థాపక సభ్యునిగా ఇండియాకు దీనిలో చైనా తర్వాత అత్యధిక ఓటింగ్‌రైట్స్ ఉన్నాయి. అది 30శాతం అవ్వడం వలన ఆయా నిర్ణయాలకు సంబంధించి 'వీటో' అధికారం ఉటుంది. ఆయా దేశాల ఆర్థిక అవసరాలు తీర్చడంలో ఈ ఉభయ దేశాలు కలిసి పనిచేయాల్సి ఉంటుంది. మన విదేశీ వాణిజ్యం వారిపై ఎంతగా ఆధారపడి ఉన్నది గణాంక వివరాలు ఎప్పటికప్పుడు తెలియపరుస్తూనే ఉన్నాయి. ఎవరూ వాటిని కాదనలేరు. అలాగని అమెరికా ఇండియా మధ్య సారూప్యం లేదని అనుకోనవసరం లేదు. రెండూ ప్రజాస్వామ్యదేశాలు. ఒకటి అతిపెద్ద, మరొకటి అతి పురాతనం అని తరచూ ప్రస్తావిస్తుంటారు. ఇరు దేశాల నేతలు. స్వేచ్ఛ, భావప్రకటన వైవిధ్యమే శక్తిగల దేశాలు కూడా ఈ పంచుకునే విలువలలో వైవిధ్యం, వైరుధ్యం వాటి ఆచరణ కూడా వీరి ఐక్యతకు తరచూ ప్రతిబంధకాలు అవుతూ ఉంటాయి. పైగా ఇప్పుడుఅంతా విశ్వవ్యాపితం భౌగోళిక రాజకీ యాల నేపథ్యంలో ఎవరి ప్రయోజనాలకు వారు అత్యంత ప్రాధా న్యం ఇవ్వటం సర్వసాధారణమైంది. ఏది స్థిరం కాదు. సర్వత్రా స్వార్థం నైతికతను హరిస్తుంది. ఇండియాకు తెలుసు చైనాను వ్యూహాత్మకంగా నిరోధించడం అత్యవసరం అనే విషయం. దీన్ని అంగీకరించి తన జాగ్రత్తలో తాను ఉండటానికి కూడా ఏమాత్రం వెనుకాడదు. ఈ నేపథ్యంలో ఇండియా తమ దౌత్యసంబంధాలలో మరీ ముఖ్యంగా పొరుగు దేశాలతో ఎంతో జాగరూకతతో వ్యవ హరించాలి. ఇప్పటికైనా చైనా అనేక చిన్న దేశాలకీ తన పేరుకున్న ధనాన్ని విసురుతూ దక్షిణాసియాలో నేపాల్, శ్రీలంక, భూటాన్‌లలో తన ప్రభావం పెంచుకుంటుంది. లేక కొనుక్కుంటుంది. హిందూ సముద్ర ప్రాంతంలోను విస్తరణకు అన్నివిధాల ప్రయత్నిస్తోంది. ఇది ఇండియాకి వ్యూహాత్మకంగా పెరటి లాంటి ప్రాంతం. ప్రస్తుత బహుళ ధ్రువప్రపంచంలో ఇండియా కూడా ఒక ధ్రువం. అంతేగాని ఏ ఒక్కదేశానికి ప్రత్యేక భాగస్వామి కాదు. పొత్తుదారు అంతకన్నా కాదు. ఈ రీతిలోనే తన భవిష్యత్తు విదేశాంగ విధానంలో తన ప్రత్యేకతను విశిష్టతను కాపాడుకుంటుందని పరిశీలకులు భావిస్తున్నారు. మన విదేశాంగ విధానం నెహ్రూ కాలం నుండి కూడా ఇప్పటికి వరకు ఆదర్శంతో ప్రారంభించి వాస్తవంలో పయ నించి బహుళత్వానికి చేరింది. నిజానికి ఈమూడింటి సమ్మిశ్రమం నేటి కాలపు అవసరం. అది అన్ని విధాలా ఇక్కడి బడుగు జీవుల బతుకుల్లో ఏ కొంచెమైనా వెలుగుని నింప కలిగితేనే ఈ బహుళత్వానికి, ప్రత్యేకతకు ప్రపంచస్థాయి అగ్ర రేటింగ్లకు సార్థకం. ●

10-07Pg5:Layout 1 7/10/23 12:10 AM Page 1







# హింసప్రజ్వరిల్లినా మెజార్టీ పంచాయతీలు టిఎంసికే!


**కోల్‌కత్తా,జులై 9:** పంచాయతీ ఎన్నికల సందర్భంగా హింసతో అట్టుడికిపోతున్న పశ్చిమబెంగాల్‌లో మెజార్టీస్థానాలకు పోటీలేకుండానే టీఎంసి అభ్యర్థులు ఎన్నికయినట్లు పార్టీ ప్రకటించింది. దక్షిణ 24 పరగణాలు, ముర్షిదాబాద్, ఉత్తర దినాజ్‌పూర్, కూచ్‌బెహార్ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున హింసాత్మక సంఘటనలు నమోదయ్యాయి. నామినేషన్ల దాఖలు సమయంలోనే ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. ఈ ఎన్నికల్లో అనేక ప్రాంతాలు పోటీలేకుండానే టీఎంసి వరం అయ్యాయి. భాంగర్ 2 నియోజకవర్గం పరిధిలో 218 పంచాయతీలున్నాయి. 30 బ్లాక్ పంచాయతీలున్నాయి. మూడు జిల్లా మండలి స్థానాలుంటే వాటిలో టీఎంసి ఎలాంటి పోటీలేకుండా 130 పంచాయతీస్థానాలు, 14 బ్లాక్ పంచాయతీ స్థానాలను గెలిచింది. కొత్తగా ఏర్పడిన ఐఎస్ఎఫ్ పార్టీకి చెందిన నేత అబ్దుల్‌మాలిక్ మొల్లా మాట్లాడుతూ 82 ఐఎస్ఎఫ్ అభ్యర్థులు, 19 మంది సిపిఎం పంచాయతీ సభ్యుల అభ్యర్థుల నామినేషన్లు రద్దయ్యాయి. వారి పత్రాల్లో తప్పులుండటంవల్లనే రద్దయినట్లు తేలింది. ఇక భాంగర్‌ఒకటోప్రాంతంలోకూడా విపక్షాల అభ్యర్థులే లేకుండాపోయారు. ఖాకల్ పంచాయతీ, జిల్లా మండలి స్థానాలకు ఎవ్వరూ పోటీలోనే లేరు. దీనితో టీఎంసి మొత్తం 27 బ్లాక్‌పంచాయితీ, రెండు జిల్లా మండలిస్థానాలను పోటీలేకుండానే సాధించింది. భాంగర్‌వన్‌లో తొమ్మిది గ్రామ పంచాయతీలు, 223 పంచాయతీసభ్యుల స్థానాలున్నాయి. కేవలం రెండు మాత్రమే ఎన్నికలకు వెళితే 221 స్థానాలు టీఎంసికి పోటీలేకుండానే దక్కాయి. టీఎంసి పలుకుబడి, ప్రజల్లో ఉన్న ఆదరణ వల్లనే గెలుపుసాధించిందని టీఎంసి నేతలు చెపుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగాచూస్తే 9.5శాతం స్థానాలు ఎలాంటిపోటీలేకుండానే గెలిచాయి. గత ఎన్నికల్లో 34శాతం స్థానాలు పోటీలేకుండా ఎన్నిక కాగలిగితే మెజార్టీస్థానాలు టీఎంసికే వెళ్లాయి. మొత్తంగాచూస్తే రెండులక్షల మందికిపైగా అభ్యర్థులు 73,887 స్థానాలకు పోటీలో ఉన్నారు. జులై 8వ తేదీ ఒక్కరోజే ఎన్నికలకుసిద్ధమయ్యారు. 5.67 కోట్ల మంది ఓటర్లు అభ్యర్థుల జాతకాలను నిర్ణయించనున్నారు. ఘర్షణలు ఎక్కువగా దక్షిణ 24 పరగణాల జిల్లా, ముర్షిదాబాద్,కూచ్‌బెహార్ ప్రాంతాల్లో భారీ ఎత్తున హింస చెలరేగింది. టీఎంసి వామపక్ష, బిజెపి అభ్యర్థులమధ్యనే పోటీ ఎక్కువ ఉండటంతో వ్యూహాత్మకంగా హింసాకాండ చెలరేగిందని ఎన్నికల అధికారులు వెల్లడించారు. భారీ ఎత్తున కేంద్ర బలగాలు మోహరించినా హింసాత్మకసంఘటనలు మాత్రం యధేచ్ఛగా కొనసాగాయి. పంచాయతీ ఎన్నికల్లో మృతుల సంఖ్య 15కు చేరింది.



# మనీలాండరింగ్ చట్టం పరిధిలోనికి ఇక జీఎస్టీ!

## కేంద్రం కీలక నోటిఫికేషన్

**న్యూఢిల్లీ,జులై 9:** ప్రధాని నరేంద్రమోడీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం మరో కీలక ఉత్తర్వులకు సిద్ధం అవుతోంది. జీఎస్టీని మనీలాండరింగ్ చట్టపరిధిలోకి తీసుకువస్తున్నట్లు ప్రకటించింది. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ కూడా జారీచేసింది. ఇపుడు జీఎస్టీ నెట్‌వర్క్ మొత్తం మనీలాండరింగ్ నిరోధక చట్టం పరిధిలోకి వస్తుంది. ఈ నిర్ణయంతో జీఎస్టీ చెల్లింపుల్లోని అక్రమాలు సహా ఇతర పన్ను ఎగవేతలు బోగస్ ఇన్వాయిస్‌లు సృష్టించేవారిని కట్టడి చేయవచ్చు. అనుమానాస్పద లావాదేవీలన్ని అరికట్టే ఆస్కారం ఉంటుంది. పిఎంఎల్ఎలోని సెక్షన్ 66లోని పన్ను చెల్లింపుదారుల వివరాలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌ఆర్థిక నిఘా యూనిట్‌తోకలిసి పంచుకోవాలనే నిబంధనలు ఉన్నాయి. ఇక ఇపుడు కేంద్రం విడుదలచేసిన నోటిఫికేషన్‌లోజీఎస్టీ చెల్లింపుదారులు అనుమానాస్పదంగా విదేశీ లావాదేవీలు చేసేవారిని నిర్ధారణ వస్తే ఇ.డి.ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ అధికారులు ఈ సమాచారాన్ని జీఎస్‌టీఎన్‌కు చేరవేస్తారు. ఇక బోగస్ ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్, బోగస్ ఇన్వాయిస్‌ల వంటి జీఎస్టీ మోసాలు, మనీలాండరింగ్ చట్టపరిధిలోనికి చేరుస్తున్నట్లు కేంద్రం వివరించింది. కేంద్రం కొంతకాలంగా పన్నులనుంచి వచ్చే ఆదాయాన్ని వీలైనంత వరకూ పెంచుకునేందుకు ప్రయత్నిస్తోంది. ఇటీవలికాలంలో జీఎస్టీ రాయితీలను పొందేందుకు పలువురు అనేక అవకతవకలకు పాల్పడుతున్నట్లు కేంద్ర వర్గాలుగుర్తించాయి. అందువల్లనే ఇపుడు జీఎస్టీనెట్‌వర్క్‌మొత్తం మనీలాండరింగ్ చట్టపరిధిలోకి తీసుకువస్తున్నారు. దీనితో ఇక ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌పరిధిలో అవసరమైతే దాడులు చేయవచ్చు. కేసులనమోదుచేసి విచారణచేసి నేరాలను నిర్ధారించే వీలు కూడా ఉంది.



# నన్ను చంపాలని ప్లాన్ చేశారు

## మనీలాండరింగ్‌కేసులో శిక్ష అనుభవిస్తున్న సుఖేష్ చంద్రశేఖర్

**న్యూఢిల్లీ, జులై9:** మనీలాండరింగ్ కేసులో జైలు శిక్ష అనుభవిస్తున్న సుఖేష్ చంద్రశేఖర్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేస్తూ ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్‌కుమార్ సక్సేనాకు లేఖ రాశారు. ఈ లేఖలో తనకి జైలులో రక్షణ లేదని, తనని మరో జైలుకు బదలీ చేయాలని పేర్కొన్నారు. దీంతో సుఖేష్ లేఖ హాట్ టాపిక్‌గా మారింది. వివరాల ప్రకారం మండోలి జైలు నుంచి చంద్రశేఖర్ లెఫ్టినెంట్ గవర్నర్‌కు లేఖ రాశారు. ఆ లేఖలో జులై 1న తన అడ్వకేట్ అనంత్‌మాలిక్‌కు బెదిరింపు కాల్ వచ్చిందని పేర్కొన్నారు. ఇక లేఖలో నా లేఖను అత్యవసర నోటీసుగా పరిగణించాలని లెఫ్టినెంట్ గవర్నర్‌ను కోరుతున్నా. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌పై నేను చేసిన ఫిర్యాదులను, స్టేట్‌మెంట్లను వెనక్కి తీసుకోవాలి, లేదంటే జైల్లో ఉన్న నన్ను ఆహారంలో విషంకలిపి చంపేస్తామని బెదిరిస్తున్నారు. జైలునిర్వహణ ఢిల్లీ ప్రభుత్వ ఆధీనంలోనే ఉంది. కాల్ చేసిన వ్యక్తి కేజ్రీవాల్‌తో పాటు సత్యేంద్రజైన్ ఆమ్‌ఆద్మీపార్టీ పేరును ప్రస్తావించారు. జూన్ 23న మా తల్లికి కూడా ఇటువంటి బెదిరింపు కాల్ వచ్చింది. ఢిల్లీ మాజీ మంత్రి సత్యేంద్రజైన్ సతీమణి సైతం మా అమ్మకు ఫోన్ చేసింది. మండోలి జైలులో నాకు భద్రత లేదు. దయచేసి నన్ను ఢిల్లీ జైలు నుంచి వేరే జైలుకు బదిలీ చేయండి.ఆమ్ ఆద్మీ ప్రభుత్వం ఆధీనంలో లేని మరోరాష్ట్రంలోని జైలుకు నన్ను పంపించండి అని వేడుకుంటున్నా అని లేఖలో పేర్కొన్నాడు. ఈ లేఖ రాజకీయంగా పెనుదుమారం రేపుతోంది.

# ఖలిస్థాన్, భారత్ మద్దతు ప్రదర్శనలతో అట్టుడికిన టొరంటో

**టొరంటో,జులై 9:** కెనడా రాజధాని టొరంటోలో ఖలిస్థానీ మద్దతుదారులు ఆందోళన చేపట్టగా అందుకు ధీటుగా భారత జాతీయులు కూడా స్పందించారు. భారత కాన్సులేట్ కార్యాలయం ఎదుట ఇరువర్గాలు పోటాపోటీగా జెండాలను పట్టుకుని ప్రదర్శనకు దిగాయి. తొలుత ఖలిస్థానీలు ఇక్కడకు వచ్చి ఆందోళన చేపట్టగా భారత్‌కు మద్దతుగా కూడాప్రదర్శనలు ప్రారంభించారు. జులై8వ తేదీ ఆందోళన చేపట్టాలని కొన్నిరోజులుగా ఖలిస్థాన్ మద్దతుదారులు ఆన్‌లైన్ ప్రచారం చేపట్టిన సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో అమెరికాలోని వాషింగ్టన్ డిసిలో ఉన్న భారత దౌత్యకార్యాలయానికి భద్రతను పెంచారు. ఇక్కడకూడా ఖలిస్థాన్ మద్దతుదారులు ఆందోళన చేపట్టే అవకాశం ఉందన్న సమాచారం అందడంతో భద్రతను భారీగాపెంచారు. ఇప్పటివరకూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగలేదు. భారత దౌత్యవేత్త తరణ్‌జీత్‌సింగ్ సంధు ఎంబసీ వద్దభద్రతను పర్యవేక్షించారు. జులై2వ తేదీ వేకువజామున ఖలిస్థాన్ మద్దతుదారులు శాన్‌ఫ్రాన్సిస్కోలోని దౌత్యకార్యాలయానికి నిప్పంటించారు. స్థానిక అగ్నిమాపక విభాగం వేగంగా స్పందించి మంటల్ని ఆర్పేసారు. ఈఘటనలో దౌత్యసిబ్బందికి ఎలాంటి నష్టం జరగలేదని అధికారులు తెలిపారు. ఈ దాడిపై అమెరికా స్పందించింది. దౌత్యకార్యాలయంపై విధ్వంసానికి



పాల్పడటం దహనంచేయడానికిచేసిన యత్నాలను అమెరికా తీవ్రంగా ఖండించింది. దౌత్యకార్యాలయాలు, విదేశీ దౌత్యవేత్తలపై హింసాత్మక చర్యలకు దిగడంవంటి చర్యలను అమెరికాలో సహించబోమని అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి మాథ్యూ మిల్లర్ అప్పట్లో ట్వీట్ చేసారు.

# విడిపోతున్న ఆఫ్రికా, కెన్యా సమీపంలో పగుళ్లు

## పరిశోధనలో శాస్త్రజ్ఞులు

**కేప్‌టౌన్, జులై9:** ప్రకృతి మానవాళిపై పగబట్టినట్లుంది. ఇప్పటికే రకరకాల వైరస్‌లు, వర్షాలు, వరదలతో ఇబ్బందులు పడుతుంటే తాజాగా ఆఫ్రికాలోని భూమి చీలిక రోజు రోజుకి పెరుగుతుంది. ఆఫ్రికాలో ఏర్పడిన భారీ చీలిక వల్ల ఖండం రెండుగా చీలిక ఏర్పడిందని ఇది భూమి మీద ఆరో మహాసముద్రంగా మారుతుందని శాస్త్రవేత్తలు హెచ్చరించారు. ఆఫ్రికాలోని తాజా పరిస్థితి దిగ్భ్రాంతికరంగా మారింది. ఆఫ్రికన్ ఖండంలోని ఆగ్నేయ భాగంలో ఏర్పడిన చీలిక 3 వేల కిలోమీటర్ల కంటే ఎక్కువగా అభివృద్ధి చెందింది. ఈ చీలిక ఏటా విస్తరిస్తోంది. శాస్త్రవేత్తలు ఈ పగుళ్ల 20 మిలియన్ సంవత్సరాల క్రితం ఆరంభం అని నమ్మారు. అయితే దీని ప్రభావం గత కొన్ని దశాబ్దాల నుండి కనిపించడం ప్రారంభించింది. ఈ పగుళ్ల 2005లో ఇథియోపియా ఎడారిలో కనిపించడం ప్రారంభించాయి. దీని తరువాత ఏడాది ఏడాదికి భూమి చీలిక అంగుళం వెడల్పు మేర పెరుగుతూ వస్తుంది. అగ్నిపర్వత బూడిదతో నిండిన చీలిక ప్రస్తుత వేగంతో విస్తరిస్తుంది. ఎర్ర సముద్రం వంటి సముద్ర పరివాహక ప్రాంతంగా మారుతుందో లేదో మాత్రం తెలియదు. కానీ ఇక్కడ చిన్న అట్లాంటిక్ మహాసముద్రం ఏర్పడుతుందని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ కెన్ మెక్‌డొనాల్డ్ చెప్పారు. 2005లో ఈ చీలిక 55 కిలోమీటర్ల పొడవు ఉంది. ఇది ఇథియోపియా సమీపంలో కొత్త సముద్రం ఏర్పడనుందని సూచిస్తుంది. 2018లో కెన్యా సమీపంలో ఈ పగుళ్ల కనిపించాయి. భారీ వర్షాలు కురియడంతో ప్రజలు అక్కడి నుంచి వెళ్లిపోవాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి పగుళ్ల రావచ్చుని మెక్‌డొనాల్డ్ చెప్పారు. ఈ పగుళ్ల అగ్నిపర్వత బూడిదతో నిండిపోయిందని, అయితే భారీ వర్షాల కారణంగా పదార్థం కొట్టుకుపోయి పగుళ్లను



బయటపెట్టిందని జియాలజిస్ట్ డేవిడ్ అడెడే అభిప్రాయపడ్డారు. ఇదంతా ఆకస్మాత్తుగా, వేగంగా జరిగిందని స్థానికులు చెబుతున్నారు. కొంతమంది వ్యక్తులు భూమిని కదిలించిన సంఘటనను స్పష్టంగా భావించారు. తూర్పు ఆఫ్రికన్ రిఫ్ట్ వ్యాలీలో రెండు టెక్టోనిక్ ప్లేట్ల నిరంతరం భూమి కింద కదులుతున్నందున ఇది జరుగుతుందని పలువురు భూకంప శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. తూర్పున సోమాలిప్లేట్, పశ్చిమాన నుబియన్ ప్లేట్ ఒకదానికొకటి దూరంగా కదులుతున్నాయి. టెక్టోనిక్ ప్లేట్ల మధ్య పెరుగుతున్న దూరాన్ని మొదటిసారిగా 2004లో నెదర్లాండ్స్ యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్ పరిశోధకులు గమనించారు. జియోలాజికల్ సొసైటీ ఆఫ్ లండన్ ప్రకారం ఇది బహుశా కెన్యా, ఇథియోపియా మధ్య భూమి అత్యంత వేగంగా విడిపోతున్న ప్రదేశం. అరేబియన్ టెక్టోనిక్ ప్లేట్‌పై కూడా కనిపించింది. వర్జీనియా టెక్ తన అధ్యయనంలో ఈ సమాచారం పరిశోధనను ధృవీకరించింది. తూర్పు వైపున ఉన్న పగుళ్లకు సమీపంలో నివసించే ఇలుయిడ్, తన ఇంటి దగ్గర పగుళ్ల చూశానని చెప్పాడు. అందుకే ఇంటి నుంచి కావాల్సిన వస్తువులు తీసుకుని ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని నిర్ణయించుకున్నానని చెప్పాడు. పగుళ్లను గుర్తించిన ప్రదేశం చాలా రద్దీగా ఉండే ప్రాంతం. ఈ పగుళ్ల ప్రజల మనస్సులలో భయాన్ని కలిగించాయి. శాస్త్రవేత్తలు ఇప్పటికీ ఈ పగుళ్లకు గల కారణం అన్వేషించే పనిలో ఉన్నారు.

# కెటిఎం 390 బైక్ ఉంది, కానీ బయటకు తీయను: రాహుల్‌గాంధీ

**న్యూఢిల్లీ, జులై9:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇటీవల ఢిల్లీలోని పలు వీధుల్లో పర్యటించారు. ఇందులో భాగంగా కరోల్‌బాగ్‌లోని ఉన్న బైక్ మెకానిక్ షాపులను ఆయన సందర్శించారు. అలాగే అక్కడ పనిచేసే వర్కర్లతో మాట్లాడారు. అంతేకాక రాహుల్ ఆ వర్కర్లతో కలిసి కొన్ని బైక్‌లను సైతం రిపేర్ చేసేందుకు యత్నించారు. ఈ సందర్భంగా తన వద్ద ఉన్న బైక్‌ను ప్రస్తావించారు. అలాగే దాన్ని ఎందుకు బయటకు తీయడం లేదో వివరించారు. ప్రస్తుతన తన వద్ద కెటిఎం 390 బైక్ ఉందని చెప్పారు. కానీ దాన్ని వినియోగించడం లేదని తెలిపారు. ఎందుకంటే దాన్ని నడిపేందుకు తన భద్రతా సిబ్బంది



అనుమతించరని పేర్కొన్నారు. మీకున్న సమస్యలను తెలుసుకునేందుకు ఇక్కడికి వచ్చానని వర్కర్లతో అన్నారు. అలాగే అక్కడున్న వర్కర్లు రాహుల్ గాంధీని పలు ప్రశ్నలు అడిగారు. ఎప్పుడు పెళ్లి చేసుకుంటారని అడగగా రాహుల్ మాత్రం స్పందించలేదు. అయితే ఇందుకు సంబంధించిన వీడియోను రాహుల్ తన యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేశారు.

# 21మంది కొత్త కార్డినాల్స్‌ను ఎంపికచేసిన పోప్ ఫ్రాన్సిస్!

**వాటికన్‌సిటీ, జులై 9:** క్రైస్తవ మతపెద్ద పోప్‌ఫ్రాన్సిస్ కొత్తగా 21 మంది కార్డినల్స్‌ను ఎంపిక చేసినట్లు ప్రకటించారు. వీరిలో జెరూసలెం, హాంకాంగ్ ప్రాంతాలకు చెందిన పీఠాధిపతులు కూడా ఉన్నారు. ఈ రెండుచోట్లకూడా కేథలిక్కులు అతితక్కువ సంఖ్యలోఉన్నారు. ఆయన అనంతరం ఎంపికయ్యే పోప్‌కోసం ఆయన తనవంతు మార్కు కార్యాచరణను అమలు చేస్తున్నారు. వారంవారం ఆయనప్రజలకు ఇచ్చే దర్శనంలో భాగంగా సెయింట్ పీటర్స్ స్క్వేర్‌లో ఆయన మాటాల్డఆరు. వచ్చే సెప్టెంబరు 30వ తేదీ కొత్తగా ఎంపికచేసిన చర్చిమెన్, కార్డినల్స్ ప్రమాణ స్వీకారణ వేడుక నిర్వహిస్తారని వెల్లడించారు. అర్జెంటీనానుంచి ఆర్చిబిషన్ లాప్లాటా, ఆర్జిబిషప్ విక్టర్‌మాన్యుయేల్ ఫెర్నాండెజ్‌లు ఉన్నారు. కొత్త కార్డినల్స్‌గా వస్తున్న వారిలో హాంకాంగ్ బిషప్ స్టీఫెన్ సావుయాన్‌చౌ, వాటికన్ అత్యున్నత అధికారి మధ్యప్రాచ్యంలోనే కీలకంగా ఉన్న మానింగ్నార్ పీర్‌బాటిస్టా పిజ్జాబల్లాను ఎంపికచేసారు. జెరూసలెంలో ఆయన లాటిన్‌ప్రాంతంలోక్రైస్తవ మతపెద్దకు విధేయుడిగా ఉంటున్నారు. అంతేకాకుండా పోప్ తన ఆదివారం సందేశంలో ఇజ్రాయిల్, పాలస్తీనా పాలకులు నేరుగాచర్చలుజరుపుకుని పెరుగుతున్న హింసకు ముగింపు నిస్తారని ఆశాభావం వ్యక్తం చేసారు. దశాబ్దాలుగా ఇప్పటికీ వాటికన్; చైనాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి. కమ్యూనిస్టు ఆధ్వర్యంలోని దేశంలో తమకు బిషప్‌లను నియమించే అధికారాలు న్యాయనిచైనా వాదిస్తోంది. అవసరమైతే పోప్‌కు విధేయులుగా ఉన్న ప్రచారకులను జైళ్లకు కూడా పంపిస్తోంది. వాటికన్‌సిటీలో కార్డినల్స్‌గా ఎంపి కయిన పెద్దలు మతాధిపతికి బోధన,పాలనా వ్యావహారాల్లో సలహాలిస్తుంటారు. అలాగే తదుపరి మతాధిపతిని ఎన్నుకునేందుకు రహస్య సమాలోచనల కార్యాచరణ కూడా వీరు నిర్వహిస్తారు. ఇపుడు పోప్‌ఫ్రాన్సిస్ కొన్ని బ్యాచ్‌ల వారీగా తన పదేళ్ల పెద్దరికంలో అనేకమందిని కార్డినల్స్‌ను ప్రకటించారు. ప్రస్తుత పోప్ అనంతరం కానీ,లేదాఆయన రాజీనామా చేసిన తర్వాతకానీ వచ్చే అధిపతికే ఓటువేస్తారు. అలాగే తదుపరి మతాధిపతిసైతం వాటికన్ సాంప్రదాయాలు, గౌరవప్రపత్తులనే అనుసరిస్తారని పోప్ ప్రతినిధులు చెపుతున్నారు. ఇక చర్చి మెన్‌గా కేప్‌టౌన్, దక్షిణాఫ్రికా, జూబా, దక్షిణ సూడాన్‌లనుంచి ఉన్నారు. ఈ ఏడాదిలోనే పోప్ ఈ ప్రాంతాలతోపాటు పెనాంగ్, పోలండ్‌లోని లాడ్జ్ నగరాలను కూడా సందర్శించి వచ్చిన సంగతి తెలిసిందే. కొత్తగా వస్తున్న 21 మంది కార్డినల్స్‌లో 18 మంది 80ఏళ్ల వయసుకంటే తక్కువ ఉన్నవారే. రహస్య కాంక్లేవ్‌లో జరిగే ఓటింగ్‌లో పాల్గొనేందుకు అర్హత పొందినవారే కార్డినల్స్‌గా వస్తున్నారు.



# దళిత యువకుడితో చెప్పులు నాకించిన విద్యుత్ ఉద్యోగి

## నిందితుడిపై ఎస్సీ,ఎస్టీ చట్టం కేసు నమోదు

**లక్నో,జులై 9:** ఆధునికత సంతరించుకుంటున్న నాగరిక సమాజంలో కూడా అమానవీయ సంఘటనలకు పాల్పడుతూ తమ వక్రబుద్ధిని చాటుకుంటున్న ఘనుల ఉదంతాలు ఉత్తరభారతంలో విరివిగా చోటుచేసు కుంటున్నాయి. మొన్నటికి మొన్న మధ్యప్రదేశ్‌లో ఒక గిరిజనుడిపై మూత్రంపోసి శాడిజం ప్రదర్శించిన సంఘటన వెలుగులోకి



రాగా తాజాగా ఉత్తరప్రదేశ్‌లో ఒక దళిత యువకుడిని విద్యుత్‌శాఖలో పనిచేస్తున్న ఉద్యోగి ఒకరు తన చెప్పుల్ని నాకించాడు. అంతేకాకుండా ఆతడి చెప్పులు చేతితో పట్టుకుని గుంజీలు తీయాలని ఆదేశాలు జారీచేసాడు. ఉద్యోగి తేజ్‌పాల్‌సింగ్‌గా గుర్తించిన పోలీసులు ఆతనిపై కేసునమోదుచేసాడు. ఏంజరిగిందో తెలియదు కానీ దళిత యువకుడి చేత చెప్పులు నాకించడం అత్యంత అమానవీయ ఘటనగా సోషల్ మీడియాలో ఈసంఘటన వైరల్ అయింది. నిందితుడిపై ఎస్సీఎస్టీ అత్యాచారనిరోధకచట్టం కిందకేసులునమోదుచేసారు. నిందితుడిపేరు తేజ్‌పాల్‌సింగ్ కాగా బాధితుడిపేరు రాజేంద్ర అని తేలింది. గుంజీలు తీస్తున్నంతసేపూ ఆతడిని బూతులు తిడుతూనే ఉన్నాడు. చెప్పులు చూపిస్తూ చంపేస్తానంటూ బెదిరించడంకూడా విడియోవైరల్ అయింది. విద్యుత్‌శాఖలో లైన్‌మాన్‌గా విధులు నిర్వహిస్తున్న గిరిజన యువకుడిని అవమానించడంతోపాటు దూషించిన కారణంగా సింగ్‌పై ఎస్సీ చట్టం ప్రయోగించినట్లు పోలీసులు తెలిపారు.



# స్మార్ట్‌ఫోన్ కొంటే టమోటాలు ఫ్రీ!

## మధ్యప్రదేశ్‌లో ఓ షాప్ ఓనర్ ఇస్తున్న ఆఫర్

**భోపాల్, జులై 9:** ఇప్పుడు ఏ ఇద్దరు మాట్లాడుకున్నా టమాట ప్రస్తావన రావాల్సిందే. కిలో టమాట ధర ఏకంగా రూ.150 దాటేసింది. కొన్ని చోట్ల అయితే రూ.200కి చేరువవుతోంది. దీంతో ప్రజలు టమాట అంటేనే భయపడే పరిస్థితి వచ్చింది. వంటల్లో టమాటాను తగ్గించేశారు. ఇదిలా ఉంటే ఓ వైపు టమాట ధర కంట తడిపెట్టిస్తుంటే అందుకు సంబంధించిన మీమ్స్ వైరల్ అవుతున్నాయి. ఇదిలా ఉంటే టమాట ధరలను తన మార్కెటింగ్ స్ట్రాటజీగా మార్చుకున్నాడు ఓ మొబైల్ షాప్ ఓనర్, తన దుకాణంలో స్మార్ట్‌ఫోన్ కొనుగోలు చేస్తే 2 కిలోల టమాటాలు ఉచితంగా ఇస్తానని ఆఫర్ ప్రకటించాడు. ట్రెండింగ్‌లో ఉన్న టమాటను పబ్లిసిటీ కోసం వాడుకున్నాడు. వివరాల్లోకి వెళితే మధ్యప్రదేశ్‌లోని అశోక్‌నగర్‌లోని యువకుడు మొబైల్ షాప్‌ను నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలోనే పెరిగిన టమాట ధరలను తన షాప్ ప్రచారానికి వాడుకోవాలనుకున్నాడు. అనుకున్నదే తడవుగా తన దుకాణంలో స్మార్ట్‌ఫోన్ కొంటే 2 కిలోల టమాట ఫ్రీ అంటూ ఫ్లెక్సీలో వేశాడు. దీంతో స్మార్ట్‌ఫోన్ కొనుగోలు చేయాలనుకునే వారంతా అశోక్ దుకాణానికి క్యూ కడుతున్నారు. ఈ ప్రకటన తర్వాత తన షాపులో అమ్మకాలు పెరిగాయని చెప్పుకొచ్చాడు అశోక్.

# ఎన్డీయేలోకి చిరాగ్‌పాశ్వాన్ ఎల్జేపీ!



**పాట్నా,జులై 9:** లోక్‌సభకు వచ్చే ఏడాది ఎన్నికలు జరుగుతున్న దృష్ట్యా బిజెపి తమకు దూరం అయిన మిత్రపక్షాలను మళ్లీ అక్కున చేర్చుకుంటున్నది. మరోవైపు ప్రతికూలంగా మారి ముల్లుగా మారిన పార్టీలను నిట్టనిలువునా చీల్చి తమవైపునకు తిప్పుకుంటున్న బిజెపి ఇపుడు బీహార్‌లో నిన్నమొన్నటివరకూ మిత్రపక్షంగా వ్యవహరించిన లోక్‌జనశక్తిపార్టీని మళ్లీ తనవైపునకు తిప్పేసుకుంటోంది. ప్రస్తుత పార్టీ అధ్యక్షుడు చిరాగ్‌పాశ్వాన్ ఎన్‌డిఎలోకి తిరిగి వెళ్లేందుకు ఆసక్తితో ఉన్నారు. రానున్న రోజుల్లో బిజెపినుంచి ఇందుకు సంబంధించి ఒకప్రకటన వస్తుందని అన్నారు. ప్రధాని నరేంద్రమోడీకి హనుమంతుడిలాంటివాడినని చెప్పుకుంటున్న చిరాగ్ సత్వరమే మళ్లీ ఎన్డీయేలోనికి వస్తాడని బిజెపినేతలుసైతం ధీమా వ్యక్తంచేస్తున్నారు. చిరాగ్ దీనికితోడు తమ పార్టీ బిజెపి లేవనెత్తిన అంశాలన్నింటినీ సమర్థిస్తుందని కూడా చెపుతూ వచ్చారు. ఇక ఎన్డీయేలో చేరిక విషయమై చిరాగ్‌పాశ్వాన్ ఇప్పటికే ఉన్నత స్థాయి పార్టీ సమావేశం నిర్వహించి నేతలందరి అభిప్రాయాలను సేకరించాడు. ఈ సమావేశానికి ముందే బిజెపి సీనియర్‌నాయకుడు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్‌రాయ్ చిరాగ్‌పాశ్వాన్‌ను కలిసి చర్చలుజరిపారు. 40 నిమిషాలపాటు అత్యంత గోప్యంగా జరిగిన ఈ సమావేశం అనంతరం నేతలు ఎలాంటి ప్రకటనలు చేయలేదు. అయితే బిజెపి, ఎల్‌జెపిమధ్య ఉన్న మైత్రీ బంధాన్ని, విధేయతను మాత్రం స్పష్టంచేసిందని ఎల్జేపీ నేతలు పేర్కొం టున్నారు. గత ఎన్నికల్లో కూడా నితీష్‌కుమార్‌కు వ్యతిరేకంగా చిరాగ్ పాశ్వాన్ ప్రచారంచేసి ఎన్నికల్లో జెడియుకు మెజార్టీ స్థానాల్లో నష్టం కలుగచేసిన సంగతి తెలిసిందే. తక్కువస్థానాలు వచ్చినప్పటికీ నైతికధర్మం పాటిస్తూ అప్పట్లో బిజెపి నితీష్‌నే సిఎంగా ప్రకటించి మద్దతిచ్చింది. తదనంతర పరిణామాల్లో నితీష్‌కుమార్ ఆర్జేడితో కలిసిబిజెపితో తెగతెంపులుచేసుకుని మళ్లీ ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టారు. ఇదిలా ఉంటే ఇపుడు ఎన్డీయేలోకి లాగేందుకు నితీష్‌కు మార్‌వైపు కూడా బిజెపి దృష్టిసారించిందని సమాచారం. ఇందుకు సంబంధించిన లోపాయికారీ చర్చలు ఇప్పటికే ప్రారంభం అయ్యాయని బిజెపి నేతలే బాహాటంగా చెపుతున్నారు. ఇపుడు అదేదారిలో బిజెపి విధేయుడిగా నడిచిన రామ్‌విలాస్‌పాశ్వాన్ తనయుడు చిరాగ్‌పాశ్వాన్‌కూడా తన మద్దతును బిజెపికే చెప్పేందుకు సిద్ధం అయినట్లు తెలుస్తోంది.

# గవర్నర్‌పై తమిళనాడు సిఎం తీవ్ర ఆరోపణలు!

**చెన్నై, జులై9:** తమిళనాడులో రాష్ట్ర ప్రభుత్వానికి, గవర్నర్‌కు మధ్య వివాదం మరింత ముదిరింది. గవర్నర్ ఆర్ ఎన్ రవి రాష్ట్రంలో మత విద్వేషాలను రెచ్చగొడుతున్నారని, అందువల్ల రాష్ట్రంలో శాంతిభద్రతలకు ముప్పువాటిల్లే ప్రమాదం ఉందని సిఎం స్టాలిన్ ఆరోపించారు. ఈ మేరకు గవర్నర్‌పై



రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఫిర్యాదు చేస్తూ సిఎం లేఖ రాసి నట్లు ఆయన కార్యాలయం తెలిపింది. గతంలో కూడా గవర్నర్ తీరు గురించి సిఎం స్టాలిన్ రాసిన లేఖను రాష్ట్రపతికి డిఎంకె పార్టీ ఎంపిల బృందం అందించింది. గవర్నర్ ఆర్‌ఎన్ రవి రాజ్యాంగంలోని ఆర్టికల్ 159 ప్రకారం ప్రమాణం చేసి, పదవి చేపట్టిన తర్వాత దాన్ని ఉల్లంఘించారు. రాష్ట్రంలో మత విద్వేషాలను రెచ్చగొడుతున్నారు. ఆయన చర్యల కారణంగా తమిళనాడులో శాంతిభద్రతలకు విఘాతం కలిగే ప్రమాదం ఉంది అని సిఎం లేఖలో ఆరోపించారు. మంత్రి సెంథిల్ బాలాజీని మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేసి తిరిగి ఆ నిర్ణయంపై వెనక్కి తగ్గడం ద్వారా గవర్నర్ తన రాజకీయ వైఖరిని ప్రదర్శించారని సిఎం స్టాలిన్ లేఖలో పేర్కొన్నారు. మరోవైపు గత ఎఐఎడిఎంకె ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతికి సంబంధించి ఆ పార్టీ నాయకులపై విచారణ విషయంలో గవర్నర్ ఉదారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గత కొంతకాలంగా గవర్నర్ వ్యవహరిస్తున్న తీరు ఆయన ఈ పదవికి అర్హుడు కాదనే విషయాన్ని స్పష్టం చేస్తోందని సిఎం స్టాలిన్‌లేఖలో పేర్కొన్నారు. అలాంటి వ్యక్తిని పదవిలో కొనసాగించడం ఏ మాత్రం సముచితం కాదని, ఆయన్ను పదవి నుంచి తొలగించాలా? వద్దా? అని నిర్ణయాధికారం రాష్ట్రపతికే విడిచిపెడుతున్నట్లు లేఖలో పేర్కొన్నారు. అయితే గవర్నర్ నిర్ణయాన్ని బిజెపియేతర పార్టీలు ఖండించాయి. అంతకుముందు రాష్ట్ర శాసనసభలో తమిళనాడు, ద్రవిడ మోడల్ వంటి పదాలు, ద్రవిడ నాయకుల పేర్లను వదిలేసి గవర్నర్ ప్రసంగించడం వివాదాస్పదమైంది. ఆయన తీరుపై అధికార డిఎంకె కూటమి పార్టీలు భగ్గుమన్నాయి. ఆయన్ను రీకాల్ చేయాలని డిమాండ్ చేశాయి.

# మహారాష్ట్ర రాజకీయాలపై బిజెపి ప్రత్యేక దృష్టి !

## 48 స్థానాల కోసమేనా?

**న్యూఢిల్లీ, జులై9:** పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బిజెపి గెలుపే లక్ష్యంగా పక్కా వ్యూహంతో ముందుకు వెళుతోంది. మహారాష్ట్రలో అన్ని స్థానాలు గెలుచుకునేందుకు సానుకూల పార్టీలు నేతలతో బిజెపి చర్చలు జరుపుతోంది. ప్రస్తుత మహారాష్ట్ర రాజకీయ పరిణామాలు ఇది నిజమనే చెబుతున్నాయి. అందులో భాగంగానే ఎన్డీయే కూటమి సమావేశానికి కలిసివచ్చే పార్టీలు, నేతలను ఎన్డీయ కూటమి సమావేశాలకు ఆహ్వానిస్తున్నట్లు తెలుస్తోంది. మహారాష్ట్రలో ఇప్పటికే బిజెపితో చేతులు కలిపిన అజిత్‌పవార్ ఎన్సీపి గ్రూప్, షిండే టీమ్ జులై 18న జరిగే ఎన్డీఎ సమావేశానికి హాజరయ్యే అవకాశంఉన్నట్లు సమాచారం. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మహా రాష్ట్రలో మొత్తం లోక్‌సభ స్థానాల్లో గెలుపే లక్ష్యంగా బిజెపి పావులు కదుపుతోంది. ఇందులో భాగంగానే ఒబిసి నేత జనతాదళ్ నాయకుడు ఓంప్రకాశ్ రాజ్‌భర్, భారతీయ సమాజ్ పార్టీ నుంచి సుహేల్‌దేవ్, మత్స్యకారవర్గం నుంచి వికాష్ షీల్ ఇన్సాన్ పార్టీ నేత ముఖేష్ సాహ్నీని ఎన్డీఎ సమావేశానికి ఆహ్వానించాలని బిజెపి నిర్ణయించింది. ఎన్డీయే సమావేశానికి హాజరవుతున్న అజిత్ పవార్ ఎన్సీపి కూటమి నుంచి ప్రఫుల్ పటేల్‌కు రాజ్యసభ సీటు కేటాయించే అవకాశం ఉంది. పార్టీ నుంచి విడిపోయేముందు ప్రఫుల్ పటేల్‌ను శరద్‌పవార్ కుమార్తె సుప్రియా సూలే ఎన్సీపి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించింది. మరోవైపు అధికార శివసేన పార్టీ కూడా ఎన్డీయే సమావేశంలో పాల్గొననుంది. మహారాష్ట్రలోని అన్ని లోక్‌సభ స్థానాలను గెలిచేందుకు బిజెపి నేతృత్వంలోని ఎన్డీయే కూటమి బలోపేతానికి గట్టి పునాది వేస్తున్నట్లు అనిపిస్తోంది.

# అగ్నిపథ్ స్కీమ్‌లో కీలక మార్పులు

## అగ్నివీరులకు గుడ్‌న్యూస్





**న్యూఢిల్లీ, జులై9:** కేంద్రం ఎంతో ప్రతిష్టాత్మకంగా దేశంలోని త్రివిధ దళాల్లో అగ్నిపథ్ స్కీమ్‌ను తీసుకు వచ్చిన సంగతి తెలిసిందే. ఇక ఈ పథకం కింద త్రివిధ దళాల్లో ఎంపికైన వారిని అగ్నివీరులు అని పిలుస్తున్నారు. అయితే అగ్నిపథ్ పథకంపై కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో అగ్నివీరులకు శుభవార్త అందించింది. వివరాల ప్రకారం అగ్నిపథ్ పథకంలో మార్పులు తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నట్లు సమాచారం. అగ్నివీరుల కాలపరిమితి, వయస్సును పెంచే యోచనలో కేంద్రం ఉన్నట్లు తెలుస్తోంది. కాగా, ప్రస్తుతం ఉన్న నిబంధనల ప్రకారం ఈ పథకం కింద ఎంపిక చేసిన యువతలో 25 శాతం మందినే నాలుగేళ్ల తర్వాత ఆర్మీలో రెగ్యులర్ క్యాడర్‌లోకి తీసుకోనున్నారు. అయితే దీనిని 25 నుంచి 50శాతంకు పెంచాలనే కేంద్రం నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. అలాగే, సాంకేతిక నేపథ్యం ఉన్న యువకులను చేర్చుకోవడం, గరిష్ట వయోపరిమితిని 21నుంచి 23సంవత్సరాలకు పెంచాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. భవిష్యత్‌లో ఎదురయ్యే సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా జూన్ 2022లో ప్రారంభించబడిన అగ్నిపథ్ స్కీమ్ కింద 17.5, 21 సంవత్సరాల మధ్య వయసు గల అభ్యర్థులను అగ్నివీర్ పోస్టుల కోసం పరిశీలిస్తున్నారు. అయితే సాంకేతిక నేపథ్యం ఉన్న అభ్యర్థుల విషయంలో గరిష్ట రిక్రూట్‌మెంట్ వయసు 21 ఏళ్లలోపు పరిమితిని సడలించే అవకాశాలు ఉన్నాయని బలగాలు అభిప్రాయపడుతున్నాయి. గరిష్ట వయోపరిమితిని సవరించడం, దానిని 23 సంవత్సరాలకు పెంచడంపై చర్చ జరుగుతోంది. మరోవైపు 2026 నాటికి దాదాపు 1.75 లక్షల మంది యువకులు అగ్నిపథ్ పథకం కింద చేరనున్నారనే అంచనాలు ఉన్నాయి. కాగా, ప్రతి యేడాది దాదాపు 60 వేల మంది సైనికులు పదవీ విరమణ చేయడం గమనార్హం. ఈ క్రమంలోనే మూడు సర్వీసుల్లో సైనికుల కొరత తీవ్రంగా ఉంది. కేవలం ఇండియన్ ఆర్మీలోనే 1.18 లక్షల మంది కావాల్సి ఉంది.

10-07Pg6exHMNWJQE:Layout 1 7/10/23 12:12 AM Page 1



# గోదావరి జిల్లాలపై పవన్ దృష్టి: జనసేన వ్యూహం ఇదేనా?

**తాడేపల్లిగూడెం,జూలై9,ప్రభాతవార్త:** గోదావరి జిల్లాలపై పవన్ కళ్యాణ్ దృష్టి కేంద్రీకరించినట్లు తెలుస్తోంది. జిల్లాల పునర్విభజన అనంతరం ప్రస్తుతం ఐదు జిల్లాలుగా ఏర్పడిన ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో మొత్తం 34 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. సామాజికంగా కాపు జనాభా ఎక్కువగా ఉన్న జిల్లాలు ఇవి. జనసేన పార్టీకి కాపు సామాజికవర్గం అండగా ఉంటుందో, లేదో తెలియదు గాని ఆ పార్టీ మాత్రం ఈ జిల్లాలపై ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించినట్లు రాజకీయ వర్గాలు, పరిశీలకులు భావిస్తున్నారు. ఎందుకంటే పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చేపట్టిన వారాహి యాత్ర ఈ జిల్లాల నుంచే ప్రారంభించారు. మొదటి విడత యాత్ర ముగించుకుని వారం రోజులు తిరగకుండానే రెండో విడత యాత్రకు వస్తుండడం చర్చనీయాంశంగా మారింది. గత ఎన్నికల్లో పశ్చిమగోదావరి జిల్లా భీమవరం నుండి పోటీ చేసిన పవన్ కళ్యాణ్ ఓటమి చవిచూసారు. తూర్పుగోదావరి జిల్లా నుంచి ఒక్క రాజోలు నియోజకవర్గం మాత్రం జనసేన ఖాతాలో పడింది. ఆ తర్వాత ఆ ఒక్క ఎమ్మెల్యే కూడా జారిపోయారు. తొలి విడత యాత్ర అన్నవరం నుంచి భీమవరం వరకు సాగింది. రెండో విడత యాత్ర ఈ నెల 9వ తేదీ ఆదివారం ఏలూరు జిల్లా కేంద్రమైన ఏలూరు నుంచి ప్రారంభమైంది. 9,10,11 తేదీలలో మూడు రోజులు పాటు ఏలూరు లోనే మకాం చేసి 11వ తేదీ సాయంత్రానికి తాడేపల్లిగూడెం చేరుకుంటారు. పెంటపాడు మండలం అలంపురంలో గల జయ



గార్డెన్స్‌లో మకాం చేస్తారు. 12వ తేదీ సాయంత్రం తాడేపల్లిగూడెంలో బహిరంగ సభ ఉంటుంది. తొలి విడత యాత్రలో పవన్ కళ్యాణ్ ప్రసంగం వివాదాస్పదంగా మారింది. ఎందుకంటే కాకినాడలో రోడ్డు మీదకు లాగి గుడ్డలూడదీసి తన్నుకుంటూ తీసుకువెళతాం అని చేసిన వ్యాఖ్యలు పెద్ద దుమారాన్నే రేపాయి. రాజకీయాల్లో పవన్ కు పరిపక్వత లేదనడానికి ఈ మాటలే నిదర్శనమనే అభి ప్రాయం సర్వత్రా వ్యక్తమయింది. అలాగే ఒకోచోట ఒకో రకంగా మాట్లాడుతూ స్థిరత్వం లేకపోవడం కూడా విమర్శలకు దారి తీసింది. ఒకోసారి అధికారంలోకి వస్తామనడం...ఇంకోసారి మనమెక్కడ అధికారంలోకి వస్తాం...మనకంత సీన్ లేదనడం...తెలుగుదేశాన్ని గెలిపించి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేద్దామనడం ఇలాంటి మాటలు పవన్‌లోని అస్థిరత్వాన్ని తేటతెల్లం చేసాయంటున్నారు.

అంతేకాకుండా ఇప్పటికీ జనసేన కోసం... తనకోసం.. మాట్లాడకుండా ఎంతసేపు తెలుగుదేశాన్ని అధికారంలోకి తీసుకురావాలనడం వంటి మాట లు ముఖ్యంగా కాపు సామాజికవర్గానికి రుచించడం లేదనే చెప్పాలి. ఎందుకంటే 2014 లో తెలుగుదేశం గెలిచి చంద్రబాబు అధికారంలోకి వచ్చినప్పుడు చంద్రబాబు కాపు రిజర్వేషన్లు హామీ ఇచ్చారు. ఆ హామీని అమలు చేయమని కోరుతూ 2017 లో ముద్రగడ పద్మనాభం ఉద్యమం చేసారు. ఆ ఉద్యమాన్ని చంద్రబాబు అణగదొక్కేయడమే కాకుండా ముద్రగడ కుటుంబీకులను చిత్ర హింసలకు గురి చేసారు. అలాగే రైలు దహనం కేసులో కాపు ఉద్యమ నాయకులపై కేసులు బనాయించారు. ఆ తర్వాత 2019 లో అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఆ కేసులను ఎత్తివేసారు. రైల్వే కోర్టు కూడా ఈ కేసును కొట్టివేసింది. అలాగే ఇప్పటికీ కాపు సామాజివర్గం ఆరాధించే వంగవీటి రంగా హత్యకు చంద్రబాబు కారకుడని స్వయంగా చేగొండి హరిరామ జోగయ్య రచించిన పుస్తకంలో రాసారు. కాపు సామాజిక వర్గానికి చెందిన పవన్ కళ్యాణ్ కాపు సామాజిక వర్గం ఓట్లు ఆశిస్తూ ఈ విధంగా కాపులకు ద్రోహం చేసిన తెలుగుదేశానికి, చంద్రబాబుకు వత్తాసుపలకడం కాపు సామాజిక వర్గం జీర్ణించుకోలేకపోతోంది. పవన్ కళ్యాణ్ తొలి విడత యాత్రలో కాపు సామాజిక వర్గానికి తెలుగుదేశం, చంద్రబాబు చేసిన ద్రోహం పై మాట్లాడతారని, ఖండిస్తారని ఆ సామాజిక వర్గం ఆశించింది. కాని అదెక్కడా కనిపించకపోగా మళ్లీ రెండో విడత యాత్ర చేపట్టారు. ఈసారైనా ఆ దిశగా పవన్ ప్రసంగం ఉంటుందా? లేదా? అని కాపు సామాజిక వర్గం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నట్లు పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. పవన్ వైఖరిలో మార్పు లేకపోతే వారాహి విజయ యాత్ర జనసేన కు రాజకీయంగా ఎంతవరకు కలిసొస్తుందనేది ప్రశ్నార్థకమే అంటున్నారు.

# పిల్లల్లో మూగ,చెవిటి సమస్యల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ

## డెఫ్‌ఫ్రీ ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టు ద్వారా కాక్లియర్ ఇంప్లాంటు ఆపరేషన్లు: సిఎం జగన్

**విజయవాడ.జూలై9ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పసితనం నుంచే చెవిటి,మూగ సమస్యలతో బాధపడుతున్న పిల్లలకు ప్రభుత్వం అండగా నిలుస్తోంది,వారికి అవసరమైన వైద్యం,శస్త్రచికిత్సను పూర్తి ఉచితంగా అందిస్తోంది. డెఫ్‌ఫ్రీ ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టు ద్వారా చర్యలు చెవిటి సమస్యలున్న పిల్లలకు ఖర్చంత ప్రభుత్వమే భరించి కాక్లియర్ ఇంప్లాంటు ఆపరేషన్లు చేయిస్తోంది.రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో వినికిడి,మూగ సమస్యలున్న పలువురు చిన్నారులునా న్నరు,ఆర్థిక కారణాలు ఇతర సమస్యల కారణంగా వారికి శస్త్ర చికిత్సలు చేయించలేని స్థితిలో తల్లిద ండ్రులున్నారన్నారు.శైశవదశలోనే పిల్లల్లో లోపాలను గుర్తించాల్సి న అవసరం ఉందనే సీఎం జగన్ అధికారులకు తెలిపారు..కాక్లియర్ ఇంప్లాంట్, డెఫ్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్ ప్రాజెకు ్ట పురోగతిపై సీఎం జగన్ అధికారుల నుంచి ఎప్పటికప్పుడు నివేదికను తీసుకుంటునా న్నరు.కాక్లియర్ ఇంప్లాంట్, డెఫ్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్ ప్రాజెకు ్ట గురించి సమాచార,ప్రజా సంబంధాల శాఖ అందజేసిన వివరాలను అనుసరించి పాఠశాలల విద్యార్థులకు శబ్దగ్రహణం పరీక్షలపై సీఎం జగన్ అధికారులకు పలు మార్గదర్శకాలు చేసారు.కాక్లియర్ ఇంప్లాంట్ ఆపరేషన్లు తొలిసారి ప్రారంభించిన ఆ ంధ్రప్రదేశ్‌కు దక్కుతుందన్నారు.ప్రస్తుతం నిర్వహిస్తున్న కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీలను మరింత ఆధునీకంగా నిర్వహించడంపై సమావేశంలో చర్చించారు.ఎంఆర్ఐ కంపాటబిలిటీతో ఆధునిక పరిజ్ఞానం సహాయంతో ఆపరేషన్లు చేయడంపైన ఈ సీఎం జగన్ అధికారులకు సూచనలు ఇచ్చారు.స్క్రీనింగ్‌లో గుర్తించిన వారికి పూర్తి స్థాయి వైద్యం,ఆపరేషన్లు



చేయడంపై సమగ్ర కార్యచరణ ఉండాలని సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.అప్పుడే పుట్టిన శిశువులతో పాటు,చిన్నారులకు,స్కూలు విద్యార్థులకు స్క్రీనింగ్ నిర్వహించాలన్నారు.వీటికి అవసరమైన పరికరాలు,వాటి నిర్వహాణా విధానం, వినికిడి,మూగలాంటి లోపాలు గుర్తించిన వారికి కంటి వెలుగు తరహాలోనే సర్జరీలు చేయించాలని ఆదేశాలు జారీ చేసారు.సర్జరీలు చేయాల్సి న అవసరంలేని వారికి అందించాల్సి న పరికరాలపైనా ఆలోచన చేసి,వీటన్నింటిపై సమగ్ర కార్యచరణను తయారు చేయాలని ఆదేశించారు.ఆస్పత్రుల్లో అప్పుడే పుట్టిన శిశువులకు.,విలేజ్‌క్లినిక్కుల్లో చినా న్నరులకు కంటి వెలుగు తరహాల్లో, పాఠశాలల్లో చిన్నారులకు,వినికిడి సమస్య ఉందా ?.లేదా? అన్న దిశలో పరీక్షలు నిర్వహించడంలో చర్యలు తీసుకోవాలన్నారు.శిశువులకు మొదటి నెల,మూడవ నెల,ఆరవ నెల్లో పరీక్షలు చేయించాల్సి ఉంటుందని సీఎం జగన్ దృష్టికి తీసుకుని వెళ్ళారు. పరీక్షలు చేసిన తరువాత లోపాలు లేకపోతే ఆ పిల్లలను సర్టిపై చేయాలని సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.చెవిటి,మూగ లోపాలను ముందుగానే గుర్తించడానికి నిర్వహించే పరీక్షలపై సమగ్ర ప్రణాళిక తయారుచేయాలని ఆదేశించారు.

కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ చేసే పరిస్థి ్థతి ప్రభుత్వాస్పత్రుల్లో ఉండాలన్నారు.ప్రతి బోధనాసుపత్రిలో అలాంటి సర్జరీలు చేసే సదుపాయాలు ఉండాలని సూచించారు.అవ్వాతాతలు కుడా వినికిడి సమస్యతో బాధపడుతున్నరని,వారికి కుడా పరికరాలు అందించే విధంగా కార ్చరణను చేపట్టాలన్నారు.ప్రతి దశలో కుడా ఎస్ఓపీలను తయారు చేయాలని ఆదేశించారుపిల్లల్లో నేత్రసమస ్య పరిష్కారానికి కంటి వెలుగు పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది.అదే తరహాలో కాక్లియర్ ఇంప్లాంటు ఆపరేషన్లు చేయాలని అధికారులకు సీఎం జగన్ కీలకాదేశాలు జారీ చేసారు,ఇప్పటికే ఈ శస్త్రచికిత్సలను ప్రభుత్వం పలువురు చెవిటి, మూగ సమస్య వున్న పిల్లలకు చేయించింది.ఆంధ్రప్రదేశ్‌ని వైకల్య రహిత రాష్ట్రంగా రూపొందించేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో చర్యలను చేపట్టింది ఆ దిశలో సీఎం జగన్ పూర్తి దృష్టి పెట్టి చర్యలు తీసుకుంటున్నారు..చెవుడుతో సహా ఇతర సమస్యలున్న వారికి అవసరమైన వైద్యచర్యలు అందాలని సూచించారు.వినికిడిలోపాలను ముందుగా గుర్తించి వారికి వీలైనంత త్వరగా ఆపరేషన్లు చేయించాలని ముఖ్యమంత్రి జగన్ అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి జగన్ ఆలోచనలకు అనుగుణంగా వైద్యఆరోగ్యశాఖ తన ప్రణాళికను అమలులోకి తీసుకుని వస్తుంది.గ్రామీణ ప్రాంతాల్లో సుఖ:ప్రసవాలు జరిగేందుకు వీలుగా గర్భిణీ స్త్రీలు ప్రసవిస్తే ఆరోగ ్య ఆసరా పరిధిలో ఇప్పటికే ప్రభుత్వం తల్లికి రూ.అయిదువేలు,సిజేరియన్ అయితే రూ.మూడువేలు ఇవ్వాలని నిర్ణయించింది.గ్రామీణ ప్రాంతాల్లో 11వేల వరకు విలేజీ క్లినిక్కులకు శాశ్వత భవనాలను రూ.నాలుగువేల కోట్లతో ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో పాటు,సుమారు 200ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలకు భవన సదుపాయాలతో పాటు,ఆధునీక వైద్యసేవలను కొత్తగా అందుబాటులోకి తీసుకుని వచ్చే ప్రయత్నం చేస్తుంది. ఈ కార్యక్రమాలను చిత్తశుద్ధితో అమలు చేయాలని సీఎం జగన్ అన్నారు..ముఖ్యంగా వీటిలో అత ్యధిక భాగం కొత్తగా ఏర్పాటవుతవుతున్నందున అత్యంత శ్రద్ద వహించాలన్నారు..పట్టణ ప్రాంతాల్లోను ప్రజలకు వైద ్యసేవలు అందుబాటులో ఉండే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా 560 పట్టణ ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు సిద్దమైంది.

# టిడిపి పాలనలో బిసిలకు అత్యంత పెద్దపీట వేశాం!

## బిసి సామాజిక వర్గం ప్రతినిధులతో నారా లోకేష్

**కావలి(నెల్లూరు), జులై 9 ప్రభాతవార్త:** తెలుగుదేశం ప్రభుత్వం పాలనలో బిసిలకు అత్యంత పెద్దపీట వేశామని అయితే పాలిచ్చే ఆవును వద్దనుకొని తన్నె దున్నపోతును బిసిలు తెచ్చుకున్నారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ తెలిపారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం బోగోలు మండలం బంగారుపాళెం నారా లోకేష్ క్యాంప్ శిబిరంలో ఆదివారం బిసి సామాజికవర్గ ప్రతినిధులతో ముఖాముఃః సమావేశాన్ని ఏర్పాటు చేశారు.టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, ఆయన సతీమణి బీద జ్యోతిల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నారా లోకేష్‌కు బిసి సామాజిక వర్గం నేతలు జగన్ పాలనలో పడుతున్న కష్టాలను మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బిసిలకు నిజమైన స్వాతంత్ర్యం కల్పించింది తెలుగుదేశం పాలన అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బిసిలకు 34 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత టిడిపిదేనన్నారు. ఆదరణ పథకం ప్రవేశపెట్టింది కూడా టిడిపినేనన్నారు. బిసి సబ్‌ప్లాన్, కార్పొరేషన్ ద్వారా బిసిలకు రుణాలు ఇవ్వడంతో పాటు రాజకీయంగా, ఆర్థికంగా బిసిలను ఆదుకున్న ఏకైక ప్రభుత్వం తెలుగుదేశ ప్రభుత్వమని గుర్తు చేశారు. టిడిపి పాలనలో కీలక పోస్టులన్నీ బిసిలకే కట్టబెట్టి అండగా నిలిచామన్నారు. అయితే పాలిచ్చే ఆవును వద్దనుకొని తన్నే దున్నపోతు'ను తెచ్చుకున్నారని బిసి నేతలకు గుర్తు చేశారు.

**జగన్ ప్రభుత్వం బిసిలపై పెట్రోలు పోసి తగలబెడుతోంది:** జగన్ ప్రభుత్వం బిసిలపై పెట్రోలు పోసి తగలబెడుతోందని నారా లోకేష్ దుయ్యబట్టారు. 15 సంవత్సరాల వయసు కల్గిన అమర్‌నాథ్‌గౌడ్‌ని చితకకొట్టి పెట్రోలు పోసి వైసిపి నేతలు తగలబెట్టారన్నారు. అంతేకాకుండా బిసి కుర్రోడిని చంపేసి లక్ష రూపాయల రేటు జగన్ కట్టాదన్నారు. అమర్‌నాథ్‌గౌడ్ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా నిలిచిందన్నారు. ఈ కుటుంబాన్ని పరామర్శించడానికి జగన్‌కు మనసు రాలేదన్నారు. ఆయనకు బిసిలంటే అత్యంత చిన్నచూపు అన్నారు. స్థానిక సంస్థలలో పది శాతం రిజర్వేషన్లు కట్ చేసి 16 వేల 500 మంది బిసిలను పదవులకు దూరం



బిసి సమావేశంలో మాట్లాడుతున్న బీద రవిచంద్ర

చేసిన ఘనత జగన్‌కే దక్కిందన్నారు. బిసిలపై దాడులు పెరిగిపోయాయన్నారు. అక్రమకేసులు పెట్టి వేధిసు ్తన్నాం న్నారు. బిసి కార్పొరేషన్ నిర్వీర్యం చేశారన్నారు. రానున్న టిడిపి పాలనలో బిసిల రక్షణ కోసం ప్రత్యేక బిసి రక్షణ చట్టం తీసుకొస్తామని నారా లోకేష్ హామీ ఇచ్చారు. అంతే కాకుండా న్యాయపోరాటానికయ్యే ఖర్చు కూడా ప్రభుత్వమే భరిస్తుందన్నారు.బిసి సంక్షేమ శాఖ మంత్రిని చూస్తే జాలేస్తుందన్నారు.సిబ్బందికిజీతాలు ఇవ్వలేక మంత్రి కార్యాలయానికి సిబ్బంది తాళం వేశారని ఎద్దేవ చేశారు.

**జగన్ పాలనలో ఆక్వా రంగం తీవ్ర సంక్షోభం:** జగన్ పాలనలో ఆక్వా రంగం తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేశారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తెలిపారు. ఆక్వా రైతుల కష్టాలు తనకు తెలుసునన్నారు. ఎకరం కంటే తక్కువ వున్న చెరువుకు 25 వేల రూపాయల బిల్లు వచ్చిందన్నారు. టిడిపి హయాంలో కేవలం 5 వేలు బిల్లు మాత్రమే వచ్చేదని తనను కలిసిన ఆక్వా రైతులు చెప్పారన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఆక్వా రంగానికి సబ్సిడీతో విద్యుత్‌ను తక్కువ ధరకు అందిస్తామన్నారు. దామాషా ప్రకారం నిధులు కేటాయించి కార్పొరేషన్లు బలోపేతం చేస్తామన్నారు. ఉపకులాల వారీగా నిధులు కేటాయిస్తామన్నారు. ఎన్నికల ముందు అందరికి ఉచితంగా ఇళ్లు కట్టించి ఇస్తానని హామీ ఇచ్చిన జగన్ మోసం చేశాడన్నారు. ఇప్పుడు ఇళ్లు కట్టకపోతే పట్టాలు వెనక్కి తీసుకుంటున్నారన్నారు. 9 లక్షలు అప్పులు చేసి పేదలు ఇళ్ల కడితే వారు ఎప్పటికి శాశ్వితంగా పేదరికంలోనే వుండిపోతారన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పేదలకు ఉచితంగా నాణ్యమైన ఇళ్లు కట్టిస్తామన్నారు. గొర్రెల పెంపకానికి జగన్ మొండి చేయి చూపించి సాయం అందించలేదన్నారు. రానున్న టిడిపి పాలనలో గొర్రెలు కొనడానికి రుణాలు ఇస్తామన్నారు. సబ్సిడీతో మందులు అందజేస్తామన్నారు. రజక సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని శాసనమండలికి పంపిన ఘనత టిడిపిది అన్నారు. టిడిపి అధికారంలో వున్నప్పుడు రజక సామాజిక వర్గానికి ఐరన్ బాక్సులు, వాషింగ్ మిషన్లు ఇచ్చామన్నారు. దోబీ ఘాట్లు నిర్మించామన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే రజకులకు ఉచితంగా విద్యుత్ అందజేస్తామన్నారు. మత్స్య కారులను ఆదుకుంటామన్నారు. మత్స్యకారులకు పెన్షన్లు కూడా అందజేశామన్నారు. వలలు, బోట్లు సబ్సిడీతో అందజేయడం జరిగిందన్నారు. వేట విరామ సమయంలో సాయం చేశామన్నారు. డీజల్ సబ్సిడీతో అందజేశామన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే గతంలో ఇచ్చిన అన్ని సంక్షేమ కార్యక్రమాలు మత్స్యకారులకు అందజేస్తామన్నారు. జగన్‌ది ఫ్యాక్షన్ మనస్తతత్వమన్నారు. జగన్ ఒక ప్రిజనరీ అన్నారు. పేదలు ఎప్పటికీ పేదలుగానే వుండాలనేది జగన్ మనస్తతత్వమన్నారు. చంద్రబాబుది ముందుచూపు అన్నారు. ఆయనది ఒక విజనరీ అన్నారు. అందుకే పేదరికం లేని రాష్ట్రం కావాలన్నదే చంద్రబాబు ఆకాంక్ష అన్నారు. రాష్ట్రం మళ్లీ అభివృద్ధి బాట పట్టాలంటే చంద్రబాబు రావాలన్నారు.జగన్ తగ్గించిన స్థానిక సంస్థల బిసి రిజర్వేషన్లు టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పెంచుతామన్నారు. జీవో నెం.217ని టిడిపి అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే రద్దు చేస్తామన్నారు. చెరువులు మత్స్యకారులకు అందజేస్తామన్నారు. 8 వేల ఎకరాల భూమిని వైసిపి ప్రభుత్వం బిసిల నుండి వెనక్కి లాక్కుందన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే ఆ భూమిని బిసిలకు కేటాయిస్తామన్నారు. ప్రతి ఏడాది ఆదరణ పథకం అమలు చేస్తామన్నారు. ఈ సమావేశంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ మాట్లాడుతూ జగన్ కొన్ని బిసి కులాలకు నాలుగు కార్పొరేషన్లు పెట్టాడు కాని ఒక్క రూపాయి ఆర్థిక సహాయం చేయలేదన్నారు. జగన్ పాలనలో బిసిలపై దాడులు, అక్రమ కేసులు పెరిగిపోయాయన్నారు. 120 కోట్ల రూపాయలతో టిడిపి పాలనలో కావలి ప్రాంతంలోని గ్రామాల్లో సిసి రోడ్లు వేసి తాగునీరు అందించిన ఘనత నారా లోకేష్‌దేనన్నారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు చేసింది కూడా టిడిపి హయాంలోనన్నారు. బిసి కులస్తులందరూ ఆలోచించాల్సి న తరుణం ఆసన్నమైందన్నారు.

రానున్న ఎన్నికలలో చంద్రబాబును ముఖ్యమంత్రిగా గెలిపించుకోకపోతే బిసిలకు తీరని నష్టం వాటిల్లుతుందన్నారు. ఈ ముఖాముఃః సమావేశంలో టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, యువపారిశ్రామికవేత్త, కావ్య కృష్ణారెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎజిపి పోట్లూరు శ్రీనివాసులు, మత్స్యకార రాష్ట్ర నేత పాల్‌శెట్టి, నాయీ బ్రాహ్మణ రాష్ట్ర నేత ఉప్పుటూరి బాలగురుస్వామి, బిసి సామాజికవర్గ నేతలు భారీగా తరలివచ్చి లోకేష్‌తో కరచాలనం చేసి సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

# శాంతి కోసం శివయ్యను, సంపద కోసం వెంకటేశ్వరుని మొక్కుకున్న భక్తులు

**శ్రీకాళహస్తి,జూలై 9 ప్రభాతవార్త:**సమాజంలో రోజు రోజుకు పెరుగుతున్న రుగ్మతలతో దేవాలయాలు కిట కిట లాడుతున్నాయి.ముఖ్యంగా తిరుపతిజిల్లాలోని కలియుగ దైవం వెలసిన తిరుమల,పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహ స్తీశ్వరాలయం భక్తులతో కిటకిట లాడుతున్నాయి. శనివారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల కాలుమో పటానికి వీలు లేని విధంగా కదలి వచ్చారు. శాంతి కోసం భోళాశంకరుని, సంపద కోసం ఎదురుగా వెలసిన అభయవెంకటేశ్వరుని తమ జోలికి రావద్దని శనీశ్వరుని వేడుకున్నారు. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

**అధికారుల పర్యవేక్షణ మృగ్యం:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి దూర ప్రాంతాల నుంచి వస్తున్న భక్తుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది.ఇక్కడకు వస్తున్న భక్తులు నిత్యం దళారుల దోపిడికి గురౌతున్నా పట్టించుకునే దిక్కులేదు.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెంకటేశ్వరస్వామికి విశేషాలంకారాలు

రద్దీ రోజుల్లో ఆలయాధికారి అందుబాటులో లేకపోవటంతో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. భక్తులు పార్కింగ్ లో దిగినప్పటి నుంచి భక్తుల్ని నిలువు దోపిడికి పూనుకుంట న్నారు. రేట్స్ ఫిక్స్ చేసి వసూలు చేసుకుం టున్నారు.ఈ తతంగం ఇటు సెక్యూరిటికి కాని అటు హోంగార్డులకు తెలియనిది కాదు. నిజమైన భక్తులను అడ్డుకునే వీరు దళారులు తెచ్చే పార్టీలను నియంత్రించటంలో చొరవ చూపటం లేదు.దాంతో భక్తులు దోపిడికి గురౌతున్నారు. ఇక్కడ పరిపాలన అంతా ఒకే ఉద్యోగి చేతిలో కేంద్రీకృత మైం దని ఆతనిని స్థానిక పాలకులు నియమించు కున్నారనే విమర్శలు చోటు చేసుకున్నాయి. దాంతో పరిపాలనరోజురోజుకు అస్తవ్యస్తంగా మారుతుంది. ఈ ప్రమాదాన్ని పాలకులు గుర్తిం చాల్సి ఉంది.

**శివనామస్మరణతో పునీతమైన దివ్యక్షేత్రం:** శ్రీకాళహస్తీశ్వ రాలయం ఆదివారం భక్తులతో కిటకిట లాడింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీతమైంది. అంతేకాక ముక్కోటి దేవతలకు నిలయంగా ఉన్న శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామి అమ్మవార్ల దర్శనానికి భక్తులు నిరీక్షించారు. ఇక్కడకు వచ్చిన భక్తులకు దర్శనాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు, మరో వైపు దర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పర్యవేక్షించారు. సమయ పాలనను పాటిస్తూదర్శనాలు కల్పించారు.సుమారు 30వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు అంచనా.

**ఐదువేలు దాటిన రాహుకేతుదోష నివారణ పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వారాంతపుపూజలు చోటు చేసుకున్నాయి.ఆదివారం సుమారు 30వేల మంది భక్తులు దర్శించుకున్నట్లు సమాచారం. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు 5398 మంది పూజలు జరుపుకోగా శీఘ్ర,ప్రత్యేక దర్శనం టిక్కెట్లు ద్వారా సుమారు 4వేల మంది ప్రవేశించారు. స్వామి అమ్మవార్ల అభిషేకాలు 126,నిత్యకళ్యాణం 4శనీశ్వరాభిషేకాలు 4,మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 24 జరిగినట్లు దేవస్థానం అధికారులు పేర్కొన్నారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది ఆలయ ఎఇఓలు సతీష్‌మాలిక్, లోకేష్‌రెడ్డి , టెంపుల్ ఇన్స్పెక్టర్లు సుదర్శనం, వెంకటముని వారి సహచరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.



ఆదివారం మీడియాతో మాట్లాడుతున్న ఎంపి మిథున్ రెడ్డి

# ముద్రగడ వైఎస్సార్సీలోకి వస్తానంటే ఆహ్వానిస్తాం

## మీడియాతో మిథున్ రెడ్డి ఇష్టాగోష్టి

**కాకినాడ సిటీ , జూలై 9 ప్రభాతవార్త :** ప్రజల సంపూర్ణ మద్దతు కల్గి న ప్రభుత్వం, తమదేనని, వైసిపి ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోరుకుంటుందని, వైసిపి పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ ఎంపి మిథున్‌రెడ్డి్డ అన్నారు. స్థానిక ఒక ప్రైవేట్ పంక్షన్ హాల్ నందు కాకినాడ జిల్లా వ్యాప్తంగా ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలు, ఇంచార్జిలతో కలిసి ఆదివారం పాత్రికేయులతో ఇష్ ్టగోష్ఠి ్ట కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు పాత్రికేయులు అడిగిన ప్రశ్నలకు మిథున్‌రెడ్డి సమాధానమిచ్చారు. పవన్ కళ్యాణ్ సిటీ ఎమ్మెల్యేపై చేసిన ఆరోపణలకు సమాధానంగా మిథున్‌రెడ్డి్డ మాట్లాడారు. పవన్ కళ్యాణ్ ప్రసంగాలు 2014 నుండి ఒకే రకంగా సాగుతున్నాయన్నారు. 2019లో వైఎస్ జగన్మోహనరెడ్డిని ముఖ్యమంత్రి కానివ్వనని ప్రగల్భాలు పలికాడని ఏమి జరిగిందో ప్రజలకు తెలుసునన్నారు. కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం వైసిపిలోకి వస్ ్తనంటే తప్పక ఆహ్వానిస్తామని ఒక ప్రశ్నకు బదులిచ్చారు. రాష్ట్రం డ్రగ్స్ హబ్‌గా మారిందనే వార్తలపై స్పందిస్తూ డ్రగ్స్ మన రాష్ట్రంలోనే కాదు దేశవ్యాప్తంగా 30కోట్ల మంది డ్రగ్స్‌కు అడిక్ట్ అయ్యారన్నారు. పోలీసింగ్ ఎక్కువగా జరగడం వలనే మన రాష్ట్రంలో గంజాయి కేసులు ఎక్కువగా కనబడుతున్నాయన్నారు. రాబోయేరోజుల్లో కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కన్నబాబుకు మంత్రిపదవి దక్కే అవకాశం ఉందని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. కాకినాడలో సహకార బ్యాంకులు దివాళా తీయించి బ్యాంకుల ముసుగులో వైసిపి నాయకులే ప్రజల సొమ్మును దోచుకుంటున్నారు అనే విమర్శలపై మీ సమాధానం ఏమిటి అనే ప్రశ్నకు నాకు దానిపై అవగాహన లేదని మిథున్ రెడ్డి అన్నారు. ద్వారంపూడిపై మాత్రమే పవన్ కళ్యాణ్ పలు ఆరోపణలు ఎందుకు చేశారు అనే ప్రశ్నకు కాపు ఎమ్మెల్యేలపై మాట్లాడితే ప్రజలు తిరగబడతారని ఆలోచించి పవన్ కళ్యాణ్ ద్వారంపూడిపై అలా ఆరోపణలు చేసు ్తన్నట్లు తెలిపారు. పవన్‌కళ్యాణ్‌కు అవగాహన లేదన్నారు. టిడిపి స్క్రిప్ట్‌నే పవన్ కళ్యాణ్ చదుతున్నారన్నారు. సిట్టి ంగ్ ఎమ్మెల్యేలకు సీట్లు ఇస్తారా అనే ప్రశ్నకు పార్టీ కార్యక్రమాలను ప్రజల్లో ్లకి తీసుకువెళ్ళి ్ల ప్రజల్లో పలుకుబడి పెంచుకున్న వారికే ఎమ్మెల్యే టికెట్లు ్ల అని ముఖ్యమంత్రి చెప్పారన్నారు. ప్రస్తుతం గడప గడపకూ కార్యక్రమం చేస్తున్న వారే తమ అభ్యర్థులన్నారు. తుది నిర్ణయం వైఎస్ జగన్మోహనరెడ్డి్డదేనని అన్నారు. ఎమ్మెల్సీ అనంతబాబు బహిరంగ సభ, క్రిమినల్ కేసుకు సంబంధించి విలేఖర్లు అడిగిన ప్రశ్నకు ఆయనను పార్టీ ్ట సస్పెండ్ చేసిందన్నారు. రాజకీయాల్లో ఇటువంటివి సాధారణమే అంటూ సమాధానం దాటవేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి,కురసాల కన్నబాబు, పెండెం దొరబాబు, పర్వత పూర్ణ చంద్రప్రసాద్, జక్కంపూడి రాజా,ఎంపి వంగా గీతా విశ్వనాథ్, పెద్దాపురం ఇంచార్జి దవులూరి దొరబాబు,జిల్లాపరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్ పాల్గొన్నారు.

# అమరావతి రాజధానికి అనువైన ప్రాంతం కాదు

## బాపట్ల ఎంపీ నందిగం సురేష్



**విజయవాడ,జూలై9,ప్రభాతవార్తప్రతినిధి:**అమరావతి రాజధానికి ఏ మాత్రం అను వైన ప్రాంతంకాదని బాపట్ల లోక్‌సభ నియోజకవర్గ సభ్యుడు(ఎంపీ) నందిగం సురేష్ వ్యాఖ్యానించారు.ఈ విషయం వాస్తవం కాబట్టే అమరావతి రాజధాని ప్రాంతంలో అన్ని తాత్కాలిక నిర్మాణాలే చేసారన్నారు.అక్కడ చంద్రబాబు అయిదేళ్ళ ప్రభుత్వ పాలనా కాలంలో రియల్ ఎస్టేట్ తప్ప ఏమైనా జరిగిందా? అని నందిగం సురేష్ ప్రశ్నించారు.ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇప్పటికి అమరావతిలో ఎదో జరిగిపోయిందనే అబద్దాలను ప్రచారం చేసేందుకు చంద్రబాబు,ఆయన అనుచరణ గణం ప్రయత్నిస్తోందన్నారు.అమరావతిలో పచ్చటి పొలాలను నాశనం చేయవద్దని అప్పట్లో రైతులు వేడుకున్నారన్నారు.వారిని వేదింపులకు గురిచేసి మరి, భూములు బలవంతంగా లాక్కుని రాజధాని ఏర్పాటు చేసారు. దుర్మార్గమైన ఆలోచనతోనే చంద్రబాబు రాజధాని ఏర్పాటు చేసారన్నారు.అమరావతిలో జరిగేది పెయిడ్ ఆర్టిస్టుల ఉద్యమన్నారు. ప్రజలంతా వ్యతిరేకించారు కాబట్టే తాత్కాలిక సచివాలయం కట్ట ్టదన్నారు.అమరావతి విషయంలో మాజీ మంత్రి నక్కా ఆనందబాబు చంద్రబాబు కోసం నోటికి వచి ్చనట్లు మాట్లాడుతున్నారన్నారు. ఆయన దళితులు కసం మాట్లా ్లడాలన్నారు,చంద్రబాబు పేరు చెబితే గుర్తుకు వచ్చేది వెన్నుపోటు పథకం గుర్తుకు వస్తోందన్నారు. చంద్రబాబుకు పవన్ కళ్యాణ్ పాలేరు మాదిరిగా పనిచేస్తున్నారన్నారు.టీవీల్లో బ్రేకింగ్ న్యూస్ కోసమే నక్కా ఆనంద్‌బాబు మాట్లాడాడన్నారు.తాము చంద్రబాబును వ్యక్తిగతంగా మాట్లాడగలమన్నారు.అయితే తమకు విజ్ఞత ఉందన్నారు.చంద్రబాబు ముందు పెడతానన్న రాజధానికి పెట్టిన అమరావతికి అసలు సంబంధమే లేదన్నారు.అమరావతి ప్రాంతంలో రియల్ ఏస్టేట్ ఆఫీసులు తప్ప మరొకటి కనిపిస్తున్నాయా? రాజధాని పేరుతో పచ్చని పొలాలను చంద్రబాబు నాశనం చేసాడన్నారు.భూదాహం ఉన్న వారంతా కలిసి ఏర్పాటు చేసుకున్నదే రాజధానన్నారు.రియల్ ఏస్టేట్ కోసం మొదలు పెట్టిందే అమరావతి ఉద్యమన్నారు.అమరావతి ఉద్యమం పేరుతో రూ.కోట్లు దండుకున్నారన్నారు. రైతులను నాశనం చేసింది చంద్రబాబేనన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న జనసేన పార్టీ తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొలిశెట్టి శ్రీనివాస్

# తాడేపల్లిగూడెంలో 12న పవన్ బహిరంగ సభ

## జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొలిశెట్టి శ్రీనివాస్

**తాడేపల్లిగూడెం,జూలై9,ప్రభాతవార్త:** వారాహి విజయయాత్రలో భాగంగా ఈ నెల 12వ తేదీ బుధవారం సాయంత్రం తాడేపల్లిగూడెంలో బహిరంగ సభ ఉంటుందని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొలిశెట్టి శ్రీనివాస్ వెల్లడించారు. మూడు రోజులు పాటు పవన్ ఇక్కడే ఉంటారన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమవడంతో పాటు వివిధ వర్గాలతో సమావేశమవుతారని తెలిపారు. పెరిగిన ధరలు, అధికార పక్షం వైఫల్యాలపై పవన్ కళ్యాణ్ చర్చించి మాట్లాడతారన్నారు. తాడేపల్లిగూడెం జనసేనకు అడ్డా అని నిరూపించేలా బహిరంగ సభ నిర్వహిస్తామని శ్రీనివాస్ తెలియజేసారు.జన సైనికులు,వీరమహిళలు, అభిమానులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఇతర ప్రాంతాల నుంచి కూడా వస్తారని తెలిపారు.

# ఒకటంటే వందంటాం : డిప్యూటీ సీఎం కొట్టు



**తాడేపల్లిగూడెం,జూలై9,ప్రభాతవార్త:** పవన్ కళ్యాణ్ ఒక మాట అంటే వంద మాటలు అనిపించుకునే పరిస్థితి ఉంటుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవదాయ, ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ అన్నారు. శనివారం రాత్రి బాగా పొద్దు పోయాక పెంటపాడు మండలం రామచంద్రపురం గ్రామంలో ఆయన మీడియాతో మాట్లాడారు. అసలు నీ సిద్ధాంతం ఏంటి? అని పవన్ ను మంత్రి కొట్టు సూటిగా ప్రశ్నించారు. నీ పార్టీ కోసం నీ కోసం నువ్వు పని చెయ్యాలి గాని తెలుగుదేశం కోసం, చంద్రబాబు కోసం పని చేయడమేంటని ఎద్దేవా చేసారు. చంద్రబాబు తో జత కట్టడం తోనే పవన్ విలువ జీరోకి వెళ్లిపోయిందన్నారు. నీ పంచ్ డైలాగులు సినిమాల్లో పేలతాయి గాని రాజకీయాల్లో కాదంటూ పేర్కొన్నారు. 2014 లో కౌంటర్ గ్యారంటీ ఇచ్చి తెలుగుదేశానికి ఓట్లు వేయించిన నువ్వు 2014 నుంచి 2019 వరకు ఆ ఐదేళ్లలో తెలుగుదేశం ప్రభుత్వాన్ని, చంద్రబాబు ను ఒక్కసారైనా నిలదీసావా అని ప్రశ్నించారు. కాపు ఉద్యమాన్ని అణగదొక్కి ముద్రగడ కుటుంబాన్ని చిత్ర హింసలకు గురి చేస్తే కనీసం చంద్రబాబు ను ఒక్క మాట కూడా అనని నువ్వు కాపు సామాజికవర్గానికి చెందిన వాడివని చెప్పుకోవడానికి కూడా సిగ్గు పడుతున్నామని తీవ్రంగా విమర్శించారు. నీకు అసలు గోదావరి జిల్లాల్లో పర్యటించే అర్హత గాని, కాపుల ఓట్లు అడిగే నైతికత గాని లేదని మంత్రి కొట్టు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దుర్మార్గుడైన చంద్రబాబు పక్షాన నిలిచి అధర్మానికి కొమ్ము కాస్తున్నాడని విమర్శించారు. చంద్రబాబుతో పవన్ కళ్యాణ్ కమ్మర్షియల్ కమిట్‌మెంట్ చేసుకున్నాడని ఆరోపించారు.




ఆంధ్రా విశ్వవిద్యాలయం ఉప కులపతి పివిజిడి ప్రసాద్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి శాలువతో సత్కరించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. (విశాఖపట్నం-ప్రభాతవార్త)

విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు
వార్త
సోమవారం, 10 జూలై 2023


# వర్చువల్ విధానంలో ఒబెరాయ్ హోటల్ నిర్మాణానికి సీఎం భూమి పూజ

- విశాఖలో ప్రతిష్టాత్మక ఒబెరాయ్ 7 స్టార్ లగ్జరీ రిసార్ట్స్ - రూ. 350 కోట్లతో నిర్మించనున్న ఒబెరాయ్ సంస్థ - భీమిలి నియోజక వర్గం, అన్నవరంలో ప్రతిష్టాత్మక ఒబెరాయ్ గ్రూప్ 7 స్టార్ హోటల్ - వర్చువల్ విధానంలో కడప జిల్లా గండికోట నుంచి ఒబెరాయ్ లగ్జరీ రిసార్ట్స్‌కు భూమి పూజ చేసిన సీఎం జగన్మోహన్‌రెడ్డి
- అన్నవరం గ్రామం నుంచి పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా. ఏ.మల్లికార్జున, భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు



10లో

# మీరు అసెంబ్లీలో నొక్కి వక్కాణించి చెప్పిన జూలై 8, 2023 వచ్చింది పోయింది జగన్మోహన్‌రెడ్డి...?

**మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు**

విశాఖపట్నం, జూలై 9, ప్రభాతవార్త

మీరు పెంచుతామని చెప్పిన అవ్వాతాతలకు రూ. 3వేల సంగతి గాలికొదిలేసి పెన్షన్లలో పెద్ద ఎత్తున కోత పెట్టి దాదాపు 6 లక్షల మంది పింఛన్లను తొలగించడంలో మాత్రం సఫలీకృతం అయ్యారు. ఒక పక్కన అర్హులకు పెన్షన్లను రద్దు చేస్తూ మరోపక్క పెన్షన్లపై గొప్పలు చెప్పుకోవడం మీకు మాత్రమే సాధ్యం జగన్మోహన్‌రెడ్డి 2014లో అధికారంలోకి రాగానే రూ. 200 ఉన్న పెన్షన్‌ను చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఒకేసారి రూ. వేయికి పెంచారు. అంటే వృద్ధుల పెన్షన్ ఐదు రెట్లు పెరిగింది 2019 జనవరి నుంచి రూ. 2వేల పెంచి రెట్టింపు చేసి లబ్ధిదారుల సంఖ్యను 54 లక్షలకు పెంచి లబ్ధిదారులకు ఆపద్బాంధవుడిగా నిలిచారు. పెన్షన్ల రూ. 3వేల పెంచుతానని హామీ ఇచ్చి



అధికారంలోకి వచ్చాక దానిని పెంచుకుంటూ పోతానని చెప్పానని ఒకేసారి రూ. 3వేలకు పెంచుతామని జగన్ హామీ ఇచ్చి మాట తప్పడం వల్ల ఇప్పటివరకు ఒక్కో మిగతా 11లో

# రుషికొండ బీచ్‌కు ప్రవేశ రుసుము లేదు

## మంత్రి అమర్నాథ్ స్పష్టీకరణ



విశాఖపట్నం, జూలై 9, ప్రభాతవార్త

స్థానిక రుషికొండ బీచ్‌లో ప్రవేశానికి రుసుము వసూలు చేస్తున్నారని వస్తున్న వార్తల్లో నిజం లేదని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. రుషికొండ బీచుకు బ్లూ స్టార్ హోదా లభించిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ నిబంధనలు ప్రకారం, ఆ బీచ్‌లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు రుసుము వసూలు చేయాలని పేర్కొందని మంత్రి తెలియజేశారు. దీనిని ఆధారంగా చేసుకుని బీచ్‌లో రుసుము వసూలు చేయడానికి రంగం సిద్ధమవుతున్న నేపథ్యంలో మంత్రి అమర్నాథ్ స్పందించి బీచ్‌లో ప్రవేశానికి ఎటువంటి రుసుము చెల్లించిన అవసరం లేదని, బీచ్‌లో సదుపాయాలు కల్పించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని, రుసుము వసూలు చేస్తున్నట్టు వస్తున్న వార్తలను నమ్మొద్దని అమర్నాథ్ స్పష్టం చేశారు.

# సోమవారం డైల్ యువర్ మేయర్, జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహణ

విశాఖపట్నం, జూలై 9, ప్రభాతవార్త

విశాఖపట్నం, నగరపాలకసంస్థ ప్రధాన కార్యాలయంలో డైల్ యువర్ మేయర్ జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించబడుతుందని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. సోమవారం ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు డైల్ యువర్ మేయర్ నకు ఫోన్ నెంబర్ 18004250009 ద్వారా ఫిర్యాదులను తెలుపవచ్చన్నారు. తదుపరి 11 గంటల నుంచి 1 గంట వరకు జగనన్నకు చెబుదాం కార్యక్రమం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని మేయర్ తెలియజేశారు. కావున అ అవకాశాన్ని నగర ప్రజలు సద్వినయోగం చేసుకోవాలన్నారు.



# విశాఖ భద్రత మరింత పటిష్టం

టూటౌన్, త్రీటౌన్, ఆరిలోవ పిఎస్‌ల పరిధిలో పేకాట స్థావరాలపై దాడులు

- విస్తతంగా డ్రంక్ అండ్ డ్రైవ్‌లు


11లో


# విశాఖలో మరో దారుణం

- మైనర్ బాలికపై లైంగిక దాడి - ఎయిర్‌పోర్ట్ పిఎస్ పరిధి 104 ఏరియాలో ఘటన - పోక్సో చట్టం కింద కేసు నమోదు
- ఒకరు అరెస్ట్... దిశా పోలీసుల దర్యాప్తు


11లో

# పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ దాడి

- 17 మంది జూదరులు అరెస్ట్
- రూ. 1,61,060, 18 మొబైల్స్, ప్లేయింగ్ కార్డులు స్వాధీనం


11లో

# రైల్వేలో డిఆర్ఎం రాత్రి ఆకస్మిక తనిఖీలు

సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేసిన డిఆర్ఎం అనూప్ సత్పతి


11లో

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే అరదండాలే

-కౌన్సెలింగ్‌కు గైర్హాజరైతే కఠిన చర్యలు

-యాక్టివ్ రౌడీషీటర్లకు టాస్క్‌ఫోర్స్ ఎసిపి త్రినాధరావు కౌన్సెలింగ్



(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

విశాఖ నగరంలో రౌడీషీటర్లపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు ప్రత్యేక ఫోకస్ పెట్టారు. ఎక్కడైనా రౌడీ కార్యకలాపాలు జరిగినట్టు తెలిస్తే ఉపేక్షించకుండా రౌడీషీర్లు, రౌడీ మిగతా 11లో

# అల్లూరి జిల్లాలో నాటు తుపాకీలు స్వాధీనానికి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాలు

- దేవాపురం నాటు తుపాకీ ఘటనపై గిరిజనుడు మృతిపై ఎస్పీ సీరియస్
- దర్యాప్తులో ఉన్న కేసు : పాడేరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్


11లో

# ప్రమాదం అంచున ప్రయాణం


11లో

# ఘనంగా మోదమ్మ ఘటాల పండుగ


10లో

# అసభ్యకర సందేశాలు, నీలి చిత్రాలతో మహిళను వేధించిన యువకుడు అరెస్టు

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)



అసభ్యకరమైన సందేశాలు, నీలిచిత్రాలతో మహిళను వేధించిన వ్యక్తిని సైబర్‌క్రైమ్ పోలీసులు చాకచక్యంగా అరెస్టుచేసి రిమాండ్‌కి తరలించారు. వివరాల్లోకి వెలితే.. తమిళనాడుకు చెందిన అవివాహిత మహిళ విశాఖపట్నం ఐటిసెజ్‌లో ప్రముఖ ఐటి కంపెనీలో పనిచేస్తున్నారు. ఆమెకు అజ్ఞాతవ్యక్తి మొబైల్ నుంచి అసభ్యకరమైన మెసేజెస్, నీలిచిత్రాలను పంపించారు. దీంతో ఆమె విషయం తెల్సుకుని ఒక్కసారిగా షాక్‌కు గురై సైబర్‌క్రైమ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించిన సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్, సాంకేతిక సహాయంతో సదరు మెసేజెస్, నీలిచిత్రాలు పంపించింది. పెందుర్తికి చెందిన డోప అవినాష్‌గా గుర్తించి అరెస్టు చేశారు. సాంకేతిక సహాయంతో చాకచక్యంగా ముద్దాయిని కనిపెట్టి అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశపెట్టగా ఆరు రోజులు రిమాండ్‌కు తరలించారు. ఎవరైనా షోషల్ మీడియాలో మహిళలను అగౌరవపరచిన లేదా కించపరచినా ఉపేక్షించేదిలేదని సైబర్‌క్రైమ్ ఇన్‌స్పెక్టర్ కె.భవాని ప్రసాద్ తెలిపారు. సోషల్ మీడియాలో ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్ ఫేస్‌బుక్ వాట్సాప్‌లో రిక్వెస్ట్ వచ్చిన యాక్సప్ట్ చేయకుండా ఉండాలని, అపరిచిత వ్యక్తులు పట్ల మిగతా 11లో

# నక్కపల్లిలో నకిలీ నోట్లు కలకలం


11లో

# డబుల్‌సెంచరీకి చేరువలో భగ్గుమన్న టమోటా ధరలు



పాయకరావుపేటరూరల్, జులై 9 ప్రభాతవార్త

టమోటాధరలు అత్యంతభారీగా పెరిగి కొనుగోలుదారులకు భారంగా నెలకొన్నాయి. మొన్ననిన్నటివరకూ కిలోరూ130గా ఉండే టమోటాధరలు ప్రస్తుతం కిలోరూ150కి నాణ్యతబట్టి అమ్మకాలు జరుగుతున్నాయి. గతవారంలో సెంచరీకొట్టి దీనికితోడు మరోఅర్ధసెంచరీదాటిన టమోటాధరలు డబుల్‌సెంచరీకి చేరువలో ఉన్నాయి. రిటైల్‌గా సింగిల్‌టమోటా రూ20పలకడం విశేషం. ఇప్పటికే కూరల్లో పచ్చళ్ళలో టమోటాలను వినియోగించడం తగ్గించినట్లు సామాన్య మధ్యతరగతి ప్రజానీకం తెలియచేస్తున్నారు. ఒకప్పుడు టమోటాలను రైతుబజార్లలో ప్రోగులుగా పెట్టిఅమ్మేవారు. చిన్నాచితకా వ్యాపారులు ప్రస్తుతం టమోటాలను కొనుగోలు చేయలేకపోతున్నట్లు చెపుతున్నారు. ఈఏడాది అధిక ఉష్ణోగ్రతల కారణంగా దిగుబడి తగ్గి ధరలు విపరీతంగా పెరిగినట్లు వ్యాపారులు తమఅభిప్రాయాలను వ్యక్తంచేస్తున్నారు. ఇతరప్రాంతాలనుండి కొద్దోగొప్పో కొనుగోలు చేస్తున్న టమోటాలు రవాణాలో అధికశాతం డామేజ్ అవ్వడంతో అమ్మకాలు చేయకుండానే ఎక్కువగా నష్టాలను చవిచూడాల్సి వస్తుందని అంటున్నారు. టమోటాలకు ఏర్పడిన కొరతవల్లే ఈధరలు విపరీతంగా పెరిగినట్లు అంటున్నారు. టమోటాలను అధికమొత్తంలో సాగుచేసే అనంతపురం, కళ్యాణదుర్గం మదనపల్లిప్రాంతంలో ఈఏడాది భారీగా ఎండలు అధికవర్షాల మూలంగానే టమోటాల ధరలు పెరుగుదలకు ప్రధానకారణంగా తెలియచేస్తున్నారు. కదిరి, కోలార్ ప్రాంతాలలో భారీగా వైరస్ ప్రభావం ఉండటంతో టమోటాకు ఏర్పడిన కొరతవల్లే ధరలు అమాంతంగా పెరిగిపోయినట్లు తెలియచేస్తున్నారు.

# కస్తూర్భా ప్రిన్సిపాల్‌గా ఉమామహేశ్వరి

నక్కపల్లి, జూలై 9 ప్రభాతవార్త



అనకాపల్లిజిల్లా ఎస్‌రాయవరం మండలం కస్తూర్బా విద్యాలయం ప్రిన్సిఫాల్‌గా ఉమామహేశ్వరి నియమితులయ్యారు. తిమ్మాపురం గ్రామంలోని కస్తూర్బావిద్యాలయానికి ప్రిన్సిఫాల్‌గా వచ్చిన ఉమామహేశ్వరి సిబ్బందిని పరిచయ ం చేసుకున్నారు. 6నుండి ఇంటర్‌ద్వితీయసంవత్సరంవరకూ ఈవిద్యాలయంలో సుమారు 280మంది పేదబడుగు బలహీనవర్గాలకు చెందిన విద్యార్థునులు విద్యను అభ్యశిస్తుంటారు. ఇప్పటివరకూ ఇంచార్జప్రిన్సిఫాల్‌గా భాద్యతలు వహించిన కల్పననుండి ఆమె భాద్యతలు తీసుకున్నారు. అనంతరం ఉన్నతాధికారులనుకలిసేందుకు వెళ్ళారు. నూతనంగా నియమితులైన ఉమామహేశ్వరికి ఉపాధ్యాయునిలు సిబ్బంది అభినందనలు తెలియచేసారు.

# క్షేత్ర మహత్యం పుస్తకం ఆవిష్కరణ

సింహచలం, జూలై 9,ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ఆరాద్య దైవం శ్రీవరహలక్ష్మినృసింహస్వామివారి క్షేత్ర మహత్మ్యం (ఒరియా) పుస్తకం ఆవిష్కరణ జరిగింది. ఇప్పటి వరకు స్వామివారి మహత్యం తెలుగు, ఇంగ్లీష్‌లో లభించేది, ఇక పై ఒడిస్సాలో కూడా లభ్యం అవుతుంది. శ్రీమాన్ శ్రీ టి.పి. రామచంద్రచార్యులు తెలుగులో రచించన క్షేత్ర మహత్యం, ఒరియా బాషలోకి తర్జుమా చేసి దాసుడుబాబు, సాయి కుమార్, ముద్రణ చేయించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఈఓ వి.త్రినాద్‌రావు ,ఓడిస్సా భక్తుడు లక్ష్మికాంత్ దాసోనాయక్, ప్రధాన అర్చకులు గోడవర్తి. శ్రీనివాసాచార్యులు, స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్ ,ఏఈ.ఓ. రమణమూర్తి, సూర్య భ్రమరాంబ, ఏ.ఇ.హరి, సూపరిండెంట్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి జయంతి క్రికెట్ టోర్నీ విన్నర్ 'తోటలూరు'

**రూ.25వేలు నగదు బహుమతి అందుకున్న టీం సభ్యులు**

కొయ్యూరు, జులై9, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు శతజయంతి సంధర్భంగా మండల కేంద్రంలోని శింగవరం పోలీస్ గ్రౌండ్‌లో నిర్వహించిన మండలస్థాయి క్రికెట్ టోర్నమెంటులో తోటలూరు టీం విన్నర్స్‌గా నిలిచారు. సుమారు 20కిపైగా క్రికెట్‌టీంలు పాల్గొన్న ఈటోర్నమెంటు గత 25రోజులుగా నిర్విరామంగా సాగుతుంది. ఎంతో ఉత్కంఠంగా సాగిన ఈ టోర్నమెంటును ప్రతీరోజూ ఎంతో మంది క్రీడాభిమానులు తిలకిస్తున్నారు. ఆదివారం శింగవరంలోని జరిగిన ఫైనల్‌మ్యాచ్ ఎంతో ఆసక్తిగా సాగి, ఎట్టకేలకు తోటలూరుటీం విన్నర్స్‌గా నిలిచారు. ఈ టీంసభ్యులకు కొయ్యూరు ఎస్ఐ రాజారావు చేతులమీదుగా రూ.25వేలు నగదుబహుమతి, ట్రోఫీ అందజేసారు. ఇటిలా విన్నర్‌గా నిలిచిన తోటలూరుటీం సభ్యులను రావణాపల్లి సర్పంచ్ కాకూరులక్ష్మి, అలాగే తనయుడు టీడీపీనేత కాకూరుచంద్రరావు అభినందించారు.

# సెల్ టవర్ల నిర్మాణాలు ఎంపి మాధవి కృషి ఫలితమే

**బిఎస్ఎన్ఎల్ అడ్వయిజరీకమిటీ సభ్యుడు నర్సిసాయికిరణ్**

కొయ్యూరు, జులై9, ప్రభాతవార్త



ఏజెన్సీలో ఇంతవిద్దవుతున్న గతమెన్నడూలేని విధంగా సెల్‌టవర్ల నిర్మాణాలు జరుగుతున్నాయంటే ఇది అరకు ఎంపి గొడ్డేటిమాధవి కృషి ఫలితమేనని బిఎస్ఎన్ఎల్ అడ్వయిజరీకమిటీ సభ్యుడు నర్సిసాయికిరణ్ అన్నారు. మండలంలోని బంగారంపేటలో నిర్మాణందేవుతున్న బిఎస్ఎన్ఎల్ సెల్‌టవర్ పనులను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ-అరకు పార్లమెంటు పరిధిలో 2800టవర్లు మంజూరుచేయగా, అందులో కొయ్యూరుమండలానికి 100సెల్‌టవర్లు మంజూరుకావడం జరిగిందన్నారు. గిరిజనప్రాంతాల్లోసైతం సెల్‌సిగ్నల్స్ ఉండాలన్న ఉద్దేశ్యంతో అరకుఎంపి మాధవి ప్రత్యేక దృష్టిసారించి అధికంగా సెల్‌టవర్లు మంజూరయ్యేలా కృషిచేసారన్నారు. సెల్‌టవర్ల నిర్మాణాలతో గిరిజనజీవనవిధానంలో పెనుమార్పులు చోటుచేసుకుంటాయని, అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించడానికి సెల్‌సౌకర్యం పరోక్షంగా దోహదపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తంచేసారు. కార్యక్రమంలో ఇంకా సబ్‌డివిజనల్ ఇంజనీర్ కెవైప్రసాదరావు, సివిల్ ఇంజనీర్ గుజ్జు లోకేష్, బంగారంపేట వార్డుమెంబర్ కొప్పు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# స్వపక్షంలో విపక్షంగా వ్యవహరించొద్దు

**గీతదాటితే తాటతీస్తా- వైసిపి ఎస్సీసెల్ మండలాధ్యక్షుడు గంగాధర్**

కొయ్యూరు, జులై9, ప్రభాతవార్త



స్వపక్షంలో కొంతమంది వైసిపినేతలు విపక్షంగా వ్యవహరించడం మానుకోవాలని, లేదంటే పార్టీగీత దాటినవారి తాటతీస్తానంటూ వైసిపి ఎస్సీసెల్ మండలాధ్యక్షుడు రేమల గంగాధర్ ఒకప్రకటనలో హెచ్చరించారు. పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లభాగ్యలక్ష్మి ఆదేశంతో మండలపార్టీ అధ్యక్షుడు జల్లిబాబులు నేతృత్వంలో పార్టీలోని 14శాఖలకు అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఇందులోభాగంగానే మండలంలోని ఎంపిపి, జెడ్పీటిసి, ఎంపిటిసీలు, సర్పంచులు , సీనియర్‌నేతల ఆశీస్సులతో తాను ఎస్సీసెల్ మండలాధ్యక్షుడు పదవి చేపట్టడం జరిగిందన్నారు. అయితే తనతోపాటు ఎస్సీసెల్ మండలాధ్యక్షుడు పదవికి పోటీపడిన ఒకవ్యక్తి తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని గంగాధర్ ఆరోపించారు. అవ్యక్తికి కనీసం సొంత పంచాయితీలో సర్పంచ్ మద్దతు కూడా లేదని గంగాధర్ విమర్శించారు. తాను పార్టీకోసం కష్టపడినవ్యక్తినని, తనపై విశ్వసపార్టీనేత మాదిరిగా లేనిపోని ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోనని హెచ్చరించారు. పార్టీలో మరోకవ్యక్తిని తాను ప్రోత్సహించబోనని, ఎవరైనా అలా పార్టీకి నష్టం కలిగించేలా వ్యవహరించినా, చిల్లరరాజకీయాలు చేసినా తగినగుణపాఠం చెబుతానని గంగాధర్ హెచ్చరించారు.

# గంగవరం కార్మికులకు అండగా టీడీపీ నాయకుల మద్దతు

గాజువాక, జులై9, ప్రభాతవార్త



ఆధాని గంగవరం పోర్టు కార్మికులు తమ హక్కుల కోసం ఏదైతే కనీస వేతనం కార్మికుల పై అక్రమ వేధింపులు, గత ఆరు రోజులుగా చేస్తున్న సమ్మెకు మద్దతుగా 65వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్యవర్గం ఆధ్వర్యంలో సంఘీభావం తెలియజేశారు. వార్డు అధ్యక్షులు రట్టి వాసు, వార్డు ఇంచార్జి బైపిల్లి గాంధీ మాట్లాడుతూ విశాఖ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు నాయకత్వంలో గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాసరావు సూచనల మేరకు టీడీపీ కార్మికులకు అండగా ఉంటారని తెలిపారు. అలాగే గతంలో కూడా గంగవరం పోర్టు నిర్వాశితులకు హక్కుల కోసం పల్లా శ్రీనివాసరావు అండగా ఉన్న విషయాలను గుర్తు చేశారు. కార్యక్రమంలో వార్డు నాయకులు, క్లస్టర ఇంచార్జి అంగ కృష్ణ, ఉపాధ్యక్షులు దాట్ల శ్రీనివాసరాజు, జిల్లా అధికార ప్రతినిధి సమ్మిడి ఉమా, గాజువాక బీసీ విభాగం ప్రధాన కార్యదర్శి పోతిన వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకులు సివంగి నాగేశ్వరరావు, కర్రి చిట్టిబాబు, యాదగిరి ప్రసాద్, యువత ప్రధాన కార్యదర్శి సూక్లా కామేశ్వరరావు, రట్టి సంతోష్, కెవిఎస్ ప్రసాద్, డి.విజయ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# గంగవరం పోర్టు కార్మికులకు అండగా సీబీఎన్ మిత్రమండలి

గాజువాక, జులై9, ప్రభాతవార్త



గంగవరం పోర్టు కార్మికులకు అండగా సీబీఎన్ మిత్రమండలి సభ్యులు మద్దతు తెలిపారు. వాళ్ల న్యాయమైప డిమాండ్లకు తాము మద్దతుగా కోర్టును ఆశ్రయిస్తామన్నారు. కార్మికులకు న్యాయం జరిగే వరుకూ ఎంత కష్టమైన తమతో పాటూ ఉండి పోరాడుతామన్నారు. కార్యక్రమంలో శ్రీహర్షప్రసాద్, నల్లి శ్రీను, అన్నబోయిన గురుమూర్తి, దేవులపల్లి సీతారాం, శ్రీనివాస, బంధం అప్పలరాజు, ధనరాజు పాల్గొన్నారు.



ఆంధ్రా యూనివర్శిటీ వీసీ ప్రసాద్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి. (గాజువాక, ప్రభాతవార్త)

# తుంగ్లాంలో శ్రీ ఉమారామలింగేశ్వరస్వామి 16వ వార్షికోత్సవం

గాజువాక, జులై9, ప్రభాతవార్త



జీవీఎంసీ 69వ వార్డు తుంగ్లాం గ్రామంలో శ్రీశ్రీశ్రీ ఉమారామలింగేశ్వరస్వామి ఆలయ 16వ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి చేతుల మీదుగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి కళ్యాణానికి సహకరించిన భక్తులకు మధ్యాహ్నం అన్నసమారాధన ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కోన అప్పారావు, సలాది అచ్చిబాబు, విరోతు వరహాలు, గంతకోరు ప్రసాద్, విరోతు అప్పారావు, మజ్జి రాజు, విరోతు భవానిశంకర్ తదితర పెద్దలు పాల్గొన్నారు.

# గంగవరం పోర్టు కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

గాజువాక, జులై9, ప్రభాతవార్త



గంగవరం పోర్టు కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ నేషనల్ టీఎన్‌టీయూసీ జనరల్ సెక్రటరీ బొడ్డు పైడిరాజు ఆదివారం కార్మికులు చేపట్టిన పోరాట శిబిరంలో కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, పెరిగే ధరలకు అనుగుణంగా చట్టపరం కార్మికులకు చెల్లించవల్సిన జీతాలు పెంచాలని, పోర్టు యాజమాన్యం వేధింపులు ఆపాలని కార్మికులందరినీ వెంటనే విధుల్లోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. భూములిచ్చిన నిర్వాశితులుకు పొట్టలు కొట్టే సంస్కృతిని గంగవరం పోర్టు యాజమాన్యం విరమించుకోవాలని, కార్మిక చట్టాలను తుంగలో తొక్కిన వారి పై లేబర్ కమిషనర్, కలెక్టర్ దృష్టి సారించి కార్మికులకు పెండింగ్ సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వేణుగోపాల్‌రెడ్డి, సమ్మిడి రాజు, పంచదార్ల పెంటారావు, కె.సోమేశ్వరరావు, గొందేశి వేణురెడ్డి, పేర్ల నూకరాజు, కొవిరి అప్పలరాజు, రాము, దేవుడు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న పాస్టరు దంపతులకు ఘనసన్మానం

రాజవొమ్మంగి, జూలై 9, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జెడ్డంగి లూథరన్ చర్చి పాస్టర్ రెవ. కె.ఆనంద్‌విక్టర్ రంగంపేటకు బదిలీ కావడం జరిగింది. అమీనాబాద్ గుడ్‌షెపర్డ్ చర్చి దైవసేవకులుగా ఆనంద్ విక్టర్ 9సం. పనిచేసారు. ఆదివారం అమీనాబాద్‌లో సంఘస్థులు పాస్టర్ కె.ఆనంద్‌విక్టర్ దంపతులను ఘనంగా సన్మానించారు. శాలువాలను కప్పి పూలమాలలను వేసి జ్ఞాపికలను అందించి సత్కరించారు. దైవసేవకులుగా దేవుని యొక్క సువార్తను ఆనంద్‌విక్టర్ అందరికీ అర్థమయ్యేలా బోధించారని, అనేక సేవా కార్యక్రమాలను చేసారని దావీదు, సిఆర్.డెలిగేట్ అన్నారు. నూతనంగా జెడ్డంగి చర్చికి రంపచోడవరం మండలం రంప నుండి బదిలీపై వచ్చిన పాస్టర్ ప్రవీణ్‌కుమార్ అమీనాబాద్ సంఘపెద్దలు స్వాగతం పలికి సత్కరించారు. ఈకార్యక్రమంలో సంఘపెద్దలు దావీదు, శాంతిరాజు, సలోమి, మోషన్‌రాజు, ఏసురాజు, బర్నబాసు, సిఆర్ జాన్‌వెస్లీ, పిసిసి మెంబరు మైఖేల్ డెలిగేట్, పాల్ దేవదాసు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సులో పొగలు : ఆందోళన చెందిన ప్రయాణికులు







రాజవొమ్మంగి, జూలై 9, ప్రభాతవార్త

ఆదివారం సాయంత్రం మారేడుమిల్లి నుండి నర్సీపట్నంకు ప్రయాణికులుతో వెళ్తున్న నర్సీపట్నం డిపో బస్సు రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం సెంటర్‌కు వచ్చేసరికి అకస్మాత్తుగా బస్సులో పొగలు రావడంతో ప్రయాణికులు ఆందోళన చెందారు. డ్రైవర్ బస్సు నిలిపివేసి ప్రయాణికులు అందరినీ వేరొక బస్సు ఎక్కించడం జరిగింది. ఆబస్సును జెడ్డంగి సెంటర్‌కు తీసుకుని వచ్చి మరమ్మత్తులు చేసుకున్నారు. వాటర్‌పైపు ఊడిపోవడంతో ఇలా జరిగిందని డ్రైవర్ అన్నారు. మారేడుమిల్లి నుండి నర్సీపట్నం వరకూ మధ్యలో ఆర్టీసీ డిపో లేదు. అడ్డతీగల మండలం పాపంపేట నుండి చెరుకుంపాలెం జంక్షన్ మధ్యలో బస్సు ఆగిపోతే ఈరహదారి వెంబడి వేరొక బస్సు సర్వీసు లేదు. డిపో నుండి బస్సులు బయలుదేరేటప్పుడు గ్యారేజ్‌లో పరిశీలించి కండిషన్‌లో ఉన్న బస్సులను దూరప్రాంతాలను పంపాలని ప్రయాణికులు నర్సీపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్‌ను కోరుతున్నారు.

# గడుఓకుర్తిలో ఇంటింటికీ కొళాయిలు ప్రారంభం

రాజవొమ్మంగి, జూలై 9, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం గడుఓకుర్తి పంచాయతీ గ్రామంలో సిసిడిపి పథకంలో రూ. 4లక్షలు నిధులుతో త్రాగునీటి బోరుని నిర్మించి దాని ద్వారా ఇంటింటికీ 20 కొళాయిలను ఏర్పాటు చేసారు. ఈగ్రామంలో ఇంటింటికీ కొళాయిలను సర్పంచ్ సవిరాల చంద్రుడు ప్రారంబించారు. త్రాగునీటి పథకాన్ని కూడా నిర్మించడం జరుగుతుందని సర్పంచ్ అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ సవిరాల చంద్రుడు, ఉపసర్పంచ్ పొత్తూరి రమాదేవి, వార్డుమెంబరు యర్రంశెట్టి వీరబాబు, పెద్దలు జనుమూరి నాగరాజు, జర్తా వీర్రాజు, గుమ్మడి పెద్దలక్ష్మి, గ్రామస్థులు పాల్గొన్నారు.

# నేడు జగనన్న సురక్ష జరిగే పంచాయతీలు ఇవే

రాజవొమ్మంగి, జూలై 9, ప్రభాతవార్త

జూలై 10 తేదీ సోమవారం రాజవొమ్మంగి మండలం లోదొడ్డి, రాజవొమ్మంగి..1 సచివాలయాల వద్ద జగన్నన సురక్ష కార్యక్రమాలు జరుగుతాయని యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు తెలిపారు.

# నేటి నుంచి ఐటిడిఏ ముందు నిరాహారదీక్షలు

చింతూరు జూలై 9 ప్రభాతవార్త

అంగన్‌వాడి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్‌యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం చింతూరు ఐటిడిఎ కార్యాలయం ముందు నిరాహారదీక్షలు ప్రారంభంకానున్నాయి. దేశవ్యాప్తంగా, రాష్ట్ర వ్యాప్తంగా పాలక ప్రభుత్వాలు ఐసిడియస్ ప్రాజెక్టుకు నిధులు ఇవ్వకుండా దుర్మార్గంగా వ్యవహరిస్తూన్నారని సిఐటియు నాయకులు పూనెం సత్యనారాయణ, పోడియం లక్ష్మణ్‌లు ఆరోపించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో అంగన్‌వాడిలకు ఇచ్చి ఏ హామి నెరవేర్చలేదని, సమస్యలు పరిష్కారం కావలంటె భారీత్తున నిరసన జరగాలని, అందుకు అధిక సంఖ్యలో పాల్గోనాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అంగన్‌వాడి జిల్లా అధ్యక్షులురాలు సున్నం రగంమ్మ, రాజేశ్వరీ, అన్నపూర్ణ, ముత్తమ్మ, అర్జమ్మ తదితరులు పాల్గోన్నారు.

# రైతుల కోసం సొంత ఖర్చులతో బ్రిడ్జి నిర్మించిన యువకులు

చోడవరం, జూలై 9, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా చోడవరం మండలం అన్నవరం వెంకయ్యగారిపేటలో పొలాలకు వెళ్లాలంటే రైవాడ నుంచి వచ్చే వాగు దాటాల్సిన పరిస్థితి వుంది. ఆ వాగు వర్షాలు వస్తే నిండిపోయి మనుషులు వెళ్లడానికి వీలు లేకుండా వుంటుంది. గత కొన్ని ఏళ్లుగా బ్రిడ్జి నిర్మించే నాదుడు లేకుండా పోయారు. రాజకీయ పార్టీలు మారుతున్నాయి. రాజకీయ నాయకులు వస్తున్నారు. అధికారులు వస్తున్నారు, పోతున్నారు తప్పితే ఎక్కడ ఎంత మొరపెట్టుకున్నా తాతలకాలం నుంచి తండ్రుల కాలం నుంచి ఎన్ని అర్జీలు పెట్టిన ఈ బ్రిడ్జి పూర్తి కాలేదు. అప్పట్లో కొందరు పూపుకుని పిల్లర్స్ వరకు వేసిన అంపూర్తిగానే మిగిలిపోయింది. దానిమీద కరెంట్ పోల్స్ స్తంభాలు వేసి వాగు దాటడానికి ఉపయోగించుకునే వారు. కానీ అది చాలా ప్రమాదకరం కావడం వల్ల అనేకమంది ఆ వంతెన మీద నుంచి పడిపోయి బాధితులుగా మారారు. రాజకీయ నాయకులకు మొరపెట్టుకున్నా కూడా పెడచెవిని పెట్టారు. దీన్ని చూసి విసుగుపోయిన అన్నవరం గ్రామంలో కొందరు యువకులు ఆర్మీ శ్రీను, పెచ్చెట్టి నాయుడు, గూటాల పైడ్రాజు, పుల్లేటి శంకర్, అర్జున్, బుజ్జి, నేమాల నాయుడు, ఎర్రంశెట్టి చిన్న, పుల్లేటి గంగాధర్ తమ సొంత నిధులతో ఈ వంతెన పూర్తి చేయాలని సంకల్పించారు. వీరి సంకల్పం చూసిన 40మంది మహిళ రైతు కూలీలు వాలంటీర్లుగా వారికి చేదోడు వాదోడుగా పనిలో సహాయం చేయడానికి ముందుకు వచ్చారు. దీంతో ఆ యువకులు మరింత ఉత్సాహంతో కాంక్రీట్ తో దృఢమైన బ్రిడ్జిని ఏర్పాటు చేశారు. సాధారణంగా సనిమా హీరోల కోసం రాజకీయ నాయకుల కోసం పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు కట్టి విచ్చలవిడి ఖర్చులు పెట్టి వారి ఉనికి చాటుకోవడానికి ప్రయత్నించే ఈ కాలంలో ఎటువంటి అర్భాటం లేకుండా ప్రచారం లేకుండా తమ సొంత నిధులతో బ్రిడ్జిని నిర్మించి రాజకీయ నాయకులకు రాజకీయ పార్టీలకు ప్రభుత్వ అధికారులకు సిగ్గు వచ్చే విధంగా ఈ యువకులు చేసిన పనికి అందరూ ప్రశంసలు కురిపిస్తున్నారు. ఏదేమైనా రైతుల కోసం వెన్ను దన్నుగా నిలబడిన ఈ యువకలకు మనందరం జై కొట్టక తప్పదు.

# శాఖాంబరి అవతారంలో పాడేరు శ్రీ మోదకొండమ్మ

**అమ్మవారుభక్తులకు దర్శనం: ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి దంపతులు: అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు**



పాడేరు,జూలై 9, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత, మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారి శాఖాంబరి అవతారంలో భక్తులకు ఆదివారం దర్శనం ఇచ్చారు. ఆషాడ మాసం పురష్కరించుకుని పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని ప్రతీ ఏడాది ఆలయ కమిటీ చైర్‌పర్సన్, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు, గౌరవ అధ్యక్షులు డాక్టర్ తమర్బనరసింగరావు, కమిటీ ఆధ్వర్యంలో శాఖాంబరి అమ్మవారి మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ ఏడాది కూడా అత్యంత వైభవంగా అమ్మవారి శాఖాంబరి మహోత్సవాల్లో భాగంగా అన్నిరకాల కూరగాయలతో శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని అలకంకరించారు. అలాగే ఆలయం లోపట, బయట కాయగూరలతో అలాగే ఐస్‌తో అమ్మవారి విగ్రహాన్ని ఆకర్షణీయంగా ఏర్పాటు చేసారు. దీంతో అమ్మవారిని దర్శించుకోవడానికి ఆదివారం తెల్లవారు జామునుంచే భక్తులు బారులు తీరారు. దీంతో అమ్మవారి ఆలయ ప్రాంగణం అంతా భక్తులతో కోలాహాలంగా మారింది. శాఖాంబరి అవతారంలో ఉన్న శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకోవడానికి పాడేరు ఎమ్మెల్యే, చైర్‌పర్సన్ కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, ఎపి మెడికల్‌కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్బ నరసింగరావు, ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు, ప్రిన్స్‌పాల్ రమాదేవి, పాడేరు ఎఎస్‌పి ధీరజ్ దంపతులు, హెల్త్ డైరెక్టర్ వి.రామిరెడ్డితదితరులు హాజరై అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి పేరిట ప్రత్యేక అభిషక్త్రాలను నిర్వహించి తీర్థ ప్రసాదాన్ని ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రమణ్యంశర్మ అందజేసారు. అలాగే అమ్మవారిని పాడేరు పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్, పాడేరు మాజీ ఎంపిపి వర్తన ముత్యాలమ్మ, మాజీ సర్పంచ్ వర్తన పిన్నయ్యదొర, అలాగే అమ్మవారిని దర్శించుకోవడానికి వేలాది మందిగా భక్తులు రావడంతో ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లను ఆలయ కమిటీ చేసింది. అలాగే అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు ప్రసాదం పంపిణీ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కొట్టగుల్లి రామారావు, బాబురావు మాస్టార్, బాలన్న బాలన్నమాస్టార్, కటారి శ్రీనివాసనాయుడు, ఉప్పల వెంకటరత్నం, శివరాత్రి శ్రీనివాస్ కుమార్, నాగు, బాలన్న, రమేష్, వియ్యపు అప్పలరాజు, ధర్మారావు, యాదగిరి శ్రీనివాస్, కారందేముడు, జెఈ రాజబాబు, గిరి, రొబ్బిశంకరరావు, ఇమ్మిడిశెట్టి అనీల్‌కుమార్, బూరెడ్డి రాము, నరేష్, మోహన్, శ్రీనాధు శ్రీను, సాధనాల ఈశ్వరమ్మ, సత్యవరపు సోమరాజు, కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, కొట్టగుల్లి పోతురాజు, గాయత్రిదేవి, క్రాంతి వర్తన పద్మ, అమరావతి తదితరులు పాల్గొన్నారు.





# అమ్మవారి ఆలయంవద్ద వేలాది మందితో భారీ అన్నసమారాధన

**హాజరైన పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి,డాక్టర్ నరసింగరావు**



పాడేరు,జూలై 9,ప్రభాతవార్త

ఆషాడ మాసం పురష్కరించుకుని ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత. మన్యప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారు శాఖాంబరి మహోత్సవాల్లో భాగంగా అమ్మవారి ఆలయ కమిటీ,పాడేరు శ్రీ మోదకిరణ్ అన్నదాన ట్రస్ట్ ఆధ వ్ర్యంలో ఆలయం ప్రాంగణంలో భారీ అన్నసమరాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ భారీ అన్నసమరాధన కార్యక్రమానికి పాడేరు ఎమ్మెల్యే, ఆలయ కమిటీ చైర్‌పర్సన్ కొట్టగుల్లి భాగ్యలక్ష్మి,డాక్టర్ తమర్భ నరసింగరావు, కొట్టగుల్లి సింహచలంనాయుడు ముఖ్య అతిధులుగా హాజరై అన్నసమరాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్నసమరాధన కార్యక్రమానికి హాజరైన వేలాది మంది భక్తులకు భోజనాన్ని వండించారు. అన్నసమరాధనకు పాడేరు పట్టణంలో ఉన్న భక్తులే కాకుండా మైదాన ప్రాంతాల నుంచి వేలాది మంది అమ్మవారి అన్న ప్రసాదాన్ని స్వీకరించడానికి రావడంతో ఆలయం ప్రంగణం అంతా భక్త ప్రజలతో కిక్కిరిసిపోయింది. ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం నాలుగు గంటల వరకూ అన్నసమరాధన కొనసాగింది. అన్న సమరాధన కార్యక్రమంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా భోజన ఏర్పాట్లను ఆలయ కమిటీ-అన్నదాన ట్రస్ట్ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు, ప్రిన్స్‌పాల్ రమాదేవి, కమిటీ సభ్యులు కొట్టగుల్లి రామారావు, బాబురావు మాస్టార్, బాలన్న బాలన్నమాస్టార్, కటారి శ్రీనివాసనాయుడు, ఉప్పల వెంకటరత్నం, శ్రీమోదకిరణ్ అన్నదాన ట్రస్ట్ చైర్మన్ శివరాత్రి శ్రీనివాస్ కుమార్, నాగు, బాలన్న, రమేష్, వియ్యపు అప్పలరాజు, ధర్మారావు, యాదగిరి శ్రీనివాస్, కారందేముడు, జెఈ రాజబాబు, గిరి, రొబ్బిశంకరరావు, ఇమ్మిడిశెట్టి అనీల్‌కుమార్, బూరెడ్డి రాము, నరేష్, మోహన్, శ్రీనాధు శ్రీను, సాధనాల ఈశ్వరమ్మ, సత్యవరపు సోమరాజు, కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, కొట్టగుల్లి పోతురాజు, గాయత్రిదేవి, క్రాంతి వర్తన పద్మ, అమరావతి తదితరులు పాల్గొన్నారు.



# ఆ ఉపాధ్యాయుడు ఏ స్కూళ్లో అడుగుపెట్టిన ఆ స్కూలు విద్యార్థులు అదృష్టవంతులే

**అయినంపూడి బంగార్రాజు**



నక్కపల్లి, జూలై 9 ప్రభాతవార్త

కోడిశ్రీనివాసరావు లాంటి ప్రధానోపాధ్యాయులు ఏపాఠశాలకు వెళ్ళినా అక్కడ విద్యార్ధులేకాదుఆగ్రామంకూడా అదృష్టం తెచ్చిపెట్టుకున్నట్లేనని డిసిఎంఎస్ మాజీఉపాధ్యక్షులు అయినంపూడి బంగార్రాజు మణిరాజు అన్నారు. వేంపాడు ఉన్నతపాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి పాయకరావుపేట మండలం పెదరామభద్రపురం ఉన్నత పాఠశాలకు బదిలీపై వెళ్ళిన కోడిశ్రీనివాసరావును గ్రామస్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సత్కరించారు. ఈసంధర్భంగా బంగార్రాజు మాట్లాడుతూ కోడిశ్రీనివాసరావు పాఠశాలలో పనిచేసినన్నాళ్ళూ ఉత్తమఫలితాలు తీసుకురావడమే కాకుండా పేదవిద్యార్ధులకు అండగా ఉన్నారని అన్నారు. వేంపాడు ఉన్నతపాఠశాలను రాష్ట్రస్థాయిలో మంచిగుర్తింపు తీసుకువచ్చారని ఆయన ఎక్కడపనిచేసినా ఈపాఠశాల ఆయనను మరచిపోదని అన్నారు. ఇటువంటి ఉపాధ్యాయుడు ఎక్కడున్నా ఆపాఠశాల అభివృద్ధిచెందుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో కోడిశ్రీనివాసరావు మాట్లాడుతూ పాఠశాలలో పనిచేసినన్నాళ్ళూ గ్రామస్థులు తల్లిదండ్రులు అందించిన సహకారం మర్చిపోలేనన్నారు. ఈఅభినందన కార్యక్రమంలో ఉపాధ్యాయులతోపాటు సర్పంచ్ ఏడిదనూకరత్నం, ఉపసర్పంచ్ అయినంపూడిఅప్పలరాజు, పాఠశాలకమిటీచైర్మన్ ముల్లిశ్రీనివాసరావు, హెచ్ఎం నర్సింగరావుతోపాటు పలువురు ఉపాధ్యాయులు ఉన్నారు.

# నక్కపల్లి కస్తూర్భా ప్రిన్సిపాల్‌గా షేక్‌సలీం



నక్కపల్లి, జూలై 9 ప్రభాతవార్త

అనకాపల్లిజిల్లా నక్కపల్లి మండలం కస్తూర్భా విద్యాలయం ప్రిన్సిఫాల్‌గా షేక్‌సలీం నియమితులయ్యారు. కస్తూర్భావిద్యాలయానికి వచ్చిన ఆమె భాద్యతలు చేపట్టారు. అనంతరం అక్కడ ఉన్న ఉపాధ్యాయులను సిబ్బందిని పరిచయం చేసుకున్నారు. ఈమేరకు 6నుండి ఇంటర్ ద్వితీయ సంవత్సరంవరకూ ఈవిద్యాలయంలో చదువుకున్న విద్యార్ధులతో ముఖాముఖి మాట్లాడారు. మీఅందరికీ ఏకష్టం వచ్చినా అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. ఇక్కడ పనిచేసిన ప్రిన్సిఫాల్ త్రివేణికి మాకవరపాలెం కెజిబివికి బదిలీపై వెళ్ళారు. నక్కపల్లి కెజిబివి పాఠశాలకు మంచిపేరు ఉందని ఆపేరును నిలబెట్టేందుకు ఉపాధ్యాయుల సహకారంతో కృషిచేస్తానని భాద్యతలు చేపట్టిన సలీంస్థానిక విలేఖరులకు తెలిపారు. భాద్యతలు చేపట్టిన సలీంకు ఉపాధ్యాయునిలు సిబ్బంది కలిసి అభినందనలు తెలిపారు.



# ఏపీ టెన్ని కోయిట్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం

## ఎమ్మెల్యే పిజివిఆర్ నాయుడు (గణబాబు)



విశాఖపట్నం, జూలై 9, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ టెన్ని కోయిట్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం శాసన సభ్యులు పిజివిఆర్ నాయుడు (గణబాబు) ఆధ్వర్యంలో వారి ఆఫీసులో జరిగినది రాష్ట్ర నలుమూలల నుంచి అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసమావేశానికి వై.డి.రామారావు రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు అధ్యక్షత జరిగినది ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు ప్రభుత్వం ఉద్యోగులు పై వస్తున్న వదంతులను దూరం చేయాలని వాటి వలన ఎంతో మంది క్రీడాకారులకు అన్యాయం జరిగే పరిస్థితి ఉందని అలాంటి పరిస్థితి రాకుండా ప్రభుత్వ చర్యలు తీసుకోవాని క్రీడాకారులు ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉండడం వల్ల ప్రభుత్వాలకి మంచి పేరు సాధించే పరిస్థితి రాకుండా ప్రభుత్వ చర్యలు తీసుకోవాలని క్రీడాకారులు ప్రభుత్వాలకి మంచి పేరు సాధించే పరిస్థితి ఉంటుందని ఈ టెన్ని కోయిట్ క్రీడను జి.ఓ.74లో చేర్చి విదా ఉద్యోగ అవకాశాలు కల్పించాని ఈ క్రీడను ప్రతి పాఠశాలస్థాయిలోను ఆడుతూ ఉంటారు. కాబట్టి అటువంటి క్రీడాకారులకు ఇచ్చే ఉద్యోగ అవకాశాలు కల్పించడం ప్రభుత్వ విధిగా భావించి ఈ క్రీడను 74జోవోలో తీసుకోవాలని సమావేశంలో తీర్మానించారు పే అండ్ ప్లే కేంద్ర ప్రభుత్వం పెట్టిన ఈ పద్ధతి వలన ఉన్న నష్టాలను కూడా ఒకసారి దృష్టిలో పెట్టుకొని వాటిని కూడా సరి చేయాలని అలాగే ఏవైతే గ్రామీణ క్రీడలు ఉన్నాయో వాటికి కేంద్ర ప్రభుత్వం క్రీడా సంఘాల్లోకి గుర్తింపునిచ్చి స్పోర్ట్స్ కోడిని స్పోర్ట్స్ కోటాని ఇస్తుందో రాష్ట్ర ప్రభుత్వం కూడా అదే విధంగా స్పోర్ట్స్ కోట్టాను టెన్నికోయిట్ క్రీడకు కల్పించాలని కోరుతూ తీర్మానం చేయడం జరిగింది అలాగే స్పోర్ట్స్ కోడ్ ప్రకారం జిల్లా రాష్ట్ర పోటీల్లో పాల్గొని క్రీడాకారులకు క్రీడా సంఘాలకు ఆర్థిక సహకారాలు అందించాలని ఈ సమావేశంలో కోరుకున్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం వైయస్సార్ క్రీడాల ద్వారా క్రీడాకారులను ప్రోత్సహిస్తుంది అలాగే క్రీడా సంఘాలను కూడా ప్రోత్సహించాలని ఈ సమావేశం కోరింది జాతీయ పోటీల్లో అత్యుత్తమ క్రీడా నైపుణ్యాలన్ని ప్రదర్శించిన ఆంధ్రప్రదేశ్ టెన్నికోయిట్ క్రీడాకారులను సౌత్ ఆఫ్రికా దేశంలో 30సెప్టెంబర్ నుంచి అక్టోబర్ 8 2023వరకు జరిగే అంతర్జాతీయ ఐదవ ప్రపంచ కప్ టెన్నికోయిట్ పోటాల్లో పాల్గొనే టీమ్‌లో ఆంధ్రప్రదేశ్ కుచెందిన నలుగురు క్రీడాకారులు ఎంపికయ్యారని వారిని రాష్ట్ర చైర్మన్ మరియు ఈ సమావేశానిన ముఖ్యఅతిథి అయిన ఎమ్మెల్యే పిజివిఆర్ నాయుడు గణబాబు చేతుల మీదుగా చిరంజీవి పిజిఎన్‌డి రామారావు, తూర్పుగోదావరి జిల్లా వినయ్‌కుమార్ తూర్పుగోదావరి జిల్లా జి హేమ మాధురి, పశ్చిమ గోదావరి జిల్లా ఆర్ మౌనిక విజయనగరం జిల్లా క్రీడాకారులను సత్కరించారు. ఈకార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు వైడి రామారావు ప్రధాన కార్యదర్శి కె ఎన్ వి సత్య నారాయణ కోశాధికారి పి తవిటయ్య, నాగార్జున యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ డి సూర్యానారాయణ పాల్గొన్నారు.

# ఉచిత మెడికల్ క్యాంప్‌కు విశేష స్పందన



ఆరిలోవ, జూలై 9, ప్రభాతవార్త

స్థానిక 10వ వార్డు వివేకానందనగర్ పార్కులో ఆదివారం జిజె హాస్పటల్స్ వారి సౌజన్యంతో నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంప్‌కు విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి రాజశేఖర్ హాజరై వాళ్ళు చేతులు మీదుగా క్యాంప్‌ను ప్రారంభించారు. క్యాంప్‌లో సుమారు 200 మంది కీళ్ల నొప్పుల రోగులను పరిశీలించిన వైద్యుల వారికి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిజె హాస్పటల్స్ వైద్యులు డా॥ శివ జి ప్రసాద్, డా॥ జి. అదిత్య, డా॥ మురళి, వార్డు అధ్యక్షులు గాడు అప్పలనాయుడు, కేతా సత్యనారాయణ, కర్రి వెంకటరామారావు, గోపి, కె.నారాయణ, పట్టాభిరామారావు, బి. కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 11వ వార్డులో ఇంటింటికి తెదేపా భవిష్యత్ గ్యారంటీ



ఆరిలోవ, జూలై 9, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించిన పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ఆదివారం స్థానిక 11వ వార్డు పరిధిలోగల గాంధీనగర్, శ్రీరామనగర్‌లో వార్డు అధ్యక్షులు మగడ రాజారావు ఆధ్వర్యంలో భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం చేపట్టారు. ప్రతి ఇంటికి వెళ్ళి మేనిఫెస్టోని వివరిస్తూ, రానున్న ఎన్నికల్లో చంద్రబాబును గెలిపించి.. జగన్ రాక్షస పాలనను తరిమికొట్టాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు ఆబోతుల అప్పలనాయుడు, మూది అప్పారావు, ఎం. కృష్ణంరాజు, ఎం.అప్పారావు, బోయ శ్రీను, కొల్లి యర్రాజీ, లోడగల రమణ, కనకల గురునాధ్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం : జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి


పీఎం పాలెం, జూలై 9, ప్రభాతవార్త



జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయంలో డా.పి.జగదీశ్వర రావు ఆధ్వర్యంలో జాతీయ కార్యక్రమాల ప్రోగ్రాం అధికారులు సీఈడబ్ల్యు వారి జూమ్ కాన్ఫరెన్స్, టీసీ తదితరులకు సీజనల్ వ్యాధులు, యాప్స్, అప్‌లోడ్, ఫ్రైడే-డ్రైడే, ఎంసిహెచ్ యాక్టివిటీస్, డైరెక్టర్ అండ్ హెల్త్ కమిషనర్ ఆఫ్ హెల్త్ తదితర కార్యక్రమాలపై సూచనలు సలహాలు చేశారు. అనంతరం ఈ నెల 11న జరగబోవు ప్రపంచ జనాభా దినోత్సవం కార్యక్రమంపై డా.పి.జగదీశ్వరరావు జిల్లా వైద్య ఆరోగ్యాధికారి మాట్లాడుతూ జిల్లాలో గల పీఓలు అన్ని ఆరోగ్య కేంద్రాల్లోను, పట్టణ ఆరోగ్య కేంద్రాల్లోను, జనాభా నియంత్రణపై ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు 11న ర్యాలీలు, కుటుంబ నియంత్రణ, తాత్కాలిక పద్ధతులు, కాపర్‌టీ గర్భనిరోధక మాత్రలు శాశ్వత పద్దతుల్లో వేసక్టమి, ట్యూబెక్టమీ పద్ధతులు పాటించేటట్లు అవగాహన కలగజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డా.పూర్ణేంద్ర బాబు, డా.ఎన్.రమారెడ్డి, డా.కృష్ణవేణి, తులసి, నాగేశ్వరరావు, మరియమ్మ, డా.పూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సదస్సులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు

అరకులోయ, జూలై 9, ప్రభాతవార్త



ఆంధ్ర విశ్వవిద్యాలయంలో టిడిఆర్ హబ్, డా.బి.ఆర్ అంబేద్కర్ చైర్ ఆధ్వర్యంలో మొదటి నేషనల్ కాన్ఫరెన్స్‌ను ఈ నెల 7,8 తేదీల్లో నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల అరకువేలి నుంచి రీసర్చ్ గైడ్ డా.కె. భరత్‌కుమార్ నాయక్, రీసర్ట్ స్కాలర్స్ జి.ఆర్.ఎన్.ఎస్.సుజాత, వై.విజయలక్ష్మి, ఎం. అనితాకుమారి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి 7న ముఖ్య అతిథిగా యూనివర్సిటీ వి.సి. ప్రొ.పి.వి.జి.డి. ప్రసాద్‌రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కాలర్స్ నేడు ఎక్కువ జ్ఞాన సముపార్జన దిశలలో అన్వేషణ చెయ్యాలన్నారు. టిడిఆర్ హబ్, అంబేద్కర్ చైర్ కన్వీనర్ ప్రొ.జేమ్స్ స్టీఫెన్ మెకా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో వివిధ రాష్ట్రాల నుంచి 2000 మంది ఈ కార్యక్రమానికి హాజరై 40 విభాగాల నుంచి 452 పేపర్ ప్రజెంటేషన్ ఇచ్చినట్లు తెలిపారు. అరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల బోటనీ అధ్యాపకురాలు జి.ఆర్.ఎన్.ఎస్.సుజాత అరకు, పాడేరు ప్రాంతంలో పసుపు పంటలో అనే అంశంపైన, కళాశాల చరిత్ర కలుపు మొక్కల వైవిధ్యంపైన అధ్యాపకురాలు వై. విజయలక్ష్మి మౌర్యుల మానవతా సంస్కరణలు అనే అంశంపైన ఆర్టికల్స్‌ను 8న సమర్పించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా రీసర్చ్ స్కాలర్స్ మాట్లాడుతూ ఇటువంటి గొప్ప జాతీయ సదస్సులో పాల్గొనే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు.

# 11న వివేకానంద సంస్థలో శంకర్ ఫౌండేషన్ ఉచిత కంటి వైద్యపరీక్షలు

జగదాంబ, జూలై 9, ప్రభాతవార్త

శ్రీస్వామివివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థలో ఈనెల 11వ తేదీ ఉదయం 9 గంటల నుంచి ఉచిత కంటి వైద్య శిబిరం శంకర్ ఫౌండేషన్, శ్రీస్వామి వివేకానంద సంస్థల ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు తెలిపారు. ఈ వైద్యశిబిరం ఉచితంగాకంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి అదేరోజు శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికితీసుకెళ్ళి ఆపరేషన్ ఉచితంగా చేయబడుతుందన్నారు. అదేరోజు శంకర్ ఫౌండేషన్‌కు తీసుకెళ్ళి ఆపరేషన్ ఉచితంగా చేయబడుతుందన్నారు. ఈ అవకాశాన్ని, కంటి సమస్యలతో భాధపడుతున్న వారు సద్వినియోగం చేసుకోవాలని వివేకానంద సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు తెలిపారు.

# గీతం ప్రవేశాలకు అనూహ్య స్పందన




రుషికొండ, జూలై 9, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న డిగ్రీ, పిజీ కోర్సులలో ప్రవేశాలకు గాను ఆదివారం నిర్వహించిన అడ్మిషన్ కౌన్సిలింగ్‌కు అనూహ్య స్పందన లభించింది. గీతంలో ఇంజనీరింగ్ మేనేజ్‌మెంట్ లా, ఆర్కిటెక్చర్, మెడికల్, పారామెడికల్, ఫార్మశీ, నర్సింగ్, ఫిజియోథెరిపి వంటి వృత్తి విద్యాకోర్సులతో పాటు బిఎస్సి బిఏ బాకామ్ వంటి డిగ్రీ కోర్సులకు ఈ అడ్మిషన్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి మాజరైన విద్యా విధానానికి అనుగుణంగా గీతం కోర్సులను రూపకల్పన చేయడంతో పాటు నిపుణులైన బోధన సిబ్బందిని నియమించామని తెలిపారు. ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహించడానికి ఏటా రూ. 50 కోట్ల రూపాయలు స్కాలర్‌షిప్‌ల రూపంలో అందజేస్తున్నామన్నారు. విశ్వవిద్యాలయంలో అధునాతన ప్రయోగశాలలతో పాటు రూ. 100 కోట్లతో నూతన సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. విద్యార్థి గీతంలో ప్రవేశం పొందినప్పటి నుంచి డిగ్రీ అందుకుని వెళ్ళేంతవరకు మార్గదర్శకం చేసేలా గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ ద్వారా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు వెల్లడించారు. విద్యార్థులలో స్టార్టప్ సంస్కృతిని పెంచడానికి వెంచర్ డవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేశామన్నారు. గీతం ఛీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ గోపాలకృష్ణ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లాల చదవు గురించి ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకునేలా విద్యార్థి హాజరు మార్కుల వివరాలు, హాస్టల్‌లో వారు తీసుకునే ఆహారం వరకు పూర్తి సమాచారాన్ని గీతం వెబ్‌సైట్ ద్వారా తెలుసుకునే సాంకేతిక పరిజ్ఞనం అభివృద్ధి చేసామన్నారు. అధ్యాపకులు తరగతుల రికార్డింగ్ పాఠాలు గీతం గ్రంధాలయంలోని ఈ రిసోర్సెస్ ను ఇంటి నుంచి వసతి గృహాల నుంచి చదివే వీలు కల్పిస్తున్నామన్నారు. గీతం ఎక్స్‌టర్నల్ రిలేషన్స్ డిప్యూటీ డైరెక్టర్ నవీన్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా లక్ష మంది పైగా గీతం పూర్వ విద్యార్థుల కీలక పదవులలో ఉన్నారని ప్రస్తుత విద్యార్థులకు మార్గదర్శకం చేయడానికి వారి సహకారం తీసుకుంటున్నామన్నారు. గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి గుణశేఖరన్ అడ్మిషన్ల విభాగం అధికారులు సీనియర్ అధ్యాపకులు పాల్గొన్నారు. ఆదివారం జరిగిన కౌన్సిలింగ్ ఇంటర్మీడియట్ తత్సమాన కోర్సులు పూర్తి చేసిన వారికి బిఎస్సీ బయోటెక్నాలీ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ స్టాటస్టిక్స్ బిసిఎ, ఫిజియోథెరిపి, బిఫార్మశీతో పాటు బిఎ ఎల్‌ఎల్ బి, బిబిఎ బిఎలో ఎకనామిక్స్ హిస్టరి, ఇంగ్లీష్, పొలిటికల్ సైన్స్ సోషియాలజి కోర్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. వీటితో పాటు పారా మెడికల్ కోర్సులైన ఆప్టోమెట్రి మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ ఎమర్జెన్సి మెడికల్ టెక్నాలజి రీనల్ డయాలసిస్ టెక్నాలజీ కోర్సులకు ప్రవేశాలు కల్పించారు అలాగే డిగ్రీ తత్సమాన అర్హత గల వారికి ఎమ్మెస్సీ డేటా సైన్స్ బయోటెక్నాలజీ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ మైక్రోబయాలజి కెమిస్ట్రీ కోర్సులలో ప్రవేశం కల్పించారు.

# ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం ఆవిర్భావం

విశాఖపట్నం, జూలై 9, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర బి సి సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు సభాధ్యక్షులు మొల్లి రమణాబాబు ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక విజయ రెసిడెన్సిలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిధిగా మాజీ మంత్రి దాడి వీరభద్రరావు విచ్చేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంఘాన్ని ఏర్పాటు చేసిన రమణబాబు అభినందనీయుడన్నారు. బీసీ సంఘాలు చాలా ఉన్నాయని కానీ ఉండవలసినవి ఎన్ని సంఘాలని కాదు బీసీ ల ఐక్యతే ముఖ్యమని తెలిపారు. బీసీల హక్కుల కోసం బీసీ నాయకులు ఒక పత్రిక దినేత కోర్టులో ఆఫీలు చేయబోతే ఆ పేపర్ పై సంతకం పెట్టడానికి కూడా ఒక బీసీ నాయకులు కూడా ముందుకు రాని ఈ సంఘాలు ఎందుకని సభాముఖంగా ప్రశ్నించారు. ముందు మనలో ధైర్యం ఉండాలని మనమంతా కలిసికట్టుగా ఉన్నప్పడే రాష్ట్రానికైనా కేంద్రానికైనా బీసీల బలం తెలుసు ఒది అన్నారు. విడదీసే కులాల కార్పొరేషన్ కాకుండా ఒకటిగా చేసే బీసీ కార్పొరేషన్ ఒక్కటే ఏర్పాటు చేసి ప్రతి బీసీ కులానికి న్యాయం చేయవలసిన అవసరం ప్రభుత్వాలకు ఉందన్నారు. ఉమ్మడ జిల్లా అధ్యక్షులు బీసీ ఫెడరేషన్ నాయకులు విల్లురి పైడారావు మాట్లాడుతూ బీసీ ల ఐక్యత కోసం మనమంతా కృషి చేయావలసిన అవసరం ఉందన్నారు, మనమంతా ఒక తాటి మీదకు వచ్చినప్పుడే బీసీల బలం కేంద్ర రాష్ట్రాలకు తెలుస్తుంద న్నారు ముఖ్యంగ ఆబీసీ గణాంకులు జరగాలన్నారు. చట్టసభలో రమణబాబు బైరా బ్రహ్మానాయుడు మాట్లాడుతూ బీసీలంతా ఐక్యతగా ఉంటే మనం సాధించలేనిది ఏదీ లేదని మనమంతా ఒకటిగా ముందుకు నడిచినప్పుడే బీసీలకు న్యాయం జరుగుతుందని అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ముందుగా సభ్యులందరూ ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమం అనంతరం అదితులకు సన్మాన సత్కారాలు చేశారు ఈకార్యక్రమంలో ఎన్జీవోల నాయకులు బొడ్డేడ అప్పారావు, ముత్యాలముపాలెం సర్పంచ్ చింతకాయల ముత్యాలనాయువడు ఏపీ బీసీ సంక్షేమ సంఘం ఇన్‌చార్జి నమ్మి అప్పలరాజు, ఉత్తరాంధ్ర జిల్లాల వైస్ ప్రెసిడెంట్ పిల్లల శంకర్ పాల్గొన్నారు.

# ఘనంగా వాసవి కళ్యాణ మండప సంఘం 52వ వార్షికోత్సవం



జగదాంబ, జూలై 9, ప్రభాతవార్త

నగరంలోని వన్‌టౌన్ ప్రాంతంలో వుడ్‌యార్డ్ స్ట్రీట్‌లో గల వాసవి కళ్యాణమండప సంఘం 52వ వార్షికోత్సవం ఆదివారం కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా కంకటాల మల్లిక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదుదశాబ్దాలుగా ఆర్యవైశ్యులకు సేవలందిస్తున్న కళ్యాణమండపం సంఘం ఎంతైనా అభినందనీయమన్నారు. ఆధునికతకు తగ్గట్టుగా కళ్యాణమండపాన్ని ఆధునీకరిం చినందుకు కార్యవర్గాన్ని అభినందించారు. వాసవి కళ్యాణమండప సంఘం అధ్యక్షులు విన్నకోట రామమూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రారంభ ఉపన్యాసం చేసారు. ఐదు దశాబ్దాలక్రితం 1971 సంవత్సరంలో అప్పటి పరిస్థితులలో నగరంలో దిగువ, మధ్యతరగతి ఆర్యవైశ్యుల కుటుంబాలలో శుభకార్యాల నిర్వహించడానికిమండప సంఘం స్వర్గీయ అద్దేపల్లి నరసింహారావు వ్యవస్థాపక అధ్యక్షతన ఏర్పాటు అయ్యిందని తదనంతరం కాలంలో వుడ్‌యార్డ్ స్ట్రీట్‌లో దివంగత వంకాయల లక్ష్మీకాంతమ్మ విరాళంగా నొసంగినస్థలంలో ప్రస్తుత కళ్యాణమండపాన్ని నిర్మించి దశలవారీగా అభివృద్ధిచేసి అధునాతన సౌకర్యాలు కల్పించామన్నారు. ఈ మహత్కార్యంలో విరాళాలు అందించి పాలుపంచుకున్న దాతలు అందరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యదర్శి కందుల మూర్తి మాట్లాడుతూ వాసవి కళ్యాణమండపసంఘం ఆర్యవైశ్యుల కుటుంబాలలో శుభకార్యాలునిర్వహించుకోవడానికి నామమాత్రపు రుసుముతో అందించాలనే ఉద్దేశ్యంతో ప్రారంభమైనప్పటికి ఇతరకులస్తులకు కూడా కళ్యాణమండపం అందుబాటులధరలకు ఇస్తున్నట్టు తెలిపారు. అభాగ్యులకు పారిశుధ్యకార్మికులకు, అహోరాత్రులు శ్రమిస్తూ ప్రజలకు సేవచేస్తున్న పోలీసు సిబ్బందికి పలుమార్లు భోజనాలు, టిపిన్‌లూర్యవైశ్యుల విరాళాలతో అందించామన్నారు. 52 వ వార్షికోత్సవ కమిటి చైర్మన్ పట్నాల వెంకటరెడ్డి మాట్లాడుతూ సంఘం వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం నూరు 300 మంది నిరుపేదలకు అన్నదానకార్యక్రమం నిర్వహించినట్టు తెలిపారు. గత ఐదు దశాబ్దాల ఉంచికళ్యాణమండపం సంగానికిఇతోధికంగా విరాళాలందిస్తు సహకరిస్తున్న వారిసేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మాజీ అధ్యక్ష, కార్యదర్శులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వాసవి కళ్యాణమండప సంఘం గౌరవ అధ్యక్షులు మామిడి వీరభద్రరావు, అధిక సంఖ్యలో ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన ఏయూ వీసీ ఆచార్య ప్రసాద్‌రెడ్డి

విశాఖపట్నం, జూలై 9, ప్రభాతవార్త



ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగనంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి ప్రారంభించారు. ఆదివారం కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం వెనుక భాగంలో నూతనంగా అభివృద్ధి చేసిన రహదారికి ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి స్వయంగా మొక్కను నాటారు ఈప్రాంగణంలో రహదారికి ఇరువైలపు వేప కదంబం నాగలింగం, పొన్న పోగడ వెలగ, గంగవాలి, రేల, జకరంద, రవి, మర్రి అడవి జువ్వి వంటి మొక్లను నాటారు. విద్యార్థులను భాగస్వామ్యులను చేస్తూ వర్సిటీ వ్యాప్తంగా ప్రణాళికాబద్ధంగా మొక్కలను నాటే కార్యక్రమం చేపడతామని వీసీ తెలిపారు ప్రస్తుతం రెండు నుంచి మూడు సంవత్సరాలు వయసు కలిగిన పెద్ద మొక్కలను నాటడం జరిగిందన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె సమత, రిజిస్ట్రార ఆచార్య వి కృష్ణమోహన్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి శశిభూషణ్‌రావు, డీన్ డాక్టర జి వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

**శుభాకాంక్షలు తెలిపిన ఉద్యోగులు...**

ఆంధ్రవిశ్వవిద్యాలయం వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని వర్సిటీ ఆచార్యులు ఉద్యోగులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. రెక్టార్ ఆచార్య కె సమత, రిజిస్ట్రార ఆచార్య వి కృష్ణమోహన్‌లకు వీసీ ప్రసాదరెడ్డిని కలిసి అభినందించారు. పెద్దసంఖ్యలో వర్సిటీ ఉద్యోగులు ఆచార్యులు నగర ప్రముఖులు స్నేహితులు వీసీ ప్రసాదరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

# సత్యభామ నృత్యోత్సవం అదరహో..!

## -డా.వేదాంతం రామలింగ శాస్త్రికి శోభానాయుడు ఎక్స్‌లెన్స్ అవార్డు ప్రదానం

## -గీతానారాయణ్‌కు సత్యభామ ఎక్స్‌లెన్స్ ఏడుసురికి బెస్ట్ టీచర్ అవార్డులు

విశాఖపట్నం, జూలై 9, ప్రభాతవార్త



నటరాజ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడెమి ఆధ్వర్యాన కళాభారతి ఆడిటోరియంలో తొమ్మిదోసారి అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్న సత్యభామ యువ నృత్యోత్సవ్ రెండోరోజైన ఆదివారం రాత్రి అంగరంగ వైభవంగా ముగిసింది. ప్రపంచ నలు దెరగుల నుంచి ఈ ఉత్సవంలో పాల్గొన్న భారతీయ సంప్రదాయ నాట్యకళా ప్రదర్శనలు అదరహో అనిపించాయి. అద్భుతమైన భంగిమలు, నవరస ధరా ళకు కళలకు కట్టె ప్రదర్శ నైపుణ్యాలు వెరసి నృత్య ప్రియులు భారతీయతకు అద్దంపట్టింది. విలువలను అందలమెక్కించింది. ప్రేక్షకుల హర్షధ్వానాల మధ్య కేంద్ర సంగీత నాటక అకాడెమీ అవార్డు గ్రహీత కూచిపూడి సిద్ధేంద్రయోగి కళాపీఠం ప్రిన్సిపాల్ డా. వేదాంతం రామలింగశాస్త్రికి నిర్వాహకులు తరఫున ముఖ్యఅతిథి ఆదాయపన్నుల శాఖ కమిషనర్ ఎస్ రవిశంకరనారాయణ్, గౌరవ అతిథిగా అనకాపల్లి పోలీస్ సూపరింటెండెంట్ కె వి మురళీ ఫెస్టివల్ డైరెక్టర్ డి డ్యాన్స్ ఇండియా ఎడిటర్ బత్తిన రంగ విక్రమ్ కుమార్ విశిష్ట అతిథులు సాయివెంకటేశ్, జగదంబ జైవా సాఫ్ట్ మేడం పద్మశ్రీ డాక్టర్ కె శోభానాయుడు ఎక్స్‌లెన్స్ అవార్డు 2023 ప్రదానం జరగడం ఈ ఉత్సవానికే తమానికం వికాశం వెండిన ప్రముఖ కూచిపూడి నర్తకి సూరుగాని గీతా నారాయణ్ సత్యభామ ఎక్స్‌లెన్స్ అవార్డు అందుకున్నారు. రెండోరోజు ఉత్సవ ప్రదర్శనలు దేనికదే ప్రేక్షక హృదయ కవాటాలు తెరచి చెరగని ముద్రలు వేశాయి. అన్నమాచార్య కృతికి అద్భుతమైన మావభావాలతో కూచిపూడి నాట్య కౌశల్యాన్ని ఆవిష్కరించారు.

# 30న విశాఖ కళాకారుల సంఘం ఎన్నికలు

## 20 వరకు సభ్యత్వ నమోదు -25న అభ్యర్థుల నామినేషన్ల స్వీకరణ

జగదాంబ, జూలై 9, ప్రభాతవార్త



విశాఖ కళాకారుల సంక్షేమ సంఘానికి ఈనెల 30వ తేదీన సీక్రెట్ బ్యాలెట్ పద్ధతిలో ఓట్ల ఎలక్షన్ జరిగించనున్నారు. మొదట అనుకున్నట్లు ప్రెసిడెంట్ ప్యానల్ ప్రకారం కాకుండా 1.ప్రెసిడెంట్, 2.వైస్‌ప్రెసిడెంట్, 3.సెక్రటరీ, జాయింట్‌సెక్రటరీ, 5 ట్రెజరర్ ఇలా ఐదు పోస్టులకు ఎవరికి వారు వేర్వేరుగా పోటీచేయాలి. ప్రెసిడెంట్ ప్యానల్‌గా రెండు మూడు టీమ్‌లు పోటీపడితే గెలిచిన ప్యానల్, ఓడిన ప్యానల్ గ్రూపులుగా విడిపోయే ప్రమాదం ఉందని అభిప్రాయం వ్యక్తం చేసారు. ప్రెసిడెంట్‌గా పోటీచేసేవారు రూ.2000, సెక్రటరీగా పోటీచేసేవారు రూ.1500, మిగతా పదవులకు పోటీచేసేవారు 1000రూపాయలు చొప్పున చెల్లించాలని ఫీజు ఖరారు చేసారు. 20వ తేదీ లోపల గాయనీ గాయకులు, పాటల సంస్థల నిర్వాహకులు వీలైనంత త్వరగా సభ్యత్వ పత్రాలు అందచేయాలి. దరఖాస్తు పత్రాలు అందని వారు గ్రూపుల్లో వచ్చిన అప్లికేషన్స్ ప్రింట్ చేసి ఫుల్‌చేసి మొదట వాట్సాప్ చేసి, తర్వాత ఒరిజినల్స్ ఇవ్వొచ్చు, 25న నామిషన్స్, 27న పరిశీలన, ఉపసంహరణ, గుర్తులు పంపిణీ, 30న ఎన్నికలు, అదేరోజు కౌంటింగ్ జరుగుతుందన్నారు. ఎన్నికల నిబంధనలు బాగా తెలిసిన వారికి ఎలక్షన్ అధికారులుగా నియమించడం జరుగుతుంది.


**यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

**లాసన్స్ బే కాలనీ బ్రాంచ్-68600**

డి.నెం. 4-46-5, గ్రౌండ్ ఫ్లోర్, బొత్స హేమ ప్లాజా, పెద వాల్తేరు జంక్షన్, పిఎ ఎల్ బి కాలనీ, విశాఖపట్నం, ఎ.పి. ఫోన్: 0891-2576575. ఇ-మెయిల్: ubin0568601@unionbankofindia.bank

**డిమాండ్ నోటీసు**

సర్ఫేసీ చట్టము, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడినది

To :

1. **శ్రీ విదేశ రావు బీసెట్టి,** డి.నెం. 9-232, నరసింహాసగర్, గోపాలపట్నం, విశాఖపట్నం-530027.
2. **శ్రీమతి బీసెట్టి ఉమా మహేశ్వరి,** డి.నెం. 9-232, నరసింహానగర్, గోపాలపట్నం, విశాఖపట్నం-530027.

డియర్ సర్ / మేడమ్

**విషయము: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) కార్యాచరణ ప్రకటన - మీరు మా బ్యాంకు నందు వినియోగించుకున్న ఋణ సదుపాయాలకు సంబంధించి మీ ఖాతాను NPA గా వర్గీకరించడమైనది.**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మీరు చెల్లించవలిసిన బకాయి/వడ్డీ/వాయిదా మొత్తములు తిరిగి చెల్లించుటలో విఫలమైనందున మా లాసన్స్ బే కాలనీ బ్రాంచ్ నందలి **శ్రీ విదేశ రావు బీసెట్టి** అనే పేరున గల మీ ఖాతాను తేది **15.04.2023**న NPA ఖాతాగా వర్గీకరించబడినదని మీకు తెలియపరచుటమైనది. మీ ఖాతా నందు తేది 15.04.2023 నాటికి ఈ క్రింద చూపిన విధముగా **రూ.6,68,520.01 (అక్షరాల ఆరు లక్షల అరవై ఎనిమిది వేల ఐదు వందల ఇరవై రూపాయలు మరియు ఒక పైస)** బకాయి పడి ఉన్నది.

| లోన్ / ఋణం స్వభావం | లిమిట్ (రూ॥) | మొత్తం బకాయి (రూ॥) |
|---|---|---|
| టర్మ్ లోన్ | రూ. 10.00 లక్షలు | రూ. 6,68,520.01 |

మేము పలుమార్లు డిమాండు చేసినప్పటికీ మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తమునకు సంబంధించి ఎలాంటి మొత్తము చెల్లించలేదు / మీ బకాయిలను చెల్లించుటలో బాధ్యతలను మీరు నిర్వర్తించలేదు. సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్టు 2002 యొక్క 13(2) విభాగం పరిధిలో మీరు చెల్లించవలసిన **రూ.6,68,520.01 (అక్షరాల ఆరు లక్షల అరవై ఎనిమిది వేల ఐదు వందల ఇరవై రూపాయలు మరియు ఒక పైస)** మరియు తేది. 16.04.2023 నుండి మీరు లోన్ డాక్యుమెంట్ల నందు నిర్వర్తించిన నియమ నిబంధనల ప్రకారం ఒప్పందపు రేటు ప్రకారం నెలసరి వడ్డీను కలిపి ఈ నోటీసు తేదీ నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగాను మరియు మీ బాధ్యతలు నిర్వర్తించవలసినదిగాను అట్లు చేయుటలో విఫలమైనచో, మీరు బ్యాంకు పేరున సెక్యూరిటీలుగా ఇచ్చిన ఈ క్రింది ఆస్తులు సదరు చట్టంలోని ఏదైనా లేదా అన్ని హక్కులు వినియోగించుకుని స్వాధీన పరచుకొనుటకు మాకు ఎలాంటి అవరోధము ఉండదు.

**తనఖా పెట్టిన ఆస్తి వివరములు**

గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, గోపాలపట్నం సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్, బుచ్చిరాజు పాలెం గ్రామం, గణేష్ నగర్ ఏరియా, సర్వే నెం. 31/4బి, అసెస్‌మెంట్ నెంలు. 73999/589 మరియు 072692, డి.నెంలు. 58-13-158, 58-13-158/1, మరియు 58-13-159 నందు మొత్తం విస్తీర్ణం **239.50 చ॥గ॥లు స్థలం మరియు అందులోనున్న ఆర్‌సిసి బిల్డింగ్. హద్దులు:** తూర్పు: సమ్మింగి అప్పారావు యొక్క ఇల్లు, దక్షిణం: మారిశెట్టి రామునాయుడు యొక్క ఇల్లు, పడమర: NH-5 రోడ్ (రిజర్వేషన్ ల్యాండ్), ఉత్తరం: మళ్ల పరదేశ్ నాయుడు యొక్క స్థలం.

**1]** బకాయి మొత్తములను 60 దినములలోగా చెల్లించుటలో మీరు విఫలమైనచో మరియు చట్టం పరిధిలో అన్ని హక్కులను బ్యాంకు వినియోగించుకుంటుంది. అమ్మకం ప్రక్రియ ద్వారా వచ్చిన మొత్తం బకాయిలకు సంతృప్తికరంగా లేనిచో, మీ నుండి మిగులు బకాయి మొత్తములను రాబట్టుటకు న్యాయస్థానం / డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ నందు మీ పైన తగిన చట్టపరమైన చర్యలను మేము చేపడతాము.
**2]** సదరు చట్టం 13(13) విభాగం ప్రకారం, ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి పైన సూచించిన ఆస్తులకు సంబంధించి సాధారణ వ్యాపార నిర్వహణ మినహా, బ్యాంక్ వారి సమ్మతి లేకుండా అమ్మకం లేదా లావాదేవీలు జరుపుట నుండి మిమ్మల్ని నిరోధించటమైనది / నివారించడమైనది. ఇకనూ ఈ అంశములను ఏదైనా ఉల్లంఘిస్తే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొనవలిసి వస్తుందని మీరు గమనించగలరు.
**3]** సదరు చట్టం నందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట లేదా ప్రైవేటు ఒప్పందం కొరకు **అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకు** ముందుగా ఏ సమయంలోనైనా పైన తెలిపిన మొత్తంతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు అన్నింటినీ చెల్లించి మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవలసినదిగా దయచేసి గమనించగలరు.

**తేది: 24.05.2023, స్థలం: విశాఖపట్నం** — **సం/-అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**



**यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

**ద్వారకానగర్-2 బ్రాంచ్ (01061).** డోర్ నెం. 47-14-1, సాయి కమర్షియల్ సెంటర్, ద్వారకానగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530016.
ఫోన్ నెంబర్: 0891-2546753, 754, ఇ-మెయిల్ ఐడి: ubin0801062@unionbankofindia.bank

**డిమాండ్ నోటీసు**

సర్ఫేసీ చట్టము, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడినది

To :

**ఋణగ్రహీతలు: (1)** మెస్సర్స్ టింబర్ ట్రీట్ ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టనర్లు: ఎ) **శ్రీ పువ్వులూరి శ్రీనివాస శాస్త్రి,** బి) **శ్రీ పువ్వులూరి లక్ష్మీ నరసింహా శివానంద శాస్త్రి,** ప్లాట్ నెం. 97, ఎఐఇ, పెదగంట్యాడ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530044. **హామీదారులు: (2) శ్రీ పువ్వులూరి శ్రీనివాస శాస్త్రి, తండ్రి: పువ్వులూరి మండయ్య శాస్త్రి** (మేనేజింగ్ పార్టనర్), ఎ) డి.నెం. 39-33-91/1, షాపు నెం. 4, సాయి పూజ ఎన్‌క్లేవ్, ఉడా కాలనీ, మాధవధార, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ -530017, బి) డి.నెం. 49-48-1, శాంతిపురం, అక్కయ్యపాలెం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ -530016. **(3) శ్రీ పువ్వులూరి లక్ష్మీ నరసింహా శివానంద శాస్త్రి, తండ్రి: శ్రీ పువ్వులూరి శ్రీనివాస శాస్త్రి,** ఎ) డి.నెం. 39-33-91/1, షాపు నెం. 4, సాయి పూజ ఎన్‌క్లేవ్, ఉడా కాలనీ, మాధవధార, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ -530017(మేనేజింగ్ పార్టనర్), బి) డి.నెం. 49-48-1, శాంతిపురం, అక్కయ్యపాలెం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ -530016.

డియర్ సర్ / మేడమ్

**విషయము: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) కార్యాచరణ ప్రకటన - మీరు మా బ్యాంకు నందు వినియోగించుకున్న ఋణ సదుపాయాలకు సంబంధించి మీ ఖాతాను NPA గా వర్గీకరించడమైనది.**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మీరు చెల్లించవలిసిన బకాయి/వడ్డీ/వాయిదా మొత్తములు తిరిగి చెల్లించుటలో విఫలమైనందున **ద్వారకానగర్ బ్రాంచ్** నందలి **మెస్సర్స్ టింబర్ ట్రీట్, పార్టనర్లు: ఎ) శ్రీ పువ్వులూరి శ్రీనివాస శాస్త్రి, బి) శ్రీ పువ్వులూరి లక్ష్మీ నరసింహా శివానంద శాస్త్రి** అనే పేరు గల లోన్‌ఖాతా తేది **06/05/2023**న NPA ఖాతాగా వర్గీకరించబడినదని మీకు తెలియపరచటమైనది. మీ ఖాతా నందు తేది 20/05/2023 నాటికి క్రింద చూపిన విధముగా **రూ. 72,32,307.99 పై. (అక్షరాల డబ్బై రెండు లక్షల ముప్పై రెండు వేల మూడు వందల ఏడు రూపాయల తొంభై తొమ్మిది పైసలు)** మరియు ఛార్జీలు కలిపి మొత్తం బకాయి పడి ఉన్నది.

| లోన్ / ఋణం స్వభావం | అకౌంట్ నెం. | ది.20/05/2023 నాటికి బకాయి | వర్తించని వడ్డీ | మొత్తం బకాయి (రూ.) |
|---|---|---|---|---|
| ODGEN | 010615010000003 | రూ. 72,32,307.99 పై. | 0.00 | రూ. 72,32,307.99 పై. |

మేము పలుమార్లు డిమాండు చేసినప్పటికీ మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తమునకు సంబంధించి ఎలాంటి మొత్తము చెల్లించలేదు / మీ బకాయిలను చెల్లించుటలో బాధ్యతలను మీరు నిర్వర్తించలేదు. సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్టు 2002 యొక్క 13(2) విభాగం పరిధిలో మీరు చెల్లించవలసిన **రూ. 72,32,307.99 పై. (అక్షరాల డబ్బై రెండు లక్షల ముప్పై రెండు వేల మూడు వందల ఏడు రూపాయలు మరియు తొంభై తొమ్మిది పైసలు)** మరియు తేది 21.05.2023 నుండి మీరు లోన్ డాక్యుమెంట్ల నందు నిర్వర్తించిన నియమ నిబంధనల ప్రకారం ఒప్పందపు రేటు ప్రకారం నెలసరి వడ్డీను కలిపి ఈ నోటీసు తేదీ నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగాను మరియు మీ బాధ్యతలు నిర్వర్తించవలసినదిగాను అట్లు చేయుటలో విఫలమైనచో, మీరు బ్యాంకు పేరున సెక్యూరిటీలుగా ఇచ్చిన ఈ క్రింది ఆస్తులు సదరు చట్టంలోని ఏదైనా లేదా అన్ని హక్కులు వినియోగించుకుని స్వాధీన పరచుకొనుటకు మాకు ఎలాంటి అవరోధము ఉండదు.

**తనఖా పెట్టిన ఆస్తి వివరములు**

**(1)** గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, పెదగంట్యాడ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు, విశాఖపట్నం జిల్లా, అనకాపల్లి రిజిస్ట్రేషన్ జిల్లా, పెదగంట్యాడ మండలం, పెదగంట్యాడ గ్రామం, ఎఐఇ, అసెస్‌మెంట్ నెం. 10491, 3-ఫేజ్, ఎపిఎస్‌ఇబి కరెంట్ సర్వీస్ మీటర్ కస్టమర్ నెం. 0601 04475, సర్వే నెం. 133, డోర్ నెం. 97, ప్లాట్ నెం. 97, మెస్సర్స్ టింబర్ ట్రీట్ పేరునగల 2008.90 చ॥గ॥ లేదా 1679.63 చ॥మీ॥ భూమి మరియు అందులోని 527 చ॥అ॥ గ్రౌండ్ ఫ్లోర్ + 240 చ॥అ॥ 1వ అంతస్తు ఆర్‌సిసి బిల్డింగ్ మరియు 2880 చ॥అ॥ గ్రౌండ్ ఫ్లోర్ ఎసిసి షెడ్ మరియు ప్రహారీ గోడలు కాకుండా విస్తీర్ణం 1788 చ॥అ॥. (పెదగంట్యాడ ఎస్‌ఆర్‌ఓ రిజిస్టర్డు డీడ్ నెం. 15/2007, తేది. 06-10-2007), హద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 96, దక్షిణం: ప్లాట్ నెం. 90, పడమర: 60 అ॥ వెడల్పు రోడ్డు, ఉత్తరం: 40 అ॥ వెడల్పు రోడ్డు. స్థలానికి కొలతలు: ఈస్ట్ వింగ్ – 98 అ॥ లేదా 29.87 మీ॥, సౌత్ వింగ్ – 165 అ॥ లేదా 50.29 మీ॥, వెస్ట్ వింగ్ – 98 అ॥ లేదా 29.87 మీ॥, నార్త్ వింగ్ – 205 అ॥ లేదా 62.48 మీ॥.
**(2)** హైపోథికేట్ చేయబడిన చరాస్తి వివరములు:
(ఎ) హైపోథికేషన్ ఆఫ్ స్టాక్ మరియు బుక్ డెట్, (బి) హైపోథికేషన్ ఆఫ్ ప్లాంట్ & మెషినరీ.

**1]** బకాయి మొత్తములను 60 దినములలోగా చెల్లించుటలో మీరు విఫలమైనచో మరియు చట్టం పరిధిలో అన్ని హక్కులను బ్యాంకు వినియోగించుకుంటుంది. అమ్మకం ప్రక్రియ ద్వారా వచ్చిన మొత్తం బకాయిలకు సంతృప్తికరంగా లేనిచో, మీ నుండి మిగులు బకాయి మొత్తములను రాబట్టుటకు న్యాయస్థానం / డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ నందు మీ పైన తగిన చట్టపరమైన చర్యలను మేము చేపడతాము.
**2]** సదరు చట్టం 13(13) విభాగం ప్రకారం, ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి పైన సూచించిన ఆస్తులకు సంబంధించి సాధారణ వ్యాపార నిర్వహణ మినహా, బ్యాంక్ వారి సమ్మతి లేకుండా అమ్మకం లేదా లావాదేవీలు జరుపుట నుండి మిమ్మల్ని నిరోధించటమైనది / నివారించడమైనది. ఇకనూ ఈ అంశములను ఏదైనా ఉల్లంఘిస్తే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొనవలిసి వస్తుందని మీరు గమనించగలరు.
**3]** సదరు చట్టం నందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట లేదా ప్రైవేటు ఒప్పందం కొరకు **అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకు** ముందుగా ఏ సమయంలోనైనా పైన తెలిపిన మొత్తంతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు అన్నింటినీ చెల్లించి మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవలసినదిగా దయచేసి గమనించగలరు.

**తేది : 16.06.2023, స్థలం: విశాఖపట్నం** — **సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

## వర్చువల్ విధానంలో ఒబెరాయ్ హోటల్ నిర్మాణానికి సీఎం భూమి పూజ



భీమునిపట్నం, జూలై 9, ప్రభాతవార్త

అంతర్జాతీయ స్థాయిలో హోటల్ మేనేజ్మెంట్ నడుపుతున్న ప్రభుత్వ ఒప్పందంతో గుర్తింపు పొందిన ఒబెరాయ్ గ్రూపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కడప జిల్లాలో గండికోటలో రూ.350 కోట్లతో 7స్టార్ విల్లాస్ నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి శంకుస్థాపన చేయడం జరుగుతున్న తరుణంలో విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం అన్నవరం పంచాయితీలో నిర్మించబోయే విల్లాస్కి ఆదివారం మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, విశాఖ జిల్లా కలెక్టర్ మల్లికార్జున రావు చేతులు మీదుగా భూమి పూజ కార్యక్రమం చేసి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక శాసనసభ్యులైన ముత్తంశెట్టి శ్రీనివాసరావు పిలుపు మేరకు ఆయన అభిమానులు అవంతి ఇంజనీరింగ్ కళాశాల నుంచి భారీ బైక్ ర్యాలీ తో తమ ప్రాంతంలో హోటల్ నిర్మాణం చేపడుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి జై జగన్ నినాదాలతో ఆయన నిర్ణయానికి సాధర స్వాగతం పలికారు. ప్రభుత్వ అధికారులు ఏర్పాటు చేసిన కడపలో జరుగుతున్న లైవ్ టెలీ కాస్ట్ను అధికారులు వైసిపి శ్రేణులు ప్రజలు వీక్షించడం జరిగింది. విశాఖ జిల్లాలో తాను ప్రాతినిధ్యం వహిస్తున్న భీమిలి నియోజకవర్గంలో అన్నవరం పంచాయి తీలో ఒబెరాయ్ సంస్థ 7స్టార్ విల్లా నిర్మాణం చేపట్టడానికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి జగన్ కి అవంతి భీమిలి ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ వెనుకబడిన ఉత్తరాంధ్ర అభివృద్ధి పథంలో నడవాలన్నదే ఉత్తరాంధ్ర ప్రజల ఎన్నో ఏళ్ల కల, ఇదే ప్రాంతంలో అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణం, మే 3న మదురవాడ ప్రాంత పరిధిలో ఇంటిగ్రేటెడ్ 65 డాటా సెంటర్లు నిర్మాణంతో పాటు రూ.2500 వేల కోట్లు పెట్టుబడులతో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఉన్న వివిధ కంపెనీలతో 3 అతిపెద్ద ప్రాజెక్టులు ఇవ్వడం జరిగింది. విశాఖ జిల్లా అనిన విశాఖ ప్రజలు అనిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఎంత ప్రేమ ఉందో దీనిని బట్టి అర్థం అవుతుందని ఈ ఐటి సెజ్లు డాటా సెంటర్లు హోటల్ నిర్మాణాలు వలన స్థానికంగా ఉండే నిరుద్యోగులకు ఉపాధి హామీ చేకూరి ఉద్యోగాలు దొరుకుతాయని అంతే కాక పర్యాటక పరంగా మరింత సుందరీకరణగా తయారై ఎంతగానో అభివృద్ధి చెందుతుందని, ఉత్తరాంధ్ర అభివృద్ధి విషయం లో జగన్ ఏపి కలలైతే కన్నారో వాటిని రాబోయే కాలంలో పూర్తి చేయడం జరుగుతుందని, విశాఖను పరిపాలనా రాజధానిగా చేయడంతోనే ఉత్తరాంధ్ర అభివృద్ధికి శ్రీకారం చుట్టడం జరిగిందని త్వరలో ముఖ్యమంత్రి జగన్ విశాఖ నుంచే పరిపాలన కొనసాగించడం జరుగుతుందని నేను ఎమ్మెల్యేగా ఉన్న భీమిలి నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధికి బాటలు వేస్తున్న జగనన్నకు రుణపడి ఉంటానని అంటిలాంటి నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని మాట్లాడారు. విశాఖ జిల్లా కలెక్టర్ మల్లికార్జున రావు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, యువజన విభాగం రీజనల్ కో-ఆర్డినేటర్ ముత్తంశెట్టి శివ నందీష్ బాబు, ప్రభుత్వ అధికారులు, భీమిలి నియోజకవర్గం వార్డు కార్పొరేటర్లు, వార్డు ప్రెసిడెంట్లు, వార్డు ఇన్చార్జ్లు, మూడు మండలాల ఎంపిపిలు, జెడ్పిటిసిలు, వైస్ ఎంపిపిలు, సర్పంచ్లు, ఎంపిటిసిలు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## దాకమర్రి పిఎండిఎస్ నవధాన్యాలు సాగుపై అవగాహన

భీమునిపట్నం, జూలై 9, ప్రభాతవార్త



రీజనల్ అధికారులు ప్రకాష్, హేమసుందర్ బృందం పర్యటన చేయడం జరిగింది. ఇక్కడ రైతులకు పిఎండిఎస్పై, బీజమృతంతో విత్తనశుద్ధిపై అవగాహన కల్పించారు. అనంతరం రైతులు, సర్పంచ్ పాల్గొని పీఎండీఎస్ నవధాన్యాల సాగు, ప్రకృతి వ్యవసాయం ప్రాముఖ్యతను తెలిపారు. తరువాత ప్రకృతి వ్యవసాయం చేసిన రైతులు ఫీల్డ్ను సందర్శించారు. ఈ కార్యక్రమానికి ఎన్ఎఫ్ఏ చక్రవర్తి, యూనిట్ ఇన్చార్జి, ఐసిఆర్పిఎస్ హాజరయ్యారు.

## సత్య విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఘనంగా మంత్రి బొత్స సత్యనారాయణ జన్మదిన వేడుకలు

పూసపాటిరేగ, జూలై 9, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ జన్మదిన వేడుకలు ధీర ఫౌండేషన్, సత్యా విద్యాసంస్థలైన సీతం ఇంజనీరింగ్ కళాశాల, సత్యా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకల్లో భాగంగా విజయనగరంలో పలు ప్రాంతాలలో కనకమహాలక్ష్మి దేవాలయం వద్ద, ప్రేమ సమాజం వృద్ధాశ్రమం వద్ద, పైడితల్లి అమ్మవారి దేవాలయం వద్ద, సీతం కళాశాల వద్ద, వికలాంగులకు చక్రాల కుర్చీలు, కృత్రిమ అవయవాలు, వినికిడి పరికరాలు, చీరలు, బెడ్షీట్లు, పండ్లు, బ్రెడ్, భోజనం, పండ్ల రసాలు, వాటర్ బాటిళ్లు, దుప్పట్లు, విద్యార్థులు, ఎన్సిసి క్యాడెట్లు పంపిణీ చేశారు. సీతం కళాశాలలో విద్యార్థులందరూ 50 కిలోల భారీ కేకును కట్ చేశారు. అందరూ బొత్స సత్యనారాయణ సంతోషకరమైన, సంపన్నమైన జీవితం గడపాలని ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మనసారా కోరుకున్నారు. ఈ కార్యక్రమాలలో సత్య విద్యాసంస్థల సంచాలకులు డా. మజ్జి శశిభూషణరావు, ఎన్సిసి ఆఫీసర్ కెప్టెన్ సత్యవేణి, సివిఎస్ సత్యనారాయణ, ఫిజికల్ డైరెక్టర్ మహేశ్వరరావు, మేనేజర్ లంక రామ, సిబ్బంది, ఎన్సిసి క్యాడెట్లు, ఇతర విద్యార్థులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలతోనే ఆర్థికాభివృద్ధి

### గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి

చింతపల్లి, జూన్ 9, ప్రభాతవార్త



ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతోనే పేద కుటుంబాల ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నాయని పాడేరు శాసన సభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. చింతపల్లి మండలం అంజలి శనివారం గ్రామ సచివాలయం పరిధిలోని గున్నమామిడి, కొత్త మాడెంబంద, ఊసిరిపుట్టు, బూసులకోట, జంగం కోట గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలంతా ఎదురొచ్చి మరీ ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ఎన్నుకుంటామని చెబుతుంటే ఆయన ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా ఉన్నందుకు తనకు ఎంతో గర్వంగా ఉందన్నారు. ముఖ్యంగా సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు ఖాతాల్లోకి నేరుగా అందిస్తున్న వైనాన్ని ప్రజలు స్వాగతిస్తున్నారని స్పష్టం చేశారు. పేద, మధ్య తరగతి వర్గాల అమ్మఒడి, విద్యా కానుక, విద్యా దీవెన, వసతి దీవెన, జగనన్న గోరుముద్ద వంటి పథకాల అమలుతున్న తీరుపై ప్రశంసలు కురిపిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెట్ల రాజుబాబు, వైస్ ఎంపీపీ సాగిన వెంగళరావు, ఎంపీపీ కోరాబు అనూష దేవి, జడ్పిటిసి పోతురాజు బాలయ్య ట్రైకార్ డైరెక్టర్ సుర్ల లోవరాజు, మండల అధ్యక్షులు మోరి రవి, మండల కన్వీనర్ పాంగి గుణబాబు, సోషల్ మీడియా కన్వీనర్ కురస తిరుపతి, లోవరాజు, వార్డు మెంబర్లు సీతమ్మ, మోహన్ రావు, జరుగుడు బాబూరావు, నాయకులు సుర్ల అప్పారావు, వనుము వెంకటరమణ, పెట్ల పోతురాజు, నెగల నూకరాజు, నాయకులు, కార్యకర్తలు, సచివాల సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఘనంగా అన్నదాన కార్యక్రమం



చోడవరం, జూలై 9, ప్రభాతవార్త

చోడవరంలో వేంచేసి ఉన్న శ్రీ ఆపదహర వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవాలు పవిత్రోత్సవాలు ముగింపు సందర్భంగా ఆదివారం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పట్టణంలో గల అనేకమంది భక్తులు స్వామివారిని దర్శించుకుని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ వింజమూరు శంకరుకు ఆలయ అర్చకులు పండిత ఆశీర్వచనం అందజేసి సత్కరించారు. ఉత్సవాలు సహకరించిన దాతలకు ఆలయ కమిటీ తరఫున శంకర్ కృతజ్ఞతలు తెలిపారు.

### అణుకు గిరిజన గ్రామానికి రోడ్డు వేయాలని, పాఠశాల ఏర్పాటు చేయాలని

## 3వ రోజు కొనసాగిన రిలే నిరాహారదీక్షలు

### గిరిజన సాంప్రదాయ పద్ధతిలో ఆకులతో టోపీలు ధరించి కొనసాగించిన రిలే నిరాహారదీక్షలు

కోటవురట్ల, జూలై 9, ప్రభాతవార్త



కోటవురట్ల మండలం గొట్టివాడ పంచాయితీ శివారు అణుకు గ్రామ ప్రజల రిలే నిరాహార దీక్షలు రోజు రోజుకూ ఉధృతమవుతున్నాయి. ఈ అణుకు గ్రామ ప్రజలకు అందాల వివిధ ప్రజా సంఘాలు తమ మద్దతును తెలుపుతున్నాయి. ప్రభుత్వం స్పందించి మా అణుకు గిరిజన గ్రామానికి రోడ్డు వేస్తామని, పాఠశాల ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చే వరకు ఈ రిలే నిరాహారదీక్షలు కొనసాగుతాయని గిరిజనలు తెలిపారు. ఆదివారం రిలే నిరాహారదీక్షలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, మండల నాయకులు జి.దేవిదేవ్, ఎం.రాజేష్, టి.సూరిబాబు, టి.రఘుబాబు, జి.అర్జున్ కామేశ్వరరావు, ఎస్.నరసింగరావు, కె.రాజుబాబు తదితరులు అణుకు గ్రామ ప్రజలకు తమ మద్దతు తెలిపారు. ప్రభుత్వం దిగివచ్చి తమ సమస్యలను పరిష్కరించక పోతే ఈ రిలే నిరాహార దీక్షలు మరింత ఉధృతం చేస్తామని అణుకు గ్రామ ప్రజలు తెలియపరిచారు.

## రైతుల కోసం సొంత ఖర్చులతో బ్రిడ్జి నిర్మించిన యువకులు



చోడవరం, జూలై 9, ప్రభాతవార్త

రైతుల సౌకర్యార్థం తమ సొంత ఖర్చులతో కొందరు యువకులు బ్రిడ్జిని నిర్మించిన వైనం చోడవరం వెంకయ్యపేటలో వివరాలు పరిశీలిస్తే అనకాపల్లి జిల్లా చోడవరం మండలం అన్నవరం వెంకయ్య పేటలో పొలాలకు వెళ్లాలంటే రైవాడ నుండి వచ్చే వాగు దాటాల్సిన పరిస్థితి ఉంది. ఆ వాగు వర్షాలు వస్తే నిండిపోయి మనుషులు వెళ్లడానికి వీలు లేకుండా ఉంటుంది. గత కొన్ని ఏళ్లుగా బ్రిడ్జి నిర్మించే నాధుడు లేకుండా పోయారు. రాజకీయ పార్టీలు మారుతున్నాయి. రాజకీయ నాయకులు వస్తున్నారు. అధికారులు వస్తున్నారు... పోతున్నారు తప్పితే ఎక్కడ ఎంత మొరపెట్టుకున్నా తాతల కాలం నుండి తండ్రుల కాలం నుండి ఎన్ని అర్జీలు పెట్టిన ఈ బ్రిడ్జి పూర్తి కాలేదు అప్పట్లో కొందరు పూనుకొని పిల్లర్స్ వరకు వేసిన అసంపూర్తిగానే మిగిలిపోయింది దానిమీద కరెంటు పోల్స్ స్తంభాలు వేసి వాగు దాటడానికి ఉపయోగించుకునేవారు కానీ అది చాలా ప్రమాదకరం అవడం వల్ల అనేకమంది ఆ వంతెన మీద నుండి పడిపోయి బాధితులుగా మారారు. రాజకీయ నాయకులకు మొంపెట్టుకున్న కూడా పెడచెవిని పెట్టారు. దీన్ని చూసి విసుగు పోయిన అన్నవరం గ్రామంలోని కొందరు యువకులు ఆర్మీ శ్రీను, పెచ్చెట్టి నాయుడు, గూటాల పైడ్రాజు, పుల్లేటి శంకర్, అర్జున, బుజ్జి ,నేమాల నాయుడు, ఎర్రంశెట్టి చిన్న, పుల్లేటి గంగాధర్ తమ సొంత నిధులతో ఈ వంతెన పూర్తి చేయాలని సంకల్పించారు. వీరి సంకల్పం చూసిన 40 మంది మహిళా రైతు కూలీలు వాలంటీర్లుగా వారికి చేదోడు వాదోడుగా పనిలో సహాయం చేయడానికి ముందుకు వచ్చారు దీంతో ఆ యువకులు మరింత ఉత్సాహంతో కాంక్రీట్తో దృఢమైన బ్రిడ్జిని ఏర్పాటు చేశారు. సాధారణంగా సినిమా హీరోల కోసం రాజకీయ నాయకుల కోసం పెద్దఎత్తున ఫ్లెక్సీలు కట్టి విచ్చలవిడి ఖర్చులు పెట్టి వారి ఉనికి చాటుకోవడానికి ప్రయత్నించే ఈ కాలంలో ఎటువంటి ఆర్భాటం లేకుండా ప్రచారం లేకుండా తమ సొంత నిధులతో బ్రిడ్జిని నిర్మించి రాజకీయ నాయకులకు రాజకీయ పార్టీలకు ప్రభుత్వ అధికారులకు సిగ్గు వచ్చే విధంగా ఈ యువకులు చేసిన పనికి అందరూ ప్రశంసలు కురిపిస్తున్నారు. ఏది ఏమైనా రైతుల కోసం వెన్నుదన్నుగా నిలబడిన ఈ యువకులను రైతాంగం అభినందిస్తుంది.

## పాల సొసైటీ అధ్యక్షున్నీ అభినందించిన డిప్యూటీ సీఎం

మాడుగుల, జూలై 9, ప్రభాతవార్త



జై.కోటపాడు మండలంలోని ఏ.భీమవరం గ్రామ పాల సొసైటీకి జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా తాడి రమణ ఆదివారం ఎన్నికయ్యారు. దీంతో వారు దేవరాపల్లి మండలం తారువ గ్రామంలోని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడుని మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. నూతనంగా ఎన్నికైన దాడి రమణను మంత్రి అభినందించి, సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తట్ర నాగేశ్వర రావు, డైరెక్టర్లు తాడి నాగేశ్వరరావు, తట్రా మోహన్, మహేశ్, శంకర్రావు, చంద్రావు, వల్లం శెట్టి రామారావు, తాడి శ్రీనివాసరావు, నాగులపల్లి సూర్యనారాయణ, తాడి సోమునాయుడు పాల్గొన్నారు.

## ఘనంగా మోదమ్మ ఘటాల పండుగ

మాడుగుల, జూలై 9, ప్రభాతవార్త

మాడుగుల మండలం ఘటీరోడ్ జంక్షన్లో ఆదివారం నిర్వహించిన శ్రీ మొదకొండమ్మ వారి 108 ఘటాలతో పండగ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం శ్రీ మొదమాంబ వార్తక సంఘము ,ఆటో యూనియన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఉత్సవంనకు ఉపముఖ్య మంత్రి బూడి ముత్యాల నాయుడు ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. అలాగే ఎస్సై నాగరాజు శ్రీ మోదకొండమ్మకి బంగారు ఆభరణం సమర్పించారు. వారిని కమిటీ వారు సత్కరించారు. స్థానిక ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం



హుకుంపేట, జూలై 9, ప్రభాతవార్త

మండల కేంద్రంలో అఖిల భారత విద్యార్థి పరిషత్ ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఓం శాంతి బాలికల కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టామని ఏబీవీపీ పూర్వపు జాతీయ కార్యవర్గ సభ్యులు మినుములు గోపాలపాత్రుడు తెలిపారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో హుకుంపేట సబ్ ఇన్స్పెక్టర్ బి.సతీష్ పాల్గొని మొక్కలు నాటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు చెడు మార్గంలో నడవకుండా తల్లితండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం గోపాలపాత్రుడు మాట్లాడుతూ భారతదేశం స్వాతంత్రం సాధించిన మొదటి రోజుల్లోనే ఈ జాతి పునర్నిర్మాణంలో విద్యార్థులు కీలకపాత్ర పోషించారన్నారు. జాతీయవాదం వైపు నడవాలని ఉద్దేశంతో ఈ అఖిలభారత జాతీయ విద్యార్థి పరిషత్తు అని పేర్కొన్నారు. విద్యార్థి సమస్యలే కాకుండా ప్రతి పల్లెలో సమాజసేవ కూడా తమవంతు పాత్ర పోషిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ మేటర్ కొండమ్మ, ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అల్లంగి మహేష్, బాబు, పి.ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

### నరేంద్రమోదీ ప్రభుత్వం 9ఏళ్ళ పూర్తి సందర్భంగా

## గృహ సంపర్క కార్యక్రమం


### సీనియర్ నాయకులకు సత్కరించిన బీజేపీ నాయకులు

పాడేరు, జూలై9, ప్రభాతవార్త



దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 9సం.ల పరిపాలన పూర్తిఅయినా సందర్భంగా ఆదివారం అరకు నియోజకవర్గంలోనీ పెదబయలు మండలాల్లో గతం నుంచి బీజేపీ పార్టీనీ మన్యంలో విస్తరించేందుకు కృషి చేసిన మాజీ ఎంపీటీసి, మాజీ సర్పంచ్లు, క్రియా శీలక కార్యకర్తలను బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుసా ఉమా మహేశ్వరరావు కలిసి వారి యోగ క్షేమ సమాచారాలను కనుక్కోవడం జరిగింది. అనంతరం ఇన్నాళ్లు బీజేపీ పార్టీనీ నమ్మి పార్టీ కోసం పని చేస్తునందుకు గాను బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర శాఖ తరుపున ముంచంగి పుట్టు మండలం కొత్త సుజన కోట గ్రామానికి చెందిన గంజాయి నిలయ్య, పేద గూడా పంచాయతీ, బాకు బేడా గ్రామానికి చెందిన మికే గణపతి, అడుగుల పుట్టు పంచాయతీలకై పుట్టు గ్రామానికి చెందిన పాంగి చిట్టన్నా చిరు సత్కారం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సి మోర్చా కొనసీమ జోనల్ ఇంచార్జ్, అల్లూరి సీతారామరాజు జిల్లా ఇంచార్జి పెనుమాక రవికుమార్, బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాకర చిన్నయ్య, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు, బీజేవైఎం పాడేరు మండల అధ్యక్షులు పాంగి సూర్య కుమార్, ముంచంగి పుట్టు బీజేపీ మండల అధ్యక్షులు వంతల లక్ష్మణ్ రావు, బీజేపీ జిల్లా కార్యదర్శి రెయ్యాలా మత్యరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు నారాయణ, మండల ప్రధాన కార్యదర్శి కొర్ర నాగేశ్వర రావు, ముంచంగి పుట్టు మండల గిరిజన మోర్చా మండల అధ్యక్షులు కర్రీ బాబు, ముంచంగి పుట్టు మండల కన్వీనర్ సీతారామ్ తదితరులు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం



పాడేరు, జూలై9, ప్రభాతవార్త

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆవిర్భావ దినోత్సవంని పాడేరు డిగ్రీ కళాశాల హాస్టల్ వద్ద ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ గిరిజన విద్యార్థుల విభాగం రాష్ట్ర కన్వీనర్ అంగనైని ఆనంద్ అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఏబీవీపీ పూర్వ కార్యకర్త మినుముల గోపాల పాత్రుడు పాల్గొని ముందుగా హాస్టల్ ఆవరణలో ఏబీవీపీ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా గోపాల పాత్రుడు మాట్లాడుతూ ఏబీవీపీ 1949 జూలై 9న ఢిల్లీ యూనివర్సిటీలో పురుడుపోసుకొని, దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఏబీవీపీ పనిచేస్తుందని ఏబీవీపీ ఒక యూనివర్సిటీలో పురుడు పోసుకొని దేశంలో 7000 స్థలాలు, 864 యూనివర్సిటీలో ఏబీవీపీ పని చేస్తూ ఉంది. ఏబీవీపీ జ్ఞానం శీలం ఏకత, అనే మూడు పదాలను వేదాలుగా మలుచుకొని జాతీయ పునర్నిర్మానం కోసం జాతీయ పునర్నిర్మాణం లక్ష్యంగా చేసుకొని, స్వామి వివేకానందనీ స్ఫూర్తిగా తీసుకొని స్వామి వివేకానంద మాట ఏబీవీపీ బాటగా మలుచుకొని, ఈ దేశంలో విద్యారంగ సమస్యలపై అనుక్షణం పోరాటం చేస్తూ విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ఏబీవీపీ పాత్ర చాలా పెద్దది అని, ఏబీవీపీ విద్యారంగ సమస్యలతో పాటు ఈ దేశంలో ఏ విపత్కర పరిస్థితి వచ్చినా ముందుండి ఆ సమస్యను పరిష్కరించడంలో ఏబీవీపీ ముందుండి పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ గిరిజన విద్యార్థుల విభాగం రాష్ట్ర కన్వీనర్ అంగనైని ఆనంద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అల్లంగి మహేష్ బాబు, పూజారి ఉపేంద్ర, జిల్లా కన్వీనర్ గెమ్మెలి కళ్యాణ్, నగర కార్యదర్శి గిర్లియ నాగార్జున ఏబీవీపీ పూర్వ కార్యకర్తలు దోకుల సత్యనారాయణ, పాంగి మత్స్యకొండబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు సూర్యారావు, నారాయణ, మహేష్, బాబ్జి ఏబీవీపీ నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విక్రమాదిత్యకు ఘనసన్మానం

నక్కపల్లి, జూలై 9, ప్రభాతవార్త



సన్ స్పిరుచ్యువల్ సొసైటీ వ్యవస్థాపకులు, సూర్యోపాసకులు విక్రమాదిత్యను వేంపాడు గ్రామంలో ఘనంగా సత్కరిం చారు. సత్యసాయి భజన మండలి ప్రతినిధులతో పాటు, డీసీ ఎంఎస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు అయినంపూడి మణిరాజు, అయినంపూడి చిన పేర్రాజు, కె.పార్వతీదేవి దంపతులు ఆయన్ని దుశ్శాలువలతో సత్కరించారు. సూర్యోపాసన ద్వారా ఎంతో మంది భక్తుల్లో చైతన్యం కల్గిస్తున్నందుకు గానూ ఉపమాక దుర్గాభవానీ పీఠం నుంచి గురుభవానీ దవరసింగి రాంబాబు అమ్మవారి శేషవస్త్రం, చిత్రపటంతో సత్కరించారు.

## నాడు రాజశేఖరుడు...నేడు జగన్మోహనుడు గిరిజనుల పక్షమే

### వైఎస్ఆర్ జయంతి వేడుకల్లో పాడేరు శాసన సభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి



పాడేరు, జూలై8, ప్రభాతవార్త

ఆ నాడు డా.వైఎస్ రాజశేఖరరెడ్డి నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గిరిజనుల పక్షమేనని పాడేరు శాసన సభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి అన్నారు. దివంగత నేత డా.వైఎస్.రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు పాడేరులో వైఎస్ ఆర్సీపీ శ్రేణుల మధ్యగా ఘనంగా నిర్వహించారు. అనంతరం అనాథ చిన్నా రులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి అనే పేరు చెప్పగానే అనేక అంశాల గుర్తుకొస్తాయన్నారు. అపర భగీరథుడిగా ఆయన హయాంలో అనేక ప్రాజె క్టులను నిర్మించి మహనీయుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని, రైతు కంట కన్నీళ్లు రాకూడదన్న ఉద్దేశంతో అనేక ప్రాజెక్టులకు రూపకల్పన చేసి పూర్తి చేసినటువంటి వ్యక్తి డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆయన జయంతిని పరిష్కరించుకొని నేడు రైతు దినోత్సవం నిర్వహించుకుంటున్నామని భాగ్యలక్ష్మి అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మేమంతా గ్రామాల సందర్శిస్తున్నప్పుడు రాజశేఖర్ రెడ్డి పేరు ఎక్కువమంది స్ఫురణకు తెచ్చుకోవడం విశేషం అన్నారు. ఈరోజు 108 అన్నా, 104 అన్నా, ఆరోగ్యశ్రీ అన్నా...అభయహస్తం పెన్షన్లు, రెండు రూపాయలకే కిలో బియ్యం అన్నా... రాజశేఖర్ రెడ్డి మాత్రమే గుర్తుకొస్తారన్నారు. ఇందిరమ్మ ఇల్లు పేరిట ఎంతో మంది పేదలకు ఇల్లును నిర్మించినటువంటి మహోన్నతుడు డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. పోడి వ్యవసాయం చేసుకునే మన గిరిజనులందరి కోసం 2006లో అటవీ హక్కుల చట్టాన్ని తీసుకొచ్చినటువంటి మహానుభావుడు రాజశేఖర్ రెడ్డి అన్నారు. రాజశేఖర్రెడ్డి ఆలోచనలు, సిద్ధాంతాలు, ఆశయాలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, ముఖ్యమంత్రివ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముందుకు తీసుకెళ్తున్నారని తెలియజేసినందుకు చాలా గర్వంగా ఉందన్నారు. ఆరోగ్యపరంగా చేసుకుంటే పాడేరులో రూ.500 కోట్లతో మెడికల్ కాలేజ్ ఇవ్వడం అనేది గొప్ప విషయమన్నారు. ఆనాడు పాండెమిక్ సీజన్లో డాక్టర్లందరినీ 247గం.లు అప్రమత్తం చేసి వైద్య సేవలు అందించేందుకు డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డికి కృషి చేస్తే ఆ సమస్యలకు శాశ్వత పరిష్కారం చేసేందుకు గాను నాడు నేడులో ప్రతి హాస్పటల్ను ఆధునికీకరించడం దాంతో పాటు పాడేరులో మెడికల్ కాలేజ్ ఏర్పాటు వంటివి జగన్మోహన్ రెడ్డి చేశారన్నారు. పోడు సాగు చేసుకునే మూడు లక్షల ఎకరాల భూములకు లక్ష 30 వేల మంది రైతులకు ఆరువైఎఫ్ఆర్ పట్టాలి ఇవ్వడం అనేది కూడా గొప్ప విషయం అన్నారు. దేశం లో చాలా రాష్ట్రాలు ఆంధ్ర ప్రదేశ్లో అమలు చేసినటువంటి విధానాలను అక్కడ కూడా అమలు చేయాలని ఆలోచన చేస్తున్నారని తెలిపారు. గిరిజన ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి గిరిజనులందరి తరపున హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నామన్నారు. ఏం చేస్తే ప్రజలకు మేలు జరుగుతుందనే ఆలోచన తప్ప మరొక ధ్యాస జగన్మోహన్ రెడ్డికి లేకపోవడం మనందరి అదృష్ట మన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి దీవెనలు రాష్ట్ర ప్రజలపైన జగన్మోహన్ రెడ్డిపైన ఉండాలని ఆమె అన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని బలపరిచేలా మళ్లీ ఆయనను ముఖ్యమంత్రి చేసుకునేలా కృషి చేయాలని కోరారు. ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు, ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డా.నరసింగరావు, అగ్రికల్చర్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ సరస్వతి, మండల పార్టీ అధ్యక్షులు సీదరి రాంబాబు, వైస్ ఎంపీపీ కనకాలమ్మ, మండల కన్వీనర్ కోటిబాబు, మాజీ ఎంపీపీలు మంగ్గన్న దొర, రమణమూర్తి, జిల్లా పంచాయితీరాజ్ విభాగ అధ్యక్షులు గబ్బాడ చిట్టి బాబు, ఎంపీటీసీలు నరసింహమూర్తి, సన్యాసిరావు, గిడ్డి విజయలక్ష్మి, సల్ల చిట్టమ్మ, సర్పంచులు వి.రాం బాబు, ఎస్ లక్ష్మణ రావు, కే సన్నీ బాబు, జి నీలకంఠం, వి బసవన్న దొర, ఎల్ పార్వతమ్మ. సీనియర్ నాయకులు కన్నా పాత్రుడు, దశమూర్తి,విశ్వ, సత్యనారాయణ, కె.సింహాచలం, జి.లింగమూర్తి, జి.రాజా రావు, కొండాజి, నాగేంద్ర, శివరాత్రి నాగేశ్వరరావు, శ్రీను, ఎం.ప్రసాద్, కె.బొంజుబాబు, స్వామి, బొడరాజు, మహిళా నాయకులు కోడ సుశీల, లకే సత్యవతి, ఊర్వశి రాణి వైఎస్ ఆర్సీపీ నాయకులు, పాల్గొన్నారు.

## పాడేరులో డెంగ్యూ నివారణ మహోత్సవం ర్యాలీ



పాడేరు, జూలై 9, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రంలో డెంగ్యూ నివారణ మహోత్సవం ర్యాలీని ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య సంచాలకులు డా.వి.రామిరెడ్డి ఆది వారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ ఐటీడీ ఏ నుండి పాత బస్టాండు అంబేద్కర్ కూడలి వరకు సాగింది. ర్యాలీలో దోమతెరలు వాడండి దోమ కాటు నుండి కాపాడుకోండి, ప్రతి శుక్రవారం ఫ్రైడే.. డ్రై డే పాటించండి.. పరిసరాల పరిశుభ్రత పాటిద్దాం పాటిద్దాం.. అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ సంచాలకులు డా.వి.రామిరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ఎపిడిమిక్ సీజన్ ప్రారంభమైనందున దోమల వలన సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున, ఈరోజు నుండి జూన్ 31 వరకు ప్రజలకు అవగాహన కల్పించు నిమిత్తం ఈ ర్యాలీలను మండల స్థాయిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్థాయిలో, వైఎస్సార్ హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్స్ స్థాయిలో కార్యక్రమాన్ని ప్రజలకు అవగాహన కల్పిస్తామని ఆయన చెప్పారు. దోమల నివారణకు గాను ఎసిఎం 5% పిచికారి మందును మొదటి విడతగా 15.4.2023 నుండి 31.5.2023 వరకు 1403 గ్రామాల్లో చేపట్టడం జరిగిందని, రెండో విడత పిచికారి కార్యక్ర మాన్ని జులై ఒకటో తారీకు నుండి 31 తారీకు వరకు చేపడుతున్నామని ఆయన చెప్పారు. డెంగ్యూ వ్యాధి నిర్ధారణకు గాను ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, వైఎస్సార్ హెల్త్ క్లినిక్ సెంటర్లు వద్ద డెంగ్యూ వ్యాధి నిర్ధారణ కిట్లను అందుబాటులో ఉంచామని వ్యాధి అనుమానిత ప్రజలందరూ కూడా పరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు. గ్రామాల్లో ఎఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశా వర్కర్లు రోజువారి విధుల నిర్వహణలో భాగంగా నీరు నిల్వ ఉన్న కాలువలను, దోమలు పెరిగే ప్రదేశాలను గుర్తించి ఎఎన్ఎం యాప్ ద్వారా సచివాలయం సెక్రటరీకి పంపించి నివారణ చర్యలు చేపడుతున్నామని, ప్రతి వ్యక్తి దోమతెర కట్టుకునే లాగా ఇంటింటికి తిరిగి చెబుతున్నా మని అందరూ సహాయ సహకారాలు అందించి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.జమీల్ భాషా, జిల్లా మలేరియా అధికారి సాంబమూర్తి, మని జోనల్ అధికారి ప్రసాద్, ఏఎంఓలు, సబ్ యూనిట్ ఆఫీసర్లు, సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశలు, ఎఎన్ఎం ట్రైనింగ్ స్కూల్ విద్యార్థినులు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లాలో నాటు తుపాకీలు స్వాధీనానికి జిల్లా ఎస్పీతుహిన్ సిన్హా ఆదేశాలు

### దేవాపురం నాటు తుపాకీ ఘటనపై గిరిజనుడు మృతిపై ఎస్పీ సీరియస్

### -దర్యాప్తులో ఉన్న కేసు : పాడేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్

పాడేరు, జూలై 9, ప్రభాతవార్త

ఏజెన్సీలో నాటుతుపాకీలు వినియోగం అనాదిగా వస్తోందని, ఇటీవల కోపోద్రిక్తులై కాల్పులు జరపడాన్ని అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ తీవ్రంగా పరిగణించారని, జంతువుల వేట కోసం వినియోగిస్తున్న నాటుతుపాకీలను అతి త్వరగా స్వాధీనం చేసుకోవాలని జిల్లా ఎస్పీ ఆదేశాలు జారీచేసినట్లు పాడేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.సుధాకర్ స్పష్టం చేశారు. ఏడవ తేదీ (శుక్రవారం) అర్ధరాత్రి పాడేరు మండలం దేవాపురం కొత్తూరు గ్రామంలో నాటుతుపాకి కాల్పుల ఘటనలో ఒక యువకుడు మృతి చెందిన నేపథ్యంలో ఈ ఘటనను అల్లూరి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా సీరియస్గా తీసుకొని, గిరిజన ప్రాంతంలో నాటుతుపాకిల స్వాధీనానికి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఆదివారం సిఐ సుధాకర్ పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ పాడేరు మండలం దేవాపురం కొత్తూరు గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం కొండపల్లి కొండలరావు చీపుర్ల తోటను పశువులు తినేస్తున్నాయని కొండపల్లి లక్ష్మితో ఘర్షణ పడటం జరిగిందని, సాయంత్రం కొండపల్లి లక్ష్మి గ్రామస్తులతో కొండలరావుపై ఫిర్యాదు చేసిందని, వేటకు వెళతానని రాత్రి తల్లికి చెప్పి తుపాకీతో వెళ్లిన కొండలరావు వరుసకు అన్న అయిన కొండపల్లి రామకృష్ణ, లక్ష్మిల మధ్య వాగ్వివాదం జరిగిందని, ముగ్గురి మధ్య ఏమి జరిగిందో కొండలరావు నాటుతుపాకికి బలయ్యాడాని తెలిపారు. కొండపల్లి రామకృష్ణ, లక్ష్మిలను అదుపులోకి తీసుకుని విడచిపెట్టామని, పూర్తి వివరాలు విచారణ అనంతరం తెలియజేస్తామని సిఐ తెలిపారు. అదేవిధంగా తాను పాడేరులో విధుల్లో చేరిన తరువాత దేవాపురం పంచాయతీలో ఇది రెండవ ఘటన అని, తుపాకిని స్వాధీనం చేసుకుని ఎస్పీ ఆదేశాల మేరకు సమగ్ర విచారణ జరుపుతున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సైలు లక్ష్మణరావు, రంజిత్ పాల్గొన్నారు.

### చాకచక్యంగా గంజాయి స్మగ్లర్ అరెస్ట్...

### అంతర్ రాష్ట్ర గంజాయి ముద్దాయిని చాకచక్యంగా పట్టుకున్న పాడేరు పోలీసులు...

గత నెల 25వతేదీ ఆదివారం పాడేరు ఘాట్ రోడ్డులో మినుములూరు పోతురాజు గుడి వద్ద ఉన్న మలుపు వద్ద మహీంద్రా ఎక్స్యువి 500 కార్ ఎదురుగా వస్తున్న ఒక లారీని గుద్ది కారు డ్రైవరు కారుని అక్కడ వదిలి పారిపోయాడని వచ్చిన సమాచారం మేరకు ఎస్ఐ జి.లక్ష్మణ్ రావు సిబ్బందితో కలసి సంఘటన స్థలానికి వెళ్ళి చూడగా కారులో 400 కేజీల గంజాయి ఉందని గుర్తించడం జరిగిందని సిఐ సుధాకర్ పేర్కొన్నారు. దీంతో కారును గంజాయిని స్వాధీనం చేసుకొని కేసు దర్యాప్తు చేసామన్నారు. ఈ దర్యాప్తులో భాగంగా పాడేరు పోలీస్ వారిని టీంలుగా విభజించి గత నెల 30న గంజాయి ఇచ్చిన ముద్దాయి అయిన ముంచుంగపుట్ మండలం, కుమడ పంచాయితీ బంద్రగుడ గ్రామానికి చెందిన మఠం సింహాద్రిను అరెస్టు చేసి జుడీసియల్ రిమాండ్కు తరలించామని, ముద్దాయి చెప్పిన ఆధారాలు ప్రకారం కారులో దొరికిన ఆధారాలు ప్రకారముగా గంజాయి తీసుకొని వెళ్తున్నది ఫిరోజ్ అజీజ్ బగవన్ (36) మోరీగాన్ రోడ్డు, లెండి పట్టు, కశబ శ్రీరామ్నగర్, బరమతి, పూణే, మహారాష్ట్రగా గుర్తించి సదరు ముద్దాయికి ఎరవేసి పాడేరు ఏఎస్పి పర్యవేక్షణలో పాడేరు పోలీస్ వారు అరెస్ట్ చేసి జుడీషియల్ రిమాండ్కు తరలించామని సిఐ సుధాకర్ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సైలు లక్ష్మణరావు, రంజిత్ పాల్గొన్నారు.

## పూరి గుడిసెకు మూడు లక్షల ముప్పై రెండువేలు కరంటు బిల్లు

ఎస్.రాయవరం, జూలై 9, ప్రభాతవార్త

రెక్కాడితేనే గాని డొక్కాడని కుటుంబం. వర్షం కురిస్తే కారిపోతుండడంతో మీదన టార్పాలిన్ కప్పిన గుడిసే. అటువంటి పూరిగుడిసెకు 3,31,951.17 అక్షరములా మూడులక్షల ముప్పై ఒక్కవేల తొమ్మిది వందల యాభై ఒక్కరూపాయి పదిహేడు పైసలు బిల్లు ఇవ్వడంతో ఇంటి యజమాని హతాశుడయ్యాడు. వివరాల్లోకి వెళ్తే తిమ్మాపురం శివారు గోకులపాడు గ్రామనివాసి గుడాల రాజుబాబు ఆటోడ్రయివర్ ఉన్నది పూరిగుడిసె. దానిలో రెండు లైట్లు ఫ్యాన్ టివి తప్ప ఇతర గృహోపకరణాలు ఉపయోగించే అవకాశం లేని నిరుపేద కుటుంబం. జూలై నెలలో రీడరు వచ్చి బిల్లు తీసి మూడు లక్షల సుమారు బిల్లు ఇవ్వడంతో లబోదిబో మంటున్నాడు. జూన్ నెలలో రీడింగు 3767 కాగా బిల్లులో 38047 గా నమోదయింది. దీంతో 34280 యూనిట్లకు బిల్లు అవడంతో లక్షల్లో బిల్లు వచ్చింది. ఈ విషయమై విద్యుత్ శాఖ అధికారులను సంప్రదించగా సిబ్బందిని పంపి పొరపాటు జరిగితే సరిదిద్దుతామని తెలిపారు.

## నక్కపల్లిలో నకిలీ నోట్లు కలకలం

నక్కపల్లి, జూలై 9, ప్రభాతవార్త

పెట్రోల్ బంకులు కేంద్రంగా కొందరు వ్యక్తులు దొంగనోట్లను చలామణి చేస్తున్నారు. ఎవరికీ అనుమానం రాని విధంగా పెట్రోల్ బంకుల్లో పెట్రోల్, డీజిల్ కోసం వచ్చి రూ.500 దొంగనోట్లు మార్చుతున్నారు. ఒరిజనల్ నోట్లు, దొంగనోట్లకు తేడాను బంకుల్లో పనిచేసే సిబ్బంది గుర్తించలేక పోతున్నారు. రెండు నోట్లు ఒకేలా వున్నాయని వారు చెబుతున్నారు. విధులు ముగించుకుని క్యాష్ కౌంటర్ వద్ద నగదు అప్పగించినప్పుడు ఈ దొంగనోట్లు బయట పడుతున్నాయి. దీంతో తెలియక వాటిని పుచ్చుకున్న బంకు సిబ్బంది లబోదిబో మంటున్నారు. ఆదివారం నక్కపల్లి పోలీస్ వెల్ఫేర్ పెట్రోల్ బంకులో పనిచేస్తున్న సిబ్బందికి ఇలా ఆరు రూ.500 నోట్లు వచ్చాయి. దీంతో ఈ నష్టాన్ని తాము భరించాలని వారు ఆవేదన చెందుతున్నారు. ఇలా కొన్ని రోజుల నుంచి గుట్టుచప్పుడు గాకుండా నకిలీ కరెన్సీ నోట్లను కొందరు మార్చుతున్నారని తెలిసింది. స్థానికులు, పెట్రోల్‌బంకు సిబ్బంది రూ.500 నోట్లు అంటే హడలిపోతున్నారు.

## వేంపాడులో 108 గళాలతో ఆదిత్య హృదయం పారాయణం

### -ఘనంగా సౌర హెూమం





నక్కపల్లి, జూలై 9 ప్రభాతవార్త

మండలంలోని వేంపాడు గ్రామం సత్యసాయి కల్యాణ మండపంలో ఆదివారం ఆదిత్య హృదయం పారాయణం ఎంతో ఘనంగా జరిగింది. సన్ స్పిరుచ్యువల్ సొసైటీ వ్యవస్థాపకులు విక్రమాదిత్య నేతృత్వంలో సుమారు 108 గళాలతో ఆదిత్య హృదయం, మణి పద్మేహం, తదుపరి హనుమాన్ చాలీసా పారాయణం జరిగింది. ముందుగా ప్రత్యక్ష దైవం సూర్యనారాయణమూర్తికి వేదపండితులు యాజ్ఞవల్క్య శర్మ, జగన్మోహన్ శర్మ ప్రత్యేక పూజలు, సూర్య నమస్కారాలు చేశారు. అనంతరం సౌర హెూమం, పూర్ణాహుతి నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యోపాసకులు విక్రమాదిత్య మాట్లాడుతూ కంటికి కనిపించే ప్రత్యక్ష భగవానుడు ఆదిత్యుడిని ఆరాధించడం వల్ల మంచి ఆరోగ్యం, జ్ఞానం పెరుగుతుందని, సమాజంలో శాంతి, సౌభాగ్యాలు ఏర్పడతాయని చెప్పారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు అయినంపూడి మణిరాజు, చిన పేర్రాజు, కళ్లేపల్లి చిన అప్పలరాజు, నారాయణరాజు, సురేశ్ రాజు, సత్యసాయి భజన మండలి సభ్యులు, యోగా టీచర్లు కె.పార్వతీ దేవి, గురుభవానీ దవరసింగి రాంబాబు తదితరులు విక్రమాదిత్యను ఘనంగా సత్కరించారు.

## కానిస్టేబుళ్ళకు రివార్డు



ఎస్.రాయవరం, జూలై 8, ప్రభాతవార్త

దీర్ఘకాలంగా పోలీసుల నుండి తప్పించుకు తిరుగుతున్న నిందితుడి పట్టుకోవడంలో ప్రతిభ చూపిన ఇద్దరు కానిస్టేబుళ్ళకు ఏఎస్పీ ఆదిరాజ్ ఎస్.రానా రివార్డు అందించారు. శనివారం సాయంత్రం నక్కపల్లి సర్కిల్ కార్యాలయంలో జరిగిన ప్రెస్ మీట్ అనంతరం ఎస్ రాయవరం కానిస్టేబుల్ ఆర్ శివప్రసాద్ నక్కపల్లి కానిస్టేబుల్ ఎం.మహేష్‌లకు నగదు రివార్డులను అందచేశారు. గంజాయి కేసులో తప్పించుకు తిరుగుతున్న కోన అప్పలరాజు అను ముద్దాయిని చాకచక్యంగా పట్టుకున్నందుకు ఈ రివార్డులను అందచేసినట్లు ఏఎస్పీ తెలిపారు.

## ప్రమాదం అంచున ప్రయాణం

ఎస్.రాయవరం, జూలై 8, ప్రభాతవార్త

తమ కుటుంబాలను పోషించుకునేందుకు జీవనోపాధికై ప్రమాదం అంచున పయనిస్తున్నారు కొందరు. శనివారం ఉదయం ఎస్.రాయవరం మండలం గుడివాడ శివారు రేవుపోలవరం వద్ద నున్న సాయి మెరైన్‌లో పనిచేయుట కు మహిళలు ఆటోలో ప్రమాదకర పరిస్థితులలో ప్రయా ణిస్తున్నారు. ఆటోలో సాధారణంగా ఐదుగురు లేదా ఆరుగురు ప్రయాణించే వీలుంటుంది. కాని ఈ మహిళలు ప్రయాణిస్తున్న ఆటోలో సుమారు 20 మంది ప్రయాణిస్తుండడం గమనార్హం. కుటుంబ పోషణకై వీరు తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టడం శోచనీయం. ఇప్పటికైనా సదరు సాయిమెరైన్ యాజమాన్యం కార్మికులకు తగు రవాణా సదుపాయం ఏర్పాటు చేసి మహిళల భద్రతకు చర్యలు తీసుకోవాలని ఈ అంశంపై సంబంధిత అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

## గ్రామంలో ఐక్యత వాతావరణం నెలకొల్పండి : ఏఎస్పీ ఆదిరాజ్ ఎస్ రానా

నక్కపల్లి, జూలై 9, ప్రభాతవార్త



గ్రామంలో అందరూ కలిసిమెలిసి ఉంటే ప్రతి ఒక్కరిలో సంతోషం సమాధానం చోటు చేసుకుం టారని విభేదాలకు పోతే నష్టాలు ఎదురవుతాయి అని నర్సీపట్నం ఏఎస్పీ ఆదిరాజ్ ఎస్.రానా కోరారు. శనివారం సాయంత్రం మండలంలోని ఉద్దండపురం గ్రామంలో ఆ గ్రామస్తులతోని, యువకులతోని పలు విషయాలపై ముఖాముఖిగా మాట్లాడారు. ప్రధా నంగా పంతాలకు పట్టింపులకు పోయి ఒకరిపై ఒకరు తగాదాలు పడి జీవితాలను నాశనం చేసుకుంటు న్నారని, దీనివల్ల నష్టం ఎదురవుతాదే తప్ప ఉపయోగం ఉండదని అన్నారు. గ్రామంలో అందరూ కలిసిమెలిసి ఉండి గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ప్రధానంగా యువత చెడు వ్యసనాలకు బానిస కావడం వలన నేరప్రవృత్తి పెరుగుతుందన్నారు. దీనివలన పోలీసు కేసుల్లో ఇరుక్కోవడమే కాక కుటుంబ పరువు ప్రతిష్టలు దిగజార్చిన వారవుతారన్నారు. పిల్లలను బాగా చదివించాలని, చదువు కోవడం వల్ల ఎన్నో ఉపయోగాలు ఉంటాయని అన్నారు జూదం, కోడి పందాలు, గంజాయి, హెరాయిన్ వంటి మత్తు పదార్థాల విషయమై సమాచారం ఉంటే నేరుగా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఎస్సీ ఎస్టీ డి.ఎస్.పి శ్రీనివాసరావు నక్కపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నారాయణ రావు, ఎస్సై శిరీష,సిబ్బంది పాల్గొన్నారు.

## వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలి : జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్

భీమునిపట్నం, జూలై 9, ప్రభాతవార్త



విశాఖ జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎల్.మహేంద్రనాథ్ ఆధ్వర్యంలో భీమిలి సబ్ డివిజన్ స్థాయి ఏఈఈ, ఏఈలు, అండ్ ఎం స్టాఫ్‌తో చిట్టివలస టౌన్ సెక్షన్ ఆఫీస్ కార్యాలయంలో రివ్యూ మీటింగ్ జరిగింది. స్థానిక ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ జోన్ 3 కూడా హాజరయినారు. ఈ మీటింగ్ నందు ఈ క్రింది విషయాలు కూలంకుషంగా సమీక్షించడం జరిగింది. గడపగడపకి మన ప్రభుత్వం వర్క్స్, దామేజ్ రెక్టిఫికేషన్ వర్క్స్ వారం రోజులలో పూర్తిచేయమని ఆదేశించారు. డి లిస్ట్ ఆపరేషన్ తొందరగా పూర్తిచేయమని, జీరో డి లిస్ట్ వచ్చేవిధంగా వినియోగదారులకు అవగాహన కల్పించి విజయవంతం చేయమని చెప్పినారు. ఓ అండ్ ఎం స్టాఫ్ ఫీల్డ్ వర్క్స్ యందు సేఫ్టీని పాటించమని ఆదేశించడం జరిగింది. పబ్లిక్‌కు విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా అవగాహన కల్పించమని చెప్పటం జరిగింది. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని చెప్పారు. ఉద్యోగులు పనిచేసే ప్రాంతంలోనే నివాసం ఉండాలన్నారు.

## పోలవరం నిర్వాసితులకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడం జరుగుతుంది : ఎమ్మెల్సీ అనంతబాబు

### నాలుగు మండలాల నుండి వేలాదిమంది బహిరంగ సభకు హాజరు -గట్టి బందోబస్తు నడుమ భారీ బహిరంగ సభ

కూనవరం, జూలై 9, ప్రభాతవార్త



పోలవరం ముంపు బాధితులకు గతంలో ముఖ్యమంత్రి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడం జరుగుతుందని, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ రూ.6 లక్షల 86 వేలకు బదులు 10 లక్షలు ఇవ్వడం జరుగుతుందని ఈ మేరకు జీవో ఇవ్వడం జరిగిందని, అలాగే గతంలో ఎకరానికి లక్ష 15 వేల రూపాయలు పరిహారం పొందిన భూములకు అదనంగా మరో 3లక్షల 85 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్ పేర్కొన్నారు. కూనవరంలో ఆదివారం రోజున జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అదనంగా ఇచ్చే మొత్తం నాలుగు మండలాలకు రూ.73 కోట్లు అవుతుం దన్నారు. గతంలో ఎకరానికి 1,85,000 వేల రూపాయలు తీసుకున్నవారికి 5 లక్షలు ఇవ్వడం ద్వారా నాలుగు మండలాల్లో 18 వేల ఎకరాలకు 535 కోట్లు ఇవ్వాల్సి వస్తుందని వీరందరికి కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు చేరవేస్తుందని, తన మన అనే భేదం లేకుండా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. తాను ప్రతి సమస్యను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. వరదల్లో చాలా కష్టాలు అనుభవించారని, చాలామందికి వరద నష్టం అందించడం జరిగిందని తెలిపారు. గతేడాది వరద నష్టం కింద 11 కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు వివరించారు. కొంతమంది వరద బాధితులకు వరద నష్టం పడలేదని, వారికి కూడా వరద నష్టపరిహారం అందే విధంగా కృషి చేస్తానని అన్నారు. తనపై దుష్ప్రచారం చేసిన వారికి బుద్ధి చెప్పేలా వేలాది మంది వచ్చిన ఈ బహిరంగ సభ సమాధానం చెబుతుందన్నారు. ప్రతిపక్ష పార్టీలు తెలుగు దేశం, జనసేన నాయకుల తీరును విమర్శించారు. ఎమ్మెల్యేలు ధనలక్ష్మి, జక్కంపూడి రాజా, వైఎస్ఆర్సిపి నాయకులు సిహెచ్ మురళి, ఆవుల మరియాదాస్, ఆలూరి కోటయ్య, ఎంపీపీ పాయం రంగమ్మ, జడ్పీటిసి గుజ్జా విజయ, దీకొండ గంగార్ద, అరవ వెంకట రామారావు, నాలుగు మండలాల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## శిధిలావస్థలో ఉన్న సుజల స్రవంతి భవనాన్ని తొలగించండి

### జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజా వీరసూర్యచంద్ర



నర్సీపట్నం, జూలై 9, ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలోని వెంకునాయుడు పేటలో గల ఎలిమెంటరీ స్కూల్ పక్కనే ఉన్న సుజల స్రవంతి భవనం శిధిలావస్థకు చేరి కూలిపోయేందుకు సిద్ధంగా ఉందని, ఎటువంటి ప్రమాదం జరగకముందే అధికారులు మేల్కోవాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర డిమాండ్ చేశారు. పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు విజ్ఞాపన మేరకు ఆదివారం సూర్యచంద్రతో పాటు జనసేన నాయకులు ఈ శిధిలావస్థలో ఉన్న సుజల స్రవంతి భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ ఎలిమెం టరీ పాఠశాలకు, విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌కు మధ్యలో ఈ సుజల స్రవంతి భవనం ఉందన్నారు. అయితే ఈ భవనం కూలిపోయేందుకు సిద్ధంగా ఉందని ఇక్కడి ప్రజలు భయాందోళనకు గురవు తున్నారు. పక్కనే పాఠశాల ఉండటం వల్ల ఏమైనా ప్రమాదం జరిగితే ఎవరూ బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. ఘోర ప్రమాదం జరగకపోతే అధికారులు స్పందించి భవనాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. అధికారుల నిర్లక్ష్యం ఏమైనా ప్రమాదం జరిగితే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ నాయకులు చిరంజీవి శ్రీమ, లంక వీరపాత్రుడు, గొలుగొండ మండల నాయకులు కోన నారాయణరావు, గొలుగొండ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బోయిన చిరంజీవి, నాతవరం మండల యూత్ అధ్యక్షులు బైన మురళీ, 12వ వార్డు ఇన్‌చార్జ్ బోడెపు తాగబాబు, వేముల పూడి నాయకులు బంగారు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## 21 కేజీల గంజాయి పట్టివేత

నర్సీపట్నం, జూలై 9, ప్రభాతవార్త



ఏజెన్సీ ప్రాంతంలో కొనుగోలు చేసి ఇతర ప్రాంతాలకు అక్రమ రవాణా చేస్తున్న 21 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని ఆరుగురు గంజాయి స్మగ్లర్లను అరెస్టు చేసినట్లు నర్సీపట్నం స్పెషల్ ఎన్‌ఫోర్స్ మెంట్ బ్యూరో పోలీసులు తెలిపారు. ముందస్తు సమాచారం మేరకు నర్సీపట్నం సబ్ స్టేషన్ కి సమీపంలో గల శ్రీఆంజనేయస్వామి గుడి వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా. ద్విచక్ర వాహనంపై 21 కేజీల గంజాయిని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశామన్నారు. వారికి సరఫరా చేసినా వ్యక్తులను, వీరి వద్ద కొనుగోలు చేసిన వ్యక్తులను మొత్తం ఆరుగురిని అరెస్టు చేశామన్నారు. గోలుగుంట మండలం రత్నం పేట ప్రాంతానికి చెందిన శనివాడ శ్రీను, పూడి జనార్ధన్ అనే వ్యక్తులు గంజాయి సరఫరా చేశారని, రత్నంపేటకు చెందిన పెద్దాడ జోగేంద్రరావు అనే వ్యక్తి రవాణా చేస్తుండగా పట్టుబడ్డారన్నారు. కాకినాడ జిల్లా ఇంద్రపాలెం ప్రాంతానికి చెందిన మాధవరపు సురేష్ బాబు, రాజఒమ్మంగికి చెందిన వేణుబాబులు గంజాయి కొనుగోలు చేశారన్నారు. ఈ ఆరుగురిని అరెస్టు చేసి వారి వద్ద మూడు ద్విచక్ర వాహనాలు, ఆరు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా నర్సీపట్నం స్పెషల్ ఎన్ ఫోర్స్ మెంట్ బ్యూరో టీంను స్పెషల్ ఎన్ ఫోర్స్ మెంట్ బ్యూరో జాయింట్ డైరెక్టర్ బి. విజయభాస్కర్, జిల్లా ఎస్పీ కెవి మురళీ కృష్ణ అభినందించారు.

## జనరంజక పాలన సీఎం జగన్‌తోనే సాధ్యం : నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్



నర్సీపట్నం, జూలై 9, ప్రభాతవార్త

జనరంజకపాలన సీఎం జగన్‌తోనే సాధ్యమని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. ఆదివారం నర్సీపట్నం మండలం అప్పన్నపాలెం, బంగారం పేట గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఘన స్వాగతం లభించింది. గ్రామ మహిళలు చిడతలు, కోలాటం తో పాటు పూలు జల్లి ఎమ్మెల్యేను గ్రామంలోకి ఆహ్వానించారు. గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబాలకు ఏ పథకం ద్వారా ఎంత లబ్ధి చేకూరిందో వివరిస్తూ బుక్లెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు మెచ్చుకుంటున్నారన్నారు. వైసిపి నాలుగేళ్ల పాలనలో ఎన్నికల మేనిఫెస్టోలోని 99శాతం హామీలను అమలు చేసిందన్నారు.. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి రాజకీయాలకు అతీతంగా, అవినీతి రహితంగా నేరుగా లబ్ధిదారుల అకౌంట్లోకి నగదు బదిలీ చేయడం జరుగుతుందన్నారు. సంక్షేమ పథకాలు పొందు తున్న లబ్ధిదారులంతా సీఎం జగన్‌ను ఆశీర్వదించాలన్నారు. జగనన్న సురక్ష ద్వారా ప్రజలకు సత్వర సేవలు అందుతున్నాయని, ఈ కార్యక్రమాన్ని పారదర్శకంగా చేయాలని అధికారులకు సూచించారు. ఎంపిపి సుర్ల రాజేశ్వరి, ఈ మండల పార్టీ అధ్యక్షులు సుర్ల సత్యనారాయణ, వేములపూడి ఎంపిటిసి బోళెం వెంకటేష్, నాయకులు సుర్ల శేఖర్, వివిధ శాఖల అధికారులు, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబులెన్స్ డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం





నర్సీపట్నం, జూలై 9, ప్రభాతవార్త

నర్సీపట్నం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. అంబులెన్స్ డ్రైవర్లకు కారు ప్రమాదాలు, ఉక్కిరిబిక్కిరి అవ్వడం, మునిగిపోవడం లేదా గుండెపోటు బాధితులకు ప్రథమ చికిత్స అందించడంలో ఎలా సహాయపడాలో ప్రాథమిక లైఫ్ సపోర్ట్ స్కిల్స్‌తో కూడిన అంబులెన్స్ డ్రైవర్లు బాధితుడిని సంఘటనా స్థలంలో స్థిరీకరించడానికి, గాయాలు తీవ్రతరం కాకుండా చూసేందుకు ఎలా సహాయపడాలో ఈ శిక్షణ ప్రాముఖ్యత గురించి పైరెట్లకు జోనల్ ఫ్లేట్ మేనేజర్ రవికిరణ్ అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ నిబంధనలకు అనుగుణంగా నిర్ణయించిన వేగంతోనే అంబులెన్స్ వాహనాలను నడపడంతో పాటు ఎప్పటికప్పుడు వాహనాలను శుభ్రపరుస్తుండల న్నారు. వాహనాలు ఏదైనా మరమ్మతుకు గురైతే ముందుగానే డ్రైవర్లు గుర్తించి వెంటనే రిపేర్ చేసే విధంగా చూసుకోవాలని చెప్పారు. వాహనాలు బ్రేక్ డౌన్ కాకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నార్. దేశంలో ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతోందని అంబులెన్స్ డ్రైవర్లకు ప్రాథమిక లైఫ్ సపోర్ట్ శిక్షణ తప్పనిసరి అయిందని ఎందుకంటే వారి శీఘ్ర ప్రతిస్పందన ప్రాణాలను కాపాడుతుందని తెలిపారు. ఈ శిక్షణలో రోడ్డు ప్రమాదాలు లేదా గుండె, మెదడు, కాలేయ అత్యవసర సమయాల్లో గోల్డెన్ అవర్ ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడం, బాధితులను సురక్షితంగా తరలించడంలో అంబులెన్స్ డ్రైవర్లకు సహాయం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. వైద్యపరమైన అత్యవసర సమయాల్లో తక్షణ ప్రతిస్పందన గురించి అవగాహన లేకపోవడం మరణానికి ప్రధాన కారణం అటువంటి పరిస్థితుల్లో, ప్రాణాంతకమైన కారు ప్రమాదం లేదా అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు ఏమి చేయాలో, ఏమి చేయకూడదో తెలియని పరిస్థితిలో ప్రజలు ఉంటారని అంబులెన్స్ డ్రైవర్లు సరైన ప్రాథమిక శిక్షణ పొందితే చాలా మంది జీవితాలను రక్షించవచ్చు అని ప్రసంగించారు.

## పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ దాడి

### 17 మంది జూదరులు అరెస్ట్ -రూ.1,61,060లు, 18 మొబైల్స్, ప్లేయింగ్ కార్డ్లు స్వాధీనం..

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

విశాఖ నగరంలో అసాంఘిక శక్తులపై టాస్క్ ఫోర్స్ పోలీసులు కొరడా ఝుళిపిస్తున్నారు. పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ ఆదేశాల ఆదివారం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రీన్ పార్క్ హెూటల్ దగ్గర ఉన్న శ్రీనివాస అపార్ట్ మెంట్, ఎస్ఎఫ్-2,3వ ఫ్లోర్‌లోని ఓ రూమ్ భారీ ఎత్తున జూదం ఆడుతున్నారనే సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ ఏసీపీ త్రినాధరావు ఆధ్వర్యంలో సిబ్బంది ఆ ప్రాంతం పై దాడి చేశారు. ఈ మేరకు పదిహేడు మంది జూదరులను అదుపులోకి తీసుకుని వారి నుండి రూ.1,61,060లు, 18 మొబైల్స్, ప్లేయింగ్ కార్డ్లను స్వాధీనం చేసుకొన్నారు. తదుపరి చర్య నిమిత్తం నిందితులను టూటౌన్ పోలీసులకు అప్పగించారు.

## విశాఖలో మరో దారుణం

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

విశాఖలో మరో దారుణం వెలుగు చూసింది. ఓ బాలిక కామాంధుల చేతుల్లో లైంగిక దాడికి గురైంది. ఐదుగురు కలిసి పదిరోజుల పాటు బాలికను చిత్రహింసలకు గురి చేసినట్టు తెలుస్తోంది. బాధితురాలి తల్లిదండ్రుల ఫిర్యాదుతో పోలీసులు రంగంలోకి దిగి ఒకరిని అరెస్ట్ చేశారు. దిశా పోలీసులు ఈ కేసును లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే 104 ఏరియాలో ఓ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 14 ఏళ్ల మైనర్ బాలికపై అదే పాఠశాలలో ప్యూన్‌గా పనిచేసే సత్యారావు(40) లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు.వేధింపుల సమయంలో మొబైల్ ఫోన్‌లో నగ్న ఫోటోలు తీయడంతో పాటు వీడియోలు రికార్డ్ చేశాడు. ఆ వీడియోల్ని చూపిస్తూ ఆ బాలికని పలుమార్లు వేధించాడు. ఇదిలా ఉండగా తమ కుమార్తెలో వచ్చిన మార్పులు,శరీరంపైనున్న గాయాలు చూసి తల్లిదండ్రులు షాక్‌కి గురైయ్యారు. దీంతో బాలికను అడిగి వివరాలు తెలుసుకున్నారు. బాలిక చెప్పిన సమాచారంతో తల్లిదండ్రులు కుంగిపోయారు. దీంతో మైనర్ బాలిక తల్లిదండ్రులు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. గత పది రోజుల నుంచి తమ కుమార్తెని లైంగికంగా వేధిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. రంగంలోకి దిగిన దిశా పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. నిందితుడు సత్యారావును అరెస్ట్ చేశారు. అయితే బాలికపై గ్యాంగ్ రేప్ జరిగినట్టు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

## ఘనంగా గురుపూజ ఉత్సవం



మాడుగుల, జూలై 9, ప్రభాతవార్త

మాడుగులలో ఆదివారం రాత్రి గురుపూజ ఉత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది మాడుగుల ఆర్ఎస్ఎస్ కార్యాలయంలో రాష్ట్రీయ స్వయం సేవక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ జిల్లా ప్రచారక్ హరి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. స్థానిక ఆధ్యాత్మికవేత్త పూర్వ స్వయం సేవకు కూరళ్ళ ఆంజనేయులు అతిథిగా పాల్గొన్నారు. వ్యాస పూర్ణిమ మొదలుకొని నెలరోజులపాటు ఆర్ఎస్ఎస్ దేశ వ్యాప్తంగా గురుపూజోత్సవాలు తన శాఖల ద్వారా నిర్వహిస్తూ భారతదేశంలో గురువు ప్రాధాన్యత, సమాజానికి గురువు ద్వారా లభిస్తున్న సేవలు, 1200సం.లు పాటు భారతదేశాన్ని చిన్నాభిన్నం చేసిన ఆంగ్ల దుశ్చర్యలను వివరిస్తూ సమాజంలో యువత అనుసరించాల్సిన విధివిధానాల గురించి వివరిస్తారు. అలాగే దేశ సమగ్రత ఐక్యత హిందూ ధర్మ పరిరక్షణ, ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న దుశ్చర్యలను వివరిస్తూ ప్రతిరోజు ఒక గంట సమయం దేశం కోసం వెచ్చించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భగవత్ ధ్వజానికి ప్రణామం చేస్తూ పూజ నిర్వహించి గురువుకి తమ శక్తి అనుసారం సమర్పణ చేసి దేశభక్తి గీతాలను ఆలపించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరు దేశానికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముఖ్య శిక్షకు బి ప్రభాకర్, ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు కే కొండలరావు, అత్తిలి జగన్నాధరావు,ఎస్ సూర్యనారాయణ, సతీష్, ఎస్ కోటేశ్వరరావు, జే మహేష్, వాలంకి శ్రీనివాసరావు, ఎం.వాసు, కొండబాబు, నాయుడు తదితర ప్రతినిధులు పాల్గొన్నారు.

## మీరు అసెంబ్లీలో నొక్కి వక్కాణించి చెప్పిన జూలై 8, 2023 వచ్చింది పోయింది జగన్మోహన్‌రెడ్డి...?

7వ పేజీ తరువాయి

పెన్షన్ దారుడు రూ. దాదాపు 33 వేలు నష్టపోయారు. మళ్ళీ ఎప్పటి లాగే మాట తప్పారూ మడమ తిప్పారు. ప్రజలు మీ కల్లబొల్లి మాటలనీన గమనిస్తూనే ఉన్నారు. మీరు మూల్యం చెల్లించుకునే రోజు దగ్గరలోనే ఉంది జగన్మోహన్‌రెడ్డి అని అన్నారు.

## రైల్వేలో డిఆర్ఎం రాత్రి ఆకస్మిక తనిఖీలు

జ్ఞానాపురం, జూలై 9, ప్రభాతవార్త

రైల్వే డిఆర్ఎం అనూప్ సత్‌పతి శనివారం అర్థరాత్రి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రైలు ఆపరేషన్స్ రాత్రి వేళల్లో ఎలా నిర్వహిస్తున్నారన్న దానిపై డిఆర్ఎం పరిశీలన చేశారు. లెవెల్ క్రాసింగ్ గేట్లు పనితీరు, అక్కడ సిబ్బంది ఎలా పనిచేస్తున్నారన్న వాటిపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించారు. పెందుర్తి, సింహాచలం నార్త్ మార్షల్‌యార్డు, విశాఖపట్టణం స్టేషన్ తదితర ప్రాంతాల్లో ఆయన రాత్రి వేళ ఆకస్మిక తనిఖీలు నిర్వహించడంతో సిబ్బంది అలెర్ట్ అయ్యారు. డిఆర్ఎం స్టేషన్ సూపరంటెండెంట్, గేట్‌మెన్ పనితీరు, భద్రతా విషయాలు తదితర అంశాలను పరిశీలన చేశారు. లోకోపైలెట్స్, గార్డులు నిబంధనలు పాటిస్తున్నారా.. లేదా అనే అంశాలను పరిశీలన చేశారు. కొన్ని ప్రాంతాల్లో పనితీరు ఎలా అభివృద్ధి చేయాలన్న అంశాలపై డిఆర్ఎం ఉన్నతాధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ సేఫ్టీ ఆఫీసర్ మోహానిష్ బ్రహ్మ, అసిస్టెంట్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (ఆపరేషన్స్) ఎస్‌కె బైలర్ సింగ్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. విశాఖపట్టణం రైల్వేస్టేషన్‌లో డిఆర్ఎం తనిఖీలు చేపట్టడంతో సిబ్బంది హుటాహుటిన పరుగులు తీశారు. సిబ్బంది ఎవరి పనుల్లో వారు ఉండటంతో డిఆర్ఎం కూడా ఉద్యోగులు పనితీరుపై సంతృప్తిని వ్యక్తం చేశారు. పెందుర్తి సూపరింటెండెంట్‌తో డిఆర్ఎం పలు అంశాలపై చర్చించారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే అరదండాలే

7వ పేజీ తరువాయి

మూకలపై ఉక్కుపాదం మోపుతున్నారు. ఇప్పటికే నగర పోలీస్ కమిషనర్ డా.త్రివిక్రమవర్మ యాక్టీవ్‌గా ఉన్న రౌడిషీటర్లపై నిఘా పెట్టి వారిలో కొందరిపై కొరడా ఝుళిపించిన సంగతి తెల్సిందే. అంతేకాకుండా రౌడీషీటర్లలో మార్పు తెచ్చేందుకు అలాగే వారి కార్యకలాపాలు తెలుసుకునేందుకు ప్రతీవారం కౌన్సిలింగ్ నిర్వహిస్తూ పద్దతి మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వసు ందని హెచ్చరించారు. ఇందులో భాగంగా సిపి త్రివిక్రమవర్మ, స్పెషల్‌బ్రాంచ్ ఎడిసిపి ఆదేశాల మేరకు ఆదివారం నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉన్న ఈస్ట్, వెస్ట్,నార్త్,సౌత్, ద్వారకా, హార్బర్‌సబ్ డివిజన్ల పరిధిలో అన్ని పోలీస్‌స్టేషన్లలో యాక్టివ్ రౌడీ సీటర్లకుటాస్క్ ఫోర్స్ ఎసిపి త్రినాధరావు కౌన్సిలింగ్ నిర్వహించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించొద్దని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన రౌడీషీటర్లకు వార్నింగ్ ఇచ్చారు. సత్ప్రవర్తన కలిగి ఉండాలని నేరసంబంధిత కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా తమ భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. రోజువారీ పనులు ముగించుకునన తర్వాత నేరుగా ఇంటికి చేరుకోవాలని అనవసరంగా రోడ్లపైన తిరగవద్దన్నారు. ఎవరినైనా ఇబ్బంది పెట్టినట్టు ఫిర్యాదు అందితే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. రౌడీషీటర్ల కదలికలపై పోలీసుల నిఘా ఉందనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. రాత్రిపూట పెట్రో, బ్లూకోట్స్ పోలీసులు రౌడీషీటర్లు నివసించే ప్రాంతాల్లో నిఘా పెట్టారనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. రౌడీషీటర్లు క్షణికావేశంలో చేసిన తప్పును సత్ప్ర వర్తనతో సరిదిద్దుకుని, నేరకార్యకలాపాలు మానేసి సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. కౌన్సిలింగ్‌లకు గైర్హాజరై, నేరాలకు పాల్పడిన వారికోసం ప్రత్యేక బృందాలను పెట్టికఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## అసభ్యకర సందేశాలు, నీలి చిత్రాలతో మహిళను వేధించిన యువకుడు అరెస్టు

7వ పేజీ తరువాయి

అప్రమత్తంగా ఉండాలని, తెలియని వ్యక్తులతో సాంగత్యం పనికిరాదని, తెలియని లింక్స్ క్లిక్ చేయవద్దని సైబర్‌క్రైమ్ ఇన్‌స్పెక్టర్ భవానీప్రసాద్ పేర్కొన్నారు. సైబర్‌క్రైమ్ ఫిర్యాదుల కోసం సైబర్‌క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.సైబర్‌క్రైమ్.జిఒవి.ఇన్, లేదా టోల్‌ఫ్రీ నెంబర్ 1930 లేదా ఇన్సపెక్టర్ ఆఫ్ పోలీస్: 9490617918కి కాల్‌చేసి ఫిర్యాదు చేయాలన్నారు.

## విశాఖ భద్రత మరింత పటిష్టం

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

అసాంఘిక శక్తులపై కొరడా ఝుళిపించి విశాఖ భద్రతను మరింత పటిష్టం చేస్తున్నారు. నగర పోలీస్ కమిషనర్ డా.సియం త్రివిక్రమవర్మ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు, సిబ్బంది జూలై 8న ఇసుక, మద్యం, ఎన్డీపిఎస్, పేకాట వంటి గేమింగ్లు, టౌన్ న్యూసెన్స్ కేసులతో పాటుగా బహిరంగ మద్యపానం వంటి అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేశారు మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గేమింగ్ యాక్ట్‌కేసు నమోదు చేసి, ఐదుగురిని అరెస్టు చేసి రూ.15650లు స్వాధీనం చేసుకున్నారు. ఆరిలోవ పోలీస్‌స్టేషన్ పరిధిలో గేమింగ్ యాక్ట్ కేసు నమోదుచేసి ఆరుగురిని అరెస్టుచేసి రూ.8,920లు స్వాధీనం చేసుకున్నారు. నగరంలో పలు ప్రాంతాలలో 31 మందిపై టౌన్ న్యూసెన్స్ కేసులు నమోదు చేశారు. పోలీసులు, సెట్ అధికారులు గంజాయి డ్రగ్స్ ఇతర మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన తరగతులు నిర్వహించారు. అనుమానిత ప్రదేశాలను, పార్సెల్ గొడౌన్లను, షాపులను తనిఖీ చేసారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజా శాంతికి భంగంకలిగించిన 76 మందిపై కేసులు నమోదు చేశారు. నగరంలో డ్రంక్ అండ్ డ్రైవ్ 64 కేసులు నమోదు చేశారు. ఎంవి నిబంధనలు ఉల్లంఘించినవారిపై కేసులు 3518 నమోదు చేశారు. ఆటో వైలేషన్ కేసులు 314 నమోదు చేశారు. నగర సిపి త్రివిక్రమవర్మ ప్రత్యేక ఆదేశాలతో నగరంలోని మహిళలకు, విద్యార్థినులకు, ప్రజలకు దిశా యాప్ పట్ల అవగాహన కల్పిస్తూ 64 మందితో దిశ యాప్ డౌన్లోడ్ చేయించారు. నగర పోలీసులు వాహన తనిఖీలు, ఎన్ఫోర్స్‌మెంట్ కేసులు నమోదు చేయడం, విజిబుల్ పోలీసింగ్ నిర్వహించడం, దిశా పెట్రోలింగ్, బీచ్ సాండ్ బందోబస్తు నిర్వహిస్తు ట్రాఫిక్ భద్రత నియమాల పట్ల అవగాహన కల్పిస్తున్నారు. మహిళా పోలీసులు తమ పరిధిలోని సైబర్ క్రైమ్స్‌లోన్ యాప్స్, ఓటిపి ఫ్రాడ్ మరియు తక్కువ వడ్డీకి సులభతరమైన లోన్లు ఇస్తామని చెప్పి జరిగే మోసాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. నగరంలో పెదగంట్యాడ, గంగవరం పోర్టు నిర్వాసిత కార్మికులు వారి సమస్యల కోసం పోర్టు యాజమాన్యంకు వ్యతిరేకంగా చేపడుతున్న ఆందోళనలు సామరస్య వాతావరణంలో జరిగే విధంగా పటిష్ట బందోబస్తు చర్యలు ఏర్పాటు చేయడం జరిగింది.సిపి ఆదేశాతో నిర్విరామంగాపనిచేసే రెండు చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి పూర్తిస్థాయి సిబ్బందితో మూడు షిఫ్టులుగా నిర్వహించడం జరుగుతుందన్నారు. నగరంలోని తగరపువలస, అగనంపూడి సమీపంలో ఏర్పాటు చేసిన ఈ చెక్‌పోస్టులు నిరంతరం వాహన తనిఖీలు చేస్తూ ఎటువంటి అక్రమ రవాణా జరగకుండా నగర భద్రతను మరింత పటిష్టం చేయడం జరిగింది.

## భద్రతా కారణాలతో పలు రైళ్లు రద్దు

### రైల్వే సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎకె త్రిపాఠి

జ్ఞానాపురం, జూలై 9, ప్రభాతవార్త

విజయవాడ డివిజన్‌లో భద్రతా పరమైన పనులు జరుగుతున్న నేపద్యంలో పలు రైళ్లను రద్దు చేశారు. ఈ కింది రైళ్ళు రద్దయినట్టు వాల్తేరు రైల్వే అదికారులు తెలిపారు. మరికొన్ని రైళ్ళు రూట్ డైవర్సన్ చేసినట్టు అధికారులు పేర్కొన్నారు. రైల్వే ప్రయాణికులు వారి ప్రయాణ వివరాలు తెలుసుకుని వాటి ఆదారంగా ప్రయాణాలు సాగించాలని రైల్వే సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎకె త్రిపాఠి కోరుతున్నారు.

రైలు నెంబర్ (17239) గుంటూరు-విశాఖ సింహాద్రి ఎక్స్‌ప్రెస్ రైలు గుంటూరులో ఈ నెల 10వ తేదీ నుంచి 16వ తేదీ వరకు రద్దయింది. రైలు నెంబర్ (17240) విశాఖ-గుంటూరు ఎక్స్‌ప్రెస్ రైలు విశాఖలో ఈ నెల 11వ తేదీ నుంచి 17వ తేదీ వరకు రద్దయింది. రైలు నెంబర్ (17267) కాకినాడ-విశాఖ పాసింజర్ స్పెషల్ రైలు కాకినాడ నుంచి ఈనెల 10వ తేదీ నుంచి 16వ తేదీ వరకు రద్దయింది. రైలు నెంబర్ (17268) విశాఖ-కాకినాడ పాసింజర్ రైలు విశాఖ నుంచి ఈనెల 10వ తేదీ నుంచి 16వ తేదీ వరకు ప్రయాణించే రైలు రద్దయింది. రైలు నెంబర్ (7466) రాజమండ్రి-విశాఖ పాసింజర్ రైలు ఈ నెల 10వ తేదీ నుంచి 16వ తేదీ వరకు రాజమండ్రి నుంచి రద్దయింది. రైలు నెంబర్ (7467) విశాఖ-రాజమండ్రి పాసింజర్ రైలు ఈ నెల 10వ తేదీ నుంచి 16వ తేదీ వరకు విశాఖ నుంచి రద్దయింది.

### రూటు మార్చి నడుస్తున్న రైళ్ల వివరాలిలా ఉన్నాయి.

రైలు నెంబర్ (13351) దన్‌బాద్-అలిప్పి బొకారో ఎక్స్‌ప్రెస్ రైళ్ళు ధన్‌బాద్ నుంచి ఈ నెల 11, 14, 15వ తేదీల్లో బయలుదేరి రూటు మార్చి తిరుగుతుంది. ఈ నేపద్యంలో తాడేపల్లిగూడెం, ఏలూరు స్టేషన్లు తొలగించినట్టు అదికారులు తెలిపారు. రైలు నెంబర్ (12889) టాటానగర్-ఎస్ఎంవి బెంగుళూర్ ఎక్స్‌ప్రెస్ రైలు టాటానగర్ నుంచి ఈ నెల 14వ తేదీన రూటు మార్చి నడుస్తుందన్నారు. రైలు నెంబర్ (18637) హిటియా-ఎస్ఎంవి బెంగుళూర్ ఎక్స్‌ప్రెస్ రైలు హోటియా నుంచి ఈ నెల 15వ తేదీన రూటు మార్చి నడుస్తుంది. రైలు నెంబర్ (12835) హటియా-ఎస్ఎంవి బెంగుళూర్ రైలు ఈనెల 11వ తేదీన హోటియా నుంచి రూట్‌మారి నడుస్తుంది.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త

## అండర్ -11 బాలికల జిల్లా చందరంగం సెలక్షన్

బొబ్బిలి, జూలై 9 ప్రభాతవార్త

బొబ్బిలి కళింగ వైశ్య భవనంలో జరిగిన అండర్ -11 చందరంగా పోటీలో జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయికి సెలక్షన్స్ జరిగాయి. ఈ పోటీలను జిల్లా చదరంగం ఉపాధ్యక్షులు గెంబలి శ్రీనివాసరావు మొదటి ఎత్తువేసి పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలలో ఇద్దరు రాష్టస్థాయి చందరంగా పోటీలకు కందుకూరి జోషిత్, కింతలి శ్రీయాన్ ఎంపికయ్యారు. వారికి ఆర్.వి.కె.ఎస్.కె.కె.రంగరావు బహుమతి ప్రధానం చేశారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా నేషనల్ అర్బిటర్ మూడడ్ల, గణేష్‌నాయుడు, నంబూరు వంశీకృష్ణ,గౌతమ్ వ్యవహరించారు.

## మరుపెంట గ్రామ పరిసరాల్లోకి ప్రవేశించిన ఏనుగులు

గరుగుబిల్లి, జూలై 9 ప్రభాతవార్త



గడచిన ఐదు రోజుల నుంచి గొట్టివలస గ్రామంలో తిష్ట వేసిన ఏనుగులు ఆదివారం మరుపెంట గ్రామ పరిసరాల్లోకి ప్రవేశించాయి. ఎంపిపి ఉరిటి రామారావు పొలంలోని ఇటీవల నూతనంగా వేసిన డ్రిప్ సిస్టంతో పాటు దాదాపు అరెకరా పొలంలో వేసిన పామాయిల్ మొక్కలను ధ్వంసం చేశాయి. ఏనుగులు డ్రిప్ సిస్టంను ధ్వంసం చేయడంతో పూర్తిగా పాడైపోయిందని ఎంపిపి రామారావు తెలిపారు.

## వైసీపీ కిరాయి మూకలపై చర్యలు తక్షణమే తీసుకోవాలి



బొబ్బిలి, జూలై 9 ప్రభాతవార్త

జనసన నాయకులు, వీర మహిళలు, జనసైనికులు మన బొబ్బిలి డిఎస్పీ కలిసి వైసిపి కిరాయి నాయకులు వైసిపి పెయిడ్ మీడియా చానల్స్ పవన్ కల్యాణ్ కుటుంభ సభ్యులపై అసభ్య ప్రచారాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతూ ఒక లేఖను అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యక్రమాలు నిర్వహణ కార్యదర్శి బాబు పాలూరు, బొబ్బిలి మండల అధ్యక్షుడు సంచాన గంగధర్, తెర్లాం మండల అధ్యక్షులు మరడాన రవి, రామబద్రపురం మండల అధ్యక్షులు భవిరెడ్డి మహేస్, బిలిజిపేట మండల అధ్యక్షులు బంకురు పోలినాయుడు, జనసేన వీరమహిళలు దివ్య, యామని, యడ్ల లక్ష్మి, రేపల్లి లక్ష్మి, జనసేన నాయకులు ఉమామహేష్, సత్య, వాండ్రసీ వెంకటరమణ, పల్లెం రాజా, ఆబోతుల రాజు, చీమల సతీష్, కె.సాయి తదితర జనసైనికులు పాల్గొన్నారు.

## రాజకీయ స్థిత ప్రజ్ఞుడు మంత్రి బొత్స

### జాతీయ బిసి సంక్షేమ సంఘం అధికార ప్రతినిది కర్రి వేణుమాధవ్



విజయనగరం, జూలై 9 ప్రభాతవార్త

రాజకీయ స్థితప్రజ్ఞుడు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి, ఢిల్లీ ఇన్‌చార్జ్ కర్రి వేణుమాధవ్ అన్నారు. ఆయన ఆదివారం విజయ నగరం వచ్చి మంత్రి బొత్సను కలిసి జన్మ దినోత్సపవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నలభై ఏళ్ల కాలంగా సమర్ధత గల నాయకుడుగా పేరుపొంది ఎనో ్న మంత్రి పదవులు నిర్వర్తించిన ఘనత బొత్స స్వంతమని ఆయన కొనియాడారు. మూడు తరాల నాయకులతో కలిసి జిల్లా అభివృద్ధికి, రాష్రట అభివృద్ ్ధకి ఎంతో కృషిచేశారని అన్నారు. అలాగే బొత్స సతీమణి డాక్టర్ బొత్సఝాన్సీలక్ష్మి భర్త అడుగు జాడల్లో రాజకీయ రంగంలో రాణించి ఉత్తరా ంధ్ర జిల్లాలకు వన్నె తెచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో కర్రి వేణుమాధవ్‌తో పాటు రాష్ ్ట విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జనా ప్రసాద్,స్వర్ణ కారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కోసూరి మోహన్ తదితరులు ఉన్నారు.

## రేగిడిలో యధేచ్ఛగా ఇసుక దోపిడీ

### అధికారులకు తెలిసే జరుగుతోందా? -అధికారుల పర్యవేక్షణ లోపమా?

### -ఇసుక అక్రమ రవాణా... అక్రమ నిల్వలు అరికట్టేదెప్పుడు?

రేగిడి, జూలై 9 ప్రభాతవార్త





రాజాం నియోజకవర్గం రేగిడి మండలం రేగిడి గ్రామంలో, అలాగే బొడ్డవలస నది తీరాన ఇసుక అక్రమ నిల్వలు భీభత్సంగా దర్శనమిస్తున్నాయి. మైనింగ్, పోలీస్, రెవెన్యూ సిబ్బంది కళ్లు కప్పి ఇసుక అక్రమదారులు రెచ్చిపోతున్న పరిస్థితి రేగిడి మండలంలో దర్శనం ఇస్తుంది. అలాగే రాత్రి పగలు అనే తేడా లేకుండా నిత్యం వాహనాలతో అక్రమంగా ఇసుక తరలింపు జరుగుతున్నా అధికారులు ఏమి చేస్తున్నారు? ఏమైనా వారితో కుమ్మక్కైయ్యారా? లేదా అధికారుల పర్యవేక్షణ లోపమా? అనే విమర్శలు బహిరంగంగానే వినిస్తున్నాయి. ఇదే సమస్య ఇటీవల కాలంలో ఇసుక అక్రమ రవాణా ఉన్నప్పుడు స్పెషల్ ఆఫీసర్ పెంటోజీరావు దృష్టికి వెళ్లడంతో చాలావరకు అరికట్టడం జరిగింది. అయితే ఈయన బదిలీ అవ్వడంతో ఇసుక అక్రమ రవాణాదారులు ఈ మధ్య కాలంలో మళ్లీ రెచ్చిపోతున్న పరిస్థితి నెలకొంది. ఇదే విషయమై ప్రభాతవార్త డిఆర్‌డిఎ పీడీ కళ్యాణ్‌చక్రవర్తికి వివరణ కోరగా స్థానిక అధికారులతో మాట్లాడి దృష్టి సారిస్తానని తెలిపారు. స్థానిక తహశీల్దార్ కళ్యాణ్‌చక్రవర్తికి వివరణ కోరగా పీడీ తమకు ఫోన్ చేశారని ఇసుక అక్రమ రవాణా, నిల్వలు గూర్చి అతని దృష్టికి వెళ్లిందని ప్రత్యేక నిఘా పెట్టామని చెప్పారని పోలీసులు సహకారం తమకు కావాలని పీడీ దృష్టిలో పెట్టడం జరిగిందని తెలిపారు. ఇసుక అక్రమదారులపై ప్రత్యేక నిఘా పెట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం ట్రాక్టర్ లోడు 3వేలు నుంచి 5వేలు వరకు అమ్మకం జరుగుతుందని భోగట్టా. స్థానిక అధికారులతో మాట్లాడి అక్రమ రవాణా, అక్రమ నిల్వలు అరికట్టించే దిశగా చర్యలు డిఆర్‌డిఎ పీడీ కళ్యాణ్‌చ క్రవర్తి తీసుకుంటారా? పోలీసుల సహకారం తీసుకుని ప్రత్యేక నిఘా పెట్టి స్థానిక తహశీల్దార్ టి.కళ్యాణచక్రవర్తి అరికట్టించే దిశగా చర్యలు తీసుకుంటారా? అన్నది వేచి చూడాల్సిందే! ఈ ఇసుక అక్రమ రవాణా ఇసుక అక్రమ నిల్వలు అరికట్టించే దిశగా చర్యలు తీసుకోవాలని ఇదే విధంగా ఇసుక అక్రమంగా తరలింపు జరిగితే ఉమ్మడి జిల్లాల్లో ఆరు మండలాలకు ఈ రేగిడి మండలం నుంచి రక్షిత మంచినీరు సరఫరా జరుగుతుందని కావున తమ గ్రామాలకు, ఉమ్మడి జిల్లాల్లో గల ఆరు మండలాల ప్రజలకు త్రాగునీరుకు ఇబ్బంది భవిష్యత్తులో కలుగుతుందని ఆ పరిస్థితి రాకుండా ముందస్తు చర్యగా అధికారులు తక్షణమే చొరవ చూపి ఇసుక అక్రమ రవాణా, అక్రమ నిల్వలు అరికట్టించే దిశగా చర్యలు తీసుకోవాలని రేగిడి మండల గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## డాక్టర్ నేమాని విశ్వనాథం జయంతి సందర్భంగా ఉచిత మెగా వైద్య శిబిరం



కొత్తవలస, జూలై 9 ప్రభాతవార్త

మండలం కంటకాపల్లి పంచాయతీ కంటకాపల్లి గ్రామంలో గల విశ్వం హెల్త్‌కేర్ హాస్పటల్ వ్యవస్థాపకులు డాక్టర్ నేమాని విశ్వనాథం 67 జయంతి సందర్భంగా ఎల్.జి.హాస్పిటల్స్ విశ్వం హెల్త్‌కేర్ హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సతీష్ నెమని ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సతీష్ నెమాని మాట్లాడుతూ తన తండ్రి విశ్వం హెల్త్‌కేర్ హాస్పిటల్ వ్యవస్థాపకులు 67వ జయంతి సందర ్భంగా ఎల్.జి హాస్పటల్స్, విశ్వం హెల్త్ కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో కంటకాపల్లి పంచాయతీ పరిధిలో మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ మెగా మెడికల్ క్యాంపులో విశాఖపట్నంలో గల ఎల్.జి.హాస్పిటల్స్‌లో అత్యున్నతమైన 13 మంది వైద్య నిపుణులు సహకారంతో మెడికల్ క్యాంపు నిర్వమించి సుమారు 350 మందికి వైద్య పరీక్షలు చేయగా అవసరం అయినవారికి ఈసీజీ, మధమేహం, బిపి వంటి వైద్య పరీక్షలు ఉచితంగా మందులు కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రతీ ఏడాది విశ్వం హెల్త్‌కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ మెగా వైద్య శిబిరం ద్వారా చుట్టుపక్కల గ్రామాలలో ఉన్న ప్రజలతో పాటు పక్క మండలాల్లో ఉనన ప్రజలు కూడా ఈ వైద్య సేవలు పొందవచ్చని తెలిపారు.

## భవిష్యత్ బాగుండాలంటే టీడీపీకే ఓటెయ్యాలి




మక్కువ, జూలై 9 ప్రభాతవార్త

రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం మళ్ళీ అదికారంలోకి వస్తే ప్రజల భవిష్యత్ బాగుంటుందని టీడీపీ నాయకులు కిమిడి నాగార్జున అన్నారు. అందుకే టీడీపీకి రానున్న ఎన్నికల్లో ప్రజలంతా ఓటేసి అధికారంలోకి తీసుకురావాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఆదివారం మక్కువ ప్రైవేటు కల్యాణ మండపంలో తెలుగుదేశంపార్టీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర ్భంగా బొబ్బిలి టీడీపీ నాయకులు తెంటు లక్ష్మునాయుడు, సాలూరు మాజీ ఎమ్మెల్యే భంజ్‌దేవ్, సాలూరు నియోజకవర్గ పోలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి రానున్నది టీడీపీ ప్రభుత్వమని సీఎం జగన్మోహన్‌రెడ్డి పాలన అతా అస్తవ్యస్థంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాచిపెంట టీడీపీ అధ్యక్షుడు ముఖి సూర్యనారాయణ, మక్కువ అధ్యక్షుడు గుల్ల వేణుగోపాలరావు, మెంటాడ టీడీపీ అధ్యక్షుడు సాలూరు అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్‌లకు బడ్జెట్ పెంచాలి



పాచిపెంట, జూలై 9 ప్రభాతవార్త

ఐసిడిఎస్‌లకు బడ్జెట్ పెంచాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు కోరాడ ఈశ్వరరావు డిమాండ్ చేశారు. ఐసిడిఎస్ ఉద్యోగులు సమస్యలపై ఆదివారం మండలంలో పి.కోన వలసలో గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 10.11 తేదీల్లో సమస్యలపై కలెక్టరేట్ వద్ద దర్నా నిర్వమించనున్నట్లు చెప్పారు. తెలంగాణలో పెంచిన జెట్ మాదిరిగా ఇక్కడ కూడా అమలు చేయాలని ప్రీ స్కూల్ పిల్లలకు అమ్మఒడి పథకం వర్తించాలని సకాలంలో యూనిఫాం దుస్తులు అందించాలని ఎవరు మృతి చెందిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని పెండింగ్‌లో బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. దర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు దేవరత్నం, సత్యవతి పాల్గొన్నారు.

## ఉత్తరాఖండ్ రాష్ట్రంలో నదిలో పడి గల్లంతైన బోద్దాం వాసి

రాజాం, జూలై 9 ప్రభాతవార్త




ఉత్తరాఖండ్ రాష్ట్రంలో తెహరి జిల్లా గూలార్ వద్ద భారీ వర్షాలు కురవడంతో కొండ చరియలు రహదారులపై పడిపోగా వాటిని తప్పించబోయి నదిలో టూరిస్ట్ బస్సు పడిపోయింది. ఈ ఘటనలో హైదరాబాద్‌లో ఒక ప్రైవేటు కంపెనీలో పని చేస్తున్న రాజాం మండలం బోద్దం గ్రామానికి చెందిన జరజాన రవి గల్లంతయ్యాడు. ఇటీవల ఫిబ్రవరి 12న వివాహం చేసుకున్న దంపతులు విహారయాత్రలకు బయలుదేరి వెళ్లడంతో ఈ దుర్ఘటన సంభవించింది. ఈ విషయం తెలియడంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు.

## రాజాం రహదారులు పశువులకు దొడ్డి

### చోద్యం చూస్తున్న మున్సిపల్ సిబ్బంది



రాజాం, జూలై 9 ప్రభాతవార్త

స్థానిక రాజాంనదుంచి బొబ్బిలి వెళ్లే మార్గంలో పశువులు వాహనాలకు అడ్డంగా రావడంతో వాహన చోదకులు నానా ఇబ్బందులు పడుతున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ఇది వరలో మున్సిపాలిటీ సిబ్బందికి ఈ విషయాన్ని తెలిజేసినప్పటికి, వాటిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ఈ విధంగా తరచు రహదారులపై వచ్చి చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి రహదారులపై పశువులు తిరగకుండా చర్యలు తీసుకోవాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.



## ప్రతి లాడ్జిలో యజమానులు అప్రమత్తంగా ఉండాలి



రామభద్రపురం, జూలై 9 ప్రభాతవార్త :

మండలంలోని హెడ్‌క్వార్టర్స్‌లో ఉన్నటువంటి లాడ్జిలను తనికీ ముమ్మరంగా నిర్వహించారు. ఎస్.ఐ ఇ.సురేంద్రనాద్ మాట్లాడుతూ వసతి కోసం వచ్చిన వారిని వారి చిరునామా ఆధార్‌కార్డు నమోదు చేయాలి లాడ్జిలోకి మత్తు పదార్థాలుగాని, వివాహేతర సంంధాలు జరగకుండా నిరోధించాలని జిల్లా ఎస్పీ ఆదేశం అంటూ లాడ్జి రికార్డ్సన అన్ని పరిశీలించారు.

## దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే




లక్కవరపుకోట, జూలై 9 ప్రభాతవార్త

మండలంలోని చందులూరు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన దివంగత నేత మాజీ సిఎం వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర ్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ చరిత్రలో వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి ఏపి సీఎంగా ప్రజలకు రైతులకు చేసిన సేవ ఆయన చేసిన పరిపాలన విధానం ఎప్పటికీ మరులేనిదన్నారు. ఆయన ప్రవేశ పెట్టిన పథకాలు నేక రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదర్శంగా నిలిచాయని వీటిలో 108 సేవ ఆరోగ్యశ్రీ ఫీజు రీయాంర్స్‌మెంటు వంటి పథకాలు ఇప్పటికి దిగ్విజయంగా ఏ ప్రభుత్వం ఇచ్చిన అమలు చేసుత్నఆ్నరని ఎందరో పేద విద్యార్థులు ఇంజనీర్స్ డాక్టర్లు, ఉన్నత చదువులు చదువుకునేలా నాటి రాజశేఖర్‌రెడ్డి ప్రోత్సహం అందించారని, విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలపై వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి హయాంలో అభివృద్ధిలోకి వచ్చాయని ఆయన అతని వ్యక్తిత్వం, ప్రజారంజక పాలన ద్వారా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కలనాయుడుబాబు, ఎంపిపి గేదెల శ్రీనివాసరావు, జడ్పీటీసీ తూర్పాటి వరలక్ష్మి, చందులూరు సర్పంచ్, ఎంపిటిసి యడ్ల కిశోర్ ఇతర ఎంపిటిసి సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## మాజీ సైనికుల జిల్లా కమిటీ ఏర్పాటు



బొబ్బిలి, జూలై 9 ప్రభాతవార్త

మాజీ సైనిక సంక్షేమ సమితి ఆప్ ఆంధ్రప్రదేశ్ (ఎం.ఎస్.ఎస్.ఎస్) అధ్యక్షుడు ఉడిముడి రాజు, జాయింట్ సెక్రటరీ కుచ్చులపాటి కుమార్‌తోపాటు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్టంలో అన్ని జిల్లాల వారీగా కమిటీ ఏర్పాటు చేయబడుతుదందని ఎం.ఎస్.ఎస్.ఎస్.పౌండర్ జాయింట్ సెక్రటరీ రెడ్డి అప్పలనాయుడు అన్నారు. ఆయన ఆదివారం బొబ్బిలి విలేకర్లతో మాట్లాడుతూ ఈ కమిటీ ఏర్పాటులో భాగంగా విజయనగరం, పార్వతీపురమన్యం జిల్లాలో ఉన్న మాజీ సైనికుల కమిటీ ఏర్పాటు చేయడుతుందని మెంబర్స్‌గా ఎవరికైనా విధులు నిర్వమించడానికి ఆసకిగల మాజీ సైనికులు తమ పేర్లను పంపించాల్సిందిగా కోరుతున్నారు. మరిన్ని వివరాలకు 9399095329 నెంర్‌కు సంప్రదించాలన్నారు.

## సేవా తత్పరత సత్యసాయి వారి అభిమతం

నరసన్నపేట, జూలై 9 ప్రభాతవార్త



భగవాన్ శ్రీసత్యసాయి బాబా దివ్య అనుగ్రహ ఆశీస్సులతో స్థానిక సౌభాగ్య లక్ష్మి కళ్యాణ మండపంలో 20వ బాలవికాస్ పర్తియాత్ర ఆగస్టులో జరుగుతున్నందున దానిని పురస్కరించుకుని జిల్లా అధ్యక్షులు ఎన్ని లింగరాజు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ స్వామి వారి దివ్య అనుగ్రహం మన జిల్లాపై నిండుగా ఉందని దానికి మనం కూడా అంత ధన్యులమని చెప్పారు. అలాగే స్థానిక ప్రముఖ వైద్యుడు బెండి ఆనందరావు టెక్కలి ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న సత్యసాయి నిత్య అన్నపూర్ణ పథకం కోసం లక్ష రూపాయలు విరాళం అందజేశారని శ్రీకాకుళం జోన్‌లో గల మూడు మందరిఆలకు ఒక్కో మందిరానికి 30వేల రూపాయలు అందజేశారని అన్నారు. సేవా తత్పరత స్వామి వారి అభిమతం అని చెప్పారు. పర్తియాత్రలో ఏ విధమైన బాధ్యతలు నిర్వహించాలి అనే విషయాన్ని చెప్పారు. ఈ సమావేశంలో నరసన్నపేట జోనల్ కన్వీనర్ వివిఎస్ఎన్‌మూర్తి,జిల్లా మహిళా సేవాదళ్ కోఆర్డినేటర్ అమ్మాయమ్మ, పాటోజి నాగేశ్వరరావు, పప్పల నాగేశ్వరరావు, పడాల ప్రసాదరావు, అనాది గుప్తా, ఎస్.రామచంద్రరావు, ఆర్.అప్పలస్వామి, ఇతర సత్యసాయి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలి : ఏపీఎం పైడి కూర్మారావు

ఆమదాలవలస, జూలై 9 ప్రభాతవార్త



ఆమదాలవలస మహిళా స్వయంశక్తి సంఘాల వారు బ్యాంకులో దాచుకున్న డబ్బులకు పొదుపుల నుంచి ఇచ్చుకున్న అప్పులు, తిరిగి వసూలు అయ్యి వచ్చిన వడ్డీలకు ప్రభుత్వం నుంచి వచ్చిన వివిధ రకాల పథకాల రాయితీలకు సంఘం పుస్తకాలలో స్పష్టంగా తమ సభ్యులందరకూ అర్ధమయ్యే విధంగా రాపించుకోవాలని వైఎస్సార్ క్రాంతి పదం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు సూచించారు. మండలంలో స్వయంశక్తి సంఘాల పనితీరు ఆధారంగా వచ్చిన గ్రేడింగ్‌ను పరిశీలించే నిమిత్తం దూసిపేట గ్రామంలో సంఘాల రికార్డుల నిర్వహణను పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రతి సంఘంలో సభ్యుల సొంత నిధులు నిరుపయోగంగా ఉండడాన్ని పరిశీలించి పొదుపు నుంచి సంఘ సభ్యులు అవసరం మేరకు అప్పులు ఇచ్చుకుని తిరిగి ఒక్క రూపాయి వడ్డీతో తమ సంఘానికి జమ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కోఆర్డినేటర్ చంద్రరావు, విఓఏ సునీతతో పాటు గ్రామ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## లోకం మాధవి ఆధ్వర్యంలో జనపార్టీలో చేరిక

భోగాపురం, జూలై 9 ప్రభాతవార్త :



మండలంలోని రామచంద్రపేటలో లోకం మాధవి ఇంటింటికి జనసేన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపేట గ్రామానికి చెందిన మహిళలు పార్టీలోకి ఘనంగా లోకం స్వాగతించారు. గ్రామంలో ప్రతి గడపగడపకి తిరుగుతూ వచ్చే ఎన్నికల్లో జనసేన ప్రభుత్వానికి ఒక్క అవకాశం ఇవ్వాలని అలాగే వైసిపి ప్రభుత్వ పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. రామచంద్రపేట గ్రామంలో పర్యటిస్తున్న లోకం మాధవి దగ్గరికి అనేక సమస్యలు వచ్చాయి. వాటిలో గ్రామంలో అధికంగా ఉన్న నీటి సమస్య, శుభ్రంగా లేని పారిశుద్ధ్యం, ఊరిలో దయనీయ స్థితిలో ఉన్న కాలువలు, అలాగే పక్కనే ఉన్న క్వారీ నుంచి వస్తున్న దుమ్ముధూళి వల్ల ప్రజలు అనారోగ్యం గురవుతున్నారని గ్రామస్తులు మాధవి దృష్టికి తీసుకొచ్చారు. ఇందుకు స్పందించి ఈ సమస్యలను త్వరలోనే పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళతానని ఆమె హామీ ఇచ్చారు. అలాగే 40 కుటుంబాలకి చెందిన 150 మంది జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన మహిళలు మాట్లాడుతూ తాము ఎన్నోఏళ్ల నుంచి మాధవి సహాయ సహకారాలు మంచి మనసు చూసి, పేదవాడు ఎప్పటికైనా పెద్దవాడు కావాలనే మనస్తత్వం ఉన్న ఆమెను చూసి జనసేన పార్టీలోకి వచ్చామన్నారు. భోగాపురం మండల అధ్యక్షుడు వందనాల రమణ, రామచంద్రపేట గ్రామ జనసేన నాయకులు దుక్కురాము,నీలాతి బాలకృష్ణ, ముడతాల గోవింద్, మండల సీనియర్ నాయకుడు పల్ల రాంబాబు, పిడుగు జోగారావు, జగదీష్, బడి పైడిరాజు పాల్గొన్నారు.

## మినీ మ్యానిఫెస్టోకు ప్రజల్లో విశేష స్పందన

### టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ

గజపతినగరం, జూలై 9 ప్రభాతవార్త :



తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన మొదటి మినీ మ్యానిఫెస్టోకు ప్రజల్లో విశేష స్పందన లభిస్తోందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ అన్నారు. ఆదివారం ఆయన తమ పార్టీ రూపొందించిన మినీ మ్యానిఫెస్టో కరపత్రాలను ఆదివారం గజపతినగరంలో ఇంటింటికి వెళ్ళి పంపిణీ చేసి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఐదుకోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకు గ్యారంటీ ఇచ్చిన హామీలు, పథకాలను గ్రామ, వార్డు స్థాయిలో ప్రతి ఓటరు దగ్గరకు తీసుకెళుతున్నామన్నారు. మహిళలకు మహాశక్తి భాగంగా మ్యానిఫెస్టోలో 18 నుండి 59 సంవత్సరాల వయస్సు లోపున్న ఇంట్లో ఎంతమంది మహిళలు ఉంటే అందరికీ నెలకు 1500 రూపాయలు చొప్పున ఇస్తామనడం శుభపరిణామమన్నారు. అలాగే జిల్లా పరిధిలో ప్రతి మహిళకు ఉచిత బస్సు సౌకర్యం అందించడం, ఒక ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తామనడం, ప్రతీ యేటా తల్లికి వందనంలో భాగంగా ఒక కుటుంబంలో ఎంతమంది పిల్లలు బడికి వెళ్లే అందరికీ 15 వేలు చొప్పున మహిళల ఖాతాల్లో జమ చేస్తామని బరోసాను ఇవ్వడంపై టీడీపీ ప్రజలకు మరింత నమ్మకం ఏర్పడిందన్నారు. ప్రతీ రైతుకు ప్రతి యేటా ఇరవై వేల రూపాయలు ఇవ్వడం, చదువుకొని నిరుద్యోగ యువతకు నిరుద్యో భృతిగా నెలకు మూడు వేల రూపాయలు అందించడం రాష్ట్ర ప్రజలకు చాలా మేలు కలుగుతుందని పేర్కొన్నారు. టీడీపీ పార్టీ నాయకులుకు, కార్యకర్తలకు క్షేత్రస్థాయిలో వైసిపి ప్రభుత్వం వైఫల్యాలను ఎండ కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మిత్తిరెడ్డి వెంకటరమణ, లంక చిన్నంనాయుడు, లంక సత్యనారాయణ, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## వాగ్దేవి విద్యాసంస్థలో మంత్రి బొత్స జన్మదినం వేడుకలు

కొత్తవలస, జూలై 9 ప్రభాతవార్త :



స్థానిక తుమ్మికాపల్లిలో గల వాగ్దేవి విద్యాసంస్థలలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల కరస్పాండెంట్ కోటినమహేశ్వరరావు స్థానిక కొత్తవలసలో గల శ్రీ చైతన్య బాదిర మానసిక వికలాంగుల పాఠశాలలో సుమారు వంద మందికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది. కళాశాల ప్రాంగణంలో ఉదయం అధ్యాపకులు, విద్యార్థులచే కేక్‌కట్ చేసి మంత్రి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం మిఠాయిలు పంచారు.

## ఏపీ ప్రభుత్వ ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు

విజయనగరం టౌన్, జూలై 9 ప్రభాతవార్త :



ఎంవిజిఆర్ ప్యాకల్టీ ద్వారా ఏపీ ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఒక వారం శిక్షణ తరగతులు ఆఫ్సీ, డిపార్ట్‌మెంటు ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రభుత్వంచే డిజిటల్ ఎడ్యుకేషన ఇనిషియేటిపిలో ఆగంగా ఎంవిజిఆర్ కళాశాల ఆఫ్ ఇంజనీరింగ్ ఎ ప్యాకల్టీ మొత్తం 1200ప్లస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు ఇంటరాక్టివ్ ఫ్లాట్ ఫ్యానెల్‌లు,ఆండ్రాయిడ్ బాక్స్‌పై బైజూస్ కంటెంట్‌తో జూలై 3నుంచి 8వ తేదీ వరకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఎంవిజిఆర్ వివిధ విభాగాల నుంచి మొత్తం 19 మంది అధ్యాపకుల డిజిటల్ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. తరగతి గది ఓదనా అభ్యాస ప్రక్రియలో డిజిటల్ సాధానాల ప్రాముఖ్యతను వివరించాఉ. ప్రతి రోజు తరువాత ఎంవిజిఆర్ అధ్యాపకులు డిజిటల్ సాధానాలను నెర్చుకోవటంతో వారికి సహాయపడటానికి క్యూఇన్‌ఎ సెషన్‌లు, అనుభవ సెషన్‌లను నిర్వహించారు. వారి పాఠశాలలకోసం ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్‌లను ఉపయోగించడంలో వారి విశ్వాసాన్ని పెంచారు. జూలై 8వ తేదీ నుంచి కార్యక్రమాన్ని ముగించారు.

## మంత్రి బొత్స సత్యనారాయణకు పుట్టినరోజు శుభాకాంక్షలు

దత్తిరాజేరు, జూలై 9 ప్రభాతవార్త :



రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ 64వ జన్మదిన వేడుకలు వారి స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా మండల అధ్యక్షుడు సింహాద్రప్పలనాయుడు, జడ్పీటీసీ రౌతురాజేశ్వరి,మండల పార్టీ కన్వీనర్ కడుబండి రమేష్‌నాయుడు, వైస్ ఎంపిపి బమ్మిడి అప్పలనాయుడు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మంత్రి అప్పలనాయుడు, జెసిఎస్ కన్వీనర్ మహదేవ్ ఫణీంద్ర, ఎ.ఎం.సివైస్ ఛైర్మన్ మండల శ్రీనివాసరావు, సర్పంచ్‌లు, ఎంపిటిసి మంత్రి బొత్స సత్యనారాయణ పుట్టిన రోజు సందర్భంగా పుష్పగుచ్ఛం ఇచ్చి ఫొటోఫ్రేమ్ జ్ఞాపకార్థం బొత్స దంపతులకు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఉన్నత పదవులు పొందాలని రాష్ట్రంలో ప్రజలందరికీ మీ సేవలు అందించాలని కోరుతూ నిండు నూరేళ్ళు ఆయురోగ్యాలు భగవంతుడు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పార్టీ అభిమానులకు సోషల్ మీడియా పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులకు

విజయనగరం టౌన్, జూలై 9 ప్రభాతవార్త :



హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఏ విధమైన చర్యలు తీసుకోలేదని విశ్వ హిందూ పరిషత్ కేంద్రీయ కార్యదృక్షులు ఆలోక్ కుమార్ త్రీవంగా విమర్శించారు. రాష్ట్ర పర్యటనలో భాగంగా విజయనగరం వచ్చిన ఆయనస్థానిక దోషినివాల్ కల్యాణ మండలంలో ఆదివారం ఉదయం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మతమార్పుడులకు ప్రోత్సహిస్తుందని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. హిందువులను వేల సంఖ్యలో క్రిస్టియన్లుగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం క్రిస్టియన్ అండగా నిలుస్తోందని తీవ్రంగా విమర్శించారు. రాయపూర్‌లో జరిగిన విశ్వ హిందూ పరిషత్ ప్రబంద సమితి సమావేశాలలో చట్టవ్యతిరేక మతమార్పిడులు, లవ్ జీహాద్ సంఘటనల పట్ల స ఆందోళన వ్యక్తం చేసిందన్నారు. మిషనరీలు విదేశాల నుంచి అందుతున్న విస్తృత ధనంతో సేవా, ఉచిత విద్య, ఉపాధి కల్పన పేరుతో వివిధ సాకులతో మతమార్పిడలు చేస్తూ విదేశీ శక్తులు సహాయపడుతున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో విస్తృత స్థాయిలో అనధికారికంగా, చట్టవ్యతిరేకంగా చర్చిల నిర్మాణాలు గత నాలుగు సంవత్సరాలుగా పెరిగాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అండతో చట్ట వ్యతిరేక మతమార్పిడులు పెరిగాయని, దేవాలయాలపై దాడులు జరిగినా ప్రభుత్వం సక్రమైన దర్యాప్తు చేసి దోషులను గుర్తించి వారిపై ఇంతవరకు చర్యలు తీసుకోలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాల నిర్వహణకు వ్యాపార ధోరణిలో నిర్వహిస్తూ హిందువులకు ఆర్థిక దోపిడీ చేస్తున్నదని ఆరోపించారు. ఆ ఆదాయాన్ని ప్రభుత్వ కార్యక్రమాలకు మళ్ళీస్తున్నదని, చర్యలను విశ్వహిందూ పరిషత్ పూర్తిగా వ్యతిరేకిస్తోందన్నారు. హిందూ దేవాలయాలను ప్రభుత్వ నిర్వమణ నుంచి విముక్తి చేసి హిందూ సమాజానికి అప్పగించాలని డిమాండ్ చేశారు. రాబోయే ఎన్నికల్లో చట్ట సభలకు పోటీ చేసే అన్ని పార్టీల అభ్యర్థులు చట్టవ్యతిరేక మత మార్పిడుల నిరోధానికి సమాన నాగరికత సంహిత హిందూ దేవాలయాల నిర్వహణను హిందూ సమాజానికి అప్పగిస్తూ చేసే చట్టాలను మద్దతిస్తామని ముందుగా ప్రకటించానలి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో విహెచ్‌పి జిల్లా అధ్యక్షుడు ఎస్.ఎస్.ఎస్ రాజు, జిల్లా కార్యదర్శి కాంద్రేగుల ఉదయ్‌కుమార్, జరంగదళ్ ప్రతినిధి నాగరాజ్‌శర్మ, నాగభూషణరావు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి బొత్సకు పుట్టన రోజు శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ సీఎం

సాలూరు, జూలై 9 ప్రభాతవార్త :



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ జన్మదిన సందర్భంగా ఆదివారం ఉదయం డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర ఆయన నివాసానికి వెళ్ళి పుష్పగుచ్ఛం అందించి పుట్టనరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన కొద్దిసేపు ముచ్చటించారు. బొత్స సత్యనారాయణ జన్మదిన శుభాకాంక్షలు చెప్పడానికి జిల్లా నాయకులు అభిమానులు కార్యకర్తలు ఆయన నివాసానికి రావటంతో పండగ వాతావరనంలా నెలకొంది. డిప్యూటీ సీఎం వెంట సాలూరు పట్టన వైఎస్సార్ పార్టీ నాయకులు మావిడి రంగునాయుడు, జరజాపు సూరిబాబు, గిరి.రఘు, గొర్లె వెంకటరమణ, పి.రామకృష్ణ, పి.లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి బొత్స సత్యనారాయణ జన్మదిన వేడుకలు

గరివిడి, జూలై 9 ప్రభాతవార్త :



గరివిడిలో రాష్ట్ర విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ 66వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. బొత్స క్యాంపు కార్యాలయంలో వైకాపా శ్రేణులు కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. మాజీ ఎ.ఎం.సి ఛైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, మాజీ ఎంపిపి కొణిశి కృష్ణంనాయుడు, కాపుశంభాం పిఎసిఎస్ అధ్యక్షులు లెంక శ్రీరాములునాయుడు, వైస్ ఎంపిపి జి.వి. శ్రీరాములనాయుడు, మాజీ రెస్కో డైరెక్టర్ వలిరెడ్డి లక్ష్మణ, మాజీ వైస్ ఎంపిపి ముల్లు రాంబాబు, డీసీసీబీ డైరెక్టర్ శివుకు కాంతారావు, అర్తమూరు సర్పంచ్ పొన్నాడ కుమార్, జమ్ము ఆదినారాయణ, గేదెల ఆదినారాయణ తదితరులు బారీ కేక్ కట్ చేసి విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ జన్మదినవేడులను వేడుకగా నిర్వహించారు. మంత్రి బొత్సకు శుభకాంక్షలు తెలిపారు. మిఠాయిలు పంచి పెట్టుకుని ఆనందం వ్యక్తం చేశారు. మంత్రి మరిన్ని పదవులు అలంకరించి దీర్ఘాయుష్‌తో కలకాలం ఆరోగ్యంగా ఉండాలని వైకాపా శ్రేణులు ఆకాంక్షించారు.

## శభాష్ ! జనా ప్రసాద్ !!

నెల్లిమర్ల, జూలై 9 ప్రభాతవార్త :



ఆయన అధికార వైసిపి నాయకుడు, అందునా రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్. నెల్లిమర్ల నగర పంచాయితీ పరిధిలోని గాంధీనగర్ కాలనీలో నివసిస్తూ ఆ కాలనీ వాసుల బాగోగులకు ప్రాధాన్యం ఇస్తుంటారు. వారి కష్టాల్లోనూ, సమస్యల్లోనూ ముందుకు వెళ్లి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టి వారి నుంచి ప్రశంసలు, ఆదరణ, గుర్తింపు పొందుతున్నారు. ఆయనే పార్టీ సీనియర్ నాయకుడు, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జనా ప్రసాద్. ఆయన సోదరుడు స్వర్గీయ జనా కాశీవిశ్వేశ్వరరావు సతీమణి జనా సంధ్యారాణి ఆ కాలనీ సగభాగం 14వ వార్డుకు కౌన్సిలర్. అందువల్ల ఇటు పార్టీ పరంగా, తన పదవి పరంగా, అటు కౌన్సిలర్ పరంగా కాలనీ అభివృద్ధి బాధ్యతలను తనే నిర్వర్తిస్తుంటారు. కాలనీలోని సిమ్మెంటు రోడ్డు మరమ్మత్తులు, వాహనాలు దాటేందుకు ఇబ్బందిగా ఉన్న కాలువలపై పైకప్పులు తదితర సమస్యల పరిష్కారానికి తన స్వంత నిధులను సుమారు 25 వేల రూపాయిలు ఖర్చు చేసి దగ్గరుండి ఆదివారం మరమ్మత్తులు చేయించారు. బాద్యత గల నాయకునిగా నిరూపించుకున్నారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నుంచి నిధులు కోసం ఎదురు చూడకుండా తన స్వంత నిధులను ఖర్చుచేసి కాలనీ వాసులందరితో శభాష్ అనిపించుకున్నారు. ఇలాంటి నాయకులు అరుదుగా కనిపిస్తుంటారు.

## రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి పెద్దపీట

### టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన

నెల్లిమర్ల, జూలై 9 ప్రభాతవార్త :



తమ వైసిపి ప్రభుత్వ హయాంలో టూరిజం కార్పొరేషన్ ద్వారా రాష్ట్రంలో ఎనలేని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు వెల్లడించారు. నెల్లిమర్లలో ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. కడప జిల్లా గండికోటలో ఒబెరాయ్ సంస్థతో నిర్మించతలపెట్టిన పర్యాటక శాఖ హోటల్ భవన నిర్మాణానికి సిఎం జగన్మోహనరెడ్డి భూమి పూజ చేశారని ఆయన వివరించారు. అలాగే భీమిలి మండలం అన్నవరంలో నిర్మించనున్న ఒబెరాయ్ హోటల్‌కు కూడా సిఎం గండి కోట నుంచి వర్చువల్‌గా శంకుస్థాపన చేశారని రేగాన వివరించారు. పర్యాటక శాఖ అభివృద్ధికి సిఎం ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నారని అన్నారు. భీమిలి మండలం అన్నవరంలో 40 ఎకరాల్లో 350 కోట్ల రూపాయిల వ్యయంతో సెవెన్ స్టార్ సదుపాయాలు గల హోటల్ నిర్మిస్తారని ఆయన వివరించారు. ఈ ప్రోజెక్టు వల్ల 5500 మందికి ఉపాధి లభించనున్నదని అన్నారు. ఈ ప్రోజెక్టును 4 సంవత్సరాల కాలపరిమతిలో పూర్తిచేస్తారని రేగాన వివరించారు.

**ఆ ప్రచారం అవాస్తవం**

విశాఖపట్నం రుషికొండ బీచ్ సందర్శనకు టిక్కెట్ విధానం అమలుచేయనున్నట్లు జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని రేగాన శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించి టూరిజం శాఖ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఆయన స్పష్టం చేశారు. కొన్ని సామాజిక మాధ్యమాల్లో రుషికొండ సందర్శనకు టిక్కెట్ విధానం పెట్టినట్లు తప్పుడు వార్తలు ప్రచారం కావడం విచారకరమని రేగాన అన్నారు.గతంలో వలెనే సందర్శకులు ఎలాంటి ప్రవేశ రుసుము చెల్లించకుండానే బీచ్‌లోనికి ప్రవేశించవచ్చని ఆయన స్పష్టం చేశారు.

## యువకులకు డ్రైఫ్రూట్స్ పంపిణీచేసిన లోకం మాధవి


నెల్లిమర్ల, జూలై 9 ప్రభాతవార్త



ఇండియన్ ఆర్మీలో అగ్నిపత్ ఫేజ్-1 పాసై శిక్షణ పొందుతున్న జరజాపుపేట,దన్నానపేట యువకులకు జనసేన నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్ లోకం నాగమాధవి వితరణగా పోషక పదార్థాలు ఉన్న ఖర్జూరం, బాదం తదితర డ్రై ఫ్రూట్స్‌తో పాటు కోడి గుడ్లు,అరటి పండ్లును ఆదివారం నగర పంచాయితీ పరిధిలోని జరజాపుపేటలో అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టుదలతో తర్ఫీదు పొంది ఉద్యోగాలను సాధించాలని అన్నారు. దేశ రక్షణకు యువకులు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ఆర్మీ ఎంపికల్లో కూడా నెల్లిమర్ల నియోజక వర్గానికి చెందిన యువకులే అధిక సంఖ్యలో ఎప్పుడు ఎంపిక అవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకుడు లోకం ప్రసాద్, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ పాదయాత్రలో కలిసిన గుర్ల టీడీపీ నేతలు

గుర్ల, జూలై 9 ప్రభాతవార్త :



ఆదివారం నెల్లూరు జిల్లాలో కావాలిలో జరగుతున్న టీడీపీ పార్టీ దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్ర 150 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా మండల నేతలు రాష్ట్ర బీసీసెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెన్నె సన్యాసినాయుడు, జిల్లా బీసీసెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తాడ్డి శ్రీనివాసరావు, చీపురుపల్లి నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షులు నాగులపల్లి నారాయణరావులు కలిసి అభినందనలు తెలిపారు. నారా లోకేష్ పాదయాత్రలో అడుగులో అడుగు వేస్తూ కొంత దూరం పాదయాత్రగా వెళ్ళారు. లోకేష్ మాట్లాడుతూ మండలంలో తాజా రాజకీయ పరిస్థితులపై అడిగి తెలుసుకున్నట్టు తెలుస్తోంది. అలాగే రాబోయే ఎన్నికలు కసం దిశా నిర్దేశం చేశారని తెలుస్తుంది. జరగబోయే శాసనస ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేసే నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిని చేసే వరకు అవిశ్రాంత పోరాటం చేయాలని నేతలు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## నగరంలో మంత్రి బొత్స సత్యనారాయణ జన్మదిన వేడుకలు

విజయనగరం, జూలై 9 ప్రభాతవార్త :



రాష్ట్రవిద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ జన్మదిన వేడుకలు ఆదివారం ఆయన నివాసంలో జరిగాయి. మంత్రి బొత్సకు రాష్ట్ర ఉపముఖ్య మంత్రి పి.రాజన్నదొర, మంత్రి గుడివాడ అమర్‌నాథ్, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి, విజయనగరం,శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాలకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులు ఆయన నివాసంలో కలిసి జన్మదిన శుభకాంక్షలు తెలిపారు. జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు కడుబండి శ్రీనివాసరావు, బడ్డుకొండ అప్పలనాయుడు, కంబాల జోగులు, మన్యం జిల్లాకు చెందిన మాజీ మంత్రి పుష్పశ్రీవాని, అలజంగి జోగారావు, శ్రీకాకుళం చెందిన మాజీ మంత్రి దర్మాన కృష్ణదాస్, ఎచెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్, ఎమ్మెల్సీలు పాలవలస విక్రాంత్, రఘురాజు, సురేష్‌బాబు, డిప్యుటీ మేయర్ కోలగట్ల శ్రావణి, నగరంలోని పలువురు కార్పొరేటరుల తదితరులు మంత్రికి శుభకాంక్షలు తెలిపారు. విజయనగరం డిఆర్‌ఓ గణపతిరావు, పార్వతీపురం డిఆర్‌ఓ వెంకటరావు, ఆర్డీఓ సూర్యకళ తదతర అధికారులు మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి బొత్సతో కేక్‌కట్ చేయించారు. మంత్రి సతీమణి బొత్స ఝాన్సీ, కుటుంభ సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జగన్మోహన్‌రెడ్డి ఎక్కడున్నావు

### బస్సుయాత్రలో తెలుగుదేశం పార్టీ నాయకులు ధ్వజం

తెర్లాం, జూలై 9 ప్రభాతవార్త



తెలుగుదేశంపార్టీ రాష్ట్ర నాయకులు మాజీ మంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు, కిమిడి కళావెంకట్రావు ఆదివారం తెర్లాం మండలంలో బస్సు యాత్రలో భాగంగా లోచర్లలో ఉన్న ఎత్తిపోతల పథకం శిలాఫలకం చూడవయ్యా... పని జరగకమ ముందే ధ్వంసం చేసి నేలమట్టం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 2019 ఫిబ్రవరి 13న 1641.58 లక్షల రూపాయల అంచనా విలువతో 1732 ఎకరాలకు సాగుకు తోటపల్లి కాలువపై నీరు మళ్ళించుటకు ఎత్తిపోతల పథకం శంకుస్థాపన చేస్తే దానిని పూర్తిగా విస్మరించి నిధులు మళ్ళించి, శిలాఫలకాన్ని చేసిన ఘనత ఈ పరిపాలనలో జరుగుతుందని, నిర్మాణాల కట్టనవి కూల్చిన ఘనత మీదే అని ధ్వజమెత్తారు. మండలంఓలని పెరుమాలి గ్రామం నుంచి బొబ్బిలి నియోజకవర్గం ఇన్‌ఛార్జి బేబినాయన ఆధ్వర్యంలో బస్సు యాత్రలో భాగంగా రాష్ట్ర నాయకులకు ఘనస్వాగతం పలికి బైకు ర్యాలీగా లోచర్ల ఎత్తిపోతల పథకంకు వేసిన శిలాఫలకాన్ని పరిశీలించారు. అనంతరం అక్కడ నిర్వహించిన బహిరంగ సభలో బేబీనాయన మాట్లాడుతూ వైఎస్సార్ పార్టీ నాయకులు, ఇంతవరకు టీడీపీ పార్టీ కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన దానికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన అన్నారు. ఈ ప్రాంతంలో మాజీ ఎమ్మెల్యే దివంగత తెంటు జయప్రకాష్ ఆశయాలను కొనసాగిద్దామని ఆయన తెలిపారు. మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మంనాయుడు మాట్లాడుతూ మీ భవిష్యత్‌కు చంద్రన్న గ్యారంటీ అనే కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ కార్యక్రమాలు ఆగిపోతాయని కార్యకర్తలు, ప్రజలను వైఎస్సార్ పార్టీ కార్యకర్తలు బెదిరిస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున, ఎమ్మెల్సీ సంద్యారాణి, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## చిన్నారి హిమాంజలి నటన ప్రశంసనీయం

విజయనగరం టౌన్, జూలై 9 ప్రభాతవార్త :



చిన్నారి హిమాంజలి నటన ప్రశంసనీయమని పట్టణానికి చెందిన డ్యాన్స్ అకాడమీ నిర్వాహకుడు మున్నా మైకేల్ పేర్కొన్నారు.జీ తెలుగు చానల్ డ్రామా జూనియర్స్ సీజన్ సిక్స్‌లో మూడు పతకాలను సాధించిన విజయనగరం చినానరి పి.హిమాంజని మున్నా డ్యాన్స్ అకాడమీలో శనివారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా మున్నా మాట్లాడుతూ చిరు ప్రాయంలోనే నటనలో అద్భుతమైన ప్రతిభ కనబరిచి చిన్నారి హిమాంజలి విజయనగరానికి కీర్తిని తెచ్చిందని పేర్కొన్నారు. సినీ అగ్రనటులు బాబుమోహన్ జయప్రద వంటి వారు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరిస్తున్న ఈ కార్యక్రమంలో వారి నుంచి ప్రశంసలు అందుకోవడం హర్షణీయమనానరు. భవిష్యత్‌లో హిమాంజలి అగ్ర నటిగా తయారవుతుందని, కళలకు కాణాచి అయిన విజయనగరానికి మరింత కీర్తిని తెస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. హిమాంజలి తమ అకాడమీ విద్యార్థిని కావడం ఎంతో ఆనందంగా ఉందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో చిన్నారి హిమాంజలి తల్లిదండ్రులు రవీచంద్రరావు, పద్మజ పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగిన వ్యక్తి మృతి

రామభద్రపురం, జూలై 9 ప్రభాతవార్త



మండలంలోని ఆరికతోట గ్రామంలో మామిడి గౌరి పురుగుమందు తాగి ఆపస్మారక స్థితిలోకి వెళ్ళిన సంగతి పాఠకులకు విదితమే. అయితే ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. అతని భార్య మామిడి పార్వతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్.ఐ తెలిపారు.

## ఊరిస్తున్న వరుణుడు ఉసూరు మంటున్న రైతన్నలు

లక్కవరపుకోట, జూలై 9 ప్రభాతవార్త

మండలంలో వరుణదేవుడు ఊరిస్తున్నాడు. ఖరీఫ్ పంటలు వేసేందుకు సమయం అసన్నమైనా సరైన వర్సం పడకపోవడంతో విత్తనాలు జల్లిన రైతులు ఉసూరు మంటున్నారు. నైరుతి రుతుపవనాలు తొందరగా వచ్చాయని సంబరపడిన రైతులు సకాలంలో వర్షాలు పడతాయనే ఆశతో వారు విత్తనాలు జల్లుకున్నారు. ఇప్పుడు వర్షం చూస్తే అంతంతమాత్రంగా పడుతూ ఉండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. విత్తనాలు మొలకెత్తడం ఒక వంతు అయితే మొలకెత్తిన నారు ఊడ్పు వరకు వెళ్లడం ఊడ్పు అయ్యాక పంట కోతకు వచ్చే వరకు రైతన్నలకు వరుణదేవుడి కరుణ తప్పని సరైతే మొదట్లోనే వరుణుడి కరుణ ఇలా ఉంటే రానున్న రోజుల్లో పరిస్థితి ఎలా ఉంటుందో ఇప్పటికే చెరువులో నీరు అడుగంటి పోయి జలకలలేక విలవిలలాడి పోతున్నాయి. వరుణుడు కరుణ లేక పోతే అరుగాలం కష్టపడే రైతన్నకు కన్నీళ్లే మిగులుతాయి. లాం రాకున్నా వేరే చేసే పని లేక వ్యవసాయాన్ని కొందరు రైతులు కొనసాగిస్తున్నారు. ఇప్పటికే వ్యవసాయాన్ని వదులుకున్న రైతులు క్రాప్ హాలిడే ప్రకటించి వ్యవసాయానికి స్వస్తి పలికే ప్రమాదం భవిష్యత్‌లో రానుంది. చూడాలి ఏ ఏడాది వరుణుడి కరుణ ఎలా ఉంటుందో!

## తారు రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

దత్తిరాజేరు, జూలై 9 ప్రభాతవార్త :




మండల పరిధిలో గల వంగ పంచాయతీ శివారు గ్రామమైన ముద్దానపే గ్రామం నుంచి పెదమానాపురం వరకు తారురోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. జెసిబితో రోడ్డును మట్టి లెవిలింగ్ పనులు ప్రారంభించారు. కోటి నాలుగు లక్షల రూపాయల నిధులు మంజూరైనట్లు సర్పంచ్ దత్తి నారాయణ, అప్పలనాయుడు తెలిపారు. ఈ రహదారి నిర్మాణం పూర్తయితే ఎంతో కాలంగా ఇబ్బంది పడుతున్న ప్రజలు కష్టాలు తీరుతాయని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## ఏజెన్సీలో మౌళిక వసతుల కల్పన అభివృద్ధి లక్ష్యం జగన్ పాలన

గుమ్మలక్ష్మీపురం, జూలై 9 ప్రభాతవార్త



గిరిజన ప్రాంతంలోని మారుమూల గ్రామాల గిరిజన ప్రజలు మౌళిక వసతులు కల్పన అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం పని చేసు_ందని రాష్ట్ర మాజీ మంత్రి, కురుపాం ఎమ్మెల్యేపాముల పుష్ప శ్రీవాని స్పష్టం చేశారు. ఆమె మండలంలోని వంగర పంచాయతీలోని మారుమూల గిరిశిఖర గ్రామాలైన కేసర డోలుకోన మధ్య ఎస్.ఆర్.జి.ఈ ఎస్ 40 లక్షల నిధులతో ప్రారంభించనున్న బీటీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల లోవ ప్రాంతంలోని మారుమూలన గిరిజన గ్రామాలైన గోయపాక బీరుపాడుకు జగన్ ప్రభుత్వంలోనే బిటి రోడ్డు నిర్మాణం పూర్తయి ఆ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ తీర్చడమైందని గుర్తు చేశారు. గతంలో ఎన్నో ప్రభుత్వాలు మారిన ఆ ప్రాంత గిరిజన ప్రజలకు రహదారి సౌకర్యం లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నామని అన్నారు.ఆ రోడ్డు నిర్మాణం ఫలితంగా ఆ ప్రాంత బస్సు సౌకర్యం ఇప్పుడు కలిగిందన్నారు.అంతేకాక జగన్ పాలనలో అన్ని రంగాల ప్రజలకు సమానంగా ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత జగన్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కె.దీనమయ్య, జడ్పీటీసీ ఎం.రాధిక, వైస్ ఎంపిపి ఎస్.శేఖర , ఎపి రజక బీసీ కార్పొరేషణ్ డైరెక్టర జి.గిరిబాబు, వంగర గ్రామ సర్పంచ్ తిరుపతిరావు, ఎంపిటిసి లక్ష్మి, వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## చెల్లూరు మాజీ సర్పంచ్ మృతి

విజయనగరం రూరల్, జూలై 9 ప్రభాతవార్త

విజయనగరం మండలం చెల్లూరు మాజీ సర్పంచ్ బోడసింగి సత్యనారాయణ (70) మృతి చెందారు. ఈయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. సత్యనారాయణ మృతి పట్ల పలువురు మండల ప్రజాప్రతినిధులు సంతాపం వ్యక్తం చేశారు. కొందరు నాయకులు ఆయన మృతదేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. సోమవారం అంత్య క్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంభ సభ్యులు తెలిపారు.

## రైతు మోసకారి ప్రభుత్వం టీడీపీ రాష్ట్ర కార్యదర్శి

గజపతినగరం, జూలై 9 ప్రభాతవార్త



తాము అధికారంలోకి రాగానే రైతులను ఉద్ధరిస్తామని ఎన్నికలు ముందు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత రైతులను మోసం చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ విమర్శించారు. ఆదివారం ఆయన పార్టీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ రైతులకు కావాల్సిన విత్తనాలు, యూరియా బ్లాక్‌లో కొనుక్కోవలసి వస్తుందన్నారు. గ్రామాలలో ఆర్.బి.కెల ద్వారా రైతులకు సబ్సిడీ రూపంలో విత్తనాలు అందిస్తానన్న చేతగాని ప్రభుత్వం రైతుకు విత్తనాలు అందించలేక రైతు బ్లాక్ మార్కెట్‌లో ఎక్కువ ధరకే కొనుక్కోవలసి వస్తుందని విమర్శించారు. ఈ ప్రభుత్వ మాటల ప్రభుత్వమే కానీ చేతల ప్రభుత్వం కాదని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మిత్తిరెడ్డి వెంకటరమణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

10-7Pg 9cheli :Layout 1 7/10/23 12:13 AM Page 1



# ఈ పొరపాట్లతో అనారోగ్యం



ఉరుకుల పరుగుల జీవితంలో పడి ఆరోగ్యానికి సంబంధించిన కొన్ని పొరపాట్లు చేస్తుంటాం. వీటితో జ్ఞాపక శక్తి క్రమంగా తగ్గిపోవడం, మెదడు కణజాలం దెబ్బతినడం, అల్జీమర్ లాంటి సమస్యలు ఉత్పన్నం కావొచ్చు. కొన్ని అలవాట్ల వల్ల మెదడు, శరీరం రెండూ దెబ్బ తినే ప్రమాదం ఉంది. మరి ఆ అలవాట్లు ఏంటో, వాటిని ఎలా నియంత్రించుకోవాలో చూద్దామా.

**అల్పాహారం :** మనలో చాలామంది ఉదయం అల్పా హారం తినరు. ఇలా చేయడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పడిపోతాయి. దాంతో మెదడుకు కావాల్సిన పోషకాలు అందవు. ఫలితంగా మెదడు అభివృద్ధి, అది చేసే పనుల్లో ఆటంకాలు ఏర్పడతాయి.

**తీపి :** కొందరు తీపి పదార్థాలు అతిగా తింటుంటారు. అధికంగా తీపి తింటే మెదడుపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఊబకాయం, మధుమేహం, చర్మ సంబంధ, ఇతర అనారోగ్య సమస్యలు చుట్టుముడతాయి.

**శారీరక శ్రమ :** ఒకే చోట ఎక్కువ గంటలు కూర్చొని ఉండటం వల్ల మెదడు స్తబ్దుగా మారి పోతుంది. ఒత్తిడి పెరుగుతుంది. వీటిని ఆపాలంటే రోజూ తప్పనిసరిగా ఓ అరగంట యోగా లేదా వ్యాయామం చేయాలి. దీంతో మెదడు ప్రశాంతంగా, ఆరోగ్యంగా ఉంటుంది. మెదడు కణాలు ఆరోగ్యంగా ఉన్నప్పుడు అది చక్కగా పనిచేస్తుంది.

**నిద్రలేమి:** రాత్రి నిద్ర పోయాక మన శరీరం మరమ్మతులు చేసుకుంటుదని నిపుణులు చెబుతారు. దీంతో తర్వాత రోజు మెదడు బాగా పని చేస్తుంది. ఆందోళనలు తగ్గుతాయి. నిద్రలేమితో వ్యక్తులు అలసిపోతారు. బలహీనపడతారు. రోజంతా నిరుత్సాహంగా ఉంటారు. చేసే పనిపై శ్రద్ధ పెట్టలేరు. అంతేకాదు నిద్రలేమి వల్ల మెదడు, గుండెకు సంబంధించిన జబ్బులు వస్తాయి. కాబట్టి రోజుకు ఏడెనిమిది గంటలు నిద్ర పోవాల్సిందే. ❑

# అందరికీ పోషకాహారం కోసం..



అయిదంకెల జీతాన్ని కాదనుకొని పల్లె బాట పట్టారామె. వందల రకాల సేంద్రియ విత్తనాలను రైతుల నుంచి సేకరించి, దేశవ్యాప్తంగా పంపిణీ చేస్తున్నారు. మహిళా సాధికారతను కల్పించడంతోపాటు 'అందరికీ పోషకాహారమనే పిలుపునిస్తున్న సౌమ్య బాలసుబ్రమణ్యం స్ఫూర్తి తెలుసుకుందాం...

పొలంగట్లపై నాన్న వేలు పట్టుకొని నడిచిన సౌమ్యకు వ్యవసాయమంటే ఎంతో ప్రేమ. తమిళనాడులోని ఈ రోడ్‌కు చెందిన వ్యవసాయ కుటుంబంలో పుట్టారీమె. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో ఇంజినీరింగ్ చేసి, టీసిఎస్‌లో కొలువు సాధించారు. ఉద్యోగరీత్యా రాష్ట్రేతర ప్రాంతాల్లో పర్యటిస్తున్నప్పుడు మనసుకిష్టమైనది చేయాలని పించిందీమెకు.

**ఆశ్చర్యంగా...** టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ (టిస్)లో కోర్సు చేయానలుకున్నా అంటారీమె. టిసిఎప్‌లో 2017లో రాజీనామా చేసి, ముంబయిలో రెండేళ్ల కోర్సు మాస్టర్స్ ఇన్ సోషల్‌వర్క్‌లో చేరా. దీంతో మహారాష్ట్రలోని గిరిజన గ్రామీణ మహిళలపై అధ్యయనం చేసే అవకాశం దొరికింది. ఉత్తరాఖండ్‌లోని హిమాలయన్ ఎన్విరాన్‌మెంటల్ రిసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్ ద్వారా స్థానిక మహిళా రైతుల వ్యవసాయ విధానాల్ని, గ్రామీణ సంఘాల పనితీరును పరిశీలించేవాన్ని మగవాళ్లంతా ఉపాధి కోసం పట్టణాలకు వెళితే, ఇల్లు వ్యవసాయాన్ని మహిళలే చూస్తారు. సేద్యంలో వారి నైపుణ్యాలు ఆశ్చర్యపరిచేవి. 58 రకాల కిడ్నీ బీన్స్ సహా ఎన్నో కూరగాయలను పండించేవారు. అప్పుడే అమెరికాలో నిర్వహించిన 'ఆర్గానిక్ సీడ్ గ్రోవర్స్' సదస్సులో ప్రసంగించే అవకాశం దొరికింది' అంటారు సౌమ్య.



**సొంతంగా...** ప్రయోగాత్మకంగా ఓసారి సౌమ్య నాటిన పింటో రకం బీన్స్ విత్తనాలు ఆరోగ్యంగా పెరిగి కాయలు కాశాయి. 'సేంద్రియ పద్ధతిలో పండించిన ఆ కాయల నుంచి తీసిన విత్తనాలు నాణ్యమైనవి. చాలామంది నకిలీవాటినే ఎందుకు తెస్తున్నారని ఆలోచించా. రైతుల ప్రాణాలకే ముప్పు తెస్తున్న ఈ విధానాన్ని మార్చాలనిపించింది. దాంతో అక్కడ నాణ్యమైన విత్తనాల సేకరణ చేపట్టి, ఏడాదిలోపే ఈరోడ్‌కెళ్లి హెల్పింగ్ ఆఫ్ ఆప్రెస్స్‌డ్ జనరేషన్ ఆఫ్ అగ్రికల్చరిస్ట్ (హూగా) సీడ్ కీపర్స్' ప్రారంభించా. జన్యుపరంగా విత్తనాల మార్పిడి చేస్తే, పంట తర్వాత వాటిని తిరిగి వినియోగించడం కుదరదు. ఇదే నాణ్యమైన విత్తనాలను కనుమరుగు చేస్తోంది. రైతులకు మంచి విత్తనాలు అందితేనే, వారు పండించే కూరగాయలు అందరికీ ఆరోగ్యా నిస్తాయి. ఈ ఆలోచనతో నాణ్య మైన విత్తనాల సేకరణ వాటి, సంరక్షణ లక్ష్యంగా పెట్టు కొన్నా. రైతులందరినీ హూగాతో కలిసేలా చేశా అని వివరించారు. ❑

## చెలి చిట్కా

కూరలు కోసే కత్తిని కాసేపు వేడినీళ్లలో ముంచి తీయండి. మీ పని సులువవుతుంది.

# రిఫ్రిజిరేటర్ శుభ్రమిలా..



వేడిని భరించడానికి మనకు గుర్తొచ్చేది చల్లని పదార్థాలు.. వాటిని ఉంచే రిఫ్రిజిరేటరే కదూ! కానీ దాన్ని శుభ్రం చేయడమే పెద్ద పనిలా తోస్తుంది. ఈ చిట్కాలను పాటించండి. పని తేలిక అవుతుంది.

**వంటసోడా..** ట్రేలు, అరలు అన్ని తొలగించాక కప్పు నీటిలో చెంచాడు వంటసోడాను కలపండి. మరకల్ని శుభ్రం చేయడానికి ఇది ఉపయోగపడుతుంది. చిన్న బ్రష్‌ను ఉపయోగిస్తే మూలలూ సులభంగా శుభ్రం చేసేయొచ్చు. లేదా వేడినీళ్లలో టిష్యూలను ఉంచి వాటిని మరకలు, ఫుడ్ కలర్స్ అటుకున్న చోట అతికిస్తే అవి సులభంగా తొలగిపోతాయి. ట్రేలు, అరలు శుభ్రం చేసేటప్పుడూ ఇలానే చేస్తే సరి.

**వెనిలా ఎసెన్స్..** ఆహారం నిల్వ ఉండటం వల్ల వచ్చే వాసనలు పోవాలంటే వెనిలా ఎసెన్స్‌లో దూది ఉండల్ని ముంచి ఫ్రిజ్ అరల మూలల్లో ఉంచండి. ఎలాంటి దుర్వాసనలైనా పోతాయి. వేడి నీళ్లలో కాస్త బ్లీచ్ వేసి తుడిచినా రిఫ్రిజిరేటర్‌ను తేలికగా శుభ్రం అవుతుంది. ❑

# ముప్పైలోనే జాగ్రత్త



కొంత మహిళలకు ముప్పై ఏళ్లు. అంతలోనే కాళ్ల నొప్పులు. చిన్న పని చేసినా చేతి ఎముకల్లో నొప్పి మొదలు. అరకిలోమీటరు నడవడానికి కూడా కాళ్లు సహకరించడం లేదు. అయితే ముప్పై దాటినప్పటినుంచే మహిళల్లో ఎముకలు బలంగా ఉండటానికి స్వీయ జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు నిపుణులు. లేదంటే మెనోపాజ్ దాకా రాకుండానే ఎముకలు మరింత బలహీనపడతాయంటున్నారు. వారేం సూచిస్తున్నారంటే.

**కూరగాయలు..** ఇంటిల్లిపాదికీ వండిపెట్టి, పిల్లల సంరక్షణలో పడి వారి ఆరోగ్యంపట్ల అలక్ష్యం చేస్తారు చాలామంది మహిళలు. ఇది తీవ్ర ప్రభావం చూపిస్తుంది. ఎన్ని పనులున్నా.. ఆహారం పట్ల అశ్రద్ధ చేయవద్దు. పోషక విలువలు పుష్కలంగా ఉండే కూరగాయలను రోజూ ఆహారంలో ఉండేలా జాగ్రత్తపడాలి. వీటిద్వారా అందే క్యాల్షియం ఎముక సాంద్రతను పెంచు తుంది. వయసు పైబడినప్పుడు వచ్చే ఆస్టియోపొరోసిస్ వంటి అనారోగ్యాలు రాకుండా రక్షిస్తాయి. బ్రొకోలీ, క్యాబేజీ వంటి ఆకుపచ్చని కూరగాయలు, ఆకుకూరలు ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతాయి. సి విటమిన్,యాంటీ ఆక్సిడెంట్స్ ఉండే పండ్లు ఎంచుకోవాలి.

**వ్యాయామంతో..** యుక్తవయసు నుంచి చేసే వ్యాయామాలు ఎముకలను బలోపేతం చేస్తాయి. ఎముకల సాంద్రతను పెంచి ఆరోగ్యాన్ని పరిరక్షిస్తాయి. అరగంట నడక, స్కిప్పింగ్, మెట్లు ఎక్కడం, దిగడం సహా చిన్నచిన్న బరువులెత్తే వ్యాయామాలు చేస్తూంటే ఏ వయసులోనైనా ఆరోగ్యంగా అడుగులెయొచ్చు.

**ప్రొటీన్లు..** ఎముకలకు అందే క్యాల్షియం తయారీలో 50 శాతం ప్రొటీన్లదే. ఇందుకోసం పాల ఉత్పత్తులు, గింజ ధాన్యాలు వంటి ఆహారాన్ని తీసుకోవడం తప్పనిసరి. 30 ఏళ్లు నిండిన మహిళలు రోజూ 86-100 గ్రాముల ప్రొటీన్‌ను తీసుకుంటే మంచిది. అలాగే డి,కె విటమిన్లున్న ఆహారాన్ని ఎంపిక చేసుకోవాలి. తగినన్ని క్యాలరీలు ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. లేదంటే జీవక్రియులు సమతుల్యం కావు. దీంతోపాటు బరువు పెరగకుండా జాగ్రత్తలు తీసుకుంటే మెనోపాజ్ లోనూ ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి. ❑

# పండు పండుకో కట్టర్ !











మామిడి, పుచ్చకాయ, తర్బూజా, యాపిల్.. వంటి పండ్లను కట్ చేయడానికి ఆయా పండ్ల ఆకృతుల్లో ఉన్న కట్టర్స్ మార్కెట్లో దొరుకుతున్నాయి. వాటిని పండుపై ఉంచి.. బలంగా కిందికి ప్రెస్ చేయడం వల్ల.. వాటికి ఉండే పదునైన బ్లేడ్స్ పండును సమాన భాగాలుగా కట్ చేస్తాయి. ఇక ఫ్రూట్ సలాడ్, కేక్స్, ఐస్‌క్రీమ్స్ తయారీలో అరటి పండును ముక్కలుగా చేసి ఉపయోగిస్తాం. దీనికి బనానా స్లైసర్ చక్కగా ఉపయోగ పడుతుంది. ఇవన్నీ పండుపై పెట్టి ఒక్కసారి ప్రెస్ చేస్తే చాలు.. శ్రమ లేకుండా చిటికెలో పండును ముక్కలుగా కట్ చేయచ్చు.













# బంధాలు దూరమవుతున్నాయా?

వ్యక్తిగతంగా అయినా సరే, వృత్తి ఉద్యోగాల్లో అయినా సరే- మనిషి మనుగడకు మూలం ఇతరులతో ఉండే సంబంధబాంధవ్యాలే. ఒకరకంగా మన ఉన్నతికి కూడా ఇవే కారణమవుతాయి. అయితే-నిత్య జీవితంలో మనం ఇతరులతో బంధాలను దృఢపరచుకోవడానికి ఎంతవరకు ప్రయత్నిస్తున్నామంటే సందేహమే. ఈ క్రమంలో వ్యక్తిగతంగా కొన్ని ప్రవర్తనా పరమైన లోపాలు, అలవాట్లు కూడా బంధాలు విచ్ఛిన్నానికి కారణమవుతాయి. మరి ఇతరులతో బంధాలను బలపరచుకోవడానికి మన వంతుగా ఎలాంటి అలవాట్లను దూరం చేసుకోవాలో తెలుసుందామా..

**ఆ కోపాన్ని చూపించద్దు..** ఇద్దరి అభిప్రాయాలు కలవడం అన్ని సందర్భాల్లో సాధ్యం కాకపోవచ్చు. దాంతో వారి మధ్య భేదాభిప్రాయాలు రావడం సహజమే. అయితే చాలామంది దానిని



వ్యక్తిగతంగా తీసుకుంటారు. దాంతో అవతలి వ్యక్తిపై కోపం వ్యక్తం చేస్తుంటారు. ఇది ఏ మాత్రం మంచిది కాదు. దీనివల్ల తాత్కాలికంగా విజయం సాధించినా అవతలి వ్యక్తితో ఉన్న సంబంధం దూరమయ్యే అవకాశం ఉంటుంది. కాబట్టి, ఎదుటి వ్యక్తి అభిప్రాయం నచ్చకపోతే మౌనంగా ఉండాలి తప్ప, దానిని అవతలి వ్యక్తిపై చూపించడం, వ్యకితగతంగా తీసుకోవడం మంచిది కాదంటున్నారు నిపుణులు.

**పంతం నీదా? నాదా?** తన మాటే నెగ్గాలనే స్వభావం ఉన్న వారిని మనం చాలామందినే చూస్తుంటాం. ఇలాంటి వారు ఎవరితో మాట్లాడినా తమదే పైచేయి కావాలని చూస్తుంటారు. పంతానికి పోయి అవతలి వ్యక్తికి ఎలాంటి అవకాశం ఇవ్వరు. ఇలాంటి ధోరణి వల్ల తాత్కాలికంగా ఆనందం పొందవచ్చు. కానీ దీర్ఘకాలంలో ఇతరులతో ఉన్న సంబంధాలు దూరమయ్యే అవకాశం ఉంటుంది.

**వ్యతిరేక ఆలోచనలొద్దు..** బంధాలు దూరం కావడానికి ఇతరులతో మాట్లాడే విధానం ఒక్కటే కారణం కాదు. మనకు మనం ఏ విధంగా ప్రవర్తిస్తు న్నామో కూడా ముఖ్యమే. కొంతమంది మదిలో ఎప్పుడూ వ్యతిరేక ఆలోచనలే ఉంటాయి. వారు ఏ విషయాన్నైనా ప్రతికూల ధోరణితోనే ఆలోచిస్తుంటారు. ఇలాంటి వారితో ఇతరులు సన్నిహితంగా ఉన్నా కొంత కాలానికి ఆ వ్యతిరేక ధోరణి వల్ల వారిని దూరం పెట్టే అవకాశం ఉంటుంది. దానివల్ల ఇతరులతో సంబంధాలు దూరమవడమే కాకుండా తమకి తాము మానసిక సమస్యలను కొని తెచ్చుకునే అవకాశమూ లేకపోలేదు.

**అలా చేయకండి..** చాలామంది తమ పరిమితులను అవకాశాలను మర్చిపోయి ఇతరులతో పోల్చుకుంటారు. దీనివల్ల వ్యతిరేక ఆలోచనలు వస్తుంటాయి. ఫలితంగా ఒత్తిడి, ఆందోళన వంటి మానసిక సమస్యలకు గురవుతుంటారు. దాంతో ఆ బాధను కొంతమంది ఇతరులపై చూపిస్తుంటారు. ఇది ఏ మాత్రం మంచిది కాదు. ఇది మీకు వ్యక్తిగతంగా నష్టం చేకూర్చడమే కాకుండా ఇతరులతో ఉండే సంబంధాలను కూడా దూరం చేస్తుంది. ❑

# దైవ మార్గం

దైవ మార్గం ఉన్నతమైంది. ప్రతి ఒక్కరూ దైవ మార్గంలో సాగిపోవాలని కోరుకుంటారు. ఆధ్యాత్మికంలో దైవం అతి సున్నితమైనది. దైవ మార్గంలో సాగాలంటే అనన్యభక్తి అవసరం. సజ్జనులు ఇంటువంటి మార్గాన్ని కోరుకుంటాం. అయితే అందరికీ ఇది సాధ్యం కాకపోవచ్చు కొందరు మేము ఎన్నో దానాలు చేశాం. మకు కచ్చితంగా దేవుడు కనిపిస్తాడు. ఆయన మార్గం మాకు చూపిస్తాడు అని అంటువుంటారు. ఇది తప్ప దానాలు చేసినంత మాత్రం దైవ మార్గం అలవడదు. మన బుద్ధి మంచిదై ఉండాలి. మంచి చేస్తే దైవ మార్గం పోవచ్చు అనుకుంటారు. అయితే ఆ మంచిలో ఎవరికీ మంచి జరుగుతుందో తెలుసుకోవాలి. దైవ మార్గం రావాలంటే హృదయ పరివర్తనం ఉండాలి. మనసు శుద్ధిగా ఉండాలి. నువ్వు రోజుపూజ చేసినా నీకు దైవ మార్గం అలవడదు. మన బుద్ధి మంచిదై ఉండాలి. మంచి చేస్తే దైవ మార్గం పోవచ్చు. అనుకుంటారు. అయితే ఆ మంచిలో ఎవరికీ మంచి జరుగుతుందో తెలుసుకోవాలి. దైవ మార్గం రావాలంటే హృదయ పరివర్తనం ఉండాలి. మనసు శుద్ధిగా ఉండాలి. నువ్వు రోజు పూజ చేసినా నీకు దైవ మార్గం అలవడలేదు అనుకుంటే అది నీ తప్పు పూజలో తప్పుకాదు. నువ్వు చేసే క్రియలలోనే తప్పంతా ఉంది. భగవంతునికి పూజ చేసే బ్రాహ్మణుడు దైవంతో సమానం అంటారు. అయితే అందరూ కాదు. ప్రతి రోజు దేవుణ్ణి అర్పించే బ్రాహ్మణుడు దైవంతో సమానం అంటారు. అయితే అందరూ కాదు. ప్రతి రోజు దేవుణ్ణి అర్పించే బ్రాహ్మణుడు శుద్ధి కలవాడై ఉండాలి. అర్చనలు పవిత్రంగా చేయాలి. దుడుకు తనం పనికి రాదు. చిరునవ్వుతో ప్రతి భక్తుని పలకరించాలి. వారు ఇచ్చే కానుకల మీద దృష్టి ఉండకూడదు. అలా వారికీ దైవ మార్గం అలవడుతుంది. సాధారణ వ్యక్తులు, ధనవతులు ఈ విషయంలో మేమే దైవ మార్గం ద్వారా స్వర్గం చేరుకుంటామని చెబుతువుంటారు. వీళ్లల్లో ధనవంతులే అధికం. సాధారణ వ్యక్తులలో ఉండే లక్షణాలు వీరిలో ఉండవు. కనుక ఎప్పటికి దైవ అనుగ్రహం దక్కదు డబ్బు, అహంకారం, గర్వం వీటిని ఎవరైతే వదులుతారో అటువంటి వారికీ చాలా సులభంగా దైవ మార్గం అలవడుతుంది. చాలామంది అహంకారం, గర్వం వదులుతారేమెకాని డబ్బు పై ఆపేక్షపోదు. డబ్బు కావాల్సిందే అయితే డబ్బే జీవితం అనుకోరాదు. ఉన్నంతలో ఖర్చు పెట్టు, సంతోషంగా ఉండు నిజాయితీగా జీవితం సాగిస్తే దైవ మార్గం సిద్ధిస్తుంది.

- కనుమ ఎల్లారెడ్డి



ఆధ్యాత్మికం

# ఇంగువతో కొండంత ప్రయోజనం



ఇంగువ ఘుమఘుమలులేని తాలింపుకి విలువేముంటుంది? ఆ సువాసన మాత్రమేనా? పోషకాల విషయంలోనూ వంటల్లో ఇంగువది కీలక పాత్ర.

.కార్బోహైడ్రేట్‌లు, పీచు, పొటాషియం, కాల్షియం, వంటి పోషకాలుండటంతోపాటు చర్మ ఆరోగ్యానికి సహకరించే నూనెలు ఇందులో పుష్కలంగా ఉన్నాయి. అజీర్తి శ్వాసకోశ సమస్యలు.బిపి, నెలసరి సమస్యలకు ఇంగువ చక్కని పరిష్కారం, ఉబకాయం రాకుండా చూస్తుంది.

- మనసు బాగోలేనప్పుడు ఇంగువ వేసిన వంటకాలు తింటే మూడ్ మారుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. రక్తహీనతనివారించి ఏకాగ్రతను పెంచుతుంది. అలసటను తగ్గిస్తుంది. ఒత్తిడి లేకుండా చేస్తుంది.
- . ఎముకలు, దంతాల ఆరోగ్యాని కాపాడుతుంది. నలభై దాటిన మహిళల్లో ఎముకలు బలహీనం అవుతుంటాయి. అటువంటి వారికి ఇంగువ మంచి ఉపశమనం ఇస్తుంది.
- ఆస్తమా, బ్రాంకైటిస్, న్యుమోనియా, దగ్గు, జలుబు వంటి శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది.
- మహిళల్లో ప్రొజెస్టెరాన్ హార్మోన్‌ని ఉత్తత్తి చేసి ప్రసవ సమయంలో అధిక రక్తస్రావం కాకుండా తగ్గిస్తుంది. నెలసరి క్రమం తప్పకుండా చేసి, నొప్పిని అదుపు చేస్తుంది.
- గోరు వెచ్చని నీటిలో కొన్ని చుక్కల ఇంగువ నూనె వేసి, పుక్కిలిస్తే దానిలోని యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ సెప్టిక్ గుణాలు దంత క్షయం, చిగుల్ల ఇన్ఫెక్షన్, రక్తస్రావం, నోటి దుర్వాసన రాకుండా చూస్తాయి.

ఈ ప్రయోజనాలని అందుకోవడం కోసం ఇంగువతో చేసిన హింగ్ పెడాని కొన్ని ప్రాంతాల్లో ఇష్టంగా తింటారు. ❑

## అక్కులపేట తోటల్లో పేకాట శిబిరాలు!

**ఆమదాలవలస, జూలై 9 ప్రభాతవార్త**

ఆమదాలవలస మండలంలో అక్కులపేట తోటల్లో భారీ ఎత్తున పేకాట శిబిరాలు నిర్వహిస్తున్నట్లు పరిసర ప్రాంత ప్రజలు అంటున్నారు. మధ్యాహ్నం 2 గంటల తర్వాత బొడ్డేపల్లిపేట జంక్షన్ నుంచి అక్కులపేట మీదుగా మండాది వరకు పాలకొండ రోడ్డుకు ఆనించి కారులు, వాహనాలు, పార్కింగ్ చేసి అక్కడ నుంచి ఇతర ప్రాంతాలకు పేకాట ఆడుతున్న బాధితులను ఆటోల ఉగండా ఆయా పేకాట శిబిరాలకు తరలిస్తున్నట్లు పరిసర ప్రాంతాల ప్రజలు చెబుతున్నారు. గత రెండు నెలల నుంచి ఈ జూదం భారీ ఎత్తున జరుగుతున్నట్లు జూదంలో డబ్బులు పోగొట్టుకున్న బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ పేకాట ఆడిస్తున్న పేకాట నిర్వాహకులు రోజుకు రూ.500 చొప్పున ఇచ్చి ఈ రోడ్డు గుండా ఎవరైనా పోలీసులు, ఇతర సిబ్బంది వస్తే వెంటనే తెలియజేయడానికి ముగ్గురు సిబ్బందిని సమాచారం నిమిత్తం ఉంచుతుతున్నారు. ఈ పేకాట శిబిరాలు అక్కులపేట, జగ్గుశాస్త్రులపేట, సంత కొంతవలస, తాళ్లవలస తోటల్లో ఈ నిర్వాహకులు జిల్లాల నుంచి వచ్చిన పేకాట ఆడిన వారిని ముందుగా సెల్‌ఫోన్ ద్వారా సమాచారం అందించి ఇక్కడకు తెప్పిస్తున్నట్లు సమాచారం. ఈ వ్యవహారం అంతా సంబంధిత అధికారులకు తెలిసినప్పటికి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు ఇక్కడ జరుగుతున్న పేకాట శిబిరాలపై ఉక్కుపాదం మోపాలని పరిసర ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## మొక్కలు నాటే కార్యక్రమంలో యువజన సంఘ సభ్యులు

**సోంపేట, జూలై 9 ప్రభాతవార్త:**




మండలం ఎర్రముక్కాం గ్రామంలో మిషన్ లైఫ్ ప్రోగ్రాంలో భాగంగా ఆదివారం నేతాజీ యువజన సంఘం ప్రెసిడెంట్ డి.నవీన్, కార్యదర్శి పి.వాసు, కోశాధికారి జి.జీవన్ ఆధ్వర్యంలో సభ్యులు రహదారికి ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు మొక్కలు నాటడాన్ని ప్రతి పౌరుడు తన సామాజిక బాధ్యతగా భావించాలని, మానవాళి మనుగడ పచ్చదనం పరిఢవిల్లితేనే సాధ్యమవుతుందన్న విషయాన్ని బాధ్యత గల పౌరులందరూ గ్రహించాలని యువత కోరారు. కార్యక్రమంలో సంఘ సభ్యులతో పాటు సిరిమామిడి సర్పంచ్ ప్రతినిధి బి.కామేశ్వరరావు, ఎంపిటీసీ ప్రతినిధి పి.కూర్మారావు, రిటైర్డ్ బిఎస్ఎఫ్ ఉద్యోగస్తులు ఎ.రాజారావు, గ్రామపెద్దలు పాల్గొని మొక్కలు నాటారు.

## బొత్సకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సువ్వారి, కోట

**ఆమదాలవలస, జూలై 9 ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖామంత్రి, అల్లూరిసీతారామరాజు, మన్యం పార్వతీపురం, శ్రీకాకుళం జిల్లాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రాంతీయ సమన్వయకర్త బొత్స సత్యన్నారాయణను ఆమదాలవలస నియోజకవర్గం సీనియర్ నాయకులు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సువ్వారి గాంధీ, ఆమదాలవలస నియోజకవర్గ సీనియర్ నాయకులు కోట గోవిందరావు, యువ నాయకులు కోట జశ్వంత్‌లు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొందూరు మేజర్ పంచాయతీ ఎక్స్ సర్పంచ్, ఎక్స్ ఎంపీటీసీ కోరుకొండ సాయికుమార్, పొందూరు మండలం సీనియర్ నాయకులు, రాపాక ఎక్స్ ఎంపీటీసీ పోతురాజు సూర్యారావు, కనిమెట్ట ఎక్స్ సర్పంచ్ యతిరాజుల జగన్నాథం, కొంచాడ ఎంపీటీసీ పెయ్యల సాయికృష్ణప్రసాద్, చింతాడ శివకుమార్, పైడి విజయ రమణారావు, ముల్లు ధర్మారావు, కోరాడ శ్రీనివాసరావు, కోరాడ సూర్యారావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీలమణి దుర్గ అమ్మవారి దేవస్థానంలో శాకాంబరిదేవి ఉత్సవాలు

**పాతపట్నం, జూలై 9 ప్రభాతవార్త**



ఆషాడమాసం సందర్భంగా శ్రీనీలమణి దుర్గ అమ్మవారి దేవస్థానంలో శాకాంబరిదేవి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమైనట్లు కార్యనిర్వాహణాధికారి (గ్రేడ్1) టి.వాసుదేవరావు, ఆలయ కమిటీ చైర్మన్ నూలు ఈశ్వరావు, ఆలయ అర్చకులు బ్రహ్మజీ జి.సంతోష్‌కుమారాచార్యులు, తోలాపు సంతోష్‌కుమార్ ఆచారి, కమిటీ సభ్యులు పడ్డ నేతాజీ, సవిరిగాన కృష్ణారావులు తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవారికి విశేష అర్చనలు, మహా బాలభోగ నివేదనలు, నక్షత్ర హారతి, నీరాజన మంత్ర పుష్పములు, వేద స్వస్తి జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, దేవస్థాన సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## మందసలో భవిష్యత్తు భరోసా

**మందస, జూలై 9 ప్రభాతవార్త**



సిరిపురం గ్రామపంచాయతీ సిరిపురం మహాదేవిపురం, సంతతోట గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు భావన దుర్యోధన ఆధ్వర్యంలో భవిష్యత్తుకు భరోసా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో వ్యవస్థలన్నీ నాశనం అయ్యాయని, కొత్త పరిశ్రమలు రాకపోగా ఉన్న పరిశ్రమలు వేరే రాష్ట్రాలకు తరలించారని మళ్లీ ఈ రాష్ట్రం బాగుపడాలన్న యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు రావాలన్నా చంద్రబాబునాయుడు లాంటి సమర్థుడైన నాయకుడిని ముఖ్యమంత్రిగా చేయాలని, పలాసనియోజకవర్గ తెలుగుదేశంపార్టీ అభ్యర్థి గౌతు శిరీషను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలాగే మహానాడు వేదికగా చంద్రబాబునాయుడు విడుదల చేసిన మేనిఫెస్టోలోని సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి రాజాన ఝాన్సీ, వర్కింగ్ ప్రెసిడెంట్ రట్టి లింగరాజు, మండల ప్రధాన కార్యదర్శి లబ్బ రుద్రయ్య, సాలిన మాధవరావు, ముదుముంచి నవీన్‌కుమార్, ముంజేటి చంద్రశేఖర్, బేసి ఈశ్వరరావు, బచ్చల కేశవరావు, బత్తిన తారకేశ్వరరావు, తలగాన రాజశేఖర్, తెంబూరు కృష్ణారావు, బోర వాసిరెడ్డి, కొర్రాయి సూరి, తామాడ ధర్మారావు, దున్న ఓంకార్, బచ్చల ఈశ్వరి, కొల్లాన కుమారి, గొరాయి లోకేశ్వరి, గొరాయి లక్ష్మీభాయి, అగ్గున్న మహాలక్ష్మి, బచ్చల రూప తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో జరిగిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్న సిరిపురం తేజేశ్వరరావు

**కొత్తూరు, జూలై 9 ప్రభాతవార్త**



పాతపట్నం నియోజకవర్గ నేత, ప్రముఖ విద్యావేత్త సిరిపురం తేజేశ్వరరావు ఆదివారం మండలంలో ముమ్మరంగా పలు కుటుంబాలను పరామర్శించారు. ఈ మేరకు ఇటీవల కొత్తూరు మండలం మదనాపురానికి చెందిన గెల్లంకి గోపాల్ నాటుబండితో వంశధార నది నుంచి ఇసుక తెస్తూ పిడుగుపాటుకు గురై అకాలమరణ వార్త తెలుసుకున్న సిరిపురం గ్రామానికి చేరుకుని మృతుని కుటుంబాన్ని కలిసి జరిగిన ఘటనపై విచారాన్ని వ్యక్తం చేసి ఆకుటుంబానికి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. అంతకంటే ముందు ఇదే మండలానికి చెందిన గురండి గ్రామంలో మీసాల రాజారావు సంధ్యారాణి దంపతుల కుమార్తె కుమార్తి ఝాన్సీ రజస్వల మహోత్సవ కార్యక్రమానికి హాజరై చిన్నారికి తన ఆశీర్వచనాలు అందించారు. ఆయనతో పాటు సర్పంచ్ సింహాద్రినాయుడు, వమ్మరవెల్లి శ్రీను, అంతరగొద్దు రాఘవరావు, వైసీపీ పాతపట్నం మండల సలహాదారు మొర్రి గణపతిరావు, తూలుగు కృష్ణ, పునుకు సూర్యనారాయణ, సర్పంచ్ కొంచాడ వెంకటరమణ, గెల్లంకి ఉపేంద్ర, గెల్లంకి జనార్ధన, గెల్లంకి మన్మథ, గెల్లంకి శ్రావణి, గెల్లంకి వాణి, కొంచాడ లోకనాథం, సిరిపురం మిత్రబృంద సభ్యులు పాల్గొన్నారు.

## వేట చేస్తూ మత్స్యకారుడు మృతి

**కవిటి, జూలై 9 ప్రభాతవార్త**

మండలం కపాసుకుద్ది గ్రామానికి చెందిన బడే ఢిల్లేసు(40) అనే మత్స్యకారుడు అలల తాకిడి గురై బోల్తా పడిన బోటు సంఘటనలో మృతి చెందాడు. మండలం కపాసుకుద్ది గ్రామానికి చెందిన బడే ఢిల్లేసు ఆదివారం వేకువజామున మరో నలుగురు మత్స్యకారులతో మరపడవలో వేటకు వెళ్లాడు. అలల తాకిడికి బోటు బోల్తా పడడంతో బడే ఢిల్లేసు బోటు కింద చిక్కుకున్నాడు. కొద్ది సమయానికే ఆయన మరణించాడు. బోటు బోల్తా సంఘటనలో బోటులో ఉన్న మరో నలుగురు యువకులు సురక్షితంగా ఒడ్డుకు చేరారు. మృతి చెందిన బడే ఢిల్లేసు భార్యతిరుపతమ్మతో పాటు ఒక కుమారుడు, ఒక కుమార్తె కలరు. బడే ఢిల్లేసు మృతితో సిహెచ్ కపాసుకుద్ది గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. భర్త మరణంతో కుటుంబాన్ని పోషించే దిక్కు లేదంటూ భార్య, కుటుంబ సభ్యులు భోరున విలపిస్తున్నారు.

## ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఘనంగా సన్మానించిన సిరిపురం

**కొత్తూరు, జూలై 9 ప్రభాతవార్త**



కొత్తూరు మండలం బమ్మిడి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బొడ్డేపల్లి రామకృష్ణ కుమార్తె బొడ్డేపల్లి ఉదిత ఇటీవల విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో 147వ ర్యాంక్, ఎస్సీ కేటగిరిలో ఉదిత 99.37 శాతం మార్కులు, అలాగే రోణంకి రాజారావు కుమారుడు రోణంకి భాను ప్రకాశరావు ప్రాథమికస్థాయిలో జవహర్ నవోదయ పరీక్షలో ఉత్తమ ఉత్తీర్ణత సాధించిన సంగతి పాఠకులకు విధితమే. విషయాన్ని తెలుసుకున్న పాతపట్నం నియోజకవర్గ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు ఆయా విద్యార్థుల ప్రతిభను గుర్తించి ఆయా విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి అభినందించి ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పుష్పగుచ్ఛాలు ఇచ్చి ఘనంగా దుశ్శాలువతో సన్మానించారు. భవిష్యత్తులో కూడా విద్యార్థులు ఉన్నత చదువులు చదివి మరింత ఎత్తుకు ఎదగాలని సిరిపురం ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆయన వెంట బమ్మిడి సర్పంచ్ ప్రతినిధి వంబరవెల్లి సూర్యనారాయణ, వంబరువెల్లి శ్రీను, శిరసువాడ మాజీ సర్పంచ్ గుడివాడ రామారావు, రిటైర్డ్ ఎంఈఓ బొడ్డేపల్లి శ్రీనివాసరావు, కె.క్రాంతికుమార్, తూలుగు కృష్ణ, పునుకు సూర్య, సిరిపురం మిత్రబృంద సభ్యులు ఉన్నారు.

## విద్యాశాఖామంత్రి బొత్సకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన లోతుగెడ్డ

**కొత్తూరు, జూలై 9 ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ, శ్రీకాకుళం జిల్లా వైఎస్సార్ సీపీ కోఆర్డినేటర్ బొత్స సత్యన్నారాయణకు పాతపట్నం నియోజకవర్గ నేత కొత్తూరు వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు ఆదివారం తన వర్గానికి చెందిన పలువురు నేతలతో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర విద్యాశాఖా మంత్రి బొత్సకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు వెంట జిల్లా వైఎస్సార్ సీపీ ప్రధాన కార్యదర్శి రేగేటి కన్నయ్యస్వామి, జిల్లా వ్యవసాయ సంఘం మాజీ సలహా సభ్యులు కోయిలాపు సంజీవరావు, టీం జగనన్న పాతపట్నం నియోజకవర్గం సోషల్ మీడియా ఇన్‌చార్జ్ ఇసై ప్రశాంత్‌కుమార్, చోడవరపు గోవిందరావు తదితరులు ఉన్నారు.

## రజకుల సమస్యల పరిష్కారానికి కృషి

### టీడీపీ ఎంఎల్‌సి డి.రామారావు

**పలాస, జూలై 9 ప్రభాతవార్త**



వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి వ్యవస్థలన్నీ నిర్వీర్యం చేసిందని, రాష్ట్రం బాగు పడాలంటే రానున్న ఎన్నికల్లో చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, అందుకు రజక కులస్తులు టీడీపీ పార్టీకి అండగా ఉండాలని టీడీపీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు అన్నారు. పలాస టీడీపీ కార్యాలయం ఆవరణలో ఆదివారం టీడీపీ ఆధ్వర్యంలో రజక సాధికారిత ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ మాట్లాడుతూ రజకుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని, టీడీపీ హయాంలో రజకులకు ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే పదవులతో పాటు 500 మంది రజకులకు రాష్ట్ర, జిల్లాస్థాయిలో వివిధ పదవులు ఇచ్చి రజకులకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారన్నారు. సమర్థవంతమైన నాయకుడు చంద్రబాబు అని, ఆయన హయాంలో రజకుల సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. చంద్రబాబు హయాంలో అప్పు అనేది లేదని, వైకాపా హయాంలో 11 లక్షల కోట్ల అప్పు చేసి ప్రతి వ్యక్తి మీద లక్ష యాభైవేలు అప్పు భారాన్ని మోపిందన్నారు. ప్రజలు దాచుకున్న డబ్బును దోచుకున్న జగన్ వద్దని సమర్థవంతమైన నాయకుడు చంద్రబాబు సిఎంగా చేసుకుందామని పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, గౌతు శిరీషకు రజక కుల సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ గుర్రావుశీల రామకృష్ణ, రాజమండ్రి నారాయణరావు, సాధికారిక కమిటీ జిల్లా అధ్యక్షులు కొవ్వూరు సురేష్, బిసి సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పాడ పాండురంగారావు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.విఠల్‌రావు, పట్టణ అధ్యక్షులు బడ్డ నాగరాజు, మనోజ్‌కుమార్, బాబూరావు, శంకరరావు, లక్ష్మయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువు గట్టుపేట తీరానికి కొట్టుకొచ్చిన మృతదేహం

**సంతబొమ్మాళి, జూలై 9 ప్రభాతవార్త**



సంతబొమ్మాళి మండలం చెరువుగట్టుపేట తీరానికి ఆదివారం మృతదేహం కొట్టుకొచ్చింది. స్థానికులు మృతదేహాన్ని గుర్తించి సంతబొమ్మాళి పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఈ ఘటనకు పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం గార మండలం బందరువానిపేట గ్రామానికి చెందిన పుక్కళ్ల లక్ష్మయ్య (57) అనే మత్స్యకారుడుగా గుర్తించారు. ముందురోజు బోటులో వేటకు వెళ్లిన లక్ష్మయ్య సముద్రంలో బోటు ప్రమాదంలో మునిగిపోయి మరుచటి రోజు ఇక్కడ తీరానికి కొట్టుకొచ్చాడని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై మధుసూదనరావు తెలిపారు.

## స్థానికులకు మాత్రమే ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వాలి

### వైసీపీ నాయకుడు తులసీ వరప్రసాద్

**పాతపట్నం, జూలై 9 ప్రభాతవార**



పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో వైసీపీ నియోజకవర్గస్థాయి నాయకులతో కలిసి తులసి వరప్రసాద్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. నియోజకవర్గ పరిధిలో ఐదు మండలాల్లో ఈసారి ఎన్నికల్లో వైసీపీ పార్టీ తరపున స్థానికులకు టిక్కెట్టు ఇచ్చేలా వైసీపీ అధిష్టానం దృష్టికి ఈ నియోజకవర్గం తరపు నుంచి సిఎం జగన్మోహన్‌రెడ్డి వద్ద ప్రస్తావిస్తామని తెలిపారు. ఒక ప్రైవేట్ ఫంక్షన్‌హాలులో స్థానిక ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నియోజకవర్గంలో ఐదు మండలాలకు సంబంధించిన వైసీపీపాలకులు కొంతమందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి వరప్రసాద్ మాట్లాడుతూ ఎక్కడెక్కడ నుంచో ఈ నియోజకవర్గానికి వచ్చి పోటీ చేసి గెలిచి ఈ నియోజకవర్గ సమస్యలు ప్రజల బాగోగులు ఎవరూ పట్టించుకునే నాధుడు లేడని వారి పిఎలు కనీసం పదవ తరగతి నాలెడ్జ్ కూడా లేనటువంటి వారిని ఏర్పాటు చేసుకుని స్థానిక కార్యకర్తలను విస్మరించి పూర్తిగా పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు, ప్రజలకు అన్యాయం జరుగుతుందని ఇక నుంచి అటువంటి వారిని ఈనియోజకవర్గంలో అడుగు పెట్టనివ్వబోమని వైసీపీ పార్టీ తరపున రానున్న ఎన్నికల్లో టిక్కెట్ ఈ ఐదు మండలాల్లో ఏ ఒక్క వ్యక్తి అయినా స్థానికుడైతే మేమందరం కలిసి ప్రజలతో మమేకమై ఆయనకే మా మద్దతు తెలిపి వైసీపీ పార్టీ తరపున గెలిపించుకుంటామని తెలిపారు. ఇదే విషయాన్ని సిఎం జగన్మోహన్‌రెడ్డి వద్ద కూడా ప్రస్తావించడం జరుగుతుందన్నారు. రిటైర్డ్‌డిఎస్పీ నాగేశ్వరరావు, హిరమండలం ఎంపీపీ ప్రతినిధి తూలుగు తిరుపతిరావు, రిటైర్డ్ ఎంపీడీఓ ఆలిండియా తూర్పు కాపు సంక్షేమ సంఘం సెక్రటరీ సలాన చిరంజీవి, విద్యావేత్త ఒలురోతు ధర్మారావు, శ్రీకాకుళం జిల్లా తూర్పు కాపు సంక్షేమ సంఘం అధ్యక్షులు కొయ్యలాపు శ్రీనివాసరావు, కొత్తూరు ఎంపీపీ సవర సావిత్రి, రేగేటి షన్ముఖరావు, మజ్జి భుజంగరావు, ఐదు మండలాల వైసీపీ పాలకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కల్లటలో గడపగడపకు గుడ్‌మార్నింగ్ : ఎమ్మెల్యే రెడ్డి శాంతి

**హిరమండలం, జూలై 9 ప్రభాతవార్త**



పాతపట్నం నియోజకవర్గ శాసన సభ్యులు రెడ్డి శాంతి ఆదివారం ఉదయం మండలంలోని కల్లట గ్రామంలో గడపగడపకు గుడ్‌మార్నింగ్ చెబుతా వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలుతో కలిసి 173వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో సిఎం జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ సిఎంను చేసి ఆశీర్వదించాలని ఇచ్చిన మాటకు కట్టుబడి సిఎం జగన్ అమలు చేస్తున్న నవరత్నాలు పథకాలతో అన్ని వర్గాల వారికి మేలు జరిగిందని తెలిపారు. సిఎం జగన్మోహన్‌రెడ్డి రాజకీయపార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని వైఎస్సార్ సీపీ నాయకులుకు, కార్యకర్తలకు ప్రమేయం లేకుండా సంక్షేమ పథకాలు నేరుగా అర్హులైన వారికి అందజేస్తున్నారని అన్నారు. ప్రజలు కొన్ని సమస్యలు ఎమ్మెల్యేశాంతి దృష్టికి తీసుకురాగా మండల స్థాయి అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే సమస్యలు పరిష్కారం చేశారు. ఎమ్మెల్యే వెంట మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు మీసాల రామకృష్ణ, ఎంఈఓ తూలుగు షన్ముఖరావు, హౌసింగ్ ఎఇ ఈ.మాధవరావు, గేదెల సూర్యం, సర్పంచ్ వి.చిరంజీవి, మీసాల శంకరరావు, వెలమల బాలరాజ్, గోవిందరావు, గుడియా సుధీర్, పొట్నూరు సింహాచలం, సచివాలయ సిబ్బంది, కన్వీనర్లు, గృహసారధులు, వైఎస్సార్‌సీపీ అభిమానులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త
25 Glorious years

## ఈదులవలసలో మొక్కలు నాటుట

**జలుమూరు/పోలాకి, జూలై 9 ప్రభాతవార్త**



పోలాకి మండలంలోని ఈదులవలస గ్రామంలో నేచర్‌సేవ్ సొసైటీ ఆధ్వర్యంలో తూర్పు కాపు డైరెక్టర్ లుకలాపు రంజిత్‌కుమార్ మొక్కలు నాటారు. పర్యావరణంను పరిరక్షిద్దాం అనే నినాదానికి ఈ మొక్కలను నాటుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు కోరుకొండ శాంతారావు, ఎన్ని శ్రీధర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర దొంగలు అరెస్ట్

### చాకచక్యంతో పట్టుకున్న పోలీసులు... ఐదుగురికి రివార్డులు

**కంచిలి, జూలై 9 ప్రభాతవార్త**



అంతర్రాష్ట్ర చైన్‌స్నాచింగ్ దొంగలను కంచిలి పోలీసులు చాకచక్యంతో పట్టుకున్నట్లు కాశీబుగ్గ డిఎస్పీ బి.నాగేశ్వరరావు చెప్పారు. ఆదివారం ఉదయం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ గత సంవత్సరం అక్టోబర్ 12న కంచిలి గ్రామానికి చెందిన సాహుకారి వనిత కుమారుడును కంచిలి జెఎంజె స్కూల్‌లో విడిచిపెట్టి ఇంటికి వస్తున్న సమయంలో మాటు వేసి ఒరిస్సా గంజాం జిల్లా దీపభూమికి చెందిన గణేష్‌దాసు, సురళ గ్రామానికి చెందిన శంకర్‌పాత్రో అనే ఇరువురు వనిత మెడలో తులం ముప్పావు పుస్తెలతాడును మోటార్‌బైక్‌పై వస్తూ వెనుక నుంచి లాగి పారిపోయారు. అయితే నిన్న ఉదయం అంపురం గ్రామం వద్ద కంచిలి ఎస్సై ఎస్.బాలరాజు తన సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా వీరిద్దరు తారసపడ్డారు. ఎస్సై బైక్ ఆపినప్పటికి పారిపోతుండగా ఎస్సై బాలరాజుతో పాటు పోలీసులు భుజంగరావు, మాధవరావు, చంద్రయ్య, ప్రసాదరావు, కె.ఈశ్వరరావులు వెంబడించి పట్టుకున్నారు. వీరిద్దరినీ విచారించగా కంచిలితో పాటు ఇచ్ఛాపురం గ్రామంలో 2022 సెప్టెంబర్ 1న యాదం రాధిక మెడలో చైన్ కూడా తస్కరించినట్లు తెలిపారు. వీరిద్దరినీ అరెస్ట్ చేసినట్లు డిఎస్పి విలేకర్ల సమావేశంలో తెలిపారు.

### ఐదుగురు పోలీసులకు రివార్డు

అంతర్రాష్ట్ర చైన్ స్నాచింగ్ దొంగలను చాకచక్యంగా పట్టిన ఐదుగురు కానిస్టేబుళ్లు భుజంగరావు, మాధవరావు, చంద్రయ్య, ప్రసాద్, ఈశ్వరరావులకు ఎస్పి ఆదేశాల మేరకు రివార్డులు అందజేసినట్లు డిఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో సోంపేట సిఐ ఆర్.రవిప్రసాద్, ఎస్సై బాలరాజు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలకు ముందుండాలి




**కంచిలి, జూలై 9 ప్రభాతవార్త**

ప్రతి వ్యక్తి తన జీవిత కాలంలో ఆర్థికంగా గాని, చేతి సహాయం గాని సేవాకార్యక్రమాలు చేస్తే అతని పేరు చిరస్థాయిగా నిలిచి ఉంటుందని రోటరీక్లబ్ గవర్నర్ జిల్లా గవర్నర్ ఆర్.వి.సుబ్బారావు, కంచిలి ఎంపీపీ పైల దేవదాసురెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం మఠంకంచిలి స్మశాన వాటిక అభివృద్ధి కోసం స్థానిక వ్యాపారవేత్త, సేవాతత్పరుడు కొత్తకోట నాగరాజు తన తండ్రి కొత్తకోట సర్వేశ్వరరావు జ్ఞాపకార్థం స్మశానవాటిక అభివృద్ధి కోసం ప్రహారీగోడతో పాటు అందమైన పూలబాటలు శవం దహనపర్చే మండపం కోసం పది లక్షలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాలకు ముందుండాలని అన్నారు. నాగరాజును పలువురు ప్రశంసించారు. కార్యక్రమంలో సోంపేట రోటరీ అధ్యక్షులు దుద్ది శ్రీను, కార్యదర్శి కృష్ణారావు, రోటరీక్లబ్ సభ్యులు కొంచాడ లక్ష్మణరావు, వూనా రజనీకాంత్, ఇప్పిలి ప్రవీణ్‌కుమార్, సోంపేటకు చెందిన రోటరీక్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రమాదానికి గురైన యువకునికి హెల్పింగ్‌హ్యాండ్స్ చేయూత

**కోటబొమ్మాళి, జూలై 9 ప్రభాతవార్త**



కోటబొమ్మాళి గ్రామానికి చెందిన తర్లాన వేణు కొన్నిరోజుల క్రితం పనికి వెళ్తుండగా ప్రమాదానికి గురయ్యాడు. కాలు, చేయి, కాలర్‌బోన్, నరాలు తెగడం వలన కాళ్లు, చేతులు కదలిక కోల్పోయాడు. ఈ విషయం కొంత మంది పెద్దలు కొత్తపేటకు చెందిన హెల్పింగ్‌హ్యాండ్స్ ఆర్గనైజేషన్ సభ్యులకు సమాచారం ఇచ్చారు. వారి పరిస్థితులను పరిశీలించి నెలకు సరిపడా నిత్యావసర సరుకులు 8వేల రూపాయల నగదు అందజేశారు. ఈ విషయం మరికొంత మంది గమనించి వేణుకు చేతనైన సహాయం చేయాలని సభ్యులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ అధ్యక్షుడు కంబాళ్ల అప్పలరాజు, దాసరి కృష్ణవర్ధన్ (కిట్టు), జీరు రామకృష్ణ, పాల్గొన్నారు.

## పవన్‌కళ్యాణ్‌ను ఆదరించాలి

**కోటబొమ్మాళి, జూలై 9 ప్రభాతవార్త**



జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్‌ను ఆదరించాలని టెక్కలి నియోజకవర్గం జనసేన నాయకులు కణితి కిరణ్ కోరారు. ఆదివారం నేను మీ జనసేన కిరణ్ కార్యక్రమంలో భాగంగా 18వ రోజు 17వ పంచాయతీ చిట్టివలస పరిధి చవితిపేట గ్రామంలో 2వ రోజు పర్యటించారు. ఇంటింటికి జనసేన సిద్ధాంతాలను, షన్ముఖవ్యూహం వివరిస్తూ ప్రజలతో మమేకమైన పవన్‌కళ్యాణ్ ఏ ఆశయ సాధన కోసం జనసేన పార్టీని స్థాపించారో ఆ విషయాలను వివరించారు. అలాగే రాబోవు రోజుల్లో పార్టీ గెలుపు ఆవశ్యకతను తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు మరియు నందిగాం మండల అధ్యక్షులు కడియాల చిరంజీవి, టెక్కలి నియోజకవర్గం నాయకులు అట్టాడ శ్రీధర్, ఇలపండ రమేష్, పేడాడ త్రివేణి, లింగూడు కుమారస్వామి, బి.గవరయ్య, ఆబోతు వెంకటరమణ, బాలరాజు, గద్దాయి భాస్కర్, గురయ్య, గణపతి, కౌశిక్, కూర్మాపు శ్రీను, రావివలస రాము, గ్రామ జనసైనికులు అంపోలు విశ్వనాథ్, నంబాళ్ల వెంకి, సతీష్, గోపి, ఎండ షన్ముఖ, తలగాన అప్పన్న, కూన మౌళి, కూన నరేష్, సంపతిరావు షన్ముఖ తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత అదృశ్యం

**కోటబొమ్మాళి, జూలై 9 ప్రభాతవార్త**

మండలంలోని చిన్నసాన గ్రామానికి చెందిన మొదిలి కవిత తన కుమార్తె 8ఏళ్ల దీపిక అదృశ్యమైనట్లు కవిత భర్త పాపయ్య స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే కవిత కుమార్తె దీపికను తీసుకుని ఈ నెల 5న తన కన్నవారైన సంతబొమ్మాళి మండలం మర్రిపాడు వెళ్లి వస్తానని చెప్పి వెళ్లిందని, మూడు రోజులు గడచినా తిరిగి రాకపోవడంతో అత్తవారింటికి వెళ్లి అడగ్గా ఇక్కడకు రాలేదని చెప్పారని సమీప బంధువుల ఇళ్లకు వెళ్లి వెతికినా ఆచూకీ దొరకలేదని దర్యాప్తు చేసి తమకు న్యాయం చేయాలని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో ఆయన పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.




ఆదివారం హుస్సేన్‌సాగర్ వద్ద జరిగిన సెయిలింగ్ వీక్ ముగింపు వేడుకల్లో విజేతలకు ట్రోఫీని అందజేస్తున్న గవర్నర్ తమిళిసై

# సెయిలింగ్ జీవిత పాఠాలు నేర్పుతుంది: గవర్నర్ తమిళిసై

**హైదరాబాద్, జులై 9,ప్రభాతవార్త:** మహిళలు జీవితంలో ఎన్నో సవాళ్ల ఎదుర్కొంటారని ,సెయిలింగ్ అనేది జీవిత పాఠాలు నేర్పుతుందని ఈపోటీల్లో మహిళలు సైతం పోటీపడటం సాధారణ విషయం కాదని తెలంగాణ గవర్నర్ తమిళసై సౌందర రాజన్ అన్నారు. ఈమేరకు ఆదివారం హుస్సేన్‌సాగర్ వద్ద జరిగిన సెయిలింగ్ వీక్ ముగింపు వేడుకలు గవర్నర్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ 'హైదరాబాద్‌లో చాలా అందమైన హుస్సేన్‌సాగర్ లేక్ ఉంది. ఇలాంటి లేక్ చాలా రాష్ట్రాల్లో లేదు.

ఇది హైదరాబాద్‌కు ప్రత్యేకం. ఎంతో మంది ప్రతిభల సెయిలర్స్‌ని హుస్సేన్‌సాగర్ ఇచ్చింది. నీటిలో గాలిని తట్టుకుని పడవ నడపాల్సి ఉంటుంది. అలాగే జీవితంలో కష్టాలను ఎదర్కొని ముందుకు సాగాల్సి వస్తుంది. ఇలాంటి ఈవెంట్ల ద్వారా సెయిలింగ్‌కు ప్రాచుర్యం వస్తుంది. అంతర్జాతీయ స్థాయి సెయిలింగ్ విభాగంలో భారత్‌కి పథకాలు వచ్చాయి. రాబోయే ఆసియా క్రీడలు, ఒలింపిక్ క్రీడల్లో పథకాలు సాధించాలని ఆశిస్తున్నాం. ఇప్పటికే తెలంగాణకి చెందిన మాన్యరెడ్డి ఏషియన్ సెయిలింగ్ లో పోటీపడటం చాలా సంతోషంగా ఉంది "అని గవర్నర్ తమిళసై అన్నారు.

## హైబ్రిడ్ ఆసియాటోర్నీ అయితే
# వరల్డ్‌కప్‌కు మాజట్టు రాదు
## -పాకిస్థాన్ క్రీడలమంత్రి

**కరాచి:** భారత్ వేదికగా ఏడాది చివరిలో జరిగే వన్డేప్రపంచకప్‌లో దాయాది దేశం పాకిస్థాన్ పాల్గొంటుందా లేదా అన్న అంశంపై ఇప్పటికీ అనిశ్చితి కొనసాగుతోంది. పాక్ క్రీడలమంత్రిచేసిన వ్యాఖ్యలు పాక్‌జట్టు రాకపై సందేహాలను పెంచింది. తటస్థ వేదికల్లో ఆసియాకప్ ఆడేందుకు భారత్‌పట్టుబడితే ప్రపంచకప్‌కోసం భారత్‌కు వెళ్లొద్దని బాబర్ నాయకత్వంలోని పాక్‌జట్టుకు మంత్రి సూచించారు. ఆసియాకప్‌ను హైబ్రిడ్ ఫార్మాట్‌లో ఆడేందుకు పాకిస్థాన్‌క్రికెట్‌బోర్డు, ఆసియా క్రికెట్‌మండలి అంగీకారానికి వచ్చిన అనంతరం మంత్రి వ్యాఖ్యలు కొత్త ట్విస్ట్‌కు బాటలువేసాయి.

ఇది నా వ్యక్తిగత అభిప్రాయం అని భారత్ ఆసియా కప్ మ్యాచ్‌లను తటస్థ వేదికలపై ఆడాలని డిమాండ్‌చేస్తే మనం కూడాప్రపంచకప్ మ్యాచ్‌లకోసం భారత్‌కు అదేవిధమైన డిమాండ్‌చేయాలన్నాడు. నా మంత్రిశాఖకిందకే పాకిస్థాన్‌క్రికెట్‌బోర్డు వస్తుంది. అందుకే నేను ఈసూచనలు చేస్తున్నట్లు పాక్‌క్రీడలమంత్రి ఎహసాన్ మజారీ పేర్కొన్నాడు.

తటస్థ వేదికలపై భారత్ ఆడితే ప్రపంచకప్ మ్యాచ్‌లకోసం భారత్ పాక్‌కు రాబోదని ఈ వ్యాఖ్యలు స్పష్టంచేస్తున్నాయి. ఇప్పటికే పాక్‌జట్టు భారత్‌పర్యటనకోసం పాకిస్థాన్‌ప్రధాని ఒక కమిటీని పంపిస్తున్న క్రమంలో పాక్‌క్రీడలమంత్రి వ్యాఖ్యలు ఇపుడు అనుమానాలు రేకెత్తిస్తోంది. దాదాపు 60 మందితోకూడిన బృందం ఆనాడు ఇస్లామాబాద్‌లో ఆడేందుకు పాక్‌లో పర్యటించింది.

బేస్‌బాల్‌జట్టు భారత్‌నుంచి వచ్చిందని, అపుడు చీఫ్‌గెస్ట్‌గా వెళ్లానని, గెలిచి ఇక్కడినుంచి వెళ్లారని, పాకిస్థాన్‌కు చెందిన ఫుట్‌బాల్, హాకీ, చెస్ టీమ్‌లు భారత్‌కువెళతాయని మంత్రి వివరించారు. పాక్‌లో పర్యటించేందుకు భద్రతా కారణాలను బిసిసిఐ చూపిస్తోందని, ఇతర జట్లు తమదేశంలో పర్యటిస్తున్నాయని మంత్రి తెలిపారు.



## బంగ్లాజట్టుపై తొలి టి20లో భారత్ మహిళాజట్టు విక్టరీ
### 16.2 ఓవర్లలోనే లక్ష్యం ఛేదించిన హార్మన్‌ప్రీత్‌సేన



**ఢాకా:** బంగ్లాదేశ్‌పర్యటనలో ఉన్న భారత మహిళల క్రికెట్‌జట్టు బోణీచేసింది. బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి టి20లో హర్మన్‌ప్రీత్‌కౌర్‌సేన ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన ఆతిథ్య జట్టును భారతబౌలర్లు 114/5కు కట్టడిచేసారు. షోర్నా అక్తర్ 28 టాప్‌స్కోరర్‌గా నిలిచింద.ఇశోభన మోస్తరీ 23, శతీరాణి 22 పరుగులుచేసారు. భారత బౌలర్లలో పూజావస్త్రాకర్ మిన్నుమణి,షెఫాలివర్మ తలో వికెట్‌తీసారు. 115 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని టీమిండియా 16.2 ఓవర్లలోనే మూడు వికెట్లు నష్టపోయి ఛేదించింది. షెఫాలివర్మ పరుగులేమీ చేయలేదు. జెమీమా రోడ్రిగ్స్ 11 పరుగులకే విఫలం అయ్యారు. 21 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయిన భారత్‌ను హర్మన్‌ప్రీత్‌కౌర్ అర్థసెంచరీతో ఆదుకుంది. 35 బంతుల్లో ఆరుఫోర్లు, రెండు సిక్స్‌లతో 54పరుగులుచేసింది. స్మృతా మంధాన 34 బంతుల్లో ఐదుఫోర్లతో 38 పరుగులుచేసి ఆదుకున్నారు.మందాన నిలకడగా ఆడగా హర్మన్‌ప్రీత్ దూకుడుప్రదర్శించింది. ఎడాపెడా బౌండరీలు బాదుతూ స్కోరుబోర్డును పరుగులు పెట్టించింది. దీనితో భారత్ సులువుగా గెలిచింది. అర్థశతకం బాదిజట్టు విజయంలో కీలకపాత్రపోషించిన హర్మన్‌ప్రీత్ ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచింది. ఈ గెలుపుతో మూడు టి20ల సిరీస్‌లో భారత్ 1-0తో ఆధిక్యంలో ఉంది. రెండో టి20 మ్యాచ్ ఈనెల 11న జరుగుతుంది.

## బంగ్లా టి20 సిరీస్‌లోకి యువమహిళా తేజం



**మీర్పూర్:** భారత్ ఒడ్లాదేశ్ మహిళల క్రికెట్ సిరీస్ సందర్భంగా బిసిసిఐ ఎంపికచేసిన మహిళాజట్టులో ఈసారి తెలుగమ్మాయి చోటుసాధించింది. అనంతపురం జిల్లా నార్పల మండలి బండ్లపల్లి నివాసి బారెడ్డి అనూష భారత క్రికెట్‌జట్టుతరపున ఢాకా మ్యాచ్‌తో అరంగేట్రంచేసింది. టి20 సిరీస్‌లో తొలి మ్యాచ్‌లోనే అనూష తుదిజట్టులో చోటుసాధించింది. బంగ్లాలోని మిర్పూర్ వేదికగా జరుగుతున్న తొలి టి20లో టాస్ గెలిచిన భారత మహిళల టీమ్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ అనూషకు క్రికెట్ క్యాప్ అందించి అభినందనలు తెలిపింది. అనూషతో పాటు మిన్ను మణి అనే మరో ప్లేయర్‌కూడా టీమిండియా తరపున అరంగేట్రంచేసింది. అమెకు స్మృతి మంధాన టీమిండియా క్యాప్ అందించింది. అనూష కెరేర్‌పరంగా స్థానికంగా ఆర్డీటీ స్పోర్ట్స్ అకాడమి నిర్వహించిన క్రికెట్ టోర్నీలో పాల్గొన్న అనూష బండ్లపల్లి స్కూలు తరపున సత్తాచూపించింది. ఆర్డీటీ అకాడమిలో చేరింది. బౌలింగ్‌పైనే ఫోకస్‌పెట్టిన అనూష జాతీయ జట్టులో లెఫ్ట్ ఆర్మర్లకు మంచి ఛాన్స్‌లు ఉండటంతో పేస్‌నుంచి స్పిన్‌బౌలింగ్‌వైపువెళ్లింది.ఆంధ్ర అండర్19 జట్టులో ఆడింది.

## దేశవాళీ టోర్నీల్లో రెండు బౌన్సర్లకు అనుమతి
### బిసిసిఐ కొత్త రూల్ సయ్యద్‌ముస్తాక్ ఆలీ టోర్నీనుంచే...

**న్యూఢిల్లీ:** దేశవాళీ క్రికెట్‌లోకూడా బిసిసిఐ కొత్త రూల్స్ తెచ్చింది. దేశవాళీ టి20 టోర్నీ సయ్యద్‌ముస్తాక్ ఆలీట్రోఫీలో ఒక్కో ఓవర్‌లో రెండు బౌన్సర్లు వేసేందుకు అనుమతించింది ఇకనుంచి బౌలర్లు ఒక ఓవర్‌లో రెండు బౌన్సర్లను వేయవచ్చని బిసిసిఐ వెల్లడించింది. మైదానంలో బ్యాట్, బాల్‌లమధ్య సమతుల్యతను కాపాడేందుకు ఈనిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. ఇటీవల జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో ఈనిర్ణయం తీసుకున్నట్లు బిసిసిఐ ప్రకటించింది. సయ్యద్‌ముస్తాక్ ఆలీ టోర్నీని కొత్త రూల్స్‌ప్రకారమే ఆడాలనినిర్ణయించింది. ఐపిఎల్‌లో ఇంపాక్ట్ విధానం విజయంతం కావడంతో ఆరూల్‌ను స్మాట్‌లో అంటే సయ్యద్ ముస్తాక్ ఆలీ టోర్నీలో కూడాప్రవేశపెట్టేందుకు నిర్ణయించింది. ఐపిఎల్‌లో తుదిజట్టుతోపాటు నలుగురు సబ్‌స్టిట్యూట్‌ప్లేయర్లపేర్లను టాస్‌వేసాక వెల్లడించేవారు.కానీ దేశవాళీ స్మాట్‌లో టాస్‌కుముందే 11 మంది ప్లేయర్లతోపాటు నలుగురు సబ్‌స్టిట్యూట్ ఆటగాళ్లవివరాలుకూడా ఇవ్వాలి.మ్యాచ్‌లో అవసరాన్ని బట్టి వారిలో నుంచి ఒకరిని ఇంపాక్ట్‌ప్లేయర్‌గా ఆడించేవీలుంటుంది. ఇపుడు బిసిసిఐ కొత్తప్రకటనతో సయ్యద్‌ముస్తాక్ ఆలీ టోర్నీలో ఒకేఓవర్‌లో రెండుబౌన్సర్లువేసేందుకు ఛాన్స్‌దక్కింది. అయితే ఈరూల్ బ్యాటర్లను ఇబ్బందిపెడుతుందని అంచనా. ఈఏడాది అక్టోబరు 16నుంచి నవంబరు ఆరోతేదీవరకూ ఈ టోర్నీ జరుగుతోంది. ఈఫలితాలు బాగుంటే ఇరానీకప్, విజయ్‌హరారే ట్రోఫీల్లోను ఈ రూల్ అమలుచేస్తారు.

## ఐదుసార్లు వరల్డ్ ఛాంపియన్‌పై యంగ్‌చెస్‌గ్రాండ్ మాస్టర్ గూకేష్ విజయం


**జాగ్రెబ్(క్రోయేషియా):** భారత్ యంగ్ చెస్ గ్రాండ్ మాస్టర్ 17 ఏళ్ల గూకేష్ డి అద్భుత విజయం సాధించాడు. ఐదుసార్లు వరల్డ్ చెస్ ఛాంపియన్ విశ్వనాథన్ ఆనంద్‌తో గూకేష్ తొలిసారి మ్యాచ్ ఆడాడు. సూపర్‌యునైటెడ్ ర్యాపిడ్ అండ్ బ్లిట్జ్ టోర్నీమెంట్ 2023లో భాగంగా ఈమ్యాచ్‌జరిగింది. గ్రాండ్‌చెస్ టూర్‌లో భాగంగా ఈ టోర్నీ జరుగుతోంది. విశ్వనాథన్ ఆనంద్‌పై గూకేష్ విజయం సాధించడం గమనార్హం. ర్యాపిడ్ ఈఎవంట్‌లో ఎనిమిదో రౌండ్‌లో గూకేష్ విక్టరీసాధించాడు.

ఇద్దరూ పదేసి పాయింట్లతో నాలుగోస్థానంలో టైగా నిలిచారు. ఈ మ్యాచ్‌లో గూకేష్ 40 మూవ్స్‌లో విశ్వనాథన్‌ను ఓడించడం గమనార్హం. ఆనంద్‌పై గూకేష్ ఆడిన తొలిమ్యాచ్ ఇదే. ఈ మ్యాచ్‌లనే ఆతను విజయం సాధించడం విశేషం. ఈ విజయం తనకు చాలా కీలకమని ఎంతో సంతోషంగా ఉందని గూకేష్ చెప్పాడు. మరింత మెరుగ్గా ఆడగలను అనుకున్నానని, కానీ తను చాలా సులభహంగా ఈక్వలైజ్‌చేసేసాడు. అయితే ఆ సమయంలో విశ్వనాథన్ చిన్న పొరపాటుచేసాడు. దీనితో ఇద్దరి పొజిషన్ చాలాట్రిక్కీగా తయారయింది. అక్కడినుంచి ఆడటం చాలా కష్టంగామారిపోయిందని గూకేష్ తెలిపాడు.మ్యాచ్ ముగిసిన తర్వాత విశ్వనాథన్‌తో ముచ్చటిస్తూ కనిపించిన గూకేష్ ఈగేమ్‌గురించే ఇద్దరం మాట్లాడుకుంటున్నట్లు తెలిపాడు. తొలిరోజు పాయింట్లపట్టికలో లీడర్‌గా నిలిచిన ఆనంద్ రెండుపాయింట్లునష్టపోయాడు. దీనితో ఫాబియానో కరూనా, పోనియాచి ఇద్దరూ చెరో 12 పాయింట్లతో లీడర్లుగా నిలిచారు. ప్రపంచనంబర్‌వన్ మాగ్నస్ కార్ల్‌సన్‌మళ్లీ ఫామ్ అందుకుని మూడోస్థానానికి వచాచడు. గూకేష్‌చేతిలో ఓటమి పాలయిన ఆనంద్ పోలండ్‌ప్లేయర్‌జాన్‌కిర్టస్టాప్ డూడా, నెపోనియాచితో జరిగిన రెండు మ్యాచ్‌లను డ్రాగా ముగించాడు.




# చాట్‌జిపిటికి తగ్గుతున్న ఆదరణ

**వాషింగ్టన్, జులై 9:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత టూల్ చాట్‌జిపిటికి భారీ షాక్ తగిలింది. 2022 నవంబరలో మార్కెట్లో విడుదలైన నాటి నుంచి తొలిసారి ఆ యాప్‌ను ఉపయోగించే వారి సంఖ్య రోజురోజుకీ తగ్గిపోతున్నట్లు తెలుస్తోంది. అందుకు వినియోగదారుల్లో




కృత్రిమ మేధటూల్స్, ఇమేజ్ జనరేటర్స్ టూల్స్ వినియోగించడంలో ఆసక్తి తగ్గడానికి సంకేతమని వాషింగ్టన్ పోస్ట్ నివేదించింది. చాట్‌జిపిటి టెక్నాలజీ యుగంలో సంచలనాలు సృష్టిస్తోన్న ఒక చాట్‌బోట్. చాట్‌జిపిటిని తయారు చేసిన ఓపెన్ ఏఐ సంస్థ గత యేడాది నవంబర్‌లో యూజర్లకు పరిచయం చేసింది. ప్రారంభంలో ప్రపంచంలోనే వేగంగా విస్తరిస్తున్న యాప్‌గా రికార్డులను నమోదుచేసింది. గూగుల్ లాంటి దిగ్గజ సంస్థలకు విసురుతూ రాకెట్ వేగంతో ప్రపంచాన్ని చుట్టేసేంతలా కేవలం 2 నెలల్లోనే 100 మిలియన్ యూజర్లను సొంతం చేసుకుంది. ఒక్క జనవరిలో రోజుకు 13 మిలియన్ల మంది దీన్ని వినియోగించినట్లు ఒక రీసెర్చ్ సంస్థ వెల్లడించింది. ఇతర యాప్‌లు ఈ మైలురాయిని చేరడానికి దాదాపుగా రెండున్నరేళ్ల పట్టే అవకాశం ఉందని నిపుణులు కూడా అభిప్రాయం వ్యక్తం చేశారు. సిమిలర్ వెబ్ నివేదిక ప్రకారం, చాట్‌జిపిటిని వినియోగించే వారి సంఖ్య తగ్గుతున్నట్లు తెలుస్తోంది. మే-జూన్ నెలల్లో ఏఐ యూజర్లు 9.7 శాతం పడిపోయారు. సందర్భాన్ని బట్టి అవసరం కోసం చాట్‌జిపిటిని వాడుకునే యూనిక్ విజిటర్స్ కూడా 5.7శాతం తగ్గారు. అమెరికాలో చాట్‌జిపిటి పరిస్థితి మరింత దారుణంగా పడిపోతుంది. ఇక్కడ నెలవారీగా 10.3 శాతం మంచి యూజర్లు ఉపయోగించుకోవడమే మానేశారు. అంతేకాకుండా వెబ్‌సైట్‌లో సందర్శకులు గడిపిన సమయం కూడా 8.5శాతం తగ్గినట్లు సిమిలర్ వెబ్ నివేదిక పేర్కొంది. ఆ రిపోర్ట్‌ను నిశితంగా పరిశీలిస్తే, నవంబరు 2022లో ప్రారంభించినప్పటి నుంచి వృద్ధి తటస్థంగా కొనసాగుతూ వచ్చింది. విజిట్ చేసే యూజర్ల సంఖ్య ఫిబ్రవరి-మార్చి నెలలో 10 బిలియన్ల నుంచి 15 బిలియన్లకు చేరింది. విచిత్రంగా ఏప్రిల్-మేలలో గ్రోత్ రేట్ తగ్గింది. యూనిక్ విజిటర్స్ కూడా పెరిగినట్లు సిమిల్ వెబ్ నివేదిక చెబుతోంది. చాట్‌జిపిటి నెలవారీ యూజర్లు 20 బిలియన్ల నెలవారీ ట్రాఫిక్ మార్కును దాటుతుందని ప్రారంభ అంచనాలు చెప్పినప్పటికీ, అది ఇప్పట్లో సాధ్యమయ్యేలా కనిపిస్తోంది. వెబ్‌సైట్ ప్రారంభ సమయంలో అందులో యూజర్లు గడిపిన సమయం 6 నిమిషాలే. మార్చినెలలో 8 నిమిషాల కంటే ఎక్కువ. ప్రస్తుతం 8 నిమిషాల్లోపు ఉంది. ట్రాఫిక్ తగ్గదల చాట్‌జిపిటి మాత్రమే కాకుండా ప్రపంచంలో రెండవ అతిపెద్ద ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్ కేరక్టర్. ఏఐ కూడా ఈతరహా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు సిమిలర్ వెబ్‌నివేదిక హైలెట్‌చేసింది. ఈయేడాది మే నెలలో గరిష్టస్థాయికి చేరుకున్న క్యారెక్టర్. ఏఐ యూజర్లు మే నుంచి జూన్‌మధ్యకాలంలో తగ్గుముఖం పట్టారు. గతంలో క్యారక్టర్‌డాట్ ఏఐలో యూజర్లు గడిపేసమయం 25.4నిమిషాల నుంచి 8.5 శాతానికి చేరింది.

# ఐటి ఉద్యోగులకు ఉపాధి గండం

**ముంబై, జులై 9:** భారత్ ఆర్థిక వ్యవస్థ వృద్ధిలో తోడ్పాటును అందిస్తున్న ఐటి రంగంలో జరిగే ప్రతి మార్పు వ్యాపార వాతావరణంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతోంది. అందువల్ల మనకు ఐటి రంగం అభివృద్ధి చాలా ముఖ్యమై నది. కీలకమైనది కూడా. ఈ క్రమంలో 2023 ప్రారంభం నుంచి భారతీయ ఐటి పరి శ్రమ అనేక సమస్యలను ఎదుర్కొంటోంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆర్థిక ప్రతికూలతల నేపథ్యంలో టెక్నాలజీ కస్టమర్లు తమ ప్రధాన ప్రాజెక్టులను రద్దు చేయడం, నిలిపివేయడం ప్రస్తుతం కొనసాగుతోంది. గత నెలలో భారతీయ ఐటి కంపెనీలు కూడా ఇదే పరిస్థితిని చూశాయి. టాప్ టెక్ దిగ్గజాలైన టిసిఎస్, ఇన్ఫోసిస్ కొన్ని విదేశీ కస్టమర్ల డీల్స్ క్లోజ్ చేసుకున్నాయి. ఇది కంపెనీలకు పెద్ద దెబ్బనే చెప్పుకోవాలి. దీంతో పెద్ద పెద్ద ఐటి సర్వీస్ కంపెనీలు ప్రతి నిర్ణయాన్ని చాలా జాగ్రత్తగా పరిశీలిస్తున్నాయి. ఒకపక్క వ్యాపారంలో డీల్స్ కోల్పోతూ నష్టపోతుంటే, మరోపక్క అస్థిరత కారణంగా ఆదాయాలు, మార్జిన్లు తగ్గడం టెక్ కంపెనీలకు పెద్ద సవాలుగా మారింది. ఇది ప్రత్యక్షంగా, పరోక్షంగా టెక్కీలపై ప్రభావం చూపుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. గత ఆర్థిక సంవత్సరంలోనే వేరియబుల్ పే విషయంలో టెక్కీలు కోతలను చూశారు. ఈ సంవత్సరం పరిస్థితి మరింత కఠినంగా ఉండవచ్చని తెలుస్తోంది. మార్చి త్రైమాసికంలో ఆదాయం తగ్గడానికి పెద్దకాంట్రాక్టు రద్దు కావడమే కారణమని ఇన్ఫోసిస్ మర్చిపోకూడదు. దీని తర్వాత జూన్‌లో టిసిఎస్ 2 బిలియన్ డాలర్ల ట్రాన్స్‌అమెరికా కాంట్రాక్ట్‌ను సగంలోనే కోల్పోయింది. భారీ ఐటి సర్వీస్ కంపెనీలు ఇంత భారీ ఐటి ప్రాజెక్టును కోల్పోవడం అరుదైన సంఘటనని చెప్పుకోవాలి. ప్రస్తుత మార్కెట్ పరిస్థితిని బట్టి ఐటి కంపెనీలు చిన్న ప్రాజెక్టులు లేదా షార్ట్ టర్మ్ ప్రాజెక్టులను పొందుతాయని తెలుస్తోంది.



## వాణిజ్యం

# ఫేమ్2 పథకం గడువు పొడిగించే యోచన !

**న్యూఢిల్లీ, జులై 9:** ఎలక్ట్రిక్ వాహనాలకు రాయితీ అందించే లక్ష్యంతో ఉన్న ఫాస్టర్ అడాప్షన్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ ఆఫ్ ఎలక్ట్రిక్ వెహికల్స్ (ఫేమ్) పథకం గడువును కేంద్రం పొడిగించే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. తాజాగా ఈ పథకం ప్రయోజనాలను కొనసాగించడంపై పరిశ్రమ వర్గాలతో కేంద్రం సంప్రదింపులు జరిపినట్లు కేంద్ర భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ కార్యదర్శి హనీఫ్ ఖురేషి తెలిపారు. ఫేమ్ పథకం 2019లో మూడేళ్ల కాలానికి ప్రవేశపెట్టారు. దీన్ని 2024, మార్చి 31 వరకు అదనంగా రెండేళ్ల పొడిగించారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఫేమ్2 పథకం దేశంలో ఎలక్ట్రిక్ వాహనాలను కొనేందుకు పలు ప్రయోజనాలు అందిస్తూ వినియోగదారులకు ప్రోత్సాహకరంగా ఉంది. సుమారు రూ.12 లక్షల కంటే ఎక్కువ విలువైన దేశీయ ఆటోమొబైల్ పరిశ్రమ వేగంగా విస్తరిస్తోంది. ఈ క్రమంలో ఎలక్ట్రిక్ వాహనాల పరిశ్రమ 2030 నాటికి యేడాదికి 26శాతం వృద్ధి రేటును సాధిస్తుందని హనీఫ్ ఖురేషి అన్నారు. ఈ వృద్ధికి ప్రధానంగా ప్రభుత్వం అందించే రాయితీ, ఇతర ప్రయోజనాలేనని ఆయన స్పష్టం చేశారు. వచ్చే యేడాది ఫేమ్ పథకం ముగుస్తుందని, పరిశ్రమ వృద్ధి దశలో ఉన్న కారణంగా ఈ పథకం గడువును పెంచే అంశంపై సంప్రదింపులు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు.



# ఆల్‌టైమ్ గరిష్టానికి బియ్యం ధరలు

**న్యూఢిల్లీ, జులై 9:** ప్రపంచ వ్యాప్తంగా బియ్యం ధరలు కుతకుత ఉడుకుతున్నాయి. దీని వల్ల ఇటు ఆసియాతో పాటు అటు ఆఫ్రికాలోని అనేక దేశాలు త్వరలో బియ్యం కొరతను ఎదుర్కొంటాయని వెల్లడైంది. ఇప్పటికే బియ్యం ధరలు 11 యేళ్ల గరిష్టానికి చేరుకున్నాయి. భారత ప్రభుత్వం వరి మద్దతు ధరలను పెంచడంతో ధరలు మరింతగా ర్యాలీకి సిద్ధంగా ఉన్నాయి. దీనికి తోడు వాతావరణ మార్పుల కారణంగా వర్షపాతంపై ఎల్‌నినో ప్రభావం పరిస్థితిని మరింత క్లిష్టతరంగా మార్చింది. ప్రపంచ బియ్యం ఎగుమతుల్లో దాదాపు 40 శాతానికిపైగా వాటాను భారత్ కలిగి ఉంది. ప్రపంచంలో బియ్యం చౌకగా సరఫరా చేసేది భారత్ అని ఎగుమతిదారుల సంఘం అధ్యక్షుడు అన్నారు. దేశంలో ఎంఎస్‌పి కారణంగా ధరలు పెరగడం ప్రారంభమయ్యాయి. దీంతో ఇతర సరఫరాదారులు కూడా బియ్యం రేట్లను అంతర్జాతీయ మార్కెట్లలో పెంచారని కూడా ఆయన వెల్లడించారు. ఎంఎస్‌పి పెంపు తర్వాత థాయ్‌లాండ్, వియత్నాంలలో బియ్యం ఎగుమతి ధరలు రెండేళ్ల గరిష్టస్థాయికి పెంచాయి. ఇదే క్రమంలో భారత్ బియ్యం ఎగుమతుల ధర ఐదేళ్ల గరిష్టస్థాయి 9 శాతానికి పెరిగింది. ఈ క్రమంలో మన దేశం ఎగుమతులను తగ్గించినా లేక నిలిపివేసినా అది అంతర్జాతీయంగా ధరల పెరుగుదలకు ఆజ్యం పోస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఎల్‌నినో కారణంగా దేశీయ సరఫరాకు అంతరాయం ఏర్పడితే ఒక మిలియన్ టన్నుల దిగుమతి చేసుకుందుకు ఇండోనేషియా ఇటీవల భారత్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. ప్రపంచవ్యాప్తంగా బియ్యం ఆహారంగా తీసుకుంటున్న 3 బిలియన్ల మంది ఎల్‌నినో కారణంగా ప్రభావితం కావచ్చని తెలుస్తోంది. గ్లోబల్ ట్రేడింగ్ హౌస్‌లు అన్ని కీలక వరి ఉత్పత్తి దేశాల దిగుబడిపై ప్రభావం ఉంటుందని అంచనా వేస్తున్నాయి. రెండవ అతిపెద్ద ఎగుమతిదారు అయిన థాయ్‌లాండ్ సాధారణం కంటే తక్కువ వర్షపాతం చూస్తుండగా, ఇండియాలో ఆలస్యంగా వర్షాలు ప్రారంభమయ్యాయి.



ఈ క్రమంలో 2023-24 చివరి నాటికి గ్లోబల్ రైస్ ఇన్వెంటరీలు ఆరేళ్ల కనిష్టానికి తగ్గుతాయని అంచనా వేయబడింది.


# వాట్సాప్, ఫేస్‌బుక్‌లపై ట్రాయ్ ఆంక్షలు

**న్యూఢిల్లీ, జులై 9:** వాట్సాప్, ఫేస్‌బుక్, టెలిగ్రామ్ వంటి కమ్యూనికేషన్ యాప్స్‌పై నియంత్రణ విధించాలా, వద్దా అనే అంశంపై గత కొంత కాలంగా చర్చ జరుగుతోంది. ఈ అంశంపై టెలికం నియంత్రణ సంస్థ ట్రాయ్ సంప్రదింపులు ప్రారంభించింది. అల్లర్లు, ఉద్రిక్త పరిస్థితుల సమయల్లో ఈ కమ్యూనికేషన్ యాప్స్‌పై తాత్కాలిక నిషేధం విధించాలా? వద్దా? అనే అంశంపై కూడా చర్చలను మొదలుపెట్టింది. ఇంటర్నెట్ కాలింగ్ విషయంలో టెలికం ప్రొవైడర్లకు వర్తించే నియమాలే కమ్యూనికేషన్ యాప్స్‌నకూ వర్తింపచేయాలని టెలికం సంస్థలు ఎప్పటి నుంచో కోరుతున్నాయి. తమ లాగే లైసెన్స్ ఫీజు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. దీంతో టెలికం విభాగం డాట్ ట్రాయ్‌ను సంప్రదించింది. కమ్యూనికేషన్ యాప్స్ నియంత్రణ, తాత్కాలిక నిషేధం వంటి 14 అంశాలపై ట్రాయ్ సంప్రదింపులను మొదలుపెట్టింది.



# ఫ్లెక్సిబుల్ వర్క్‌స్పేస్‌కు డిమాండ్

**ముంబై, జులై 9:** ఫ్లెక్సిబుల్ వర్క్‌స్పేస్‌కు డిమాండ్ క్రమంగా పెరుగుతోంది. ప్రాపర్టీ కన్సల్టెంట్ సిబిఆర్ఇ ఇండియా సర్వే ప్రకారం 2025 నాటికి దాదాపు 56 శాతం కార్పొరేట్ కంపెనీలుగా తమ మొత్తం ఆఫీస్ స్థలంలో 10 శాతానికిపైగా ఫ్లెక్సిబుల్ వర్క్‌స్పేస్ ఉండాలని భావిస్తున్నాయి. యేడాదిలో ఫ్లెక్సిబుల్ ఆఫీస్ స్పేస్‌ను ఎక్కువగా ఉపయగిస్తామని 47శాతం కార్పొరేట్లు తెలిపారు. సామర్థ్యాలను మెరుగ్గా సద్వినియోగం చేయడంలో భాగంగా కన్సాలిడేషన్ పెరుగుతుందని 37శాతంమంది అభిప్రాయపడ్డారు. నిపుణుల లభ్యత, మెరుగైన వసతుల కారణంగా కొన్ని కార్యకలాపాలను జనవరి-మార్చిలో ద్వితీయ శ్రేణి నగరాలకు మార్చినట్లు 13శాతం మంది కార్పొరేట్లు తెలిపారు. 2021 డిసెంబరు త్రైమాసికంలో ఇది 8శాతం నమోదైంది. వచ్చే రెండేళ్లలో కార్యాలయ స్థలం మరింత అధికం అవుతుందని 75శాతం మంది వెల్లడించారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.